సాహితీ
గత వారం పుస్తకాల పై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
గుంటూరు
fb.com/vaartha
PUBLISHED FROM GUNTUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM, SRIKAKULAM
23-5-2023 మంగళవారం సంపుటి : 29 సంచిక : 112, పేజీలు : 12 వెల : 6.50

మణిపూర్‌లో మళ్లీ టెన్షన్ రంగంలోకి దిగిన ఆర్మీ 9లో

శ్రీనగర్‌లో జి-20 సన్నాహక సదస్సు



ప్రముఖ నటుడు

## శరత్ బాబు కన్నుమూత

దీర్ఘ అస్వస్థతతో ఆసుపత్రిలో మృతి

1973లో 'రామరాజ్యం'తో చిత్రరంగ ప్రవేశం

300 పైగా చిత్రాలలో నటించి విలక్షణ నటుడుగా ఖ్యాతి

నేడు చెన్నైలో అంత్యక్రియలు

ప్రధాని, సిఎంలు సహా పలువురు ప్రముఖుల నివాళులు

**హైదరాబాద్ (గచ్చిబౌలి), మే 22 ప్రభాతవార్త:** ప్రముఖ సినీనటుడు శరత్‌బాబు (71) కన్ను మూశారు. గతకొంతకాలంగా అనారోగ్యంతో ఇబ్బందిపడుతున్న ఆయన గచ్చిబౌలిలోని ఏఐజి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం తుదిశ్వాస విడిచారు. గత ఏప్రిల్ 20వ తేదీన ఏఐజీ ఆసుపత్రిలో చేరిన శరత్‌బాబు నెల రోజులపాటు మృత్యువుతో పోరాడి సోమ వారం కన్నుమూశారు. కొద్దినెలలుగా అనా రోగ్యంతో బాధపడుతున్న శరత్‌బాబు మొదట బెంగళూరులోని ఆసుపత్రిలో చికిత్స తీసుకు న్నారు. అయితే ఆయన ఆరోగ్య పరిస్థితి విష మించడంతో వైద్యుల సూచన మేరకు ఏప్రిల్ 20వ తేదీన హైదరాబాద్‌లోని ఏఐజీ ఆసు పత్రికి శరత్‌బాబును కుటుంబ సభ్యులు తర లించారు. వయస్సు మీద పడడంతో వచ్చిన అనారోగ్య సమస్యలకు తోడు శరీరం మొత్తం విషతుల్యం కావడంతో ≫2



## కారును ఢీకొట్టిన టిప్పర్ ముగ్గురు యువకులు మృతి

మరొకరికి తీవ్ర గాయాలు

**అమలాపురం బ్యూరో, మే22, ప్రభాతవార్త:** 216 జాతీయ రహదారి ముమ్మిడివరం మండలంలోని బొండాయి కోడు శ్రీనివాస ఇంజనీరింగ్ కళాశాల సమీపంలో ఆదివారం అర్ధరాత్రి జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ముగ్గురు యువకులు మృతిచెందగా, మరో వ్యక్తి తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. పేరూరు నారాయణ పేటకు చెందిన దొంగ నాగ వెంకటస్వామి (31), అదే గ్రామానికి చెందిన గంజా కృష్ణ (34), అమలాపురం రూరల్ మండలం రం గాపురంకు చెందిన యనమదల రమేష్ కు మార్ (32)లు మృతిచెందగా, కొంకాపల్లికి చెందిన అల్లు అనీల్ అమలాపురం కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. వీరు నలుగురు టాటా ఇండికా కారులో యానం వెళ్లి తిరిగివస్తుండగా శ్రీనివాస ఇంజనీరింగ్ కళాశాల సమీపంలో ఎదురుగా వస్తున్న టిప్పర్ను ఢీకొనడంతో అక్కడికక్కడే గంజా కృష్ణ మృతిచెందగా, నాగ వెంకట స్వామి ఏరియాఆసుపత్రిలో మృతిచెందాడు. రమేష్ కుమార్ కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందు తూ మృతిచెందాడు. అల్లు అనీల్ అమలా పురం కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతు న్నాడు. ప్రమాదం జరిగిన సమయంలో అటుగా వెళ్తున్న ఆహార కమిటీ సభ్యుడు జక్కంపూడి కిరణ్ ప్రమాదం జరిగిన విష యాన్ని పోలీసులకు సమాచారం అందించి క్షతగాత్రులను అంబులెన్స్‌లో అమలాపురం తరలించే పనిలో సహాయం అందించారు. వెంకటస్వామి వెల్డర్‌గాను, రామకృష్ణ తాపి మేస్త్రీ గానూ, రమేష్‌కుమార్ ఆటోడ్రైవర్‌గా, అనీల్ కారు డ్రైవర్‌గా పనిచేస్తున్నారు. ఆది వారం వెంకటస్వామి పెళ్లి రోజు కావడంతో వీరంతా యానం వెళ్లి పార్టీ చేసుకు న్నట్లు సమాచారం. పార్టీ ముగించు ≫2

బందరు పోర్టు నిర్మాణంతో

# 4 రాష్ట్రాలకు లాభం

పోర్టుకు శంకుస్థాపన చేసి పైలాన్‌ను ఆవిష్కరించిన సిఎం జగన్

24నెలల్లో బందరు రూపురేఖలు మారతాయి

4 నెలల్లో అందుబాటులోకి ఫిషింగ్ హార్బర్



సోమవారం బందరు పోర్టు శంకుస్థాపనకు ముందు సముద్రునికి పూజలు చేసి, గంగమ్మకు పట్టువస్త్రాలు సమర్పించిన సిఎం జగన్

**విజయవాడ, మే22,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీతో సహా మరోనాలుగు రాష్ట్రాలకు బందరు పోర్టు నిర్మాణంతో ప్రయోజనం కలుగుతుందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు. పోర్టు నిర్మాణం పూర్తయితే స్థానికులకు ప్రత్య క్షంగా, పరోక్షంగాని 25వేల మందికి ఉపాధి అవ కాశాలు లభిస్తాయన్నారు. బందరుకు విపక్షనేత తీరని అన్యాయం చేసాడన్నారు. పేదల ఇళ్ళ స్థలాలు తన ప్రభుత్వహయంలో ఇవ్వలేని చంద్ర బాబు తమిచ్చిన నివేశన స్థలాలను స్మశానాలతో పోలుస్తున్న సంస్కారహీనుడన్నారు. పోర్టు రాకుం డా అడ్డంకులు పడ్డారన్నారు. ఆ అడ్డంకులన్నింటి అధిగమించామన్నారు. బందరులో మరో నాలు గు నెలల్లో ఫిషింగ్ హర్బరు అందుబాటులోకి వస్తుందన్నారు. మూడు నెలల్లో మెడికల్ కాలే జీలో అడ్మిషన్లు జరుగుతాయన్నారు. బందరు పోర్టు నిర్మాణ పనులకు ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి శంకుస్థాపన చేసారు. బందరు మండల పరిధిలోని తపసిపూడిలో సముద్రుడికి వేదమంతోచ్చరల నడుమ హారతిచ్చిన తరువాత గంగమ్మకు పూజచేసి పట్టు వస్త్రాలు సమర్పిం చారు. బందరు పోర్టు నిర్మాణ పనులను ఆరం భించారు. పోర్టు డెవలప్‌మెంట్ గ్రేటర్ పైలాన్‌ను సీఎం జగన్ ప్రారంభించారు. తపసిపూడి తీరం లో బ్రేక్‌వాటర్ పనులను జెండా ఊపి శ్రీకారం చుట్టారు. పోర్టు నిర్మాణం మచిలీపట్టణం ప్రజల చిరకాల కలగా ఉంది. ఈ పోర్టు గతంలో నిర్మా ణానికి గతంలో పలు ప్రయత్నాలు జరిగాయి. గతంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజ శేఖరెడ్డి, దివంగతముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య హయాంలో నిర్మాణానికి కొన్ని అడుగులు ముం దుకు పడినా అవి ముందుకు సాగలేదు, సీఎం జగన్ ప్రజా సంకల్పపాదయాత్ర, ఎన్నికల ప్రచా ర సమయంలో బందరు పోర్టును తాను ముఖ్య మంత్రి అయితే నిర్మించి తీరుతానని స్పష్టం చేసారు. ఈ నేపథ్యంలో ఆయన పోర్టు నిర్మా ణంపై దృష్టి కేంద్రీకరించారు. ఇందుకు సంబం ధించిన న్యాయ పరమైన సమస్యలు ఎదురైనప్ప టికి వాటి పరిష్కారం తరువాత పోర్టునిర్మాణా నికి ముఖ్యమంత్రి జగన్ అడుగులు ముందుకు వేసారు. పోర్టు నిర్మాణ మొదటి దశలో వివిధ పనులకు రూ.5,155,73 కోట్లు పెట్టుబడి అవసరమని అంచనా వేసారు. పోర్టు నిర్మా ణాన్ని విడుతల వారిగా చేయాలని ప్రభుత్వం బావిస్తోం దని వివరించారు. మొదటి విడుతగా 4 బెర్తుల నిర్మాణం జరుగుతుంది. ఇందులో ఒకటి మల్టీ పర్పస్ బెర్తుగా రెండు జనరల్ కార్గోబె ర్తుల నిర్మాణం జరుగుతుంది. ఇందులో ≫2



సోమవారం పోర్టు మోర్స్‌బైలో ప్రధాని మోడీని పపువా న్యూగినియా అత్యున్నత పౌర పురస్కారంతో సత్కరిస్తున్న గినియా గవర్నర్ జనరల్ సర్ బాబ్ దాదే

## మీతోనే ఉంటాం.. మీరే మా సౌత్ లీడర్

పపువా న్యూగినియా ప్రధాని జేమ్స్ మరాపే

**పోర్ట్‌మార్స్‌బీ(పపువాన్యూగినియా), మే 22:** పసిఫిక్ ద్వీపకల్ప దేశాలు నేడు భారత ప్రధాని నరేంద్రమోడీని దక్షిణాది ప్రపంచనేతగా పరిగణి స్తున్నాయని, భారత్ నాయకత్వంలో అంతర్జాతీయ వేదికల్లో ఈదేశాల వాణిని ప్రధానిమోడీ వినిపిం చాలని పపువాన్యూగినియా ప్రధాని జేమ్స్ మరాపే విజ్ఞప్తిచేసారు. పసిఫిక్ దేశాలు ఇటీవలి కాలంలో రష్యా ఉక్రెయిన్ యుద్ధం కారణంగా అనేక సమ స్యలు ఎదుర్కొంటున్నాయని ప్రధాని చెపుతూ ఇంధనధరలు, విద్యుత్ ట్యారిఫ్‌లు పెరిగాయని, ఆహార ఉత్పత్తులు పెరిగి ద్రవ్యోల్బణం ఎదుర్కొం టున్నామని ఆందోళన వ్యక్తంచేసారు.
ఫిపిక్ సదస్సుకు సహాధ్యక్షునిగా వ్యవహరించిన గినియా ప్రధాని తన ప్రసంగంలో మాట్లాడుతూ మీరేఇపుడు గ్లోబల్‌సౌత్‌లీడర్. మాదేశాలు అన్నీ కూడా మీ వెంటే అంతర్జాతీయ ≫2

# అవినాష్ అరెస్ట్‌కు పోలీస్ ఆపరేషన్?

సిబిఐ వర్సెస్ స్టేట్ పోలీస్

కర్నూలులో విశ్వభారతి హాస్పిటల్ వద్ద హైడ్రామా

మరోమారు మీడియాపై దాడి చేసిన అవినాష్ టీం



తల్లి ఆనారోగ్యం కారణంగా విచారణకు రాలేనంటూ సిబిఐకి మరో లేఖ

సుప్రీం కోర్టులో బెయిల్ పిటీషన్‌పై విచారణనకు ఆటంకం

ముందస్తు బెయిల్ వచ్చే వరకు హైడ్రామా నడిపేందుకు సిద్ధం

బెయిల్ రాకముందే అరెస్ట్ చేయాలంటూ సిబిఐ పట్టుదల

**కర్నూలు, మే 22, ప్రభాతవార్త :** అవినాష్ రెడ్డిని అరెస్టు చేయాల్సిందేనని ముందుకు కదులుతున్న సిబిఐ అధికారులు..తాము సహకరించమంటూ చేతులెత్తేసిన ఏపీపోలీసులు... అరెస్టు చేసేం దుకు వస్తే ఎంతకైనా తెగిస్తామంటూ ఆందోళన చేస్తున్న అవినాష్‌వర్గీయులు... పోలీస్ ఆపరేషన్ చేసేందుకు కేంద్ర బలగాలను రంగంలో దింపు తున్న సిబిఐ..శాంతి భద్రతలకు భంగం కలగకూ డదంటూ స్థానిక పోలీసులు.. ఇది ఒక యాక్షన్ థ్రిల్లర్ సినిమాలో జరగాల్సిన యాక్షన్ సన్నివేశం కానీ ఇది కర్నూలు నగరంలో జరుగుతుంది. గత మూడు రోజులుగా సాగిన అవినాష్ అరెస్ట్‌కు సం బంధించిన హైడ్రామా సోమవారం క్లైమాక్స్‌కు చేరుకుంది. కడప ఎంపీ అవినాష్ రెడ్డిని అరెస్ట్ చేసేందుకు పోలీస్ ఆపరేషన్ తప్పదా లేక అంతకు మించి కమాండో ఆపరేషన్ అవసరమా అన్న చర్చ ఆసక్తికరంగా మారింది. అయితే పోలీస్ ఆపరేషన్ చేస్తే ఎవరెవరి మధ్య ఉం టుంది అంటే ఇక్కడ వ్యంగ్యుక్తులు వినిపిస్తు న్నాయి. పోలీస్ ఆపరేషన్ జరిగితే ఏపీ స్టేట్ పోలీస్ వర్సెస్ సెంట్రల్ రిజర్వ్ పోలీస్ మధ్యలో పోలీస్ ఆపరేషన్ జరుగుతుందా... లేక సిఆర్పీ ఎఫ్ వర్సెస్ అవినాష్ రెడ్డి టీం అన్న యాంగిల్ లో జరుగుతుందా చర్చ జరుగుతోంది. అవినాష్ ఉన్న ప్రాంతం పూర్తిగా హాస్పటల్ జోన్ కావ డంతో అక్కడకు పెద్ద సంఖ్యలో పోలీసులను అనుమతించం అన్న ధోరణిలో స్థానిక పోలీసులు న్నారు. ఏది ఏమైనా కర్నూలు వేదికగా కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి అరెస్ట్‌కు సంబం ధించి హై డ్రామ నడుస్తోంది.
కడప మాజీఎంపీ వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో నిందితుడుగా ఉన్న అవినాష్ రెడ్డి సిబిఐ విచారణకు హాజరు కావడం లేదు అన్నది తాజా సంఘటనలో ప్రధాన అభియోగం. వారు విచా రించి అరెస్టు చేస్తారా, లేక 41 సీఆర్పీసీ నోటీ సులతో పంపిస్తారా అన్న విషయంలో ఇంకా స్పష్టతలేదు. కానీ అవినాష్ బృందంలో మాత్రం విచారణకు వెళితే అరెస్ట్ ఖాయమన్న ఆలోచన ఉంది. దీంతో ఈనెల 16వ తేదీ నుంచి విచా రణకు వెళ్లకుండా తప్పించుకు తిరుగుతున్నారు. 16వ తేదీ నుంచి విచారణకు హాజరు కావాలన్న సిబిఐ నోటిస్‌కు రాజకీయ పనులను కారణంగా చూపించారు. తర్వాత 19వ తేదీ ఆయన తల్లి లక్ష్మమ్మ ఆరోగ్యం బాగోలేదంటూ మరో లేఖ రాశారు. చివరకు సోమవారం సిబిఐ విచారణకు హాజరు కాలేనంటూ మరోమారు లేఖ రాశారు. తన తల్లికి ఇంకా అనారోగ్యంగానే ఉందని కావున తాను విచారణకు హాజరు కాలేనని లేఖలో సూ చించారు. అయితే ఇంకో విశేషమేంటంటే ఇక్కడ సిబిఐకి లేఖలు రాస్తూనే యాంటిసిపేటరీ బెయిల్ కోసం అవినాష్ ముమ్మరంగా ప్రయత్నాలు చేస్తు న్నాడు. హైకోర్టు వేసవి సెలవులలో ఉండడంతో ఆయన పిటిషన్ విచారణకు స్వీకరించలేదు. దీంతో సుప్రీంకోర్టును ఆశ్రయించారు. సుప్రీం కోర్టులో సోమవారం విచారణకు వస్తుంది అను కున్నారు. హైకోర్టులో తమ యాంటీసిపేటరీ బెయిల్ పిటిషన్‌పై విచారణ జరిపించాలని సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఆ మేరకు సుప్రీం కోర్టు సోమవారం విచారించి ఆదేశాలు ఇస్తుంది అనుకున్నారు. అయితే అక్కడ కూడా ఆయనకు చుక్కెదరయింది. వెకేషన్ బెంచెస్ పనిచేస్తు న్నందున పిటీషన్‌కు వెకేషన్ బెంచ్‌కు సంబం ధించిన నెంబర్ తీసుకోవాలని సూచించారు. దీంతో విచారణ మంగళవారం జరిగే అవకాశం ఉంది. మంగళవారం సుప్రీంకోర్టు విచారించి ఒక రాజకీయనాయకుడు అందునా తన తల్లి అనా రోగ్యకారణం ఇతర కారణాలతో ఆయన ముం దస్తు బెయిల్ పిటిషన్ పిటిషన్ను విచారించాలని హైకోర్టుకు సూచించే అవకాశం ఉందని న్యాయని పుణులు చెబుతున్నారు. సుప్రీం ≫2

## టీచర్ల బదలీ మార్గదర్శకాలు విడుదల

**విజయవాడ,మే22,ప్రభాతవార్తప్రతినిధి:** బదలీలకు సంబంధించి ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యా యులకు ఏపీ ప్రభుత్వం తీపి కబురు చెప్పింది. ఇప్పటికే బదలీ ప్రక్రియను ప్రారంభించామని విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనారాయణ తెలి పిన నేపథ్యంలో సోమవారం ఇందుకు సం బంధించిన విధి, విధానాలు, మార్గదర్శకాలు విడు దల చేసింది. ఈ మార్గదర్శకాలను అనుసరించి 8 ఏళ్ళు ఒకే చోట పని చేసిన ఉపాధ్యాయులు తప్పని సరిగా బదలీ చేస్తామని ప్రభుత్వం స్పష్టం చేసింది. కొత్త జిల్లాలు యూనిట్‌గా టీచర్ల బదిలీలను ఏపీ ప్రభుత్వ విద్యాశాఖ నిర్వహి స్తోంది. ఈ నెల 31లోపుగా ఉపాధ్యాయుల పదవి విరమమణతో ఖాళీ అవుతున్న ఉపాధ్యా యుల పోస్టులతోనే రాష్ట్ర ప్రభుత్వం బదిలీలు చేపట్టనుంది. బదిలీల ద్వారానే వాటి భర్తీ చేస్తోంది. టీచర్లు బదిలీ కోసం ప్రభుత్వం జీవో నెం 47ని విడుదల చేసింది. ఉపాధ్యాయ సం ఘాలతో ఏపీ విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనా రాయణ సమావేశమైన తరువాతనే బదిలీలపై నిర్ణయం తీసుకుంది. బదిలీలకు సంబం ధించిపలుపర్యాయాలు ఉద్యోగసంఘాల ≫2

# రాజకీయాల నుంచి రిటైర్ అవుతున్నా..



మాజీ మంత్రి పేర్ని నాని

**విజయవాడ, మే22, ప్రభాతవార్తప్రతినిధి:** క్రియా శీలక రాజకీయాల నుంచి రిటైర్ అవుతున్నానని ఏపీ మాజీ మంత్రి, మచిలీపట్టణం ఎమ్మెల్యే వెం కట్రామయ్య(నాని) వ్యంగ్య వ్యాఖ్యానం చేసారు. సీఎం జగన్ సమక్షంలోనే నాని ఒక వ్యక్తి చేసిన కామెంటుకు బదులుగా సెటైరికల్‌గా అన్నారు. బందరుపోర్టుకు సీఎం జగన్ తపసిపూడిలో శంకుస్థాపన చేసారు. అనంతరం నగరంలోని జిల్లా పరిషత్ కూడలి సమీపంలోని మైదానంలో జరిగిన బహిరంగ సభలో సీఎం జగన్ పాల్గొ న్నారు. ఈ సభలో నాని మాట్లాడుతూ బందరు భవిష్యత్తు రూపురేఖలు ఇక మారిపోతాయ న్నారు. బందరు అభివృద్ధికి సీఎం జగన్ ఇస్తున్న సహకారం మరువలేనిదన్నారు. నగరంలో వైద్యకళాశాల వస్తుందని ఎవరైనా ఊహించారా? అన్నారు. 2021లో మంజూరు చేయడమే కాకుం డా 2023లో పూర్తి స్థాయిలో కళశాల ప్రారంభ మవుతుందన్నారు. ఇదంతా నాకే కలగా ఉంద న్నారు. సుమారు 64 ఎకరాల్లో రూ. 550కోట్లతో మెడికల్ కళాశాలను మంజూరు చేసారన్నారు. ఇప్పటి వరకు ఇక్కడి ప్రభుత్వ కార్యాలయాలను బెజవాడకే తరించుకుని పోయారన్నారు. పాత కలెక్టరేట్ కార్యాలయం తప్పితే ఏపీ ≫2



సోమవారం కావలిలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు

## భూకుంభకోణాలపై పోరాటం

బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు

**కావలి(నెల్లూరు), మే 22 ప్రభాతవార్త:** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో జరిగిన అవినీతి, భూకుంభకోణాలు, గ్రావెల్ మాఫియా, అక్రమా లపై విచారణ చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వంపై పోరాటం చేస్తామని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు తీవ్ర స్థాయిలో హెచ్చరికలు చేశారు. కావలి పట్టణంలోని మన్నెం గోపాల కృష్ణారెడ్డి కళ్యాణమండపంలో బిజెపి పట్టణ అధ్యక్షులు కుట్టుబోయిన బ్రహ్మానందం అధ్య క్షతన, బిజెపి జిల్లా అధ్యక్షులు గుండ్లపల్లి భరత్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. జ్యోతిప్రజ్వలన గావించారు. అనం తరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లా డారు. కావలి అసెంబ్లీ నియోజకవర్గంలో ఎమ్మె ల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి అవినీతి, అరా చకాలు, దౌర్జన్యాలు, అక్రమ కేసులు, గ్రావెల్ మాఫియా, అధికార దుర్వినియోగం తదితర వాటిపై వెంటనే ఛార్జ్‌షీట్ దాఖలు చేయాలని డిమాండ్ చేశారు. ఇటీవల కావలిలో జరిగిన ముఖ్యమంత్రి పర్యటనలో కావలి ఎమ్మెల్యే అవి నీతిపై వినతి పత్రం ఇచ్చేందుకు ప్రయత్నించిన బిజెపి నేతలపై పోలీసులు చేసిన దుర్మార్గపు దుశ్చర్యల్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. పోలీస్ చర్యలను నిరసిస్తూ మంగళవారం గవర్నర్‌ను కలుస్తున్నామని హెచ్చరికలు చేశారు. మండల, అసెంబ్లీ స్థాయిల్లో స్థానికంగా జరిగిన అవినీతిపై చార్జ్‌షీట్ దాఖలు చేయాలన్నారు.
ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రభుత్వం 9 సం వత్సరాలు పూర్తయిన సందర్భంగా చేపట్టాల్సిన కార్యక్రమాలపై చర్చించడం జరిగిందని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు తెలిపారు. బూత్ స్వశక్తీకరణ అభియాన్‌లో భాగంగా బూత్ స్థాయిలో పార్టీ బలోపేతంపై అవగాహనతో కూడిన చర్చ జరిగిందన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో కార్యవర్గ సమావేశాలు నిర్వహిస్తు న్నామన్నారు. సర్పంచ్‌లకు కేటాయించిన నిధుల దుర్వినియోగంపై, గ్రామస్థాయిలో జరిగిన అవినీతిపై చార్జ్‌షీట్ వేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బూత్ స్వశక్తీ అభియాన్‌లో భాగంగా 40 వేల పోలింగ్ బూత్‌లకుగాను 20 వేల పోలింగ్ బూత్‌లకు అధ్యక్షులు, కమిటీలను నియమించడం జరిగిందన్నారు.
**బిసిలను అణిచివేస్తున్న జగన్ ప్రభుత్వం:** బిసిలను జగన్‌రెడ్డి ప్రభుత్వం అణిచివేస్తోందని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు దుయ్యబట్టారు. బిసిల అభివృద్ధి పట్ల ఈ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందన్నారు. బిసి కార్పొరేషన్ ద్వారా కేవలం 2 లక్షలు మాత్రమే మంజూరు చేసిన విషయాన్ని సమాచార హక్కు చట్టం ద్వారా తెలుసుకోవడం జరిగిందన్నారు. బిసిలపై జరిగిన అన్యా యం, దౌర్జన్యాలు, అక్రమాలపై బిసిల ≫11

# 4 రాష్ట్రాలకు లాభం




బందరు పోర్టు శంకుస్థాపనకు సూచనగా పైలాన్‌ను ఆవిష్కరించిన అనంతరం సీఎం జగన్,మంత్రులు,ఎంఎల్ఎలు

≫ ఒకటి మల్టీ పర్పస్‌బెర్త్‌గా రెండు జనరల్ కార్గోబెర్తులు,ఒక బెర్తు బొగ్గు ఎగుమతి కోసం కేటాయిస్తారు.ఈ పోర్టు నిర్మాణం పూర్తయితే 80వేల టన్నుల బరువుతో వచ్చే భారీ ఓడలు సైతం సురక్షితంగా మచిలీపట్టణం పోర్టుకు రాగలుగుతాయి.ఈ పోర్టు నిర్మాణ పనులు మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్‌కి అప్పగించారు.పోర్టు నిర్మాణ పనులు ప్రారంభించిన అనంతరం సీఎం జగన్ జెడ్పీ సెంటర్‌లోని భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ మైదానంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభా ప్రాంగణానికి చేరుకున్నారు.అనుహ్యం సభా హాజరైన సభా ప్రాంగణం నుంచి సీఎం జగన్ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ బందరు పోర్టు పనులకు శంకుస్దాపన చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.ప్రజా సంకల్పయాత్ర సందర్భంగా చేసిన వాగ్దానాన్ని నేరుతున్నందుకు,బందరు ప్రజలకు ఇచ్చిన మాట నిలువుకుంటున్నందుకు ఆనందంగా ఉందన్నారు.పోర్టు నిర్మాణ పనులకు సంబంధించి పేర్ని నాని అన్న పడిన తాపత్రాయాన్ని సీఎం జగన్ ప్రస్తావించారు.బందరు పోర్టు ప్రజల చిరకాల స్వప్నం అన్నారు.అన్ని సమస్యలను అధిగమించి పోర్టుకు లైన్‌క్లియర్ చేసామన్నారు.బందరుకు సముద్రవర్తకంలో వందల ఏళ్ళ చరిత్ర ఉందని గుర్తు చేసారు,పోర్టు నిర్మాణం గురించి ఎవరు పట్టించుకోలేదన్నారు. మేము వచ్చిన తరువాత బందరు వాసల కలను నేరవేర్చామన్నారు.కృష్ణా జిల్లా చరిత్రను మార్చబోయే అస్త్రంగా పోర్టు మారబోతుందన్నారు.35.12 మిలియన్ టన్నుల వార్షిక సామర్ధ్యంలో బందరు పోర్టు నిర్మాణం జరుగుతుందని తెలిపారు.పోర్టు కనెక్టివిటి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను చేపడుతున్నామన్నారు.గుడివాడ- మచిలీపట్టణం రైల్వేలైన్‌కు పోర్టు అనుసంధానం చేయనున్నట్లు తెలిపారు.పొరుగు రాష్ట్రాలైన తెలంగాణా, ఒడిషా, ఛత్తీస్‌గఢ్లకు కుడా ఇది చేరువలో ఉంటుందన్నారు.పోర్టు ఆధారిత పరిశ్రమల వల్ల లక్షలాది మందికి ఉపాధి దొరుకుతుందని పేర్కొన్నారు.బందరుకు శతాబ్దాల చరిత్ర ఉందన్నారు.పోర్టు విషయంలో మనకు రావాల్సిన అన్ని మతులు వచ్చాయన్నారు.ఈ పోర్టు రూ.5156 కోట్లుతో ,నాలుగు బెర్తులతో ఈ పోర్డు ప్రారంభమవుతుందన్నారు. ట్రాఫిక్ పెరిగే కొద్ది బెర్తులను పెంచి 116 మిలియన్ టన్నుల వరకు సామర్ధ్యం పెంచే అవకాశం ఉందన్నారు. చంద్రబాబు మచిలీ పట్టానికి తీవ్ర ద్రోహం చేసారన్నారు.బందరులో పోర్టు రాకూడదని చంద్రబాబు ఎన్నో కుయుక్తులు చేసాడు,పోర్టు ఇక్కడకు రాకూడదని తపన, తాపత్రయపడ్డాడు.22 గ్రామాలు తీసుకోవాలని,33 వేల ఎకరాల తీసుకోవాలని నోటిఫై చేసాడన్నారు.రైతులు భూములు అమ్ముకునే స్వేచ్ఛలేకుండా చంద్రబాబు చేసాడన్నారు.దీని వల్ల పోర్టు అడగరని చంద్రబాబు ఎత్తుగడ వేసాడన్నారు. ఇక్కడ ప్రజలు బాగుపడకపోతే అందరు అమరావతిలో తాను బినామిగా పెట్టుకున్న భూములను విపరీతమైన ధరలు పెంచి అమ్ముకోవచ్చని భావించాడన్నారు. పోర్టుకు ఇప్పుడు చంద్రబాబువంటి వారి కుట్రల కారణంగా ఏర్పడిన గ్రహణాలన్ని తొలిగిపోయాయన్నారు.ఇక అడుగులు వేగంగా ముందుకు పడతాయనే నమ్మకాన్ని వ్యక్తం చేసారు.పోర్టుకు సంబంధించిన రోడ్లు, రైలు మార్గాలకు కేవలం 250 ఎకరాలను మాత్రమే తీసుకున్నామన్నారు. ప్రతి రైతు ముఖంలో చిరునవ్వులు చూడాలంటూ నానికి చెప్పాను.రైతులందరి సంతోషం మధ్య ఆ భూములు తీసుకుని మంచి పోర్టు నిర్మాణాన్ని ప్రారంభిస్తున్నామన్నారు.ప్రభుత్వ భూముల్లో 4వేల ఎకరాల్లో ఆధారిత పరిశ్రమలు వచ్చేట్లుగా కార్యచరణ చేస్తున్నామన్నారు.24 నెలల్లో ఈ ప్రాంత రూపు రేఖలు మారుతాయన్నారు. పెద్ద,పెద్ద ఓడలు మచిలీపట్టణంలో కన్పిస్తాయన్నారుమచిలీపట్టణం రూపు రేఖలు మారుతున్నాయన్నారు.గతంలో బందరు జిల్లా హెడ్ క్వార్టర్‌గా ఉన్నప్పటికి జిల్లా కలెక్టరుతో సహా ఒక్క అధికారి ఇక్కడ ఉండేవారు కాదన్నారు.వారం రోజుల్లో ఒక రోజు వస్తే అదే పదివేలు అన్నట్లుగా అధికారులు ఉండేవారన్నారు.ఇప్పుడు కలెక్టర్‌తో సహా మొత్తం యంత్రాంగం ఇక్కడే ఉంటుందన్నారు.బందరు విద్యార్దులు ఇక్కడే మెడికల్ విద్య పొందే అవకాశం కల్పిస్తున్నామన్నారు.ఈ విద్యా సంవత్సరం నుంచే ఈ కళాశాల ప్రారంభం కావడానికి ఏరా ్పట్లు జరుగుతున్నాయన్నారు. బందరు పోర్టు నిర్మాణంతో కృష్ణా,ఎన్టీఆర్,గుంటూరు,ఉమ్మడి గోదావరి జిల్లాలతో ఆటు తెలంగాణాకు,చతీష్‌గఢ్,కర్నాటకకు ప్రయోజనం ఉంటుందన్నారు. ఎరువులు,బొగ్గు, వంట నూనెలు, కంటైనర్లు దిగుమతులకు ఈ పోర్టు అనువుగా ఉంటుందని అంచనా అన్నారు.ఈ పోర్టు క్లింకర్,గ్రానైట్ బ్లాక్,ముడి ఇనుము ఎగుమతికి ప్రయోజనకరంగా ఉంటుందన్నారు.పోర్టు అందుబాటులోకి వస్తే ప్రత్యక్షంగా, పరోక్షంగా 25వేలమందికి ఉపాధి లభించనుందన్నారు.మన పిల్లలకు బందరులోనే స్దానికంగా ఉపాది అవకాశాలు లభిస్తాయన్నారు. ఏ సమయంలోనైనా మత్స్య సంపదను ఒడ్డుకు తెచ్చుకునేందుకు ఇక్కడే రూ.420కోట్లు ఫిషింగ్ హర్బర్ పనులు కుడా జరుగున్నాయన్నారు.60శాతం పనులు పూర్తయ్యాయన్నారు.మరో నాలుగు నెలల్లో అందుబాటులోకి ఈ హర్బర్ వస్తుందన్నారు.బందరులో ఇమిటేషన్ జ్యూయలరీ తయారీకి మద్దతుగా ,పాదయాత్రలో ఇచ్చిన హామీకి తగ్గట్టుగా రూ.7.60 యూనిట్ ధరను రూ.3.75 అడుగులకు తగ్గించామన్నారు. రాష్ట్రంలో పోర్టులకు సంబంధించి మన ప్రభుత్వం అనేక మార్పులు తీసుకుని వచ్చిందన్నారు.320 మిలియన్ టన్నుల వార్షిక సామర్ధ్యాన్ని 2025-2026 నాటికి అదనంగా మరో 110మిలియన్ టన్నుల సామర్ధ్యాన్ని జోడిస్తున్నామన్నారు.స్వాతంత్ర్య వచ్చి 75 సంవత్సరాలు అయితే ఉన్న పోర్టులు నాలుగు అన్నారు.అయితే అక్షరాల రూ.16వేల కోట్లుతో రామాయపట్టణొం,మచిలీపట్టణం మూలపేటలో జోరుగా అడుగులు పడుతున్నాయన్నారు.కాకినాడ గ్రేట్‌వే ప్రాజుక్టు అడుగులు ముందుకు పడ్డాయన్నారు.పేదలకు ఇళ్ళ స్దలాలను మనం అందిస్తే వాటిని చంద్రబాబు స్మశనాలతో పోలుస్తునా ్నడన్నారు.అతని తాను అధికారంలో ఉన్నప్పుడు ఒక్క సెంటు పేదలకు ఇవ్వలేదన్నారు.మనం ఇస్తే కుళ్ళు మోతుతనంలో వాటిని స్మశానాలతో పోలుస్తాడన్నారు. మంచిచేసిన మీ బిడ్డ ఎన్నికల్లో గెలవడమే కష్టమంట,మీ బిడ్డ పాలనలో మీకు మంచి జరిగి ఉంటే,మీరే సైనికులుగా నాకు తోడుండడన్నారు.మంత్రులు ఆర్కె రోజా,గుడివాడ అమర్నాధ్, జోగి రమేష్,ఎంపీ వల్లభనేని బాలశౌరి.మాజీ మంత్రి పేర్నినాని,ఎంఎల్ఎలు సామినేని ఉదయభాను,కైలే అనిల్‌కుమార్,సింహాద్రి రమేష్,కొక్కిలగడ్డ రక్షణనిధి,కొలుసు పార్దసారధి, మేకా ప్రతాప అప్పారావు,మొండితోక జగన్మోహనరావు,దూలం నాగేశ్వరరావు,వసంత కృష్ణపసాద్,ఎంఎల్‌సీ జయమంగళ వెంకటరమణ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:22/05/23

DAY - SINGAM SERIES Dr No:188
1st Prize Rs.100000/- 578894
2nd Prize Rs.7000/- 58148
3rd Prize Rs.3500/-
11479 14752 15231 45736 45764
49674 62720 64326 80051 93424
4th Prize Rs.200/-
1097 2620 2786 3302 4878 5966 6832
7561 8198 8814
5th Prize Rs.100/-
1513 2022 2789 6454 8347 8349 8454
9166 9376 9918
6th Prize Rs.50/-
0415 1548 3051 4234 5454 7226 8876
0439 1620 3087 4449 5701 7416 8972
0488 1671 3233 4476 5800 7440 9121
0519 1921 3437 4493 5811 7648 9202
0812 1983 3450 4497 5907 7658 9289
0813 2033 3506 4579 6093 7688 9305
0941 2192 3582 4643 6137 7852 9327
1058 2221 3809 4847 6138 7949 9709
1081 2323 3888 4997 6334 8085 9787
1146 2493 3904 5026 6712 8256 9975
1371 2547 4009 5136 6744 8332
1433 2633 4058 5250 6962 8442
1437 2665 4092 5278 7035 8574
1497 2742 4150 5417 7208 8601
1539 2961 4180 5426 7212 8737

DAY - KUIL SERIES Dr No:188
1st Prize Rs.100000/- 936839
2nd Prize Rs.7000/- 52466
3rd Prize Rs.3500/-
01295 11947 12045 16680 31647
39194 62485 72828 79967 91228
4th Prize Rs.200/-
0611 1384 2122 2513 3414 3491 6271
6891 7907 8312
5th Prize Rs.100/-
0378 0501 3114 3323 6358 7280 7483
8818 9088 9488
6th Prize Rs.50/-
0000 1180 2536 4223 5879 7900 9238
0017 1188 2668 4431 5916 8148 9367
0036 1345 2673 4610 6097 8152 9393
0152 1382 2924 4738 6309 8274 9534
0567 1467 3340 4766 6322 8451 9564
0579 1499 3418 4924 6431 8530 9641
0651 1704 3447 5083 6440 8551 9691
0672 1708 3465 5097 6625 8583 9767
0776 1924 3520 5137 7032 8587 9769
0791 2075 3526 5223 7037 8687 9806
0884 2174 3577 5249 7063 8740
0948 2218 3585 5327 7089 8745
1010 2375 3634 5346 7486 8983
1065 2436 3836 5635 7563 9069
1173 2442 4083 5730 7751 9142

ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:22/05/23

DAY - ROSA SERIES Dr No:188
1st Prize Rs.100000/- 471372
2nd Prize Rs.7000/- 85960
3rd Prize Rs.3500/-
20485 37672 40081 42835 55746
56955 61306 61838 81486 97967
4th Prize Rs.200/-
0424 4197 4476 5452 7028 7565 9192
9573 9702 9849
5th Prize Rs.100/-
2249 3842 4659 4742 5264 5644 6266
7851 7903 9959
6th Prize Rs.50/-
0288 1318 2981 4560 6087 7607 9076
0323 1327 3090 4569 6183 7653 9134
0541 1353 3122 4782 6351 7739 9171
0543 1358 3304 4824 6468 7756 9370
0605 1374 3389 4915 6507 7785 9529
0682 1461 3411 4965 6516 8091 9692
0783 1588 3497 5300 6536 8251 9696
0850 1821 3498 5326 6661 8262 9785
0861 2034 3834 5518 6731 8329 9790
1064 2358 3934 5626 6760 8425 9962
1072 2539 4100 5666 7003 8475
1107 2598 4120 5841 7195 8486
1170 2671 4226 5883 7413 8653
1259 2686 4434 5967 7480 8920
1296 2710 4523 5972 7570 8982

DAY - DEAR SERIES Dr No:188
1st Prize Rs.100000/- 115966
2nd Prize Rs.7000/- 15983
3rd Prize Rs.3500/-
12091 18522 22109 25999 34860
41103 46262 49878 78872 96910
4th Prize Rs.200/-
0383 1355 1457 1701 3760 5341 5870
7857 8596 8833
5th Prize Rs.100/-
0168 0660 1050 2097 2855 4230 6751
6806 8160 8418
6th Prize Rs.50/-
0267 1210 2159 3441 5518 7110 9017
0273 1275 2264 3769 5567 7120 9073
0335 1299 2330 3876 5765 7217 9294
0356 1300 2450 4222 5829 7315 9306
0363 1418 2753 4233 5835 7471 9356
0390 1452 2931 4281 5853 7591 9384
0411 1523 2968 4300 5915 7629 9437
0542 1527 2989 4497 6083 7665 9753
0543 1673 3025 4599 6401 7809 9778
0616 1685 3160 4614 6432 7975 9986
0637 1803 3324 4843 6543 8255
0901 1945 3368 4906 6660 8433
0926 1991 3411 5091 6703 8732
1141 1995 3425 5309 6719 8812
1157 2110 3432 5358 7077 8818

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:22/05/23

DAY - THANGAM SERIES Dr No:188
1st Prize Rs.100000/- 642527
2nd Prize Rs.7000/- 90145
3rd Prize Rs.3500/-
09402 10241 14492 19731 27564
35596 74096 80239 85553 98002
4th Prize Rs.200/-
1074 2104 2395 2775 2841 3911 4317
7116 8979 9943
5th Prize Rs.100/-
1837 2127 5054 5837 6176 6596 7875
8993 9246 9250
6th Prize Rs.50/-
0007 2071 3412 4799 6149 7708 9191
0434 2168 3425 4859 6206 7729 9309
0515 2316 3485 5136 6213 7735 9314
0553 2461 3512 5181 6257 7787 9359
0841 2622 3696 5321 6510 7899 9415
0906 2626 3741 5382 6806 7953 9695
1017 2721 3769 5480 6841 8153 9701
1408 2892 3799 5481 7107 8332 9768
1569 2985 3848 5736 7278 8686 9918
1710 3033 3989 5751 7338 8713 9949
1798 3138 4077 5774 7342 8720
1822 3181 4315 5924 7491 8876
1854 3208 4487 6016 7537 8896
2033 3277 4746 6045 7619 9014
2067 3373 4788 6053 7697 9031

DAY - VAIRAM SERIES Dr No:47
1st Prize Rs.50000/- 964248
2nd Prize Rs.7000/- 03332
3rd Prize Rs.3500/-
01667 06942 17766 19521 20116
41163 41490 57151 63015 83456
4th Prize Rs.200/-
0005 0356 2834 3403 3977 4269 4369
4626 4799 9693
5th Prize Rs.100/-
2141 2389 3143 3375 3437 3818 4927
6051 7338 9267
6th Prize Rs.50/-
0157 1161 2387 4294 6046 7483 9159
0360 1165 2559 4351 6180 7512 9356
0365 1276 2788 4516 6277 7636 9383
0396 1305 2955 4560 6327 7659 9405
0443 1352 3004 4883 6330 7708 9468
0456 1394 3368 4926 6384 7751 9638
0584 1540 3399 5258 6420 7821 9694
0606 1553 3584 5428 6462 7852 9740
0857 1788 3690 5593 6513 8027 9927
0881 1829 3704 5709 6545 8080 9944
0923 1885 3802 5818 6831 8410
0926 2001 3902 5917 7014 8417
0985 2144 4154 5990 7016 8645
0987 2174 4184 5991 7200 8689
0999 2321 4205 5996 7353 9149

NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:22/05/23

DAY - NALLANERAM SERIES Dr No:188
1st Prize Rs.50000/- 346271
2nd Prize Rs.7000/- 96774
3rd Prize Rs.3500/-
02545 04274 19133 40283 60066
63488 64188 66991 67487 89264
4th Prize Rs.200/-
0113 2913 3370 5287 5329 6653 6844
7155 7508 9435
5th Prize Rs.100/-
0224 0988 3195 3474 3682 4354 6035
8636 9840 9853
6th Prize Rs.50/-
0010 1104 2749 4297 5882 7600 8985
0034 1167 2974 4360 5895 7898 9000
0358 1298 2975 4390 6048 8003 9397
0391 1445 3000 4714 6491 8076 9416
0484 1450 3095 4840 6542 8224 9637
0577 1505 3267 4871 6590 8266 9646
0661 1727 3364 5002 6722 8303 9801
0762 1768 3387 5277 6971 8421 9825
0766 2085 3433 5310 7067 8426 9876
0795 2138 3543 5356 7139 8429 9942
0808 2221 3569 5536 7150 8524
0866 2399 3679 5565 7299 8563
0874 2454 3896 5699 7401 8635
0940 2503 3979 5762 7472 8699
1073 2602 4275 5845 7551 8822

DAY - MANI SERIES Dr No:47
1st Prize Rs.50000/- 781776
2nd Prize Rs.7000/- 82193
3rd Prize Rs.3500/-
06487 55544 64315 66999 69178
78363 85063 87964 96318 96961
4th Prize Rs.200/-
0425 0487 0623 0901 1112 1415 4576
4676 4870 8096
5th Prize Rs.100/-
2548 3463 4864 6086 6610 8053 8141
9091 9591 9632
6th Prize Rs.50/-
0059 1460 2902 4509 6033 7194 8327
0074 1467 2926 4766 6162 7229 8591
0139 1693 3037 4897 6270 7330 8670
0236 1856 3116 4979 6295 7353 8849
0280 1884 3118 5054 6390 7418 8945
0393 1885 3358 5091 6427 7477 9143
0426 2018 3410 5106 6434 7579 9149
0437 2056 3577 5114 6466 7606 9569
0930 2142 3741 5610 6564 7628 9957
1033 2304 3945 5614 6604 7762 9999
1040 2702 3962 5684 6625 7782
1061 2760 3972 5811 6837 7883
1292 2767 4172 5836 6902 7941
1355 2772 4303 5856 6983 8046
1423 2817 4444 5971 6997 8275

KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:22/05/23

DAY - KUMARAN SERIES Dr No:188
1st Prize Rs.50000/- 452923
2nd Prize Rs.7000/- 39332
3rd Prize Rs.3500/-
22755 25318 25903 34597 44680
45019 50214 64216 81901 81950
4th Prize Rs.200/-
0497 0771 2196 3268 5551 6367 7435
7450 7575 7703
5th Prize Rs.100/-
0763 0973 1362 2851 3205 3492 4146
6194 6979 7625
6th Prize Rs.50/-
0062 1875 2979 4140 5831 7031 9223
0122 1898 2981 4203 5929 7137 9496
0183 1904 3029 4235 6138 7170 9576
0233 2178 3035 4486 6144 7412 9631
0321 2207 3047 4519 6174 7480 9633
0347 2220 3052 4697 6249 7482 9693
0409 2371 3071 4756 6480 7532 9696
0724 2404 3120 4965 6669 7622 9764
1116 2451 3446 4992 6689 7755 9847
1170 2579 3600 5112 6773 8488 9996
1344 2639 3799 5277 6804 8711
1434 2752 3873 5341 6813 8736
1606 2765 3939 5473 6815 8877
1719 2914 4015 5554 6818 9008
1860 2929 4096 5695 6956 9079

DAY - VISHNU SERIES Dr No:188
1st Prize Rs.50000/- 257679
2nd Prize Rs.7000/- 42890
3rd Prize Rs.3500/-
03831 15040 17125 27072 43837
44352 46402 70682 88090 89922
4th Prize Rs.200/-
2872 3223 4391 4727 6442 6635 6730
6827 6921 9789
5th Prize Rs.100/-
2562 2693 2734 3128 4685 5228 5841
7576 8068 9633
6th Prize Rs.50/-
0074 1750 2929 4029 5616 7529 9145
0118 1768 3096 4075 5699 7602 9182
0159 1981 3125 4137 5711 7625 9274
0507 2125 3204 4260 5734 7645 9290
0717 2149 3217 4285 5883 7796 9320
0730 2203 3264 4305 5909 8000 9530
0737 2254 3332 4510 6014 8165 9614
0769 2529 3438 4624 6211 8201 9780
0849 2534 3465 4912 6378 8204 9839
0994 2569 3637 5060 6441 8212 9975
1172 2622 3682 5101 6483 8273
1418 2624 3782 5187 6917 8548
1442 2625 3788 5262 7060 8788
1499 2639 3836 5553 7225 8794
1748 2775 3921 5611 7346 9026

SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:22/05/23

DAY - SWARNALAXMI SERIES Dr No:188
1st Prize Rs.50000/- 262407
2nd Prize Rs.7000/- 51849
3rd Prize Rs.3500/-
16195 27719 38400 49821 51337
51517 62226 62934 73654 84502
4th Prize Rs.200/-
0076 1424 1464 5017 5806 5809 5978
7293 8274 9433
5th Prize Rs.100/-
2112 2297 2399 3358 3511 3519 4906
6097 6345 6384
6th Prize Rs.50/-
0005 1989 2864 3898 5540 7068 8359
0392 2005 2890 3975 5594 7098 8379
0644 2091 2896 4028 5649 7198 8635
0665 2259 2977 4646 5850 7206 8724
0698 2287 2982 4661 5906 7342 9086
0786 2488 3082 4761 6186 7349 9516
0840 2616 3096 4820 6200 7492 9674
0856 2653 3168 4911 6359 7511 9802
0920 2694 3217 4935 6398 7725 9809
0947 2712 3257 5083 6427 7793 9911
0952 2773 3309 5162 6575 7935
1236 2785 3364 5192 6720 7965
1604 2792 3425 5259 6863 7981
1683 2809 3529 5370 6912 8126
1740 2856 3733 5508 6987 8254

DAY - LION SERIES Dr No:47
1st Prize Rs.50000/- 237230
2nd Prize Rs.7000/- 59246
3rd Prize Rs.3500/-
15120 26197 26784 37924 48647
59774 61630 72658 83567 94343
4th Prize Rs.200/-
0223 0836 2400 3241 3489 4215 4836
6742 7021 8837
5th Prize Rs.100/-
2060 3245 3618 3647 4030 5683 6702
6884 6918 7217
6th Prize Rs.50/-
0080 1487 3216 4457 5779 6941 8784
0107 1545 3520 4479 5781 7104 8840
0246 1765 3674 4523 5819 7204 9140
0320 1989 3715 4576 6037 7552 9158
0363 2061 3792 4613 6133 7583 9312
0647 2248 3897 4620 6141 7608 9394
0763 2495 4017 4689 6172 7990 9583
0798 2586 4044 4869 6234 8077 9739
0900 2649 4145 5106 6322 8189 9816
0934 2655 4241 5152 6426 8303 9821
1000 2677 4263 5200 6433 8352
1047 2725 4290 5345 6579 8397
1207 2743 4402 5372 6704 8451
1345 2969 4410 5682 6813 8578
1473 3087 4427 5777 6858 8754

# అవినాష్ అరెస్ట్‌కు పోలీస్ ఆపరేషన్?

≫ కోర్టు సూచన మేరకు హైకోర్టు బుధవారం లేదా గురువారం ముందస్తు బెయిల్ పిటిషన్ విచారించే అవకాశం ఉంది. దీంతో ఆయనకు ముందస్తు బెయిల్ రావడానికి ఇంకా రెండు మూడు రోజులు సమయం పడుతుంది. ముందస్తు బెయిల్ వస్తే ఇక సిబిఐ అరెస్టుకు తాత్కాలికంగా చెక్ పడినట్లే. దీంతో సిబిఐ సైతం పట్టుదలగా ఆయనను అరెస్టు చేయాలని ప్రయత్నాలు ప్రారంభించింది.

సోమవారం ఉదయం సిబిఐ అధికారులు కర్నూలుకు చేరుకున్నారు. కర్నూల్‌లోని విశ్వభారతి హాస్పిటల్‌లో ఉన్న అవినాష్ రెడ్డిని అరెస్టు చేసేందుకు సహకరించాలని స్థానిక పోలీసులను కోరారు. ఆ మేరకు కర్నూలు జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్‌కు సిబిఐ అధికారులు అధికారిక లేఖ ఇచ్చారు. అయితే సిబీఐ రిక్వెస్ట్‌ను స్థానిక ఎస్పీ నిరాకరించారు. ఇప్పటికే సదరు హాస్పటల్ వద్ద శాంతి భద్రతల సమస్య తలెత్తిందన్నారు. అవినాష్ రెడ్డి వర్గీయులు పెద్ద సంఖ్యలో ఆసుపత్రి వద్దకు చేరుకోవడంతో ఆ ప్రాంతమంతా ఉద్రిక్తంగా ఉందన్నారు. సిబిఐ అధికారులకు వ్యతిరేకంగా ధర్నాలు చేస్తున్నారని, మీడియాపై దాడి చేస్తున్నారని,కాపలాకు వెళ్ళిన పోలీసులను కూడా రావద్దంటున్నారని, ఈ నేపథ్యంలో ఆయన అరెస్టుకు తాము సహకరించలేమని జిల్లా ఎస్పీ సిబీఐ అధికారులకు స్పష్టం చేశారు. అంతే కాక తమ రాష్ట్ర పోలీస్ డిజిపితో చర్చించుకోవాలని సిబిఐకి ఉచిత సలహా ఇచ్చారు. ఈ నేపథ్యంలో పట్టు వీడని సిబిఐ కేంద్రబలగాలను రంగంలోకి దింపి అరెస్టు చేసేందుకు సిద్ధమయింది. హైదరాబాదు నుంచి సిఆర్పిఎఫ్ బలగాలను రప్పిస్తున్నారు. అదే క్రమంలో కడపలో ఉన్న సిబిఐ బృందాలను కర్నూలుకు రప్పిస్తున్నారు. ఏది ఏమైనా ముందస్తు బెయిల్ వచ్చేలోపే అవినాశ్‌ను అరెస్టు చేయాలన్నది సిబిఐ ఆలోచన. ఇదిలా ఉండగా అవినాష్ వర్గం ఎట్టి పరిస్థితుల్లో అరెస్టుకు సహకరించే విధంగా లేదు. ఇప్పటికే ఆసుపత్రి వద్ద ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. కడప జిల్లా నుంచి పెద్ద ఎత్తున అవినాష్ వర్గీయులు అక్కడ మకాం వేశారు. ఈ సమయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి తల్లి విజయమ్మ అవినాష్ రెడ్డి తల్లిని పరామర్శించేందుకు కర్నూలు విశ్వభారతి ఆసుపత్రికి వచ్చారు. ఆమెను పరామర్శించి తిరిగి వెళ్లారు. విజయమ్మ స్వయంగా వచ్చి వెళ్ళింది అంటే ఈ విషయంలో జగన్ మద్దతు కూడా ఉంది అని చెప్పాల్సిన అవసరం లేదని ఆసుపత్రి దగ్గర ఉన్న వైసీపీ శ్రేణులు చెప్తున్నారు. దీంతో సిబిఐని అడ్డుకునేందుకు వారు మరింత గట్టిగా ముందుకు దూకేందుకు సిద్ధపడుతున్నారు. మొత్తానికి కర్నూలు నగరంలో సిబిఐ అధికారులు పోలీసు ఆపరేషన్ చేసి కాని అరెస్ట్ చేయాలని ప్రయత్నిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఏం చేసిన అవసరమైతే అడ్డుకున్న వారిని బలవంతంగా పక్కకు తప్పించి అవినాష్ రెడ్డిని అరెస్టు చేయాలని సిబిఐ అధికారులు ఉన్నారు. కాగా శాంతి భద్రతలకు ఏమాత్రం విఘాతం కలిగిన ఎవర్ని సహించేది లేదన్న కోణంలో స్థానిక పోలీసులు సిద్ధంగా ఉన్నారు. మరి ఈ క్రమంలో ఆందొళన జరిగితే సిబిఐ పక్షాన కేంద్ర బలగాలంటే ఆందోళనకారుల పక్షాన.. అలా కాదంటే శాంతిభద్రల పక్షాన సివిల్ పోలీసులు నిలబడతారా.. అదే జరిగితే ఇరు వర్గాల మధ్య ఎలాంటి పరిస్థితులు చోటుచేసుకుంటాయి అన్న ఆసక్తి నెలకొంది. ఏది ఏమైనా సోమవారం అర్ధరాత్రి నుంచి మంగళవారం ఉదయం లోపు అవినాష్ రెడ్డిని అరెస్టు చేసేందుకు సిబిఐ అధికారులు పథకం రచిస్తున్నారని సమాచారం.

# మీరే మా సౌత్ లీడర్

≫ వేదికలపై నిలుస్తాయని పేర్కొన్నారు. పెద్దదేశాల్లో నెలకొంటున్న భౌగోళిక రాజకీయాలు, అధికార యుద్ధాలకు మాలాంటి చిన్నదేశాలు సతమతం అవుతున్నాయని అన్నారు. ఉక్రెయిన్ యుద్ధంతో మేం ద్రవ్యోల్బణం దిగుమతిచేసుకున్నామని, ఇంధనం, విద్యుత్ ట్యారిఫ్‌లు ఆకాశానికి చేరుకున్నాయని ఇవన్నీ పెద్దదేశాల క్రీనీడల కారణంగానే మాలాంటి చిన్నదేశాలు సతమతం అవుతున్నాయన్నారు. మా దేశాల సమస్యలను మీనాయకత్వంలోనే జి7, జి20 వంటి దేశాల సదస్సుల్లో వినిపించాలని, మా వాణిని వినిపించాలని, ఆర్థిక వ్యవస్థ, వాణిజ్యం, వర్తకం, భౌగోళిక రాజకీయ పరిస్థితులపైనా మాతరపున వాణి వినిపించాలని మోడీని కోరారు. చిన్నదేశాలే అయినా కూడా మాదేశాలను వాటి వర్తకం, వాణిజ్యం ఇతర కార్యకలాపాలకు పెద్దదేశాలు వినియోగించుకుం టున్నాయని మరాపే ప్రస్తావించారు. పసిఫిక్ ద్వీపకల్ప దేశాలతరపున ప్రధానిమోడీ నాయకత్వం వహిస్తే మేం వెన్నంటి నిలుస్తామని, వర్ధమాన దేశాలు, వర్ధమాన ఆర్థివ్యవస్థల హక్కులకు పోరాటానికి సిద్ధం అవుతామని మరాపే పిలుపునిచ్చారు. దక్షిణా దిప్రపంచదేశాల్లో ఇపుడు అభివృద్ధి సవాళ్లతోకూడుకున్నదని, తమ వనరుల వినియోగంలో లక్ష్యాలు సాధిస్తున్న దేశాలు వాటి ఫలాలను మాకు అందించడంలో వెనకడుగు వేస్తున్నాయని మరాపే చెప్పారు. భారత్ పపువాన్యూగినియా రెండుదేశాల మధ్య ఉన్న సత్సంబంధాలను ఈసందర్భంగా వేదికపై మరాపే ప్రస్తావిస్తూ 14 దేశాల సమస్యలు, ఇబ్బందులు, హక్కులసాధనకోసం అంతర్జాతీయ వేదికలపై సారథ్యం వహించాలని, ఈదేశాలన్నీ తమవెంటే ఉంటాయని పేర్కొన్నారు.

# కారును ఢీకొట్టిన టిప్పర్

≫ కుని తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది.ప్రమాద సమయంలో కారును వెంకటస్వామి నడుపుతున్నాడు. ప్రమాదంలో ముగ్గురు యువకులు వారి కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకొంది. ముమ్మిడివరం సిఐ ఎం.కొండయ్య ఆధ్వర్యంలో ముమ్మిడివరం, కాట్రేనికోన ఎస్సైలు కే. సురేష్‌బాబు, టి.శ్రీనివాస్‌లు కేసు నమోదు చేసి మృతదేహాలకు పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పగించారు. టిప్పర్ డ్రైవర్ డి.ఏగులయ్యను అదుపులోకి తీసుకున్నారు.

# శరత్ బాబు కన్నుమూత



శరత్‌బాబు భౌతికకాయం వద్ద నివాళులర్పిస్తున్న జయసుధ, మురళీమోహన్

≫ కిడ్నీలు, ఊపిరితిత్తులు, కాలేయం ఇతర అవయవాలు దెబ్బతిని మల్టి ఆర్గాన్ ఫెయిల్యూర్‌కు దారి తీసింది. ఏఐజీ ఆసుపత్రిలో సీనియర్ డాక్టర్ నవీన్‌రెడ్డి ఆధ్వర్యంలో వైద్యబృందం శరత్‌బాబుకు వైద్య సేవలు అందించినా, చికిత్సకు ఆయన శరీరం సహకరించకపోవడంతో సోమవారం మధ్యాహ్నం 1.32 గంటలకు ఆసుపత్రిలోనే శరత్‌బాబు తుదిశ్వాస విడిచారు. శరత్‌బాబు పార్థీవదేహాన్ని కుటుంబ సభ్యులు చెన్నైలోని ఆయన నివాసానికి తరలించారు. మంగళవారం అంత్యక్రియలు జరుగుతాయి. కాగా శరత్‌బాబు అసలు పేరు సత్యం బాబు దీక్షితులు. హీరోగానే కాకుండా, విలన్‌గా, క్యారెక్టర్ ఆర్టిస్టుగా అనేక సినిమాల్లో శరత్‌బాబు విలక్షణ పాత్రలు పోషించారు. 1973లో రామరాజ్యం సినిమాతో తెలుగు సినిమా పరిశ్రమలోకి ప్రవేశించిన శరత్‌బాబు చాలా హిట్ సినిమాల్లో నటించారు. రామరాజ్యం, కన్నె వయస్సు,పంతులమ్మ, అమెరికా అబ్బాయి, చిలకమ్మ చెప్పింది, నీరాజనం, సీతాకోకచిలుక, ఓభార్యకథ, అన్వేషణ, ఇది కథకాదు, ఆపద్బాంధవుడు వంటి ఎన్నో సినిమాల్లో శరత్‌బాబు తన అద్భుతమైన నటనను ప్రదర్శించారు. వెండితెర పైనే కాదు బుల్లితెర వేదికగానూ ప్రేక్షకులకు చేరువగా ఉండాలనుకున్నారు. అందుకే పలు దారావాహికల్లో నటించారు. శరత్‌బాబు నటించిన అంతరంగాలు సీరియల్ ఆయనకు మంచి పేరుతెచ్చిపెట్టింది.

శ్రీకాకుళం జిల్లా ఆముదాల వలసలో 1951 జూలై 31 జన్మించిన ఆయన పోలీస్ ఆఫీసర్ కావాలని కలలుకన్నాడు. కానీ ఆయన కళ్ల సమస్యల వల్ల పోలీస్ కాలేకపోయాడు. ఆతర్వాత ఓ పేపర్‌లో ఆడిషన్ ప్రకటన చూసి సినిమా యాక్టర్‌గా ఆడిషన్‌కు వెళ్లిన ఆయన ప్రముఖ దర్శకుడు బాలచందర్ దర్శకత్వం వహించిన 'నిళల్ నిజమా గిరదు' అనే సినిమా ద్వారా మొదట తమిళ చిత్రపరిశ్రమలోకి ఎంట్రీ ఇచ్చారు. ఆ సినిమా తెలుగులో ఇదికథకాదు సినిమాగా తెరకెక్కింది. ఇందులో శరత్‌బాబు సహచర నటులు కమలాసన్, చిరంజీవి, జయసుధ వంటి గొప్ప నటులతో కలిసి నటించారు. బాలచందర్ తెరకెక్కించిన తెలుగు సినిమాలన్నింటిలో ఏదో ఒక రోల్‌లో కనిపించారు. 'సాగర సంగమం'లో కమల్ స్నేహితుడిగా ఆయన నటన అందరి మనసులను హత్తుకుంది. తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ ఇలా ఆరు భాషల్లో హీరో, విలన్, సహాయనటుడిగా 300కి పైగా చిత్రాల్లో నటించారు. శరత్ బాబు తన సినీ ప్రయాణంలో మూడు సార్లు ఉత్తమ సహాయ నటుడిగా నంది పురస్కారాలను అందుకున్నారు. ఇక ఆయన వ్యక్తిగత జీవితంలో మొదట రమాప్రభను పెళ్లి చేసుకుని 1988లో విడిపోగా ..1990లో స్నేహ నంబియార్‌ను పెళ్ళి చేసుకుని ఆమెకు 2011లో విడాకులు ఇచ్చారు. ఇండస్ట్రీలో అందరితో స్నేహితుడిగా ఉంటూ అందరి ప్రేమను అందుకుని..సహజ నటనతో ప్రేక్షకుల హృదయంలో మంచి స్థానాన్ని దక్కించుకున్న శరత్‌బాబు ఆకాల మరణంతో తెలుగు సినీ లోకం మూగబోయింది. ఆయన సినీ ప్రయాణాన్ని గుర్తుచేసుకుంటూ అభిమానులు ఆయనకు నివాళులర్పించారు.

**శరత్‌బాబు విలక్షణ నటుడు: ప్రధాని మోడీ**

సీనియర్ నటుడు శరత్‌బాబు మృతి పట్ల ప్రధాని నరేంద్ర మోడీ స్పందించారు. విదేశీ పర్యటనలో ఉన్న ఆయన తన స్పందనను సోషల్ మీడియా ద్వారా తెలియజేశారు. శరత్‌బాబు గారు విలక్షణమైన, సృజనాత్మక నటుడు అని కొనియాడారు. తన సుదీర్ఘ సినీ జీవితంలో అనేక భాషల్లో అనేక పాత్రలతో ఎప్పటికీ గుర్తుండిపోతారని కీర్తించారు. శరత్‌బాబు ఈ లోకాన్ని విడిచి వెళ్లడం విచారకరం అని మోడీ పేర్కొన్నారు. ఈ విషాద సమయంలో ఆయన కుటుంబానికి అభిమానులకు సంతాపం తెలియజేస్తున్నానని వెల్లడించారు.

**పలువురు నటుల నివాళులు:**కాగా..అభిమానుల సందర్శనార్థం శరత్‌బాబు భౌతికకాయాన్ని హైదరాబాద్‌లోని ఫిలించాంబర్ వద్దకు తీసుకువచ్చారు. శరత్‌బాబు భౌతికకాయానికి ఫిలిం చాంబర్ సభ్యులు, మా ప్రతినిధులు నివాళులు ఆర్పిం చారు. నివాళులర్పించినవారిలో సినీ ప్రముఖులు మురళీమోహన్, రాజేంద్రప్రసాద్, జయసుధ, రఘుబాబు, మంచు విష్ణు, ప్రభాస్ శ్రీను, నరేశ్, పవిత్ర, శివాజీ రాజా, శివబాలాజీ తదితరులు శరత్‌బాబు భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు.ప్రముఖ నటులు జూనియర్ ఎన్టీఆర్,నాని, సాయిధరమ్‌తేజ్ తదితరు తమ సంతాప సందేశాన్ని పంపారు. ఆయన సినిమా ప్రపంచానికి చేసిన సేవలతో ఎప్పటికీ గుర్తుండిపోతారని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని తెలిపారు.

# రాజకీయాల నుంచి రిటైర్ అవుతున్నా..

≫ లేకుండా చేశారు.ఆఖరికి సమావేశాలు కుడా బెజవాడలోనే నిర్వహించేవారు.దీంతో మచిలీపట్టణం తన ఉనికి కోల్పోయిందన్నారు.ఈ దశలో మచిలీపట్టణంకు పోర్టు,మెడికల్ కాలేజీ ఇచ్చి పూర్వవైభవాన్ని సీఎం జగన్ తీసుకుని వచ్చారన్నారు.వయస్సులో జగన్ చిన్నవాడయ్యాడని, లేకుంటే పాదాభివందనవ చేసేవాడినన్నారు. ఈ సందర్భంలోనే నాని ఎండ వస్తుంఒది,వాన వస్తుంది,వేడిగాలులు వీస్తున్నాయి, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని సీఎం జగన్ బాధపడుతున్నారన్నారు.నువ్వ స్టేజీ మీద నుంచి కొందరు అంటున్నారన్నారు.ఈ పరిస్దితి తనకు అర్దమైందని, మరో సారి సీఎం జగన్‌తో సమావేశం అవుతానో లేదో నాకే తెలియదని,అందుకే మాట్లాడుతున్నానని,తప్పదు బాధ భరించాల్సిందేనని నాని చలోక్తిగా మాట్లాడారు.దాంతో అంటే రాజకీయాలు వదిలేస్తున్నారా? అంటూ ఒకరు వ్యాఖ్యానించగా నాని కుడా వ్యంగ్యంగా మాట్లాడారు.నాని తన రాజకీయ భవితవ్యం గురించి వ్యంగ్యంగా మాట్లాడినా ఆయన వచ్చే ఎన్నికల బరిలో ఉండరనే ప్రచారం జరుగుతుంది. రాజకీయాలను వైదొలగక పోయిన తన కుమారుడిని వచ్చే ఎన్నికల్లో అభ్యర్దిగా నిలపాలనే ఆలోచనతో ఉన్నట్లు ఇప్పటికే నియోజకవర్గంలో కథనాలు విస్తృతంగా వ్యాప్తిలో ఉన్నాయి.నాని రిటైర్‌మెంట్‌పై సెటరికల్‌గా మాట్లాడినా రాజకీయాల్లో ఇప్పుడది వాడివేడి చర్చగా మారింది.సభలో నాని సీఎం జగన్ దృష్టిలో పెట్టిన అంశాలపై ఆయన స్పందించారు. మెడికల్ కళాశాల వద్ద రూ.25 కోట్లుతో ఓవర్‌బ్రిడ్జి నిర్మాణానికి, రూ.3కోట్లుతో ఆరు కమ్యూనిటి హాల్ నిర్మాణానికి అంబేద్కర్ భవన అభివృద్దికి రూ.5కోట్లు కేటాయింపుకు సీఎం జగన్ సభాపూర్వకంగా ఆమోదం తెలిపారు. మరో 12 గ్రామాలకు సంబంధించి ఎంజాయ్‌మెంట్ సర్వే పూర్తి చేయిస్తామని, ఇళ్ళ స్థలాల పట్టాలు ఇస్తామని తెలిపారు.

# మార్గదర్శకాలు విడుదల

≫నాయకులతో చర్చలు జరిపారు,వారికి ఆమోదమైన రీతిలోనే ఇతర రాష్ట్రాల్లో అనుసరిస్తున్న విధానాలను పరిశీలించి చేస్తామన్నారు. అంతే కాకుండా సబ్జెక్ట్ టీచరులు సమస్య తలె త్తకుండా నిర్ణయం తీసుకుంటామని విద్యాశాఖ బొత్స ఉపాధ్యాయ సంఘాల నాయకులతో స్పష్టం చేసారు.బదిలీల ప్రక్రియలపై అనుమానాలు ఉంటే వెంటనే చెప్పాలన్నారు.న్యాయస్దానాలకు వెళ్ళిఇబ్బందులు కలిగించవద్దనివిజ్ఞప్తి చేసారు. ఈ క్రమంలో ఉపాధ్యాయుల బదిలీలపై ప్రభుత్వ మార్గదర్శకాలు జారీ చేసింది.

## వారం - వర్జ్యం

23-5-2023 మంగళవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
జ్యేష్ఠ మాసం, శుక్ల పక్షం, కార్తి కృత్తిక
చవితి రా.11-12; ఆరుద్ర ఉ.11-31
వర్జ్యం రా. 12-37 ల 02-21
రా.కా. మ.3-00 ల 4-30 వ
యమగండం ఉ.9-00 ల 10-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
రా.10-48 - 11-36

## వార్తాఫలం

**మేషం:** వాహన యోగం. స్త్రీలకు ఆరోగ్య సమస్యలుంటాయి.

**వృషభం:** ఆదాయానికి తగిన ఖర్చులుంటాయి. శుభ కార్యాల్లో పాల్గొంటారు.

**మిథునం:** అనుకోని ధన లాభం. స్త్రీలకు శుభ యోగం.

**కర్కాటకం:** గృహ యోగం. శుభ కార్యాలకు అధిక ధనం ఖర్చు చేస్తారు.

**సింహం:** క్రయ-విక్రయాలు లాభదాయకం. ఉద్యోగులకు ప్రశంసలు లభిస్తాయి.

**కన్య:** అకారణంగా ఆందోళన చెందుతారు. మిత్రులతో మనస్పర్థలు.

**తుల:** ఖర్చులు అధికం. అనుకున్నది సాధించలేకపోవచ్చు. సహనంతో ఉండండి.

**వృశ్చికం:** దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారం. చిన్ననాటి మిత్రులను కలుసుకుంటారు.

**ధనుస్సు:** ఆకస్మిక ధన లాభం. వ్యాపారులకు పోటీ అధికంగా ఉంటుంది.

**మకరం:** వ్యాపారులకు ఆశించిన ఫలితాలు ఉండకపోవచ్చు.

**కుంభం:** ఉద్యోగులకు బాగుంటుంది. అన్ని వ్యవహారాల్లో విజయం.

**మీనం:** వ్యాపారులకు సామాన్యం. ఉన్నతాధికారులను సందర్శిస్తారు.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# గిరిజనుల చెంతకే తిరుమల సేవలు

## ఏజెన్సీలో భక్తులకు శ్రీవారి దర్శనం ప్రారంభం, రంపచోడవరంలో ఆగమోక్తంగా శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ మహాసంప్రోక్షణ

**రంపచోడవరం, మే 22 ప్రభాతవార్త:** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం మండలంలో టిటిడి ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ ప్రాణప్రతిష్ఠోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి టిటిడి చైర్మన్ వైవి సుబ్బారెడ్డి దంపతులు ముఖ్య అతిథిగా పాల్గొని విగ్రహ ప్రతిష్ఠ, ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమాలు చేసారు. అనంతరం ఈ సందర్భంగా టిటిడి చైర్మన్ వై.వి సుబ్బారెడ్డి మాట్లాడుతూ సాక్షాత్తు దేశానికే కీర్తి ప్రతిష్టలు తీసుకొచ్చిన అల్లూరి సీతారామరాజు తిరిగిన ఈ ప్రాంతంలో అలానే ఎక్కువ శాతం గిరిజనులు ఉన్న ఈ ప్రాంతంలో కలియుగ ప్రత్యక్ష దైవం అయిన వెంకటేశ్వరస్వామిని తీసుకొచ్చి ఈ ప్రాంతంలో నివసించే గిరిజనులకు స్వామివారి దివ్య దర్శనం చేసుకొనేవిధంగా ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు మేరకు అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరంలో సుమారు రూ.8 కోట్ల వెచ్చించి ఈ ఆలయ నిర్మాణం చేపట్టడం జరిగిందని అన్నారు. ఈ ఆలయంలో ఈరోజునుండి ఈ ప్రాంతంలో ఉండే ప్రజలకు తిరుమలలో ఏవిధంగా అయితే దర్శనం కలుగుతుందో అదేవిధంగా అన్నివేలల స్వామివారి దర్శనం చేసుకోవచ్చని తెలిపారు. గిరిజనులు, మధ్యతరగతి ప్రజలు



తిరుమల వచ్చి స్వామివారిని దర్శనం చేసుకోవడానికి ఆర్థికంగా ఇబ్బంది పడతారు అనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి ఆదేశాలతో గిరిజనులకు చేరువలో ఏజెన్సీ ప్రాంతానికే స్వామివారిని తీసుకురావడం జరిగిందని తెలిపారు. అలాగే ఈ ప్రాంతంలో ఉండే గిరిజనులకు వివాహ శుభకార్యాలకు వివిధ కార్యక్రమాలు చేసుకోవడానికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా రూ.2 కోట్ల రూపాయలతో కళ్యాణ మండపం నిర్మాణం చేపడతామని తెలిపారు. అలాగే గత నెలలో మన్యంజిల్లా సీతంపేట అయిన గిరిజన ప్రాంతంలో కూడా పది కోట్ల రూపాయలతో స్వామివారి ఆలయ నిర్మాణం చేపట్టి, కళ్యాణ మండపం కూడ నిర్మించడమైనదని తెలిపారు. అలాగే ఈ కళ్యాణ మండపాలలో గిరిజనులు ఉచితంగానే కళ్యాణాలు చేసుకునేవిధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రతిరోజు తిరుమలలో స్వామివారికి ఏవిధంగా నైవేద్యాలు ప్రసాదాలు అందిస్తారో అదేవిధంగా ఇక్కడకూడా స్వామివారికి నైవేద్యాలు అందిస్తారని భక్తులకు ఉచితంగా ప్రసాదాలు అందించడం జరుగుతుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంపి మార్గాని భరత్, రంపచోడవరం శాసనసభ్యురాలు నాగులపల్లిధనలక్ష్మి, జేఈఓ వీరబ్రహ్మం, సిఈ నాగేశ్వరరావు, పిఠాపురం డా.రవి, మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు, రంపచోడవరం జెడ్పిటిసి పండా లక్ష్మి, యం.పి.పి బంధం శ్రీదేవి, సర్పంచ్ కుంజం వెంకటలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



## 28న భోగ శ్రీనివాసమూర్తికి ప్రత్యేక సహస్ర కలశాభిషేకం

**తిరుమల,మే 22 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆనందనిలయం సన్నిధిలో కొలువైన పంచబేరాలలో ఒకటైన భోగశ్రీనివాసమూర్తికి విశేష పూజలు నిర్వహించనున్నారు. 28వ తేదీ ఆదివారం ఉదయం 6గంటల నుంచి రాత్రి 8.30 గంటల మధ్య శ్రీవారి ఆలయంలోని బంగారువాకిలి చెంత భోగశ్రీనివాసమూర్తికి అర్చకస్వాములు ఏకాంతంగాప్రత్యేకంగా సహస్రకలశాభిషేకం నిర్వహించనున్నారు. 17 ఏళ్ళగా శ్రీవారి ఆలయంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు.

## శాస్త్రోక్తంగా గోవిందరాజ స్వామి ఆలయ మహాసంప్రోక్షణ, విశేష హోమాలు



**తిరుపతి,మే 22 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుపతిలోని శ్రీగోవిందరాజస్వామి ఆలయ మహాసంప్రోక్షణ కార్యక్రమంలో భాగంగా సోమవారం విశేష హోమాలు నిర్వహించారు. ఉదయం 8నుండి 11గంటల వరకు యాగశాలలో హోమగుండాలను వెలిగించి పుణ్యాహవచనం, విష్వక్సేనారాధన, కుంభారాధన, పంచగవ్యారాధన నిర్వహించారు. తరువాత ఉక్తహోమాలు, పంచసూక్త హోమాలు జరిగాయి. సాయంత్రం 6 నుండి రాత్రి 8.30గంటల వరకు యాగాలలో వైదిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద జీయర్ స్వామి, చిన్న జీయర్ స్వామి, ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాస దీక్షితులు, ఆలయ డిప్యూటీ ఇఒ. శాంతి, ఏఈఓ. రవి కుమార్, సూపరింటెండెంట్ మోహన్ రావు, టెంపుల్ ఇన్స్పెక్టర్ ధనుంజయులు పాల్గొన్నారు.



రాకెట్ ప్రయోగ కేంద్రం వద్ద యువికా విద్యార్థులు

## అంతరిక్ష కేంద్రంలో యువికా విద్యార్థులు

**శ్రీహరికోట (తడ), మే 22 ప్రభాతవార్త:** ఇస్రో ఆధ్వర్యంలో జరుగుతున్న యువ వైజ్ఞానిక కార్యక్రమం యువికా బృందం సోమవారం శ్రీహరికోటలోని అంతరిక్ష పరిశోధనలు, ప్రయోగ కేంద్రాలను సందర్శించారు. 56 మందితో కూడిన విద్యార్థుల బృందం సోమవారం శ్రీహరికోటలోని పలు ప్రాంతాలను సందర్శించి అంతరిక్ష పరిశోధనల గురించి తెలుసుకున్నారు. ముఖ్యంగా జిఎస్ఎల్వి ఎఫ్12ను త్వరలో ప్రయోగించనున్న సెకండ్ లాంచ్ ప్యాడ్ వద్ద విద్యార్థులు పరిశీలించారు. ఈ సందర్భంగా పలుచోట్ల వారు ఆనందంగా, ఉత్సాహంగా ఫొటోలు దిగి జ్ఞాపకాలను తమ వెంట తీసుకెళ్లారు. ఈ కార్యక్రమం ఇంకా కొన్నిరోజుల పాటు జరుగుతుందని ఇస్రో అధికారులు తెలిపారు.

## సాహితీవేత్త ఆచార్య కేతు విశ్వనాథరెడ్డి మృతి పట్ల గవర్నర్, సిఎం సంతాపం


**విజయవాడ,మే22, ప్రభాతవార్తప్రతినిధి:** ప్రఖ్యాత సాహితీవేత్త,విద్యావేత్త ఆచార్య కేతు విశ్వనాథరెడ్డి అకాల మృతిపట్ల ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి వేర్వేరు ప్రకటనల్లో తీవ్ర విచారం వ్యక్తం చేసారు.ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతి, సంతాపం వ్యక్తం చేసారు.అద్భుత రచనలు చేసిన కేతు విశ్వనాథరెడ్డి తెలుగు సాహిత్యానికి మణిమకుటమని వారు తమ తమ సంతాప సందేశాల్లో అభివృద్ధి పడ్డారు. రాష్ట్ర ప్రభుత్వ జాతీయ మీడియా ఇన్చార్జ్ దేవులపల్లి అమర్, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు,తెలుగు సంస్కృత అకాడమీ చైర్మన్ నందమూరి లక్ష్మీపార్వతి,ఏపీ అధికార భాషా సంఘం మాజీ అధ్యక్షులు డాక్టర్ మండలి బుద్ధ ప్రసాద్, నవ్యాంధ్ర రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి కలిమిశ్రీ తదితరులు కేతు విశ్వనాథరెడ్డి మృతి సంతాపం తెలిపారు.

# శివలింగం తొలగింపు, నంది చోరీ

## పనసకోనలో దారుణం

**శ్రీకాళహస్తి,మే 22 ప్రభాతవార్త:** పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తి చుట్టుపక్కల కొండ కొనల్లోనూ, దక్షిణకైలాసంగా ప్రసిద్ధిచెందిన 22 కిలో మీటర్లలో పురాతన కాలం నాటి శివలింగాలు, శివాలయాలు వెలసి ఉన్నాయి.అయితే కొంత కాలం గా కైలాసగిరి కొండకొనల్లో వెలసిన శతాబ్దాల నాటి శివాలయాలు శిథిల మయ్యాయి. అయితే శ్రీకాళహస్తీశ్వరాలయ ఎఇఒగా పని చేసిన ధనపాల్ కైలాసగిరి ప్రాంతాల్లోని శివాలయాలను జీర్ణోద్ధారణ గావించుటకు ప్రయత్నించారు. గతంలో పనస కోన లో పురాతన కాలం నాటి శివాలయం ఉంది. ఇక్కడకు జనం వెళ్ళే వారు కాదు.కేవలం శివరాత్రి, సంక్రాంతి సందర్భంగా నిర్వహించే గిరిప్రదక్షిణ' సమయంలో మాత్రమే జనం కనబడతారు. ఈ ప్రాంతాన్ని 'హర హర తీర్థం' అంటారు. ఈ కోనలో భక్తులు భక్తి భావంతో వెళ్ళి 'హరోం హర' అంటే నీరు జల జల రాలుతుంది.

**ఆగస్త్యమహాముని సంచరించిన ప్రాంతం:** శ్రీకాళహస్తి పరిసరాల్లోని కైలాసగిరుల్లో మహాముని ఆగస్త్యమహాముని తపస్సు చేసుకుంటూ ఇక్కడ తనుపూజలు చేసుకొనుటకు వీలుగా శివాలయాలు నిర్మించుకున్నట్లు స్థల పురాణాన్ని బట్టి తెలుస్తుంది.అయితే కాలక్రమంగా ఈ ప్రాంతాల్లో జన సంచారం లేకపోవటంతో ఆలయాలు శిధిలావస్థకు చేరుకున్నాయి.ఇక్కడి ఆలయాల జీర్ణోద్ధారణకు గాను గతంలో ఇక్కడ ఎఇఒగా పని చేసిన ధనపాల్



పనసకోనలోని శివాలయంలోని శివలింగాన్ని తొలగించిన దృశ్యం

ఆలయ ఇఒలను ఒప్పించి జీర్ణోద్ధారణకు చర్యలు తీసుకున్నారు. ఇఒగా రెండేళ్ళ క్రితం ఇక్కడ పని చేసిన చంద్రశేఖర్‌రెడ్డి హయాంలో పనస కోనలోని శివాలయాన్ని బాగు చేయటానికి టెండర్లు పిలిచారు. వర్షాకాలంతో రోడ్డు నిర్మాణాలు సాధ్యం కాలేదు. ఇక్కడ మంచినీటి సదుపాయానికి బోరు కూడా ఏర్పాటుచేసారు. తరువాత వచ్చిన ఇఒ పెద్దిరాజు హయాంలో కూడా ఎఇఒ ధనపాల్ ప్రయత్నాలు చేసారు.కానీ ఇఒ, ఎఇఒలు బదలీలు కావటంతో ఈ ప్రతిపాదనలు మూల పడ్డాయి.

**మూల విరాట్టును తవ్వేసిన దుండగులు:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న పనస కోనలో పురాతన కాలం నాటి శివాలయాన్ని మరే ఉద్దేశ్యంతోనూ మూల విరాట్టును తొలగించారు. అక్కడ శివలింగాన్ని తొలగించారు. లింగం కింద నిధులున్నాయని భావించారేమో? తొలగించారు.ఈ ఆలయానికి ముందు ప్రతిష్టించిన' నంది రాతి విగ్రహాన్ని' తొలగించి తీసుకెళ్ళారు. ఇలా దేవస్థానంకు అనుబం ధంగా ఉన్న ఆలయాన్ని అందులోని లింగాన్ని తొలగించినా పట్టించుకునే దిక్కులేదు. ఇంతటి నిర్లక్ష్యమా? అని ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు.

# సిలికా అక్రమ దోపిడీకి అడ్డే లేదు: సోమిరెడ్డి

**చిల్లకూరు, మే 22, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం సిలికా అక్రమ దోపిడికి అడ్డే లేదని మాజీ మంత్రి టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. సోమవారం గూడూరు మాజీ ఎమ్మెల్యే డా. పాశం సునీల్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లాలో వున్న టిడిపి నాయకులతో కలిసి చిల్లకూరు మండలంలోని సిలికా డంపింగ్ యార్డులు, సిలికా మైన్‌లను పర్యటించారు. అనంతరం పల్లవోలు గ్రామంలో రైతులతో ఏర్పాటు చేసిన సమావేశం నిర్వహించి అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో జగనన్న దోపిడి రాజ్యం నడుస్తుందన్నారు. చిల్లకూరు, కోట మండలాల్లో సిలికా మైన్లు మొదలుపెట్టినప్పటి నుంచి ఇప్పటి వరకు ఇలాంటి భారీ దోపిడి జరగలేదన్నారు. గతంలో 73 మందికి సిలికా మైన్ అనుమతులు ఉండేవని వాటి ఆధారంగా వందలాది మంది జీవనం సాగించేవారని అన్నారు. ఈ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి ఓ కంపెనీ వారికి 30 రూపాయిలకు టన్ను ఇసుకను రైతుల వద్ద నుంచి కొనుగోలు చేస్తున్నారని ఇతర రాష్ట్రాలలో 1470 రూపాయిలకు టన్ను అమ్ముకుని సొమ్ము చేసుకుంటున్నారని ఇలాంటి దోపిడి దారులను ఎక్కడా చూడలేదన్నారు. బ్రోకర్లు ద్వారా వేల కోట్ల రూపాయిలు దోచుకుంటున్నారన్నారు. రాష్ట్రంలో ఎక్కడ అవినీతి జరగలేదని ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి పదే పదే చెబుతున్నారని రాష్ట్ర ప్రభుత్వానికి దమ్ము, ధైర్యం ఉంటే సిలికా మైన్లు వద్దకు వచ్చి విచారించాలన్నారు. అదే విధంగా పల్లవోలు గ్రామంలో దళిత కుటుంబాలు ప్రభుత్వ భూమిని ఎన్నో సంవత్సరాలు నుంచి సాగు చేసుకుంటున్నారని ఇప్పుడు ఓ కంపెనీ వారు దళిత భూముల్లోకి ప్రవేశించి సర్వేలు నిర్వహించడంతో దళితులు అడ్డుకోవడం జరిగిందని అడ్డుకున్న 34 మంది దళితులపై ప్రభుత్వ అండతో కేసులు నమోదు చేయడం బాధాకరమన్నారు. అదే విధంగా ప్రభుత్వ భూములు సొనకాలువ గట్లు పై యదేచ్ఛగా అక్రమ సిలికా తరలిస్తున్నారని వారు మండిపడ్డారు. ఒక్కొక్క డంపింగ్ యార్డు వద్ద లక్షల టన్నులు ఇసుక దంప్ చేసుకుని సొమ్ము చేసుకుంటున్నారన్నారు. సిలికా మైన్లు ప్రతిపక్ష పార్టీలు పరిశీలించేందుకు రావడంతో ముందుగా పసికట్టిన అక్రమ దోపిడి దారులు మైన్లో యంత్రాలు, లారీలు లేకుండా చేయడం వంటి విషయం ఆశ్చర్యకరంగా వుందన్నారు. తెలుగు దేశం పార్టీతో పాటు జనసేన పార్టీ, సిపిఎం , సిపిఐ నాయకులు ఉమ్మడిగా అవినీతిని అడ్డుకుంటామన్నారు. అదే విధంగా పుల్లుగుంటపాల్యెం గ్రామస్తులు ప్రభుత్వ భూములు సాగు చేసుకుంటుంటే అక్కడ కూడా అధికార పార్టీ నాయకులు అండదండలతో అక్రమంగా సిలికాను తరలిస్తున్నారన్నారు. ఏపిఐఐసి పరిశ్రమలకు కేటాయించిన భూముల్లో కూడా సిలికాను దోచుకోవడం చాలా భాదాకరమన్నారు. అక్రమాలు అరికట్టకపోతే న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామన్నారు. అనుమతులు వున్న ఓనర్లకు, దళితలకు, పేదలకు అన్యాయం జరిగితే ఉపేక్షించేది లేదని అన్నీ పార్టీలు ఏకంగా పోరాటం చేస్తామన్నారు. ఒక్కొ సిలికా మైన్‌లో 5 నుంచి 10 మీటర్లు లోతుకు సిలికా త్రవ్వడంతో భూగర్భ జలాలు ఇంకిపోయి త్రాగు, సాగు నీరు లేక ఇంకిపోయే పరిస్థితి వుందని రాబోయే యువతకు ఉపాధి, పంటలు లేక ఇతర దేశాలకు వెళ్ళాల్సిన పరిస్థితి నెలకొనివుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మాజీ మంత్రి పనబాక లక్ష్మి, తెలుగు దేశం పార్టీ మాజీ ఎమ్మెల్యేలు పురగుండ్ల రామకృష్ణ, నెలవల సుబ్రమణ్యం, సీనియర్ నాయకులు అజీజ్, సతీష్ రెడ్డి, గుండాల లీలావతి, ఉచ్చూరు వెంక టేశులు రెడ్డి, కాలేష, తీగల సురేష్, రమణయ్య, శ్రీపతి బాబు, సన్నారెడ్డి వెంకటరమణారెడ్డి, ఎదనపర్తి భాస్కర్ రెడ్డి, గుడుమల గోపాల్, పార్టీ కార్యకర్తలు, నాయకులు, రైతులు పాల్గొన్నారు.



సిలికా డంపింగ్ యార్డులను పరిశీలిస్తున్న సోమిరెడ్డి

# మృత్యుంజయునికి కోటి దండాలు

## స్వామి అమ్మవార్లకు నిత్యోత్సవం

**శ్రీకాళహస్తి,మే22 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయం సోమవారం భక్తులతో కిటకిట లాడింది. శ్రీకాళహ స్తీశ్వరాలయం కంచుగడప నుంచి ప్రవేశిస్తే మొదట దర్శనమిచ్చేది గురు దక్షిణామూర్తి. కుడివైపు చూస్తే మృత్యుంజయస్వామి ప్రతిష్టిత లింగం దర్శనమిస్తుంది. ఎడమవైపు నిత్యకళ్యాణోత్సవం దర్శనమిస్తుంది. ఇక సోమవారం ఆలయంలో నిత్యోత్సవం ప్రత్యేక ఆకర్షణ. భక్తులకు పండగే పండగ అన్నట్లు ఉంటుంది.ముఖ్యంగా సోమవారం ఉదయం నుంచి ఆలయంలో ఎటు చూసినా భక్తులు అభిషేకాల్లో పాల్గొనటానికి' పరుగులు తీస్తుంటారు.ఆలయంలో సోమవారం శివయ్యకు ప్రీతి పాత్రమైన రోజు కాబట్టి దూర ప్రాంతాలు పొరుగు రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు అభిషేకాలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారు.దాంతో శివయ్యకు విశేష సంఖ్యలో అభిషేకాలు నిర్వహించారు.కాగా ఆలయంలో నిత్యకళ్యాణం పచ్చ తోరణంలా పూజలు అభిషేకాలు నిర్వహించబడుతుంది. ఓ వైపు స్వామి అమ్మవార్లకు అభిషేకాలతో పాటు రాహుకేతుదోష నివారణ పూజలు, శనీశ్వరునికి ప్రత్యేకాభిషేకాలు, ఇకస్వామి అమ్మవార్లకు నిత్యకళ్యాణం, మృత్యుంజయస్వామికి అభిషేకాలతో పునీతమౌతుంది.

**మృత్యుంజయస్వామికి ప్రత్యేకాలంకారాలు:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన మృత్యుంజయస్వామికి సోమవారంప్రత్యేకాభిషేకాలు,అలంకారాలు నిర్వహించారు. ఆలయంలో వారంలో ప్రతి రోజూ ఏదో ఉత్సవం నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో సోమవారం ఉదయం నుంచి అంగరంగ వైభవంగా పూజలు నిర్వహించారు.ఇక్కడి మృత్యుంజయ స్వామి ఆలయంలో వర్షాభావంతో ఈ ప్రాంతాలు తల్లడిల్లుతున్నపుడు ఇక్కడ స్వామికి పూజలు నిర్వహించే వారు.ఎవరైనా ప్రాణాపాయ స్థితిలో ఉన్నపుడు నివృత్తి కోసం పూజలు నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో సోమవారం శివయ్యకు ప్రీతిపాత్రమైన రోజు కాబట్టి షోడషాభిషేకాలు నిర్వహించారు. స్వామికి పాలు, పంచామృతం, చందనం, విభూది, పచ్చకర్పూరంతో అభిషేకాలు నిర్వహించారు. ఈ అభిషేకాలకు భక్తుల నుంచి విశేష స్పందన వచ్చింది.అనంతరం పలు రకాల సుగంధ పరిమళపుష్పాలు, గజమాలలు, వెండి నాగాభరణలతో శోభాయమానంగా అలంకరించి ధూప, దీపనైవేద్యాలను మహామంగళ హారతులిచ్చారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొనిస్వామి వారిని దర్శించుకున్నారు.



మృత్యుంజయస్వామికి విశేష అలంకరణ

**నిత్యకళ్యాణం భక్తుల సంబరం:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో ప్రవేశిస్తే ఎనలేని మధురానుభూతి కల్గుతుంది.ఇక్కడి ఆలయ నిర్మాణామో స్వామి అమ్మవార్ల మహాత్మ్యమో కాని ఆలయంలోని కంచుగడప దాటితే ఇక బయటి ప్రపంచం గుర్తుకురాదు. ఆధ్యాత్మిక చింతక కల్గుతుంది. ఇక ఆలయంలో ప్రవేశిస్తూనే ఎదురుగా చిన్మయముద్ర కల్గిన గురు దక్షిణామూర్తి దర్శనం లభిస్తుంది. ఇక ఎడమవైపును ఆకాశ గణపతి, ఆకాశ గంగ దర్శనం లభిస్తుంది. పక్కనే స్వామి అమ్మవార్ల వినరగహాలను ఏర్పాటు చేసి నిత్యకళ్యాణం నిర్వహిస్తున్నారు. సోమవారం ఆలయంలోని స్వామి అమ్మవార్ల నిత్యకళ్యాణోత్సవానికి విశేష స్పందన వచ్చింది.గణపతి పూజలు, నవగ్రహ పూజలు, యజ్ఞోపవేత పూజలు, మాంగల్యధారణ కార్యక్రమూలు నిర్వహించారు.

# ప్రతి అధికారి జిల్లా అభివృద్ధికి పాటు పడాలి

## వైఎస్ఆర్, అన్నమయ్య జిల్లాల సర్వసభ్య సమావేశంలో జెడ్పీ చైర్మెన్ ఆకేపాటి అమర్‌నాథరెడ్డి, మంత్రి ఆదిమూలపు

**కడప, మే 22, ప్రభాతవార్త ప్రతినిధి:** రాజకీయాలకు అతీతంగా నాయకులు, అధికారులు జిల్లా సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం దిశగా అడుగులు వేసి ప్రజలకు మెరుగైన పాలన అందించాల్సిన అవసరం ఎంతైన ఉందని జిల్లా జెడ్పీ చైర్మెన్ ఆకేపాటి అమర్‌నాథరెడ్డి, జిల్లా జిల్లా ఇన్‌చార్జీ మంత్రి ఆదిమూలపు సురేష్‌లు అభిప్రాయపడ్డారు. సోమవారం ఉదయం స్థానిక ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో జెడ్పీ చైర్మెన్ అధ్యక్షతన వైఎస్ఆర్, అన్నమయ్య జిల్లాల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సర్వసభ్య సమావేశానికి వైఎస్ఆర్ జిల్లా కలెక్టర్ వి. విజయ రామరాజుతో పాటు జిల్లా ఇన్‌చార్జీ మంత్రి ఆది మూలపు సురేష్, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎస్‌బి అంజాద్‌భాషా ఎమ్మె ల్సీలు రామ సుబ్బారెడ్డి, రామ గోపా ల్‌రెడ్డి, సి. రామచం ద్రయ్య, ఎమ్మెల్యేలు పి. రవీంద్రారెడ్డి, డాక్టర్ సుధ, మేడా మల్లికార్జునరెడ్డి, జిల్లా సంయుక్త కలెక్టర్ గణేష్‌కుమార్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు నాగార్జునరెడ్డి, రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ చెర్మెన్ పులి సునీల్‌కుమార్, రాష్ట్ర నూర్ భాషా దూదేకుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మెన్ ఎ. ఫక్రుబీ, డెడ్పీటీసీలు, ఎంపీటీసీలు,ఎంపిపిలు, వివిధ అధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో డెడ్పీ చెర్మెన్ ఆకేపాటి అమర్‌నాథరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశయాలకు అనుగుణంగా వైఎస్ఆర్ జిల్లాను రాష్ట్రంలోను ఆదర్శంగా తీర్చి దిద్దడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. జిల్లా ఇన్‌చార్జీ మంత్రి ఆధిమూలపు సురేష్ మాట్లాడుతూ ఇప్పవరకు చేపట్టిన అన్ని అభివృద్ధి పనులకు సంబందించి ప్రభుత్వం అన్ని రకాల బిల్లులను ప్రణాళిక ప్రకారం క్లియర్ చేయడం జరుగుతుందని, ఇంకానూ పెండింగ్ ఉంటే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళతామన్నారు. ఉప ముఖ్యమంత్రి ఎస్‌బి అంజాద్‌భాషా మాట్లాడుతూ రాష్ట్రంలో కడప జిల్లాకు ప్రత్యేక స్థానం ఉందని అన్ని రంగాల్లో మన జిల్లాను మెరుగ్గా అభివృద్ధి చేసే దిశగా ప్రతి ఒక్కరూ అని చేయాలన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆర్థిక గడ్డు పరిస్థితుల్లోను సంక్షేమ, అభివృద్ధి ఫలాలను ప్రతి ఒక్కరికి అందించాలన్నారు సర్వసభ సమావేశంలో లేవనెత్తిన సమస్యలను సంబంధిత శాఖల అధికారులు బాధ్యతగా తీసుకొని పరిష్కారం చేపాలన్నారు. వైఎస్ఆర్ జిల్లా కలెక్టర్ వి. విజయరామరాజు సర్వసభ్య సమావేశంలో లేవనెత్తిన అంశాలని పరిశీలించి వచ్చే సమావేశం నాటికి అన్ని సమస్యలను పరిష్క రించేందుకు కృషి చేస్తామన్నారు. వ్యవసాయశాఖ, ఉధ్యానశాఖ, పశుసం వర్ధకశాఖ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, విద్యాశాఖ, సమగ్ర శిక్షశాఖ, మహిళాభివృద్ధి, శిశు సంక్షేమశాఖ, హౌసింగ్ శాఖ విభాగం, డా ్వమా ప్రాజెక్టు ద్వారా, రోడ్లు భవనాలశాఖ, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం, డిఆర్డీఏ ప్రాజెక్టు, సాంఘిక సంక్షేమశాఖ, బీసీసంక్షేమశాఖ, పౌరసరఫరాలశాఖలపై సర్వసభ్య సమావేశంలో చర్చించి సమస్యల పరిష్కారం కోసం కృషిచేస్తామని అధికారులు,నాయకులు తెలిపారు.



సోమవారం వైఎస్ఆర్, అన్నమయ్య జిల్లాల సర్వసభ్యసమావేశంలో మాట్లాడుతున్న మంత్రి ఆదిమూలపు సురేష్



## కంచి పీఠాధిపతి విజయేంద్ర సరస్వతి సేవలో మంత్రి పెద్దిరెడ్డి

**తిరుమల,మే 22ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సోమవారం ఉదయం తిరుపతిలోని కంచిమఠంలో విడిది చేసిన కంచిపీఠాధిపతి విజయేంద్రసరస్వతిని దర్శించుకున్నారు. మర్యాదపూర్వకంగా స్వామివారిని కలిసి పుష్పఫలాలనుబహూకరించారు.స్వామివారి ఆశీస్సులందుకున్నారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు ఎంపి రెడ్డప్ప, పూతలపట్టు ఎమ్మెల్యే ఎంఎస్ బాబు ఉన్నారు.

## రైల్వే లోకో రన్నింగ్ సిబ్బందికి పదోన్నతులు

**గుంతకల్లు రైల్వే, మే 22 ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ పరిధిలో ఖాళీగా ఉన్న మెయిల్/ఎక్స్‌ప్రెస్ లోకో పైలెట్ పోస్టులకు అర్హులైన 15 మంది పాసింజర్ లోకో పైలట్‌లకు మెయిల్/ఎక్స్‌ప్రెస్‌లోకో పైలట్‌లుగా పదోన్నతులు కల్పించి ఎక్కడి వారికి అక్కడే పోస్టింగ్‌లు ఇచ్చారు. ఎ.శ్రీనివాసులు, వై. మధన్‌మోహన్‌రెడ్డి, జి.భరద్వాజ్, ఆర్.మోహన్, పి.వి.రామకృష్ణ, ఎన్.వెంకటేశ్వర్లు,జె.రవిబాబు, నాగమల్లారెడ్డి యస్.కె.అహ్మద్‌బాషా, కెఎన్.మధుసూధన్, ఎస్.శ్రీకాంత్, ఎస్.ఈశ్వరయ్య, బి.రాజశేఖర్, యం.నాగరాజునాయక్, డి.నరసింహులకు మెయిల్/ఎక్స్‌ప్రెస్ లోకో పైలట్‌లుగా కొనసాగుతున్న ఇద్దరికి అడ్మినిస్ట్రేటివ్ గ్రౌండ్స్‌లో ధర్మవరం కోచింగ్ డిపోకు బదలీ చేసినట్లు అధికారులు తమ ఆఫీస్ ఆర్డర్‌లో పేర్కొన్నారు.

## జీవవైవిధ్యాన్ని పునర్నిద్దాం: మంత్రి పెద్దిరెడ్డి

**తిరుపతి,మే 22ప్రభాతవార్తప్రతినిధి:** జీవనమనుగడ ప్రశాంతంగా కొనసాగాలంటే మనచుట్టు ఉన్న పరిసరాలలో పచ్చదనాన్ని పెంపొందించాలని, తద్వారా జీవవైవిధ్యాన్ని పునఃనిర్మించటంతోపాటు రాబోయే తరాలకు ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని అందిచవచ్చని రాష్ట్ర విద్యుత్ ,అటవీ, భూగర్భ గనులశాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఉద్ఘాటించారు. సోమవారం తిరుపతిలోని ఎస్వీ వెటర్నరీ ఆడిటోరియంలో అంతర్జాతీయ జీవవైవిధ్య దినోత్సవం 2023 నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి మానవాళి మనుగడకు జీవవైవిధ్య పరిరక్షణ అవసరం అని పిలుపునిచ్చారని ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జీవవైవిధ్య మండలి ఆధ్వర్యంలో కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రవిద్యుత్,అటవీ, భూగర్భ గనుల శాఖమంత్రి మాట్లాడుతూ జీవవైవిధ్యచట్టం 2002,జాతీయ హరిత ట్రిబ్యునల్ జారీచేసిప ఉత్తర్వుల ప్రకారం 2006లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జీవవైవిధ్యమండలి ఏర్పాటు చేసి రాష్ట్ర ,జిల్లా మండలి,పంచాయితీ స్థాయిలలో ప్రజాజీవవైవిధ్యరిజిస్టర్‌లను సిద్ధంచేశామని వివరించారు. జీవవైవిధ్యానికి సంబంధించి వివిధ అంశాలపై లఘుచిత్రాలను, ప్రచురణలు, పోస్టర్‌లు,మెటీరియల్స్,పుస్తకాలను ప్రచురించి గ్రామస్థాయి వరకు అవగాహన కల్పిస్తున్నామన్నారు.మన జీవన మనుగడకు మొక్కలు,జంతువులు ప్రముఖపాత్ర పోషిస్తున్నాయని ఇంటింటికి ఔషధమొక్కలను ఎంపిణీ,నర్సరీల ద్వారా వాటిని అభివృద్ధిచేయడం జరిగిందని తెలపారు.జీవవైవిధ్యపార్కులు, మ్యూజియంలు,జీవవైవిధ్య వారసత్వ ప్రదేశాల అభివృద్ధి చేసి అనుకున్న లక్ష్యాలను చేరుకోవడంతోపాటు సురక్షితమైన,సుస్థిరమైన జీవవైవిధ్యాన్ని సాధించేందుకు సమిష్టి కృషిచేయాలని సూచించారు.అంతకుముందు ఈ కార్యక్రమంలో ఏర్పాటుచేసిన వివిధ ఎగ్జిబిషన్ స్టాల్స్‌ను ఆయన సందర్శించారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు పార్లమెంట్ సభ్యులు రెడ్డెప్ప,బోర్డు చైర్మన్ బిఎంకెరెడ్డి,అడిషనల్ పిసిసిఎఫ్ కె గోపీనాధ ,టిటిడి బోర్డు సభ్యుడు పోకల అశోక్ కుమార్, ఆచార్య సర్జన్ రావు, రిజిస్ట్రార్ రవి,జూక్యురేటర్ సెల్వం,సిఎఫ్‌వో నాగేశ్వరరావు,ఎసిఎఫ్ నాగభూషణం, బయోట్రిం డిఎఫ్‌వో యశోదబాయి,డిఎఫ్‌వో సతీష్,చిత్తూరు,అన్నమయ్య,తిరుపతి జిల్లాల జీవవైవిధ్యమండలి అన్ని స్థాయి సభ్యులు పాల్గొన్నారు.

## శరత్‌బాబు మృతికి ముఖ్యమంత్రి జగన్ విచారం

**విజయవాడ,మే22, ప్రభాతవార్తప్రతినిధి:** విలక్షనటుడు శరత్‌బాబు మృతి పట్ల ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేసారు. సీఎంవో నుంచి విడుదలైన ఒక ప్రకటనలో శరత్‌బాబు తెలుగు పలు చలనచిత్రాల్లో అద్భుత నటనను ఆవిష్కరించారన్నారు.పాత్రలో ఇమిడి నటించే శరత్‌బాబు మరణం తెలుగు చలనచిత్ర రంగానికి ఆశనిపాతమన్నారు.ఆయనకు ఆత్మశాంతి కల గాలని దేవున్ని ప్రార్దిస్తున్నట్లు తెలిపారు.శరత్‌బాబు మృతికి రంగస్థల ప్రముఖులు, చలనచిత్ర నటుడు ప్రసాద్,సినీనటి అన్నపూర్ణ తీవ్ర విచారాన్ని వ్యక్తం చేశారు.


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
ప్రజారోగ్యం మరియు మునిసిపల్ ఇంజనీరింగ్ విభాగం
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన
నిట్ నెం.NRT/డివిజన్/నవరత్నాలు/DB/JTO/2020, తేది: 20.05.2023, పని పేరు: నరసారావు పేట మునిసిపాలిటీ ఇక్కుర్తి వద్ద హౌసింగ్ లేఅవుట్ల నిర్మాణ కార్యక్రమాలకు తాత్కాలిక నీటి సరఫరా ఏర్పాటు, అంచనా విలువ: రూ.17.78 లక్షలు, బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడింగ్ ప్రారంభం: 23.05.2023 ఉ.11.00 గం, బిడ్ డాక్యుమెంట్‌ల డౌన్‌లోడింగ్ ముగింపు తేది: 05.06.2023 సా.4.00 గం, బిడ్స్ స్వీకరణకు చివరి తేదీ, సమయం: 05.06.2023 సా.5.00 గం. తదుపరి వివరాలకు www.eprocurement.gov.in ను దర్శించండి. ఫోన్ నం.9849906229. సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (PH) స్పెషల్ డివిజన్, నరసారావుపేట
DIPR.No.9557/CL/Advt/1/1/2022-23, తేది: 22.05.2023

వార్త


ప్రజలు విధానాలు విడనాడినప్పుడు రాజులు నియంతలుగా మారుతారు.

- ఎడ్మండ్ బర్క్

# రైతు బతుకుతో ఆటలాడొద్దు


బాధపడటమే తప్ప బాధించటం తెలియని రైతన్నలు ఇటీవల కాలంలో సహనం, ఓర్పు సన్నగిల్లి ఆందోళనల బాట పడుతున్నారు. తమకు ఎంతనష్టం జరిగినా, ఎంతగా మోసగించినా తమలో తాము కుళ్లి కుళ్లి మనసులోనే బాధలు భరించి చివరకు ప్రాణత్యాగం చేయడానికైనా సిద్ధపడతారే తప్ప తమను దగా చేసిన వారిపై కక్ష కట్టి దాడులు చేసేందుకు సాహసించక పోయేవారు. పంటకు గిట్టుబాటు ధరలు రాకపోయినా కొన్ని సందర్భాల్లో కనీసం పంటను మార్కెట్‌కు తీసుకొచ్చిన ఖర్చులు కూడా రాకపోయినా రోడ్లపై పారబోసి తమ ఖర్మకు తాము బాధపడుతూ మౌనరోదనతో ఇంటిముఖం పట్టేవారు. అప్పుడప్పుడు కట్టలు తెంచుకున్న ఆగ్రహాన్ని, ఆవేశాన్ని అదుపు చేసుకోలేని దశలో వున్న రైతులకు కొందరు రాజకీయ నాయకులు ఇచ్చిన ప్రోత్సాహంతో రోడ్లపైకి వచ్చినా ప్రశాంతంగానే నిరసన కార్యక్రమాలు చేసేవారు. కానీ ఇటీవల కాలంలో ఇలా రోడ్ల పైకి రావటం, నిరసనలు-ధర్నాలు తెలిపేందుకు రైతులు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారు. అవి ఎక్కడికక్కడ జరుగుతున్నాయి. దేశ వ్యాప్తంగా అధిక శాతం మార్కెట్లలో దళారులదే రాజ్యం. కొలతల్లో మోసం, ధరలు నిర్ణయించడంలో దగా. ఒకటేమిటి.. ఎక్కడ వీలైతే అక్కడ చేతివాటం ప్రదర్శించేందుకు దళారులు నిత్యం పొంచి వుంటూనే వున్నారు. రైతులు మోసపోతూనే వున్నారు. మోసపోయే వారు వున్నంత కాలం మోసం చేసేవారు ఉన్నారన్నట్టే ఈ దళారీ వ్యవస్థ వున్నంత కాలం రైతులకు ఈ బాధలు తప్పవు. ప్రభుత్వం కొనుగోలు చేసేందుకు సిద్ధమైనా ఏదో ఒక కారణం చూపి కొందరు అధికారులతో లాలూచీ పడి రైతులకు ప్రభుత్వం ప్రకటించిన కనీసధర రాకుండా చూడగలుగుతున్నారు. కొన్నిసార్లు రైతులు విధిలేని పరిస్థితుల్లో దళారులు నిర్ణయించిన రేట్లకు వారికి అప్పగించాల్సిన పరిస్థితులు కొనసాగుతున్నాయి. ఇప్పుడు తాజాగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో గత మూడు నెలలుగా కురిసిన వర్షాలతో ధాన్యం ఒక్కసారి కాదు, రెండు మూడు సార్లు తడిసిపోయాయి. ఈ తడిసిన ధాన్యాన్ని పూర్తిగా కొంటామని తెలంగాణ ప్రభుత్వం ప్రకటించినా వాస్తవంగా క్షేత్ర స్థాయిలో పూర్తిగా ఆచరణకు నోచుకోవడం లేదు. తేమశాతం ఎక్కువగా ఉందంటూ కోతలు పెడుతున్నారు. అంతేకాదు, తరుగు కింద పది, పదిన్నెండు కిలోలు క్వింటాలుకు తీస్తుండటంతో రైతులు లబోదిబోమంటున్నారు. అసలే గిట్టుబాటు కావడంలేదు, దీనికితోడు కోతలు, ఈ తరుగులతో రైతుల పరిస్థితి అగమ్యగోచరంగ మారుతున్నది. ధాన్యాన్ని తరలించేందుకు సరైన ఏర్పాట్లు చేయకపోవడంతో కొన్ని ప్రాంతాల్లో రైతులు స్వయంగా తమ వాహనాలతో మిల్లింగ్ కేంద్రాలకు తరలిస్తున్నారు. తెలంగాణలోని మహబూబాబాద్ జిల్లా చిన్న గూడూరు మండలం విస్సంపల్లి గ్రామానికి చెందిన ఒక రైతు మూడు ఎకరాల్లో పండించే ధాన్యాన్ని పిఏసీఎస్ కేంద్రంలో విక్రయించారు. ప్రభుత్వ అధికారుల సూచన మేరకు పెద్ద నాగారం స్టేజీ వద్ద వున్న ఓ రైస్ మిల్లుకు తన ట్రాక్టరులో ఈ నెల 19న తరలించారు. అయితే ఆ రైస్ మిల్లుయజమాని తమకు ఆ ధాన్యాన్ని కేటాయించలేదని, దిగుమతి చేసుకొనే ప్రసక్తే లేదని తెగేసి చెప్పారు. తిరిగి కొనుగోలు కేంద్రం వద్దకు వెళ్తే వారు అదే మిల్లుకు వెళ్లాలని సూచించారు. మళ్లీ అదే రైస్‌మిల్లు వద్దకు వెళ్లి ఎంత ప్రాధేయపడినా దిగుమతి చేసుకునేందుకు నిరాకరించడంతో తన ట్రాక్టరులోని వడ్ల బస్తాల్లో ఎనిమిది బస్తాలను రోడ్డుపై వేసి మిల్లు గేటు ఎదుటనే దహనం చేసి ఆందోళనకు దిగారు. ఇలా ఒక రైతుకాదు, ఎందరో అన్నదాతలు తాము పండించిన పంటలు అమ్ముకునేందుకు పడుతున్న ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు. కొందరు దళారులు రైతుల జీవితాలతో ఆటలాడుకొంటున్నారు. ఆ బాధలు భరించలేక మరొక పక్క ఖరీఫ్ సాగు ముందుకు వస్తున్న దశలో ఆవేదనతో ఆందోళనకు దిగుతున్నారు. రోడ్లపైకి వచ్చి నిరసనలు, రాస్తారోకోలకు స్వచ్ఛందంగా దిగుతున్నారు. రైతు సమస్యలు ఒక్క తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోనే కాదు, దేశవ్యాప్తంగా ఇబ్బడి ముబ్బడిగా ఉన్నాయి. ఎన్నిసమస్యలున్నా, ఎంతటి సంక్షోభం వున్నా భారత్‌లో ఇప్పటికీ వ్యవసాయాధారంగా బతికేవారే అధిక సంఖ్యలో వున్నారు. ఇంత పెద్ద జనాభాకు కావలసిన పంటలో వారి చెమట పుణ్యమేననే వాస్తవాన్ని అందరం గుర్తుంచుకోవాలి. వ్యవసాయ విస్తీర్ణం పెరిగేకొద్దీ రైతులకు కష్టాలు కూడా పెరిగిపోతున్నాయి. ఏడాదికేడాదికి కుంగిపోతున్నారు. ఇప్పటికైనా వ్యవసాయ రంగానికి ఈ పరిస్థితి ఎందుకు దాపురిస్తున్నదో? లోపాలు ఎక్కడున్నాయో? వాటిని ఎలా అధిగమించాలి? తదితర అంశాలపై ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా పరిశీలించాల్సిన తరుణమిది. అప్పు లేని రైతు లేడు. ఆత్మహత్యల్లో కూడా రైతన్నలే అగ్రస్థానంలో ఉన్నారు. విత్తనం దగ్గర నుంచి విక్రయించే వరకు అన్నీ కష్టాలే. అన్ని స్థాయిల్లో దోపిడికి గురవుతున్నారు. ఒక రకంగా చెప్పాలంటే రైతులు నిలదొక్కుకోవడానికి కావలసిన రాయితీలు, దయాదాక్షిణ్యాలు కాదు. సరైన సాంకేతిక సలహా, వ్యవస్థాపరమైన సహాయ సహకారాలు కావలసిన మేరకు వారికి అందడం లేదు. కర్షకులు మోసాలకు గురికాకుండా చేసిన చట్టాలువారిని రక్షించలేకపోతున్నాయి. రైతులమీద నిజంగా చిత్తశుద్ధి వుంటే రాజకీయ ప్రయోజనాలకోసం తాత్కాలిక పథకాలు సరే, వ్యవసాయ రంగాన్ని ఈ సంక్షోభం నుంచి గట్టెక్కించే శాశ్వత పథకాలకు రూపకల్పన చేయాలి. చట్టాలు చేయడమే కాదు, అవి ఏ మేరకు అమలవుతున్నాయో పరిశీలించాల్సిన అవసరం కూడా ఉంది.

శాస్త్ర పండితుడైనప్పటికీ లోకజ్ఞానం లేకుంటే మూర్ఖునితో సమానమే.



చాణక్యుడు

రాజకీయంగా రూపొందించే పథకాలు చాలా వరకు హాస్యాస్పదమైనవే.



శామ్యూల్ జాన్సన్

## ప్రజావాక్కు

### బలవుతున్న సామాన్యులు

ప్రభుత్వం పేరుతో కొన్ని రాజకీయ పార్టీలు వాటిని స్థాపించిన అధినేతలు సంక్షేమం పేరు చెప్పి శాశ్వత అధికారం కోసం ఎన్నికల్లో ఉచిత పథకాలకు శ్రీకారం చుట్టి ప్రభుత్వ ఏర్పాటుకి తమ బెర్తును ముందే ఖాయం చేసుకుంటున్నారు. అమాయక జనానికి పచ్చనోట్లను ఎరగా వేసి తమ సమీప ప్రత్యర్థిని ఓడించడానికి పరోక్షంగా రాజకీయ హత్యలకు పాల్పడుతున్నారు. ఒకవేళా ప్రజా బలంతో గెలిచిన అభ్యర్థులను అదే ప్రజా ధనాన్నిఎరగావేసి, ఫిరాయింపులపేరుతో తమ పార్టీలో కలుపుకుని ప్రజాస్వామ్యాన్ని, అసెంబ్లీ, పార్లమెంట్ వేదికగా ఖూనీ చేస్తూ ఎన్నికలనుఅపహాస్యం చేస్తున్నారు.సామాన్యులు పన్నులు కట్టే బానిసలుగా మాత్రమే మిగిలిపోతున్నారు. ఇప్పటి ఎమ్మెల్యేలు, ఎంపిలు తాము ప్రజాప్రతినిధులమని ఎప్పుడో మరచిపోయారు.అడుగడుగునా రాజ్యాంగ ఉల్లంఘనలు. రాజకీయ ముసుగులో జరుగుతున్న ఆర్థిక ఉగ్రవాదం. ఇప్పటికైనా మేలుకోకపోతే కట్టుబానిసలుగా మిగిలిపోవాల్సిందే.

-ఆర్.బి.రెడ్డి, వెంపల్లి

### మౌలిక సదుపాయాలు ఏవి?

రాష్ట్ర పారిశ్రామిక ప్రగతికి అపారమైన వనరులు ఉన్నాయి. అయితే పెట్టుబడులు ఇబ్బడిముబ్బడిగా వస్తున్నాయని ప్రభుత్వం చెబుతున్నా వాస్తవానికి కనీస మౌలిక సదుపాయాలు లేకుండాచేసుకునే ఒప్పందాలు కార్యరూపందాల్చడంఅసాధ్యం. జిల్లాకో విమానాశ్రయం అని గత మూడు సంవత్సరాల నుంచి ఊరదగొడుతున్నారు. ఇంతవరకు కార్యరూపం దాల్చలేదు. రహదారుల పరిస్థితి దయనీయం. విద్యుత్ కోతలు ఇప్పటికే మొదలయ్యాయి. కొత్తగా పెట్టుబడులు పెట్టేవారు ఈ వాస్తవాలను పరిగణనలోకి తీసుకోకుండా మన రాష్ట్రంలో పరిశ్రమలు స్థాపించే అవకాశం ఉందా?

-ఎన్.కృష్ణా, కృష్ణాజిల్లా

### పొలాల బీడు దేనికి సంకేతం?

రాష్ట్రంలో రబీ సాగు విస్తీర్ణం 10 లక్షల ఎకరాలు తగ్గిందన్న వార్త వ్యవసాయ రంగం దుస్థితికి అద్దంపడుతున్నది. వర్షాలు సమృద్ధిగా పడినా పొలాలు బీడు పెడుతున్నారంటే పాలకులు వాస్తవ పరిస్థితి మదింపు చేసుకోవాలి. మరోవైపు ఊళ్లకు ఊళ్లే బతుకుతెరువు కోసం వలస బాటపడుతున్నాయి. రైతు సంఘాల సమావేశాలు ఏర్పాటు చేసి వారి సలహా, సూచనల మేరకు సత్వర నిర్ణయాలు తీసుకుని వ్యవసాయ రంగాన్ని గాడిన పెట్టాలి.రైతులను ఆదుకోవడం ప్రభుత్వ బాధ్యత.

-జి.భారతిదేవి, ఏలూరుజిల్లా

### మైక్రో రుణాల ఉచ్చులో యువత

తెలుగురాష్ట్రాలలో సులభలోన్‌యాప్‌ల హవా యథేచ్ఛగా సాగుతోంది. తక్కువవడ్డీ,ఎలాంటి షూరిటీ అవసరం లేకుండా సులభతర విధానంలోక్షణాలలో రుణాల మంజూరు వంటి కారణాల వలన యువతసులభంగా ఈ యాప్‌ల ఉచ్చులో పడిపోతున్నారు.మొబైల్‌ల ద్వారాకనీసం నిబంధనలు, షరతులు చదవకుండా అంగీకారం తెలపడంతో యువత మరీ తొందరపాటు ప్రదర్శిస్తున్నారు.దీనికిఅలుసుగాచేసుకొని,రుణాలను మంజూరు చేశాక, అసలు వడ్డీ విధానాన్ని బయటకు తీసుకువచ్చి ఒక రూపాయికి నాలుగింతలు వసూలు చేస్తున్నారు. ఒకవేళ వడ్డీని సకాలంలో చెల్లించకపోతే ఫోన్లుచేసి అసభ్యకర విచక్షణారహిత సంభాషణలతో మనోవేదనకు గురిచేస్తున్నారు. ప్రభుత్వం, మీడియా ఈ సులభతర రుణాల ఉచ్చులో పడవద్దని ఎంతగా ప్రచారంచేస్తున్నా, పాకెట్ మనీసులభంగా అందివస్తుండడంతో కనీసం తల్లిదండ్రులు, బంధువులసలహా కూడా తీసుకోకపోవడం వలన ఉచ్చులో పడిపోతున్నారు. బ్యాంకు అకౌంటు, ఆధార్ నెంబర్, పాన్‌కార్డు నెంబర్లు వంటి వ్యక్తిగత డేటా అంతా యాప్ల చేతుల్లోకి వెళ్లిపోతున్నాయి.

-సి.హెచ్.సాయిరుత్విక్, నల్గొండ

### బాల్య వివాహాలను అరికట్టాలి

బాలికలుఆరోగ్యంగా పెరిగినట్లయితే ఆరోగ్యవంతమైన బిడ్డలకు జన్మనిస్తారు. చిన్న వయసులో జరిగే వావాహాలు, గర్భధారణ వలన అనేక ఆరోగ్యసమస్యలు వస్తాయి. కాబట్టి అమ్మాయికి 18ఏళ్ల వరకు పెండ్లిచేయకుండా అంటే బాల్య వివాహాలు జరగకుండా చూడటం కూడా సమాజ బాధ్యత. ఇందుకోసం ప్రభుత్వంతోపాటు,స్వచ్ఛంద సంస్థలు, ఉపాధ్యాయులు, మేధావులు ఇతోధికంగా కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

-జి.అశోక్, కరీంనగర్‌జిల్లా

### కష్టాల్లో పాడి రైతులు!

రాష్ట్రవ్యాప్తంగా పశు సంవర్ధక శాఖలో ముప్పైవేల పోస్టులు భర్తీకావల్సి ఉంది.నాలుగు సంవత్సరాలుగా ఖాళీల భర్తీకి రాష్ట్ర ప్రభుత్వం దృష్టిపెట్టకపోవడంతో పశువులకు వైద్యం అందక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. మరోవైపు పశువుల బీమా బకాయిలు రూ.200 కోట్లకు చేరుకున్నాయి. సహకార పాల డైరీలకు పాలు విక్రయించే పాడి రైతులకు లీటరుకు నాలుగు రూపాయల సబ్సిడీ ఇస్తామన్న హామీ అటకెక్కించారు. దాణా, గడ్డి ధరలు పెరిగి పాడి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. పాడిరైతుల ప్రభుత్వం,పట్టించుకోకపోవడం దురదృష్టకరం.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# రక్షణ ఇవ్వని కౌలు చట్టాలు!

**తెలంగాణలో రక్షిత కౌలుదారీచట్టం రాగానే సొంత సేద్యంపేరుతో భూస్వాము లు అత్యధికకౌలుదారులను చట్టాన్ని అడ్డుపెట్టుకుని భూముల నుండి తొలగించారు. ఆ తర్వాత కౌలు ఒప్పందాలే జరగలేదు. ఆంధ్రప్రదేశ్‌లోనూ కౌలు ఒప్పందాలు లేవు. అంతా ముజువాణి ఒప్పందాలే. గత్యంతరం లేనిపరిస్థితుల్లో భూస్వాములు షరతు లను కౌలుదారులకు అంగీకరించక తప్పదు. కాదంటే కౌలుభూమి దక్కదు. కౌలు ఒప్పందం లేకపోతే కౌలుదారు ఎటువంటి ప్రయో జనం ఉండదు.అందువలన కౌలుదారీ చట్టాలు అలంకార ప్రాయ మే. కౌలుదారీ చట్టాలు వచ్చిన తర్వాత కౌలు రైతుల పరిస్థితి మరింత దారుణంగా మారింది.**

బొల్లిముంత సాంబశివరావు

కౌలు రైతుల సేద్యం నేడు తీవ్రమైన సంక్షోభంలో ఉంది. కౌలుదారునికి భూమిపై కౌలు హక్కు లేకపోవడం, పాలకులు అనుసరిస్తున్న విధానాలే అందుకు కారణం.కౌలు సేద్యానికి భూస్వామ్యవ్యవస్థకు ఉన్న అవినాభావ సంబంధమే కౌలు రైతుల సంక్షోభానికి కారణం. దేశ జనాభాలో అత్యధిక ప్రజలు వ్యవసాయ మీద ఆధారపడి గ్రామీణ ప్రాంతంలో నివసించడం, అత్యధిక మందికి సేద్యపు భూమిలేకపోవడం, కొద్దిమంది వ్యక్తుల ఆధీనంలో అత్యధిక భూమి ఉండటం,కూలి ద్వారా వచ్చే ఆదాయమే పేదలకు జీవనాధారం కావడం,ఆ ఆదాయం చాలక కుటుంబ పోషణ కోసం భూకామందుల వద్ద పేదలు భూమిని కౌలుకు తీసుకుని కౌలు రైతులుగా మారారు. బ్రిటిష్ వలస పాలనలోని రాజరిక వ్యవస్థలో సంస్థానాలు, జమీందార్లు, జాగీర్దారులు అనేక ప్రాంతాలపైన అధికారం పొంది వేలాదిఎకరాలపై హక్కు కలిగి ఉన్నారు. భూమి లేని గ్రామీణ పేదలు జమీందార్ల, బడా భూస్వాముల భూముల్లో వెట్టిచాకిరి చేయాలి. పేద రైతులు కూడా ముందు భూస్వాముల భూముల సాగు చేసిన తర్వాత వారి భూముల సాగు చేసుకోవాలి. భూస్వాముల భూములు సాగు చేసినందుకు కొంత నాసిరకం భూమిని పేద రైతుకు ఇచ్చేవారు. ఆ భూమి సేద్యం చేయడానికి నిరుపేద రైతు ఎంత కష్టపడ్డా వచ్చే ఆదాయం గొర్రెతోక బెత్తెడు మాదిరి ఉండేది. కౌలు విధానం స్పష్టమైన రూపంతీసుకున్న తర్వాత నికర కౌలు చెల్లింపు అమల్లోకి వచ్చింది.పండిన పంటలో భూస్వామికి ఇచ్చే వాటా ముందుగానే నిర్ణయం జరిగేది. పండిన పంటతో నిమిత్తం లేకుండా ధాన్యరూపంలో ఎకరానికి ఇన్ని బస్తాలుగా కౌలును భూస్వాములు నిర్ణయించారు. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో అత్యధిక ప్రాంతాల్లో తెలంగాణలో కొన్ని ప్రాంతాల్లో డబ్బుల రూపంలో సేద్యానికి ముందే కౌలు చెల్లింపు విధానం వచ్చింది. కౌలు చెల్లింపులో వచ్చిన మార్పులు భూస్వాములకు లాభదాయకంగా ఉన్నాయి. దేశంలో కమ్యూనిస్టు పార్టీ ఏర్పడి అభివృద్ధి చెందడం, రైతు, కూలీ సంఘాల నిర్మాణాలు జరిగి భూస్వామ్య వ్యతిరేక పోరాటాలు ప్రారంభమైనాయి. పండించిన పంటలో రెండువంతుల హక్కు కోసం రైతాంగ ఉద్యమం, జమీందార్లకు సగం పంట ఇవ్వమని, మూడవ వంతు మాత్రమే ఇస్తామని బీహార్ రైతుల పోరాటం, కేరళలో కయ్యూరు రైతాంగ తిరుగుబాటు అందులో భాగమే. మరో మహత్తర రైతాంగ తిరుగుబాటు కమ్యూనిస్టు పార్టీ నాయకత్వాన జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం. ఈ పోరాటం నైజాం నవాబు నిరంకుశ పాలనకు,జమీందార్ల, జమీందార్లకు వ్యతిరేకంగా వెట్టిచాకిరికి వ్యతిరేకంగా,భూమికోసం,విముక్తి కోసం గ్రామీణ పేదలందరూ సమిష్టిగా ఆయుధాలు చేతబట్టి నైజాం నవాబును గడగడలాడించి 10లక్షల ఎకరాల భూములు స్వాధీనం చేసుకుని తెలంగాణలో మూడవ వంతు భూభాగాన్ని విముక్తి చేసిన మహోన్నత పోరాటం. బ్రిటిష్ వలస పాలకుల నుండి అధికార మార్పిడి చేసుకున్న భారత పాలకులు రైతాంగ ఉద్యమాల ఫలితంగా కొన్ని చట్టాలు చేయక తప్పలేదు. భూ సంస్కరణల చట్టాలు, కౌలుదారీ చట్టాలు చేసే హక్కు రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం కల్పించింది.అనేక రాష్ట్రాల్లో కౌలుదారీ చట్టాలు చేయబడ్డాయి.1950 వరకు తెలంగాణ, ఆంధ్రా ప్రాంతాల్లో కౌలుదారీ చట్టమన్నది లేదు. భూస్వాములనుంచి ఎటువంటి రక్షణ లేక వారి దోపిడీకి గురవుతున్న కౌలుదారులు, తమకు రక్షణ కల్పించాలని చేసిన ఉద్యమాల ఫలితంగా తెలంగాణలో 1950లో కౌలుదారీ చట్టం వచ్చింది. ఈ చట్టం భూ పరిమితికి మించి ఉన్న భూస్వాముల భూములు తప్పఎవరూ భూములు కౌలుకు ఇవ్వరాదని పేర్కొంది. దీనిపై వ్యతిరేకతరావడంతో 1950 సంవత్సరంలోనే చట్టాన్ని సవరించి, సాధారణ, రక్షిత కౌలుదారులుగా విభజించింది. సాధారణ చట్టం అమలులోకి వచ్చిన మూడు సంవత్సరాల అనంతరం భూములు కౌలుకు ఇవ్వకూడదు. చట్టంలో తెలిపిన కుటుంబ కమతానికి మించి మూడు రెట్లు అధికంగా భూమి ఉన్న భూస్వాములు తమ భూములు కౌలుకు ఇచ్చుకోవచ్చు. కౌలు కాలం ఐదు సంవత్సరాలు. నియమాలను అనుసరించి మరలా కౌలును పునరుద్ధరించవచ్చు. సొంత సేద్యానికి భూమిని భూస్వామి ఉంచుకోదలిస్తే కౌలుఒప్పందం రద్దు అవుతుంది. 1950 చట్టంలో నిర్ధారించిన కాలం నుండి ఆరు సంవత్సరాల పాటుకౌలుదారుగా భూమి సాగుచేసిన వ్యక్తి రక్షిత కౌలుదారుగా గుర్తింపు పొందుతాడు. ఆ కౌలుదారుడు భూమిని కొనుగోలు చేసుకోవడానికి హక్కు కలిగి ఉంటాడు. ఒప్పందం ప్రకారం కౌలు చెల్లించకపోతే ఒప్పందం రద్దుఅవుతుంది. ఈ చట్టం ద్వారా రక్షిత కౌలుదారులుగా నమోదు అయ్యే అత్యధిక మంది రైతులను సొంత సేద్యం పేరుతో భూముల నుండి భూస్వాములు తొలగించారు. ఆంధ్ర ప్రాంతంలో కౌలుదారీ విధానంపాలనా ఎపి కౌలు చట్టం1956 అనుసరించి సాగుతుంది.న్యాయమైన కౌలు, భూములకు, కౌలుదార్ల మధ్య ఉండాల్సిన సంబంధాలను ఈ చట్టంలో పేర్కొన్నారు. భూమిపై అనుభవ హక్కు కల్పించడం ద్వారా కౌలుదారులకు రక్షణ ఉందనే భావన కల్పించడం. యజమానికి చెల్లించవలసిన గరిష్ట కౌలును చెల్లించడం చట్టం లక్ష్యంగా ఉంది. చట్టం అమలులోకి వచ్చే నాటికి ఉన్నకౌలు ఒప్పందాలన్నీ కొనసాగుతాయని చట్టం చెబుతుంది.కౌలు ఒప్పందం ఆరు సంవత్సరాలు. గడువు ముగియగానే ఆ ఒప్పందం మరో ఆరుసంవత్సరాలు కొనసాగుతుంది. కౌలుదారు, ప్రభుత్వానికి, సహకార సంఘాలకు, భూ తనకా బ్యాంకులతో సహా కౌలుభూమిని తనకాపెట్టుకోవచ్చు. లేదా తన ప్రయోజనాలు తెలుపుకుని లబ్ధిపొందవచ్చు. ఒప్పందం ప్రకారం కౌలు చెల్లించకపోయినా, ఇతరులకు సబ్ లీజ్‌కు ఇచ్చినా కౌలు ఒప్పందం రద్దు అవుతుంది. చట్టాలు చేసే ప్రభుత్వాలు వాటిని అమలు జరపడంలో పేర్కొన్న నిబంధనలే ప్రభుత్వాల చిత్తశుద్ధిని తెలియచేస్తుంది. తెలంగాణ, ఆంధ్రా కౌలుదారీ చట్టాల్లో పాలకులకు లోపించింది ఆ చిత్తశుద్ధే. చట్టంలో భూస్వాములు నష్టపోకుండా అనేక కంతులు కల్పించారు. తెలంగాణలో భూ పరిమితికి మించి భూములు ఉన్న భూస్వాములే భూమిని కౌలుకు ఇవ్వాలని, రెండు చట్టాల్లోనూ సొంత సేద్యం కోసం కౌలుదారు నుండి భూమిని తీసుకోవచ్చని,భూ యజమానితో కౌలు ఒప్పందం ఉండాలని అలా ఉంటేనే కౌలుదారు గుర్తింపు ఉంటుందని పేర్కొనడం జరిగింది. ఇది చట్టాలను నీరు గార్చటమే. తెలంగాణలో రక్షిత కౌలుదారీచట్టం రాగానే సొంత సేద్యంపేరుతో భూస్వాములు అత్యధికకౌలుదారులను చట్టాన్ని అడ్డుపెట్టుకుని భూముల నుండి తొలగించారు. ఆ తర్వాత కౌలు ఒప్పందాలే జరగలేదు. ఆంధ్రప్రదేశ్‌లోనూ కౌలు ఒప్పందాలు లేవు. అంతా ముజువాణి ఒప్పందాలే. గత్యంతరం లేనిపరిస్థితుల్లో భూస్వాములు షరతులను కౌలుదారులకు అంగీకరించక తప్పదు. కాదంటే కౌలుభూమి దక్కదు. కౌలు ఒప్పందం లేకపోతే కౌలుదారు ఎటువంటి ప్రయోజనం ఉండదు.అందువలన కౌలుదారీ చట్టాలు అలంకార ప్రాయమే. కౌలుదారీ చట్టాలు వచ్చిన తర్వాత కౌలు రైతుల పరిస్థితి మరింత దారుణంగా మారింది.కౌలు విధానంలో అనేక మార్పులు వచ్చాయి. నేడు అత్యధిక ప్రాంతాల్లో డబ్బు కౌలు ముందుగానే చెల్లించే విధానం అమలులోకి వచ్చింది. ఇది ఎకరాకు రెండు పంటలకు కలిపి 30వేలకు చేరుకుంది. ధాన్య రూపంలో కౌలు కూడా 30 బస్తాలైంది. ఎరువుల, విత్తనాల, పురుగు మందుల ధరలు పెరగడంతో పాటు సేద్యపు ఖర్చులు పెరుగుతూనే ఉన్నాయి. సంస్థాగత రుణాలు లభించక ప్రైవేట్ వడ్డీ వ్యాపారుల వద్ద అధిక వడ్డీలకు అప్పులు చేయడం, పంటలకు న్యాయమైన ధరలు లభించకపోవడంతో కౌలు రైతులు అప్పులపాలై బలవన్మరణాలకు పాల్పడుతున్నారు.రైతుల ఆత్మహత్యల్లో వీరే అత్యధికులు. 2019 మేలో అధికారంలోకి వచ్చిన జగన్‌మోహన్ రెడ్డి నాయకత్వాన ఏర్పడిన వైసీపీ ప్రభుత్వం 1956, 8-6-11 కౌలుదారీ చట్టాలను రద్దుచేసి 2019లోనే పంట సాగుదార్ల హక్కుల చట్టం చేసింది. ఈ చట్టంలోకూడా కౌలుదారు గుర్తింపునకు భూయజమాని ఆమోదం తప్పనిసరి. అప్పుడు మాత్రమే భూమి సాగుదారుగా కార్డు ఇవ్వబడుతుంది. ప్రతి సంవత్సరం కార్డు పొందాలి. భూమిపై కౌలు హక్కులు కౌలుదారుకు ఉండవు.నూటికి 98 శాతం రైతులు కౌలుకు ఇస్తున్నట్లు ఆమోదం తెలపడం లేదు. అందువలన ఈ చట్టం కూడా ఏమాత్రం కౌలు రైతులకు ప్రయోజనంగా లేదు. భూమిపై కౌలు హక్కులు పత్రంరాసి ఇవ్వడానికి రైతులు భయపడుతున్నారని ప్రభుత్వాలు చెబుతున్నాయి.ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే రైతుల అనుమానాలు తొలగించడం సాధ్యమే. బెంగాల్, కేరళలో కౌలు చట్టాలు ఎలా అమలు జరిగాయి. కౌలు హక్కులు ఎలా కల్పించబడ్డాయి. చట్టాలు అమలు చేయలేనప్పుడు ప్రభుత్వాలువాటిని చేయడం ఎందుకువాటి వలన ప్రయోజనం ఏముంది. దేశంలో లక్షలాది ఎకరాల సాగు యోగ్యమైన భూములను పేదలకు పంపిణీ చేయవచ్చు. పేద కుటుంబాలకు భూమి లభిస్తే కౌలు భూమి అవసరం ఉండదు. కాబట్టి భూ పంపిణీ ద్వారానే కౌలు రైతుల సమస్యలకు పరిష్కారం లభిస్తుంది. ●



# అవినీతి, అక్రమాలకు అడ్డుకట్టవేయాలి


తిరుమలశెట్టి సాంబశివరావు

అధికారాన్ని అడ్డంపెట్టుకొని ప్రభుత్వనేతలు అవినీతి, అక్రమాలకు పాల్పడితే ప్రజలు ఛీ కొడతారనీ వారు సుపరిపాలనకే జైకొడతారని తాజా కర్ణాటక ఎన్నికలు కూడా నిరూపించాయి. ఒడిశా ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్, బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్, త్రిపుర మాజీ ముఖ్యమంత్రి మాణిక్ సర్కార్ వంటి వారు ఎన్నికల్లో 20సంవత్సరాలకుపైగా ఏకధాటిగా విజయం సాధించడానికి కారణం వారి నిరాడంబర, నిజాయితీ పాలనే గాని జనాకర్షక పథకాలు కాదు. రాష్ట్రంలో డిటిపి ప్రభుత్వం కూడా గతంలో అక్రమాలను, రౌడీయిజాన్ని నియంత్రించి క్రమశిక్షణ గల పార్టీగా పేరొందింది కనుకనే బషీర్ బాగ్ కాల్పుల ఘటనతో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అన్ని ప్రతిపక్ష పార్టీలు ఏకమై పోటీచేసినా కేవలం కొద్దిశాతం ఓట్ల తేడాతోనే ఓడిపోయింది. మరోవైపు సంక్షేమ పథకాలకే ప్రాధాన్యత ఇచ్చిన వైఎస్‌రాజశేఖరరెడ్డి ప్రభుత్వం 2009 శాసనసభ ఎన్నికల్లో ప్రజారాజ్యం పార్టీ ప్రభుత్వ వ్యతిరేక ఓట్లను భారీగా చీల్చిన కారణంగా అతికష్టం మీద గట్టెక్కింది. ఇక 2014 సంవత్సరం శాసనసభ ఎన్నికల్లో అనుభవజ్ఞుడు, పరిపాలనా దక్షుడని చంద్రబాబును మళ్లీ ప్రజలు గెలిపిస్తే ఈసారి ప్రజాకర్షక పథకాల వల్ల ప్రజలపై పెరుగుతున్న పన్నుల భారం, సమాజంలో పెరిగే అవినీతి, అక్రమాల గురించి ప్రజలను చైతన్యపరచకుండా గతంలో వలె పరిపాలనపై దృష్టి సారించకుండా తాను కూడా సంక్షేమ పథకాల మాయలో కుల కార్పొరేషన్‌లు,ఉద్యోగ, మైనారిటీ, వంటి వర్గాలకు ఎన్నో రాయితీలు ఇచ్చినా ప్రజలు ఓడించారు. వైయస్ ప్రభుత్వం రైతులకు ఉచిత విద్యుత్ ప్రకటించినా వారికి ఎరువులు, గిట్టుబాటు ధరల వంటి ప్రధానమైన సమస్యలు తీరకపోగా, వారి ఆత్మహత్యలు ఇంకా పెరిగాయి. క్రాప్ హాలిడేతోపాటు కరెంట్ హాలిడే వచ్చి 2014 సంవత్సరంలో డిటిపి ప్రభుత్వం వచ్చేవరకు చంద్రబాబు చెప్పినట్లు ఒకదశలో విద్యుత్ వైర్లపై బట్టలు ఆరవేసుకునే స్థితి వచ్చింది. ఇప్పుడు విద్యుత్ ఛార్జీలేమో సామాన్యులకు షాక్ కొట్టే విధంగా పెరుగుతున్నాయి. ఏ ప్రభుత్వరాయితీలైనా ఉచిత పథకాలైనా ఎటువంటి ఆసరా,సంపద, సంపాదన లేనినిరుపేదలకే దక్కాలి. గతంలో పేదల పింఛను 200 రూపాయలున్నప్పుడు ఎంతో మంది తీసుకోవడం నామోషీగా భావించారు. ఇప్పుడు రెండువేల రూపాయల నుంచి మూడువే రూపాయలకు అంటూ పెంచుతుంటే కోటీశ్వరులు, లక్షల రూపాయలు సంపాదించే వారి తల్లిదండ్రులు కూడా ఎగబడుతున్నారు. మనదేశం ఐటి, ఆటో, రియల్ ఎస్టేట్ గాల అనూహ్య వృద్ధితో ఆర్థికంగా ఎదిగినా సామాజికంగా ఇంకా ఎదగలేదు. పెద్దలు తాముకష్టపడి పిల్లలను చదివిస్తే మొదట బాధపడినా పెరిగి ప్రయోజకులైన పిమ్మట తమపెద్ద గురించి నలుగురితో గొప్పగా చెప్పుకుంటారు కానీ అక్రమార్జనుల సంతానం చెప్పుకోలేరు.అలాగే ప్రజలుకూడా మొదట సణుక్కున్నా పరిపాలనలో మంచిమార్పు కనిపిస్తే తప్పక ఆదరిస్తారు. ఇక పన్నుపోట్లలో మనరాష్ట్రం అగ్రస్థానంలో ఉంది. క్రమశిక్షణ లేని జాతిపునాది లేని భవనం వంటిది.ఎవరూ కోరని అనుచిత పథకాలవల్ల ఈమధ్య మనసమాజంలో అవినీతి, అక్రమాలు, ప్రజల్లో బాధ్యతారాహిత్యం,పాశ్చాత్య విలాససంస్కృతి, తాగుడు, గంజాయి వంటి దుర్వ్యసనాలు బాగా పెరిగి వాటికి బానిసలై తల్లిదండ్రులు, భార్యాబిడ్డలను కూడా కిరాతకంగాచంపే ఉన్మాద స్థితికి దిగజారిపోతున్నారు. ఈ పంచుడు పథకాలతో కొందరు అనుచిత లాభం పొందుతుంటే పెరిగిపోతున్న పన్నుల భారంతో ప్రజల నడ్డి విరుగుతుంది.మన రాష్ట్రంఒడిశా, బీహార్, త్రిపుర రాష్ట్రాల కంటే వెనుకబడిలేదు. కనుక మన నేతలుకూడా ఆదర్శంగా, బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ బహిరంగసభలు, పాదయాత్రలకు వచ్చే జనసమూహాలను చూసి ఉబ్బిపోయిఅనుచితమైన హామీల్వికుండా,ప్రజాకర్షక పథకాలవల్ల భారీగా పెరిగిన అదనపు పన్నుల భారం తగ్గిస్తామని, బీహార్, కేరళరాష్ట్రాల్లోవలె మద్యపానం,మత్తుపదార్థాలను సాధ్యమైనంత వరకు నియంత్రిస్తామని హామీలిస్తేఅవి సమాజం మొత్తానికి ప్రయోజనమే. ●

# తెలంగాణలో కీలకం కాబోతున్న 'బిసి' అజెండా!

డాక్టర్ కందగట్ల శ్రవణ్‌కుమార్

వచ్చే ఆరు నెలల్లో తెలంగాణలో ఎన్నికల నేపథ్యంలో రాష్ట్రంలోని అధికార,ప్రతిపక్షాల పార్టీలు ఇచ్చే వివిధ హామీల్లో వెనుకబడిన వర్గాలను (బిసి) ఆకట్టుకునే విధంగా, వారి ఓటు బ్యాంకుని పొందాలనే దిశగా పలు ప్రతిపాదనలు, డిక్లరేషన్ల పేరిట వారి హామీలను విడుదల చేస్తున్నాయి. కర్ణాటక ఎన్నికల్లో కుల సమీకరణాలే కాంగ్రెస్ విజయానికి కీలకం కావడంతో రాష్ట్రంలోనూ అదే తరహాలో ముందుకెళ్లాలని రాష్ట్రంలో అన్నిపార్టీలు ఆలోచనలు చేస్తున్నాయి. ఆ దిశగా రాష్ట్రంలో అధికారంలోకి రావడానికి అనుసరించాల్సిన వ్యూహాలు, ఎత్తుగడలపై ఇప్పటికే కసరత్తును మొదలుపెట్టాయి. ఇందులో భాగంగా కుల సమీకరణాలపైనే ప్రధానంగా ఫోకస్ పెట్టాయి. తెలంగాణ సమగ్రకుటుంబ సర్వే-2014 ప్రకారం, రాష్ట్ర జనాభా 3.63కోట్లు ఉండగా, అందులో సగానికిపైగా వెనుకబడిన తరగతుల వారేనని (బిసిలు) సర్వే తేల్చింది. మొత్తం బిసిల జనాభా 1,85,61,856 లక్షలు (51.08శాతం).ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 136బిసి కులాలుండగా తెలంగాణ రాష్ట్రంలో అవి 112కులాలకు తగ్గాయి.ఇంత పక్కాగా బిసిల జనాభా తేల్చటం ఇదే మొదటిసారిగా సర్వే తేలిపింది. తెలంగాణ జనాభాలో 52 శాతంపైగా వెనుకబడిన తరగతికి చెందిన వారు ఉన్నారు. వీరి ఓట్లే రాబోయే ఎన్నికల్లో గెలుపోటములను నిర్ణయించేది. ఒకవైపు తెలంగాణలో కాంగ్రెస్, బిజెపి పార్టీలు బిసిలు, ఎస్సీలు, ఎస్టీలు క్షేత్రస్థాయిలో ఎదుర్కొంటున్న సమస్యలే టార్గెట్‌గా వ్యూహాలను రూపొందిస్తున్నట్లు తెలుస్తుంది. వాటి ఆధారంగా సర్కారుపై పోరాడుతూనే, ఆయా కులాల ఓటర్లను ఆకర్షించేందుకు ఎత్తుగడలు వేస్తున్నట్టు తెలుస్తున్నది. ప్రధానంగా వెనుకబడిన వర్గాలను టార్గెట్ చేస్తున్నట్లు కనిపిస్తుంది. ఇక అధికార పార్టీ అయిన బిఆర్ఎస్ పాలనలో వివిధ కులవృత్తులను ఆదుకునే విధంగా పలు పథకాలను, విధానాలను అమలు చేస్తున్నామని, బిసిల ఓటుబ్యాంకు మద్దతు ఉందనే ధీమాలో ఉంది. ఇటీవల జరిగిన కేబినెట్ సమావేశంలో తెలంగాణ రాష్ట్రంలో కులవృత్తులనే నమ్ముకొని జీవిస్తున్న వారికి రూ. లక్ష వరకు ఆర్థిక సాయం అందించాలని నిర్ణయించింది. దీనికి సంబంధించిన విధివిధానాలపై మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేసింది. గతంలో రైతు బీమాపథకం తరహాలో చేనేత, కల్లుగీత కార్మికులకు బీమా పథకాలను, గొర్రెల పెంపకం యూనిట్లకు నగదు బదలీ ప్రకటించింది. కుల సంఘాలతో సమావేశాలు నిర్వహించాలని బిఆర్ఎస్ పార్టీ నాయకులకు పేర్కొంది. బిసి బంధు అమలు ప్రతిపాదనల దశలోనే ఉంది. కేంద్రంలో బిసి ప్రధాన మంత్రిని చేసిన బిజెపి రానున్న ఎన్నికల నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంలోని బిసి కమిషన్‌కు రాజ్యాంగ హోదా కల్పిస్తామని, విదేశాల్లో చదివే బిసి విద్యార్థులకు స్కాలర్‌షిప్ / స్టాచు రేషన్ పద్ధతిలో ఆర్థిక సాయం అందిస్తామని,




నామినేటెడ్ పదవుల్లోనూ బిసిలకు ప్రాధాన్యం ఇస్తామని చెప్పారు. ఎన్నికల్లో గెలిచి రాలేని కులాలకు పదవుల్లో ప్రాధాన్యత ఇస్తామని బిసి డిక్లరేషన్ పేరిట ఒకపబ్లిక్ మీటింగ్‌లో అనధికారికంగా చెప్పారు. ఇక కాంగ్రెస్ కర్ణాటకలో బిసికులాల జనాభాను లెక్కిస్తామని, 50శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని, వారి అభివృద్ధికి చర్యలు తీసుకుంటామంటూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ చాలా సభల్లో ప్రకటించడం వంటివి పార్టీ గెలుపునకు దోహదంచేశాయి. కర్ణాటకలో ఎస్సీ,ఎస్టీలనూ ఆ పార్టీ కలుపుకొని ముందుకెళ్లింది. ఇప్పుడు తెలంగాణలోనూ ఈ ఫార్ములాపైనే పార్టీ కాంగ్రెస్ దృష్టి పెట్టినట్లు తెలుస్తున్నది. ఇప్పటికే తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకత్వంలో ఒకవర్గానికే అధిక ప్రాధాన్యం ఇస్తున్నారంటూ కొందరు నేతలు అసంతృప్తితోఉన్నారు. ఇతర సామాజిక వర్గాల వారికి సమాన అవకాశాలు కల్పించాలన్న డిమాండ్లు వినిపిస్తున్నాయి. రాష్ట్ర నాయకత్వంతోపాటు జాతీయ నేతలూ దీనిపై దృష్టి సారించినట్లు తెలుస్తున్నది. పార్టీలో బిసిలు, ఎస్సీలు, ఎస్టీలకు సముచిత స్థానం కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్తున్నారు. కర్ణాటక ఎన్నికల్లో మైనారిటీ ఓట్లతోపాటు జనాభాలో 17శాతానికిపైగా ఉన్న బిసిలైన లింగాయత్‌ల ఓట్లుకూడాకాంగ్రెస్‌కు మళ్లడం ఆపార్టీకి కలిసి వచ్చింది. తెలంగాణలో కూడా ఇక్కడి బిసిలను ఆకర్షించేలా అలాంటి ఫార్ములానే ఫాలో అయ్యేందుకు కాంగ్రెస్ పార్టీ సిద్ధమవుతున్న సంకేతాలు కనిపిస్తున్నాయి. రాష్ట్రంలో అన్నివర్గాల వారిని ఆకర్షించేలా గత యేడాది రైతు డిక్లరేషన్, ఇటీవల యూత్ డిక్లరేషన్ కూడా ప్రకటించింది.ఇప్పుడు ఇదేతరహాలో వివిధ కులాలవారీగా డిక్లరేషన్లు ప్రకటించే పనిలోఉంది. ప్రస్తుతం తెలంగాణ శాసనసభలో బిసి ఎమ్మెల్యేలు 21మంది మాత్రమే ఉన్నారు.జనాభా దామాషా ప్రకారం 65 మంది ఎమ్మెల్యేలు ఉండాలని మొదటి నుండి వెనుకబడిన వర్గాల వాదన. కొన్ని కులాలకు సంబంధించిన కులాల ప్రాతినిధ్యం శాసనసభలో లేకపోవడం, వారిని అధికార,విపక్షాలు కూడా నిర్లక్ష్యం చేయడం ప్రస్తుత రాజకీ యాలలో అన్ని పార్టీలకు నష్టమే. వెనుకబడిన వర్గాల్లో ఆర్థికలేమి, రాజకీయ సాధికారత లేకపోవడం, ప్రధానంగా బిసిల్లో ఐక్యత లేకపోవడమే అనే వాదనలు ఉన్నాయి. అలాగే బిసి వర్గాల్లో ఒకరికి టికెట్ ఇస్తే మిగతా వారు సహకరించరని భావన కూడా ఉంది. ఏదిఏమైనా వచ్చే తెలంగాణ ఎన్నికల్లో బిసి ఎజెండానే కీలకం కానుంది. ఎందుకంటే వారి జనాభా అధికం. బిసిలను ఆకర్షించి వారిఓట్లను పొందాలని అన్ని పార్టీలు చూస్తున్న మొత్తం అసెంబ్లీ సీట్లలో సగం వెనుకబడిన వర్గాలకు ఇచ్చి, అత్యధిక వెనుకబడిన వర్గాలకు రాజకీయ ప్రాతినిధ్యం వహించేలా ఉండాలని, బిసి ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటిస్తే వెనుకబడిన వర్గాల ఆర్థిక, సామాజిక అభివృద్ధికై రచించే విధానాలు, రాజకీయ సాధికారత పొందే విధంగా ఇచ్చే హామీలు, దళితబంధు లాంటి పథకం బిసిలకు కూడా వర్తింపు లాంటి అంశాలు మాత్రమే వచ్చే ఎన్నికల్లో పలు పార్టీల గెలుపునకు కారణాలు అవుతాయని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదు. తెలంగాణలో ప్రస్తుతం అన్ని పార్టీలు కులాల వారీగా, వివిధ వర్గాల వారీగా పలు డిక్లరేషన్లు ప్రతిపాదిస్తున్నప్పటికీ ప్రజలు ఎవరిని అధికారంలో డిక్లేర్ చేస్తారో అనే అయోమయం అన్నిపార్టీల్లో ఉంది. ●

# గుంటూరు వార్త

## బందరు ప్రజల చిరకాల కోర్కెను నెరవేర్చిన సిఎం జగన్: మారిటైమ్ బోర్డు చైర్మన్


సోమవారం మచిలీపట్నం పోర్టు నిర్మాణపనుల ప్రారంభోత్సవానికి విచ్చేసిన సిఎం వైఎస్ జగన్‌కు బొకేతో స్వాగతం పలికిన ఎపి మారిటైమ్ బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి

అమరావతి, మే 22, ప్రభాతవార్త ప్రతినిధి: మచిలీపట్నం పోర్టు నిర్మాణం పనులను సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించి బందరుప్రజల చిరకాల కోరిక నెరవేర్చారని ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు చైర్మన్ కాలయ వెంకటరెడ్డి అన్నారు.. సోమవారం బందరు పోర్టుకు విచ్చేసిన సిఎం జగన్‌కు ఆయన బొకే అందజేసి స్వాగతం పలికారు. ఈసందర్భంగా వెంకటరెడ్డి మాట్లాడారు. రాష్ట్రంలో వైఎస్ జగన్ ప్రభుత్వం ప్రజలకోసమే పనిచేస్తోందని అన్నారు..ప్రభుత్వ ఆధ్వర్యంలో రూ.5,156 కోట్ల వ్యయ ంతో ఈ కార్యక్రమాన్ని జగన్‌ప్రభుత్వం ద్విగ్విజయంగా నిర్వహిస్తుందన్నారు. రాష్ట్రానికి ప్రకృతి ప్రసాదించిన అతిపెద్ద తీరప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు వైకాపా ప్రభుత్వం సుమారు రూ.16 వేలకోట్ల వ్యయంతో రామాయపట్నం, మచిలీపట్నం, మూలపేట, కాకినాడ గేట్‌వే పోర్టుల నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారంచుట్టిందన్నారు.

## చరిత్రలో నిలిచిపోయేలా శ్రీకృష్ణదేవరాయలు కాంస్య విగ్రహం ఏర్పాటు అభినందనీయం: మంత్రి రజనీ

చిలకలూరిపేట (పల్నాడు జిల్లా), మే22,ప్రభాతవార్త: పట్టణ చరిత్రలో నిలిచిపోయేలా శ్రీ కృష్ణదేవరాయలు కాంస్య విగ్రహం ఏరా ్పటు అభినందనీయమని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి



విడదల రజిని అన్నారు. ఆదివారం రాత్రి పట్టణంలో పొట్టి శ్రీరాములు షాపింగ్ కాంప్లెక్స్ వద్ద ఏర్పాటు చేసిన శ్రీ కృష్ణదేవరాయల కాంస్య విగ్రహాన్ని ఆమె ఆవిష్కరింపచేశారు. అనంతరం జరిగిన సమావేశానికి విగ్రహ కమిటీ చైర్మన్ తోట బ్రహ్మస్వాములు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మంత్రి విడదల రజిని మాట్లాడుతూ శ్రీ కృష్ణదేవరాయలు గురించి చరిత్రలో చదువుకున్నామని ఆయన రాజుగా ఎన్నో గొప్ప కార్యక్రమాలు చేసి దేశానికే పేరు ప్రతిష్టలు తెచ్చారన్నారు. శ్రీ కృష్ణదేవరాయులు పరిపాలన చరిత్రలో ఒక సువర్ణ అధ్యాయమని శ్రీకృష్ణదేవరాయలు స్ఫూర్తితో పరిపాలనలో మరింత ముందడుగు వేస్తామని అన్నారు.ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పరిపాలనలో శ్రీ కృష్ణదేవరాయలు పరిపాలన కనిపిస్తుందని ఎంతోమంది ఆప్తులను, ఆపదలో ఉన్నవారిని ముఖ్యమంత్రి జగనన్న ఆదరిస్తున్నారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వైసిపి పార్టీ పరిశీలకులు లాలూపురం రాము, శ్రీకృష్ణదేవరాయలు విగ్రహ కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం విగ్రహ కమిటి ఆధ ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు.

## పోలీసులకు సవాల్ విసురుతున్న బైక్ దొంగలు

### --వాహనాలు కనిపించకపోవడంతో లబోదిబో మంటున్న స్థానికులు

**గుంటూరు క్రైమ్ మే 22, ప్రభాతవార్త :**
నగరంలో రోజురోజుకు పెరుగుతున్న వాహనాల దొంగతనాలకు హద్దు అదుపూ లేకుండా పోయింది.రాత్రిపూట ఇళ్ళల్లో చొరబడి విలువైన బంగారు నగలు,డబ్బులు,వెండి ఆభరణాలతో సరిపెట్టుకోకుండా రాత్రిపూట ఇంటి ముందు పార్క్ చేసిన కార్లు ద్విచక్ర వాహనాలను సైతం దొంగిలించుకుపోతున్నారు.జనసంచారం తిరగని వీధుల్లో అయితే ఇలాంటి దొంగతనాలకు హద్దు అదుపు లేకుండా పోయింది.పగలంతా ఉద్యోగం చేసుకొని రాత్రి ఇంటిముందు పార్కు చేసిన తమ వాహనాలు కనిపించకపోయేసరికి వాహనదారులు ఎవరికి చెప్పుకోవాలో తెలియక లబోదిబో మంటున్నారు.ఇలాంటి పరిణామాలన్నీ మన పట్టాభిపురం



పోలీస్టేషన్ సమీపంలోని కోబాల్ట్‌పేట,దేవపురం,లక్ష్మీపురం ప్రాంతాల్లో జరగడం విశేషం.గత రెండు నెలల్లో తమ వాహనాలు కనిపించడం లేదని ఎంతోమంది స్టేషన్‌ను ఆశ్రయించారు,వాటిపై కేసులు కూడా నమోదయ్యాయి.అయితే ఇప్పటి వరకు అవి ఇంకా కొలిక్కి రాలేదు.ఈ మద్యకాలంలో దేవపురం 4వ లైనులో రామాలయం దగ్గర వాహనదారుడు రాత్రి తమ వాహనాన్ని పార్కు చేసుకొని ఇంట్లో నిద్రిస్తుండగా తమ వాహనాన్ని మాయం చేశారు.ఇలాంటి దొంగతనాలు స్థానిక పోలిస్టేషన్ సమీపంలో జరుగుతుండడం అందర్ని ఆశ్చర్యపరుస్తున్నాయి.ఇలాంటి హైటెక్ దొంగతనాలు ఎక్కువగా యువకులు చేస్తున్నారని విశ్వసనీయ సమాచారం.వీరు ఎక్కువగా చెడు వ్యసనాలకు బానిసై డబ్బులు సంపాదించాలనే లక్ష్యంతో ఇలాంటి దొంగతనాలకు అలవాటు పడి తమ జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారు.అయితే తాము చేసే దొంగతనానికి అన్ని చోట్ల దొరక్కపోయినా ఏదో ఒకచోట దొరికి అక్కడి స్థానికుల చేతుల్లో చితక్కొంటించుకుంటున్నారు .తాము దొంగలించిన వాహనాల్లోని విలువైన సామానులను స్థానిక మయాబజార్ సెంటర్లో అమ్ముకొని వచ్చిన డబ్బులతో జల్సా లకు అలవాటుపడి తన జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారు.పోలీసు వారు ఇప్పటికైనా స్పందించి జనసంచారం లేని ప్రదేశాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటుచేస్తే ఇలాంటి దొంగతనాలను అరికట్టవచ్చని స్థానికులు అంటున్నారు.

## 'సైబర్ నేరగాళ్ళపట్ల అప్రమత్తంగా ఉండాలి '

**గుంటూరు కల్చరల్, మే 22, ప్రభాతవార్త :** రాష్ట్రంలో సైబర్ నేరాలు రోజురోజుకి పెరిగిపోతున్నాయని,ఈ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని పోలీస్‌శాఖ నిత్యం హెచ్చరిస్తున్న చాలామందికి కనువిప్పు కలగటం లేదని అవగాహన సంస్థ సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. సైబర్‌నేరాల వలలో పడుతుంది అమాయకులు,నిరక్షరాస్యులు కాదని బాగా చదువుకున్న వారే డాక్టర్లు,ఇంజనీర్లు,బ్యాంకు ఉద్యోగులు,వ్యాపారులు,సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు ఇలా సోషల్ స్టేటస్ కలిగిన వారు ఆర్థికంగా సెటిలైనవారు సైబర్‌వలలో చిక్కుకుంటున్నారని అవగాహన సంస్థ తెలియజేస్తుంది.మోసపూరిత ప్రకటనలను నమ్మి ఆశకుపోయి తమ అకౌంట్లు ఖాళీ చేయించుకుంటున్నవారు ఎవరికి పిర్యాదుచేసినా ఉపయోగం ఉండడం లేదని అప్రమత్తంగా ఉండే మెసెజ్,కాల్స్ ద్వారా బురిడీ కొట్టించే వాళ్ళ ఆటలను అరికట్టాలని కోరారు

## అవగాహన...లో నీలం సంజీవరెడ్డి,ప్రకాశం పంతులు సంస్మరణ

**గుంటూరు కల్చరల్, మే 22, ప్రభాతవార్త :**
అవగాహన సంస్థ ఆధ్వర్యంలో మాజీ రాష్ట్రపతి నీలం సంజీవరెడ్డి,మాజీ ముఖ్యమంత్రి ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు ల సంస్మరణ కార్యక్రమం నిర్వహించారు.ఇరువురి వర్థంతిని పురస్కరించుకొని ఆ ఇద్దరు నాయకుల నిస్వార్థ సేవానిరతిని అవగాహన సంస్థ సభ్యులు స్మరించుకున్నారు.కార్యక్రమంలో ఉపాధ్యాయ ఉద్యమనేత ఎ.వి.రామారావు మాట్లాడుతూ 1956లో ఏర ్పడిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తొలిముఖ్యమంత్రిగా పనిచేసిన ఘనత నీలం సంజీవరెడ్డిదని,రెండోసారి 1962నుంచి 64వరకు ముఖ్యమంత్రిగా చేసి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి విశేషంగా కృషిచేశారన్నారు.అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి మాట్లాడుతూ నీలం సంజీవరెడ్డి,ప్రకాశం పంతులు ఇప్పటి నాయకులను పోల్చి చూస్తే చాలా బాదేస్తుందని చిన్న పదవి పొందిన నాయకులు వారి జీవన విధనాం ఎలా ఉంటుందో చూస్తూనే ఉన్నామన్నారు.కార్యక్రమంలో న్యాయవాది అవధానుల హరి,జనార్ధనరావు,సాయిరామ్,మూర్తి తదితరులు నివాళులర్పించారు.




మెయిన్‌లో

## ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఆర్థికాభివృద్ధికి దోహదం

- ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ వర్సిటీ 55వ వార్షికోత్సవంలో గవర్నర్ అబ్దుల్ నజీర్

# 26న సిఎం జగన్‌చే పేదలందరికీ ఇళ్ల పథకం పట్టాల పంపిణీ

## -ఏర్పాట్లపై గుంటూరు, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ల సమీక్ష

తాడేపల్లి, మే 22, ప్రభాతవార్త: తుళ్లూరు మండలం వెంకటపాలెంలో మే 26న సిఆర్డీఏ పరిధిలో నవరత్నాలు పేదలందరికీ ఇళ్ల పథకం ద్వారా గుంటూరుజిల్లా, ఎన్టీఆర్ జిల్లాల లబ్దిదారులకు ఇళ్లపట్టాల పంపిణీ కార్యక్రమంలో సిఎం జగన్‌మోహన్‌రెడ్డి పాల్గొంటునన కార్యక్రమాన్ని అధికారులుసమన్వయంతో విజయవంతం చేయాలని గుంటూరుజిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం మధ్యాహ్నం తాడేపల్లిలోని ఎంటిఎంసి సమావేశ మందిరంలో



సిఎం జగన్‌పర్యటన ఏర్పాట్లపై గుంటూరుజిల్లా కలెక్టర్‌ఎం.వేణుగోపాల్‌రెడ్డి, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు , గుంటూరుజిల్లా జెసి జి.రాజకుమారి, ఎన్టీఆర్ జిల్లా జెసి సంపత్‌కుమార్, ఎమ్మెల్సీ తలశిల రఘురామ్, తెనాలి సబ్‌కలెక్టర్ గీతాంజలి శర్మ, సిఆర్డీఏ అడిషనల్ కమిషనర్ ఆలీం బాష, అడిషనల్ ఎస్పీ అనిల్‌కుమార్, అసిస్టెంట్ కలెక్టర్ శివనారాయణశర్మతోకలిసి అధికారులతో సమావేశం నిర్వహించారు.. ఈసందర్భంగా గుంటూరుజిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడారు.. సిఎం నవరత్నాలు, పేదలందరికీ ఇళ్ల పథకంకు సంబంధించి గుంటూరు, ఎన్టీఆర్ జిల్లాల లబ్దిదారులకు సిఆర్డీఏ పరిధిలో ఏర్పాటు చేసిన లేఔట్లలోతుళ్లూరు మండలం వెంకటపాలెం బహిరంగ సభలో ఈనెల 26న ఇంటి పట్టాల పంపిణీ చేయనున్నారని తెలిపారు. రోడ్డు మార్గాన సిఎం వెంకటపాలెం సభాస్థలికి చేరుకుంటారని అన్నారు. రెండు జిల్లాల లబ్దిదారులు పాల్గొననున్నందున తగిన ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలన్నారు. లబ్దిదారులకు బ్రేక్‌ఫాస్ట్, స్నాక్స్, మంచినీరు సరిపడా అందించాలన్నారు. అవసరమైన చోట్ల రోడ్ల మరమ్మతులు చేపట్టాలన్నారు.. జంగిల్ క్లియరెన్స్, పారిశుద్ధ్య పనులు వెంటనే పూర్తిచేయాలన్నారు. ముఖ్యంగా మంచినీర, మొబైల్ టాయిలెట్స్‌తోపాటు వాహనాల పార్కింగ్‌చక్కగా ఏరా ్పటు చేయాలన్నారు. సిఎం పర్యటన ఏర్పాట్లకు సంబంధించి అధికారులకు కేటాయించిన విధులనుతప్పకుండా పాటించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు మాట్లాడుతూ, భారీఎత్తున లబ్దిదారులతోపాటు వారి సహాయకులు కూడ పాల్గొనే అవకాశం ఉన్నందున అందుకు తగ్గట్టుగా మొబలైజేషన్ ప్రణాళికాబద్ధంగా చేపట్టాలన్నారు.. లబ్దిదారులు సభాస్థలికి చేరుకునే రూట్లు జామ్ కాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. విజయవాడ సబ్‌కలెక్టర్ అజిత్‌సింగ్, గుంటూరు రెవెన్యూ డివిజనల్ అధికారి ప్రభాకరరెడ్డి, యంటియంసి కమిషనర్ శారద, డిఆర్డీఏ పీడీ హరిహరనాథ్, డిప్యూటీ ట్రాన్ స్పోర్ట్ కమిషనర్ షేక్ కరీం, జిల్లా మైనారిటీ సంక్షేమశాఖాధికారి మహమ్మద్ ఘని, డిపిఒ కేశవరెడ్డి, డిప్యూటీ కలెక్టర్ మోవిడి వాణి, తదితర జిల్లా అధికారులుపాల్గొన్నారు.

## వెంకటపాలెంలో సిఎం జగన్ పర్యటనకు విస్తృత ఏర్పాట్లు

గుంటూరు, మే 22, ప్రభాతవార్త ప్రతినిధి: సిఆర్డీఏ పరిధిలో 'నవరత్నాలు పేదలందరికీ ఇళ్ల పథకం- ఇంటి పట్టాలు కార్యక్రమంలో భాగంగా ఈనెల26న సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి



చేతులమీదుగా కార్యక్రమం బహిరంగ సభ ఏర్పాట్లను సోమవారం అధికారులు పరిశీలిం చారు.. వెంకటపాలెంలో మధ్యాహ్నం గుంటూరు జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు, ఎమ్మెల్సీ తలశిల రఘురామ్, గుంటూరుజిల్లా జెసి రాజకుమారి, తెనాలి సబ్‌కలెక్టర్ గీతాంజలి శర్మ, విజయవాడ సబ్‌కలెక్టర్ అజితి సింగ్ పరిశీలించారు. సభాస్థలి ప్రాంతంలో వేదిక, గ్యాలరీల నిర్మాణం, పార్కింగ్ ప్రదేశాల్లో చేపట్టాల్సిన చర్యలపై అధికారులతోచర్చించి సూచనలు చేశారు. కార్యక్రమంలో గుంటూరు రెవెన్యూ డివిజనల్ అధికారి ప్రభాకరరెడ్డి, ఆర్‌అండ్‌బి ఎస్ఇ నిర్మల, సిఆర్డీఏ,రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## 'స్పందన' ఫిర్యాదు దారులకు న్యాయం చేయాలి

### --అడిషనల్ ఎస్పీ సుప్రజ

**గుంటూరు క్రైమ్, మే 22, ప్రభాతవార్త :**
గుంటూరు జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం ఎస్పీ ఆరీఫ్ హాఫిజ్ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ సుప్రజా స్పందన కార్యక్రమం నిర్వహించారు.తద్వారా



వచ్చిన ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించి,ఫిర్యాదు దారులకు సత్వర న్యాయం చేకూర్చాలని జిల్లా అధికారులను ఆదేశించారు.స్పందన కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదులపై సకాలంలో స్పందించి చట్టప్రకారం పరిష్కారం చూపాలని ఆయా అర్జీలకు ప్రాధాన్యత ఇచ్చి నిర్ణ ీత సమయంలోగా విచారించి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని జిల్లా పోలీసు అధికారులను కోరారు.జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజలు వారి సమస్యలను స ్వయంగా స్పందన కార్యక్రమంలో విన్నవించుకున్నారు.స్పందన కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులపై సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకోవలసిందిగా,ఫిర్యాది దారులకు చట్ట పరిధిలో సత్వర న్యాయం అందించాల్సి ందిగా తీసుకున్న చర్యల వేదికను ఎప్పటికప్పుడు పోలీసు ప్రధాన కార్యాలయానికి అందించాల్సి ందిగా జిల్లా పోలీసు అధికారులను ఆదేశించారు.కార్యక్రమంలో జిల్లా ఎఎస్పీ సుప్రజా,డిఎస్పీ ప్రకాష్‌రాజ్,ఎస్సీ ఎస్టీ డిఎస్పీ విజయ్‌శేఖర్ పాల్గొన్నారు.

## ఎసిబి వలలో దేవాదాయ శాఖ అధికారి



గుంటూరు క్రైమ్, మే 22, ప్రభాతవార్త: గుంటూరుజిల్లా దేవాదాయ శాఖకు చెందిన ఇన్‌స్పెక్టర్ (సీనియర్ అసిస్టెంట్)గా విధులునిర్వహిస్తున్న మీనా వెంకటేశ్వరరావు గౌరవ న్యాయస్థానంలోఉన్న ఓ కేసు విషయంలో గుజ ్జనగుండ్ల గ్రామానికి చెందిన బాధితుడిని రూ.10వేలు లంచం డిమాండ్ చేయటంతో మార్చిలో మొదటి విడత రూ.5వేలు చెల్లించాడు.. మరోరూ.5వేలు చెల్లిస్తేనే కౌంటర్ దాఖలుచేస్తాననని బాధితుడిని ఇబ్బందులకు గురిచేయటంతతో బాధితుడు అవినీతి నిరోధక శాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన ఎసిబి అధికారులు సోమవారం బాధితుడి వద్ద నుంచి రూ.5వేలు లంచం తీసుకుంటుండగా, మీనా వెంకటేశ్వరరావును ఎసిబి అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.

# ఏఎన్‌యుతో తక్షశిల ఐఏఎస్ ఎంఓయు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,మే22, ప్రభాతవార్త:** ప్రముఖ ఐఏఎస్ శిక్షణా అకాడమీ సోమవారం ఏఎన్‌యుతో ఎంఓయు కుదుర్చుకుంది. ఈమేరకు వీసి ప్రొఫెసర్ పి.రాజశేఖర్ సమక్షంలో ఎంఓయు పత్రాలను వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య కరుణ, తక్షశిల ఐఏఎస్ అకాడమీ యండి బిఎస్ఎన్.ప్రసాద్‌లు ఎంఓయు పత్రాలను మార్చుకున్నారు. ఈ సందర్భంగా వీసి రాజశేఖర్ మాట్లాడుతూ గత ఏడాది నుంచి ఏఎన్‌యులో చదువుతున్న విద్యార్థులకు సివిల్స్, గ్రూప్ వంటి పోటీ పరీక్షలకు ఉచితంగా శిక్షణ ఇస్తున్నామన్నారు. యూపీఎస్సీ, ఐఏఎస్,ఐపిఎస్‌లతోపాటు ఇతర పోటీ పరీక్షలకు తక్షశిల అకాడమీతో అవగాహన ఒప్పందం కుదుర్చుకోవడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే వారికి ఇంటిగ్రేటెడ్ ఎంఎ, బిఏ పేరుతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. ఈ కోర్సులలో ముఖ్యంగా పబ్లిక్ పాలసీ, పొలిటికల్ సైన్స్, హిస్టరీ, ఎకనామిక్స్ వంటి సబ్జెక్టులపై పట్టు వచ్చేలా అపార అనుభవంకలిగిన సిబ ంది తర్ఫీదు ఇస్తారన్నారు. తక్షశిల ఐఏఎస్ అకాడమీ



భాగస్వామ్యంతో చేస్తున్న ఈ శిక్షణకు విద్యార్థులు సద్వినియోగం చేసుకుని అత్యుత్తమ శిక్షణ పొందాలనే ఆకాంక్షను వ్యక్తపరిచారు. విద్యార్థులు తాము కలలుగన్న సివిల్స్ సప్నాలను సాకారం చేసుకునేందుకు ఏఎన్‌యు బీజం వేస్తుందని భరోసా ఇచ్చారు. ఇదోక గొప్ప అవకాశమని పేర్కొన్నారు. శిక్షణను సద్వినియోగం చేసుకుని వర్సిటీ నుంచి సివిల్స్‌లో అర్హత సాధిస్తే యూనివర్సిటీకి కీర్తి ఇనుమడిస్తుందన్నారు. దీనిపై ప్రతీ ఒక్కరు శ్రద్ధ వహించాలన్నారు. తక్షశిల ఐఏఎస్ అకాడమీ యండి బిఎస్ఎన్.ప్రసాద్ ప్రసాద్ మాట్లాడుతూ ఏఎన్‌యుతో ఎంఓయు చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ శిక్షణతో విద్యార్థులు తమ ప్రతిభను నిరూపించుకునే వీలుకలుగుతుందన్నారు. ఈ సందర్భంలో రెక్టార్ ఆచార్య పి.వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య బి.కరుణ, దూరవిద్యా కేంద్రం డైరెక్టర్ డాక్టర్ బట్టు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# వాలంటీర్లు సేవలు అభినందనీయం

### ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్

**తెనాలి, మే 22, ప్రభాత వార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఆలోచనకు ప్రతిరూపమైన వాలంటీర్ల వ్యవస్థ ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధి వలే అందిస్తున్న సేవలకు కొలమానం లేదని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ వాలంటీర్ వందనం కార్యక్రమంలో పేర్కొన్నారు. సోమవారం స్థానిక కళాక్షేత్రంలో తెనాలి నియోజకవర్గ పరిధిలో మున్సిపల్ పరిధిలో వార్డు వాలంటీర్లు మండల పరిధిలో గ్రామ వాలంటీర్లతో ఏర్పాటు చేసిన వాలంటీర్ల వందనం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ ముఖ్య అతిధిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పదకాలను నేరుగా లబ్ధిదారుడికి చేరవేయడంలో క్షేత్రస్థాయిలో వాలంటీరు వ్యవస్థ చేస్తున్న సేవలకు దేశ వ్యాప్తంగా ఓ గుర్తింపు వచ్చిందని, దేశ ప్రధాని సైతం వాలంటీర్ వ్యవస్థ పనితీరుపై ప్రశంశించే తీరును గమనించాలన్నారు. రాగద్వేషాలకు అతీతంగా పని చేసి ప్రజల మెప్పు పొందాలన్నారు. వాలంటీర్ వందనం కార్యక్రమంలో భాగంగా సేవా వజ్ర, సేవారత్న, సేవామిత్ర సర్టిఫికేట్లతో, శాలువాలతో వాలంటీర్లను నగదు బహుమతులతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ సయ్యద్ ఖాలేదా నసీమ్, కమీషనర్ ఎం.జస్వంతరావు, వైస్ ఛైర్మన్ మాలేపాటి హరిప్రసాద్, వార్డు సభ్యులు, వైకాపా నాయకులు బూరెల దుర్గ, కఠారి హరీష్, సుభాని, మన్నవ ప్రభాకర్, కాళహస్తి భవానిశంకర్, కాకి దేవసహాయం, తదితర వార్డు కౌన్సిలర్లు పాల్గొన్నారు.



# నటుడు వినయ్‌కుమార్‌కు ఎన్టీఆర్ పురస్కారం

**తెనాలి,మే 22, ప్రభాత వార్త :** శకపురుషుని శత జయంతి మహోత్సవాలు సందర్భంగా పెమ్మసాని థియేటర్‌లో సోమవారం ఎన్టీఆర్ నటించిన మనుషుల్లో దేవుడు చిత్రాన్ని ప్రదర్శించారు. శత జయంతి సత్కారాల పండుగలో భాగంగా పౌరాణిక నాటక కళాకారుడు టివి, సినీ ఆర్టిస్టు తెనాలి వినయ్‌కుమార్‌ను ఎన్టీఆర్ పురస్కారంతో థియేటర్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. టిడిపి పట్టణ పార్టీ నాయకులు ఘంటా రవికిరణ్ చౌదరి, చలువాది శివప్రసాద్, గరికపాటి సుబ్బారావు, తెనాలి సునీత, గంజి ప్రసాద్‌లు సత్కార కార్యక్రమం నిర్వహించారు. అదే విధంగా పట్టణంలోని ఎన్టీఆర్ వీరాభిమాని కంకిపాటి శ్రీనివాసరావును థియేటర్ సిబ్బందిని ఎలక్ట్రానిక్ మీడియా వారిని దుశ్శాలువాలతో మెమోంటోలతో సత్కరించారు. డాక్టర్ అయినాల మల్లేశ్వరరావు, పెమ్మసాని పోతురాజు, సోమవరపు సాంబశివరావు, ఎన్టీఆర్ జగన్, బెల్లంకొండ వెంకట్, కొండమూది రమేష్, అలపర్తి వెంకటేశ్వరరావు, గుమ్మడి ప్రసాద్, ముళ్ళపూడి వెంకట్, గుర్రం సత్యనారాయణ, ఏసుబాబు, అబ్రహం లింకన్, రమణరావు, శేఖర్, ఉదయ్‌కుమార్ రామరాజు తదితరులు పాల్గొన్నారు. కాగా మంగళవారం ఎన్టీఆర్ నటించిన పౌరాణిక చిత్రరాజం పాండవ వనవాసం చిత్రాన్ని ఉచితంగా ప్రదర్శించనున్నట్లు నిర్వాహక కమిటీ తెలిపారు.



# విశ్వశాంతి పూజల్లో గాంధీజీకి పొంగలి నివేదన

**తెనాలి,మే 22, ప్రభాత వార్త :** అహింసామూర్తి సత్యస్వరూపుడు మహాత్మగాంధీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకువెళ్ళడం ద్వారా విశ్వశాంతి వనగూరుతుందని తాను నమ్మిన సిద్ధాంతాన్ని ఆచరణాత్మకంగా అమలు చేస్తున్న గాంధీ హృదయదారి వజ్రాల రామలింగాచారి ఆధ్వర్యంలో సోమవారం బుర్రిపాలెం రోడ్డులోని ఎస్ఎస్ మహిళా ఇంజనీరింగ్ కాలేజ్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసుకున్న మహాత్మసేవా శాంతి ఆశ్రమంలో విశ్వశాంతి పూజలను విశేషంగా నిర్వహించారు. భగవాన్ సత్యసాయి సేవా సంఘం సభ్యురాలు కూరెళ్ళ కస్తూరి ప్రత్యేక పూజలను పురస్కరించుకుని ఆశ్రమంలో గాంధీజీకి పొంగలి నివేదన చేసి వృద్ధులకు మామిడి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వజ్రాల రామలింగాచారి మాట్లాడుతూ సమాజంలో అసమానతలు తొలగి అందరిలో ప్రేమతత్వం వెల్లివిరియడం ద్వారా విశ్వశాంతికి మార్గం సుగమం అవుతుందని, గాంధీజీ ఆశయాలను అహింసా విధానాలను ప్రజలకు చేరువ చేసే మహా సంకల్పమే విశ్వశాంతి పూజలకు మూలమన్నారు. యార్లగడ్డ కోటేశ్వరరావు, యోగా గురూజీ కుటుంబరావు, వెంకటసాయి, తదితర ఆశ్రమ వృద్ధులు పాల్గొన్నారు.



# యడ్ల లింగయ్య కాలనీలో విద్యా చైతన్య ప్రచార ఉద్యమం

**తెనాలి,మే 22, ప్రభాత వార్త :** దళిత బహుజన రీసోర్స్ సెంటర్ ఆద్వర్యంలో సోమవారం యడ్ల లింగయ్య కాలనీలో ఆ ప్రాంత ప్రజలకు విద్యా చైతన్యం ప్రచార ఉద్యమ కార్యక్రమం ద్వారా పలు అంశాలను వివరించారు. ముఖ్య అతిదిగా పాల్గొన్న న్యాయవాది బసవయ్య మాట్లాడుతూ ఆ ప్రాంత తల్లిదండ్రులకు, వారి పిల్లల చదువు పట్ల శ్రద్ధ పెంచే విధంగా సూచనలు చేశారు. గుంటూరు సిటీ కో ఆర్డినేటర్ రమేష్, అంగన్‌వాడీ టీచర్ సునీత, సిటీ కో ఆర్డినేటర్ రాజశేఖర్, సంఘ పెద్దలు పాల్గొన్నారు.




# ప్రతి వాలంటీరు సేవావజ్ర రావటానికి కృషి చేయాలి

### ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్

**కొల్లిపర,మే 22 ప్రభాతవార్త:** ప్రతి వలంటీరు ప్రజలకు ఉత్తమ సేవలందించి సేవా వజ్ర రావటానికి కృషి చేయాలని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని అత్తోటలో వలంటీర్ల వందనం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఎంపిడిఓ శ్రీనివాసులు అద్యక్షతన జరిగిన కార్యక్రమంలో శివకుమార్ మాట్లాడుతూ



ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన పేద ప్రజల దరిచేర్చేందుకు ప్రవేశ పెట్టిన వలంటీర్ల వ్యవస్థ ముఖ్యమంత్రి జగన్ మానసపుత్రికగా తెలిపారు. వలంటీర్ల వ్యవస్థను తీసుకురావటంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి దేశంలోనే ఆదర్శంగా నిలిచారన్నారు. రాష్ట్రంలో 90 శాతం మంది వలంటీర్లు గొప్పగా పనిచేస్తున్నట్లు చెప్పారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీను ప్రభుత్వం నెరవేర్చినట్లు చెప్పారు. అనంతరం అత్తోట, చివలూరు సచివాలయాల్లో పనిచేస్తున్న వలంటీర్లకు ఎమ్మెల్యే శివకుమార్, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌ల చేతుల మీదుగా పురస్కారాలను అందజేసారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు దేశబోయిన నాగపుణ్యేశ్వరరావు, బొంతు వేణుగోపాలరెడ్డి, పచ్చవ సులోచనారాణి, వరికూటి శ్రీనివాసరావు, మండల ఉపాధ్యక్షుడు బొల్లిముంత పోతురాజు, సొసైటీ అద్యక్షుడు కఠారు వర ప్రసాద్, ఉప సర్పంచ్ అవుతు పోతిరెడ్డి, నాయకులు యర్రు వెంకటేశ్వరరావు, తుంగల వీరరాఘవులు, కనపర్తి అనిల్, తుల్లిమిల్లి రమాదేవి, దండా చిన్నా, భీమవరపు సంజీవరెడ్డి, దండా ఏడుకొండలు, దేశబోయిన శ్రీనివాసరావు, ఉదారపు శివరామకృష్ణ, జ్యోతుల చిన్నా, వడ్డేశ్వర మహేష్, కటికి గోపీచంద్, కండకర్ల సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

# బాపట్ల జిల్లా వార్త



● వేమూరు ● రేపల్లె ● బాపట్ల ● పర్చూరు ● అద్దంకి ● చీరాల

# సాయినాధునికి లక్షమల్లెలార్చన



**పొన్నూరు,మే 22,ప్రభాతవార్త:** పట్టణంలోని సాయినగర్‌లో వేంచేసియున్న శ్రీ షిరిడి సాయి బాబా మందిరంలో శ్రీ సాయిబాబా వారి విగ్రహావిష్కరణ వార్షికోత్సవం అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున మహిళలు పాల్గొని మల్లెలతో స్వామివారికి పూజలు చేశారు. సాయినామ స్మరణతో సాయినగర్ మార్మోగిపోయింది. తొలుత స్వామివారికి విశేషాభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. స్వామివారిని ప్రత్యేకంగా అలకంరించారు. స్వామివారిని ప్రత్యేకాలంకరణలో దర్శించుకొనేందుకు భక్తులు పోటెత్తారు. భక్తులు తీర్థప్రసాద వినియోగం జరిగింది. భక్తులకు అన్న సంతర్పణ నిర్వహించారు. శ్రీ షిరిడి సాయి సేవా మండలి ఛైర్మన్ ఎఆర్‌కెఎస్టీ సాయి నేతృత్వంలో సభ్యులు భక్తులకు ఏర్పాట్లు చేశారు.

# విలేకర్లకు స్థలాలు ఇప్పించండి

**పొన్నూరు,మే 22,ప్రభాతవార్త:** వివిధ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాలలో పనిచేస్తున్న విలేకర్లకు ఇంటి నివేశన స్థలాన్ని మంజూరు చేయించడంతో పాటు ఇంటి నిర్మాణాలకు కూడా సహకరించాలని కోరుతూ ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్యకు సోమవారం అసోసియేషన్ ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని అందజేశారు. ఎన్నో ఏళ్ళ నుంచి ఇంటి స్థలాల కోసం ఎదురు చూస్తున్నామని, మీ ఆధ్వర్యంలోనైనా ఇప్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు తోట రాంబాబు నేతృత్వంలో పలువురు విలేకర్లు పాల్గొన్నారు.

# పేదల కోసం చంద్రబాబు ఒక్కసెంటు కూడా కొనలేదు

### - ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య విమర్శ

**పొన్నూరు,మే 22,ప్రభాతవార్త:** పేద ప్రజలకు నాడు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి, నేడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి మాత్రమే ప్రయోజనం చేకూరే విధంగా పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య అన్నారు. స్థానిక వైకాపా కార్యాలయంలో సోమవారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో వున్నప్పుడు ఎప్పుడూ ఒక్క సెంటు భూమి కూడా పేదల ప్రయోజనం కోసం కొనుగోలు చేయలేదన్నారు. ముఖ్యమంత్రి జగన్ ఒక్కరే పెద్ద ఎత్తున 12వేల ఎకరాలు కొనుగోలు చేసి 31.70లక్షల మందికి ఇంటి నివేశన పట్టాలు ఇవ్వడం



జరిగిందన్నారు. ప్రతిపక్షాలు మాత్రము దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. రాజధాని ప్రాంతంలో 55వేల మందికి నివేశన స్థలాలు ఇచ్చేందుకు జగన్మోహనరెడ్డి సిద్దపడుతుంటే, ఓర్వలేని మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అనవసరమైన రాద్ధాంతం చేస్తున్నారన్నారు. శవాన్ని పూడ్చేందుకు కూడా సెంటు భూమి సరిపోదని చులకనగా మాట్లాడుతున్నారన్నారు. ఈ నెల 24వ తేదీ 9గంటలకు పట్టణంలో టిడ్కో ఇళ్ళ పంపిణీ చేస్తున్నారనానరు. గత టిడిపి ప్రభుత్వం స్లాబ్, గోడలు కట్టి వదిలేశారన్నారు. సీఎం జగన్మోహనరెడ్డి ఆ ఇంటి నిర్మాణాలను పూర్తిస్థాయిలో నిర్మాణం చేసి పంపిణీ ఇచ్చేందుకు సిద్దం చేసినట్లు చెప్పారు. ఈ టిడ్కో ఇళ్ళ పంపిణీ ద్వారా పట్టణంలో సుమారు 2368 మందికి లబ్ది చేకూరనుందన్నారు. వీటిలో మొదటి విడత బుధవారం 1,216మందికి ఇళ్ళను స్వాధీనం చేస్తున్నట్లు చెప్పారు. సమావేశంలో వ్యవసాయ మార్కెట్‌యార్డు ఛైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు, ఇరిగేషన్ కార్పోరేషన్ డైరెక్టర్ దాసరి నారాయణరావు, కుర్రా పాములు, భవనం వంశీరెడ్డి, వట్టిప్రోలు రంగారావు, పెరికల కృష్ణమోహన్, దేవరకొండ గోపి, రుద్రపాటి ఆదిశేషు, మోపర్తి ప్రమీల, ఆరేటి మదుసూధనరావు పాల్గొన్నారు.

# స్పందనకు ఏడు అర్జీలు

**పొన్నూరు,మే 22,ప్రభాతవార్త:** స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం జరిగిన స్పందన కార్యక్రమంలో ఏడు అర్జీలు అందినట్లు తహశీల్దార్ ఎస్.శ్రీకాంత్ కేదార్‌నాధ్ తెలిపారు. అందులో నివేశన స్థలాలు మంజూరు చేయాలని కోరుతూ జర్నలిస్టుల సంక్షేమం నాయకులు అర్జీ అందజేశారు. కసుకర్రు గ్రామానికి చెందిన వై.భాస్కరరావు మరికొంత మంది డొంక సర్వే చేయాలని అర్జీ అందజేశారు. మాచవరం గ్రామానికి చెందిన ఎన్.ఎస్తేరు రాణి అగ్రిమెంట్ ల్యాండ్ ఆన్‌లైన్‌లో ఎక్కించాలని కోరారు. ఆరెమండ గ్రామానికి చెందిన ఎం.వెంకట పార్థరావు డొంకను సర్వే చేయాలని అర్జీ ఇచ్చారు. చింతలపూడి గ్రామానికి చెందిన వి.శ్రీనివాస్ ఈపాస్ బుక్ కోసం అర్జీ అందజేశారు. ఉప్పరపాలెం గ్రామానికి చెందిన సూరిశెట్టి మల్లేశ్వరరావు అడంగల్, 1బిలో నమోదు చేయాలని అర్జీ ఇచ్చారు. కొండముది గ్రామానికి చెందిన కర్రెద్దు వెంకటసుబ్బారావు అక్రమ మట్టి తవ్వకాలు జరుగుతున్నాయని, వాటిని కట్టడి చేయాలని అర్జీ అందజేశారు. వీటిని ఆయా శాఖలకు పంపి పరిష్కరిస్తామని తహశీల్దార్ చెప్పారు.



# గురువు ఆజ్ఞను పాటిస్తే అద్భుతమైన ఫలితాలు

**పొన్నూరు,మే 22,ప్రభాతవార్త:** గురువు ఆజ్ఞలను పాటించే ఏ విద్యార్థి అయినా అద్భుతమైన ఫలితాలు సాధిస్తారని, అందుకు నిదర్శనం ఇటీవల పదోతరగతి పరీక్షా ఫలితాల్లో పట్టణ, మండల స్థాయిలో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన టి.జాహ్నవి త్రిష, జ్యోతికా మహాలక్ష్మి నిదర్శనమని మహామహోపాధ్యాయ, అభినవ అంబేద్కర్ బిరుదాంకితులైన డాక్టర్ కత్తి పద్మారావు అన్నారు. పదో తరగతిలో ప్రథమ,ద్వితీయస్థానాలు సాధించిన విద్యార్థులను డాక్టర్ కత్తి పద్మారావు శాలువా,మెమొంటో, దుస్తులు బహూకరించి ఘనంగా తస్కరించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు సమిష్టిగా కృషి చేస్తే ఫలితాలు ఏ విధంగా ఉంటాయో ఎన్ఎన్‌టి స్కూల్ విద్యార్థులు నిరూపించారన్నారు. జిజ్ఞాస కలిగిన విద్యార్థులను గురువులు, తల్లిదండ్రులు ప్రోత్సహించాలన్నారు. ఉపాధ్యాయుల సూచనలను పాటించడం, అందుకు అనుగుణంగా నడుచుకోవడం శిష్యుల కర్తవ్యమన్నారు. జాహ్నవి, జ్యోతిక ఇరువురు ఉపాధ్యాయుల ఆజ్ఞలను పాటించడం ద్వారా ఉత్తమ ఫలితాలు సాధించారని గ్రహించినట్లు చెప్పారు. విద్యార్థులకు సరియైన ఆహారపదార్థాలను అందించడం, ఇంట్లో కూడా ప్రశాంతమైన వాతావరణాన్ని కల్పించడంలో విద్యార్థుల తల్లిదండ్రులు తీసుకొన్న చొరవ ప్రశంసనీయమన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు ఏ డాక్టరో, ఏ ఇంజనీరో కాకుండా కలెక్టర్‌స్థాయికి ఎదిగే విధంగా విద్యనభ్యసించాలని, ఇష్టంతో చదువుతున్న విద్యార్థులను తల్లిదండ్రులు కూడా చదివించే విధంగా ఆలోచన చేయాలన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ప్రోత్సహించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. నేటి విద్యార్థులకు సరియైన ప్రోత్సాహం ఇస్తే అద్భుతమైన ఫలితాలు సాధిస్తారని చెప్పారు. ముఖ్యంగా విద్యార్థులకు టీవి, సెల్‌ఫోన్ వంటివి దూరంగా ఉంచాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. విద్యార్థులకు ఇంట్లో కూడా చక్కగా చదువుకొనే వాతావరణం కల్పించాలన్నారు. విద్యార్థులు చదువుకునే సమయంలో ఇంట్లో పెద్దలు టీవి చూడడం, ఇంకేదైనా విద్యార్థుల వ్యాసంగానికి అడ్డంకిగా ఉన్న పనులను చేయకూడదని సూచించారు. ఎన్ఎన్‌టి హైస్కూల్ డైరెక్టర్ కొలిపర్తి శివనాగేశ్వరరావు మాట్లాడుతూ డాక్టర్ కత్తి పద్మారావు విద్యార్థులను ప్రోత్సహించేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. డాక్టర్ కత్తి పద్మారావు ఎన్నో సామాజిక, సామాజాభివృద్ధికి ఉపయోగపడే కార్యక్రమాలు నిర్వహిస్తూ పేరు పొందారన్నారు. ఎన్నో పుస్తకాలు రచించి, వాటి ద్వారా సామాజాన్ని చైతన్యపరుస్తూ ముందుకు సాగుతున్న సంఘసంస్కర్త అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# 'స్పందన' కార్యక్రమానికి 8 ఫిర్యాదులు

**నగరం, మే 22, ప్రభాతవార్త :** ప్రజా సమస్యలు సత్వరమే పరిష్కరించేందుకు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రతి సోమవారం స్పందన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయటం జరిగిందని రేపల్లె ఆర్డీవో జగన్నాధం పార్థసారధి అన్నారు. సోమవారం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో జరిగిన స్పందన కార్యక్రమానికి 8 ఫిరా ్యదులు అందాయన్నారు. కుల ధృవీకరణ పత్రం ఇప్పించాలని రెండు అర్జీలు, రోడ్డు సర్వే చేయించాలని 2 అర్జీలు ఫిషరీష్ సొసైటీ ఎన్నికలు జరిపించాలని 1, ఆన్‌లైన్‌లో అడంగల్ నందు పేర్లు తొలగించుటకు ఒక అర్జీ, ప్రభుత్వ భూమి ఆక్రమణలు తొలిగించాలని ఒక అర్జీ, ఎకరేంజ్‌మెంట్ ఇరిగేషన్ కెనాల్ సర్వే చేయించాలని ఒక అర్జీ వచ్చినట్లు ఆయన తెలియచేశారు. వీటిని ఆయా శాఖలకు పంపి త్వరితగతిన పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు.



# 'ఇసుక అక్రమ తవ్వకాలను నిలిపివేయాలి'

**నగరం, మే 22, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం 2019లో అధికారం చేపట్టినాటి నుంచి ఇసుకను అక్రమంగా త్రవ్వుతున్నారని పట్టణ జనసేన పార్టీ అద్యక్షులు మహేష్ అన్నారు. సోమవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో జనసేన పార్టీ నాయకులు ఇసుక అక్రమ రవాణా త్రవ్వకాలపై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ 2019లో వైసిపి అధికారం చేపట్టి ఇసుకపై నూతన పాలసీ తీసుకొస్తామని చెప్పి మూడు నెలలు ఇసుక ఇవ్వలేదని దీంతో అనేక మంది కార్మికులు ఎన్నో ఇబ్బందులకు గురయ్యారన్నారు. జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ 2021 విశాఖలో ఇసుకపై పోరు సాగిస్తే రాష్ట్ర ప్రభుత్వం ఇసుక మొత్తాన్ని జేపి పవర్ లిమిటెడ్‌కు త్రవ్వుకునే అవకాశం ఇచ్చిందని నిబంధలనకు విరుద్ధంగా వారు అక్రమ త్రవ్వకాలు నిర్వహిస్తుంటే జనసేన పార్టీ అధ్యక్షులు నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్‌కు ఫిర్యాదు చేశారని రాష్ట్ర ప్రభుత్వం దీనిపై స్పందించి ఏప్రిల్ 27, 2023వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం ఇసుక త్రవ్వకాలను నిలిపివేస్తున్నట్లు ప్రజలను మభ్యపెట్టేందుకు ప్రకటన చేశారని నేటి వరకు అర్ధరాత్రి సమయంలో ఇసుక త్రవ్వకాలు యధావిధిగా కొనసాగుతున్నాయని దీనిపై అధికారులు చర్యలు తీసుకోవాలని ఆ పార్టీ నాయకులు ఫిర్యాదు చేశారు.




# కెఎల్‌యు లో ముగిసిన జాతీయ శాస్త్రీయ,జానపద నృత్య, కుంగ్‌ఫూ పోటీలు


**తాడేపల్లి, మే 22, ప్రభాతవార్త :** నటరాజనాట్యాలయం, న్యూ మాంగ్స్ కుంగ్‌ఫూ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో కెఎల్ విశ్వవిద్యాలయంలో నిర్వహించిన జాతీయ స్థాయి శాస్త్రీయ, జానపద నృత్య, కుంగ్‌ఫూ పోటీలు ముగిసాయి. కార్యక్రమానికి ఏపి ఇంటెలిజన్స్ ఎస్పీ సరిత్ ముఖ్యఅతిధిగా హాజరై విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. దక్షిణ భారత దేశంలో ఉన్న అన్ని రకాల యుద్ద కళలు (మార్షల్ ఆర్ట్స్) నాట్యమయూరి, నాట్య భగీరద, భరతనాట్యం, కూచిపూడి, కథాకళి వంటి వివిధ శాస్త్రీయ, జానపద నృత్యంతో పాటు యుద్దకళలను ప్రదర్శించి అత్యంత ప్రతిబ కనబర్చిన విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. కెఎల్ విశ్వవిద్యాలయంలో జరిగిన పోటీల్లో సబ్ జూనియర్ విభాగంలో ప్రధమ స్థానాన్ని వి.వన్షిక, ఎం.ఉజ్వల సొంతం చేసుకోగా ఎం.మోక్షా, ఐ.రువాన్స్, ఎం అక్షరలు ద్వితీయస్థానంలో నిలిచారు. జూనియర్ విభాగంలో ప్రధమస్థానాన్ని ఎం.మోక్షిత్, జె.యశ్వంత్ సాధించగా, వి.లోచనా, పి.భూషణ్ లు ద్వితీయ స్థానంలో, అజయ్ తృతీయ స్థానంలో నిలిచారు. సీనియర్ విభాగంలో ప్రధమస్థానంలో విచరణ్ వెంకట్, ద్వితీయస్థానంలో ప్రవీణ్‌లు నిలిచారు. కెఎల్‌యులోని న్యూ సెమినార్ హాల్లో రెండురోజుల పాటు జరిగిన ఈ పోటీలకు సుమారు 500మంది కళాకారులు నృత్య పోటీల్లో పాల్గొనగా, కుంగ్‌ఫూ మార్షల్ ఆర్ట్స్ పోటీల్లో సుమారు 200మంది పాల్గొన్నారని కెఎల్ విశ్వవిద్యాలయ విద్యార్థి సంక్షేమ విభాగాధిపతి డాక్టర్ చప్పిడి హనుమంతరావు తెలిపారు. న్యాయ నిర్ణేతలుగా విశాఖకు చెందిన ప్రభాకర్, హైదరాబాద్‌కు చెందిన పోతిని శ్రీనివాసరావు, గుమ్మళ్ళ ప్రభాకర్‌రావులు వ్యవహరించగా నిర్వాహకులు కెఎల్‌యు ఛైర్మన్ కోనేరు సత్యనారాయణ, విశ్రాంత ఎస్పీ సిహెచ్ చక్రపాణి, ఎం.ఎన్.రవికుమార్, కె.రాజశిఖామణి, జివిఎన్ఆర్ ప్రసాద్, నందిఅవార్డు గ్రహీత ఎన్.రాజ్‌కుమార్, మువ్వగోపాల ఆర్ట్స్ అకాడమీ కళ్యాణ్ పాల్గొనగా విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్థసారధి వర్మ, ప్రొఫెసర్ వైస్ చాన్సలర్ డాక్టర్ ఎవిఎస్ ప్రసాద్, రిజిస్ట్రార్ కె.సుబ్బారావు, విద్యార్థి సంక్షేమ విభాగాధిపతి డాక్టర్ చప్పిడి హనుమంతరావు, ఏపి మహిళా కుంగ్‌ఫూ ఇన్‌స్ట్రక్టర్ జి.సరస్వతి రాఘవులు కళాకారులను అభినందించారు.



# అక్రమ ఇసుక తవ్వకాలు నిలిపివేయాలి

### జనసేన రాష్ట్ర సహాయ కార్యదర్శి రవికాంత్

**కొల్లిపర,మే 22 ప్రభాతవార్త:** కృష్ణానదిలో గడువు ముగిసినప్పటికి ఇసుక తవ్వకాలు జరుగుతున్నాయని, వెంటనే నిలిపివేయాలని జనసేన రాష్ట్ర సహాయ కార్యదర్శి రవికాంత్ అన్నారు. సోమవారం మండల కేంద్రం కొల్లిపర తహశీల్ధార్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం అమలు చేస్తున్న ఇసుక పాలసీలో భాగంగా జేపీ సంస్థతో చేసుకున్న ఒప్పందం ఇప్పటికే గడువు ముగిందన్నారు. ఇసుక అక్రమ తవ్వకాల వలన ప్రభుత్వ ఖజాకు నష్టం కలుగుతుందన్నారు. ఈ విషయంపై జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్ళటం జరిగిందన్నారు. ఇసుక అక్రమ తవ్వకాలను నిలిపి వేసి ప్రభుత్వ ఆస్తులను రక్షించి పర్యావరణాన్ని కాపాడాలన్నారు. అనంతరం తహశీల్ధార్ నాంచారయ్యకు, ఎస్ఐ రవీంద్రరెడ్డికి జనసేన నాయకులు విపనతి పత్రం అందించారు. కార్యక్రమంలో మండల జనసేన అద్యక్షుడు యర్రు వెంకయ్యనాయుడు, జిల్లా ఉపాద్యక్షుడు షేక్ ఇస్మాయల్ , జిల్లా కార్యదర్శి కృష్ణమోహన్, నాయకులు దివ్వెల మధుబాబు, భీమవరపు కిషోర్‌రెడ్డి, అమ్మిశెట్టి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# సీపీఎస్‌ను రద్దు చేయాలి

### ఏపి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం దుగ్గిరాల యూనిట్ అధ్యక్షుడు అందె బాలచంద్రమౌళి

**కొల్లిపర,మే 22 ప్రభాతవార్త:** సీపీఎస్ రద్దు చేయాలని, ఓపిఎస్‌ను పునరుద్ధరించాలని ఏపి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం దుగ్గిరాల యూనిట్ అద్యక్షుడు అందె బాలచంద్రమౌళి అన్నారు. సోమవారం మండల కేంద్రం కొల్లిపర మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఏపి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అద్యక్షుడు సయ్యద్ భాషా ఆదేశాల మేరకు ఉద్యోగుల సమస్యలపై రానున్న రోజుల్లో చేపడుతున్న ఉద్యమాలలో ఉద్యోగులు అందరూ ఐక్యంగా కలసి రావాలని కోరుతూ ఉద్యోగ సంఘ నాయకులు గోడపత్రికను విడుదల చేసారు. ఈ సందర్భంగా బాలచంద్రమౌళి మాట్లాడుతూ డిఎస్సీ ద్వారా నియమితులైన కాంట్రాక్టు ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీనివాసులు, ఏపీజీఈఏ ప్రధాన కార్యదార్శి భీమవరపు మధుసూధనరెడ్డి, ఈఓపిఆర్‌డి సమతావాణి, జూనియర్ అసిస్టెంటు సూర్యప్రకాశరావు, హెల్త్ అసిస్టెంటు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



# గెలుపే లక్ష్యంగా పని చేయాలి

**- మినీమహానాడులో టిడిపి నాయకుల పిలుపు**

**నరసరావుపేట, మే 22 ప్రభాతవార్త :** గెలుపే లక్ష్యంగా ప్రతి తెలుగుదేశంపార్టీ నాయకుడు, కార్యకర్త పని చేయాలని టిడిపి జిల్లా అధ్యక్షులు జి.వి.ఆంజనేయులు పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక జిమిందార్ ఫంక్షన్‌హాల్లో పల్నాడు జిల్లా మినీ మహానాడు, ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా పార్టీ అధ్యక్షులు జి.వి.ఆంజనేయులు అధ్యక్షత వహించారు. మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు, మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు, కొమ్మాలపాటి శ్రీధర్, టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు, వై.వి.ఆంజనేయులు, డాక్టర్



కోడెల శివరామకృష్ణ, మాచర్ల నియోజకవర్గ ఇన్‌ఛార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీమంత్రి కొల్లు రవీంద్ర హాజరయ్యారు. తొలుత ఎన్టీఆర్, కోడెల విగ్రహాలకు పూలమాలలు వేసి వారు నివాళులర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి విజయం సాధించడం వెనుక కార్యకర్తల పాత్ర ఎంతో ఉందన్నారు. యువగళం సంఘీభావ పాదయాత్రలో అన్ని నియోజకవర్గాల్లో ఉన్న వైకాపా ఎమ్మెల్యేలకు, ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌కు వణుకు పుడుతుందన్నారు. ప్రజలు టిడిపిని కోరుకుంటున్నారని, అందుకు చంద్రబాబు, లోకేష్ పర్యటనలలో లభిస్తున్న ఆదరణ నిదర్శనమని తెలిపారు. గ్రామ కమిటీల అభిప్రాయమే ఫైనల్ అన్నారు. తన తమ్ముడు అవినాష్‌రెడ్డిని కాపాడుకునేందుకు జగన్ ఢిల్లీ చుట్టూ తిరుగుతున్నాడని ఆరోపించారు. టిడిపి హయాంలో ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లుకు కేంద్ర మంత్రి పదవి, అజయ్ కల్లంకు చీఫ్ సెక్రటరీ పోస్టు ఇవ్వడం జరిగిందన్నారు. దోచుకోవడం, దాచుకోవడం పనిగా అధికారపార్టీ పెట్టుకుందన్నారు. దౌర్జన్యాలను సహించేది లేదని వడ్డీతో సహా తిరిగి చెల్లిస్తామన్నారు. ఈ నెల 26న రాజమండ్రిలో జరిగే మహానాడుకు జిల్లా పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. సంక్షేమానికి మరోపేరు ఎన్టీఆర్ అని అన్నారు. ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి టిడిపి లక్ష్యమన్నారు. వైఎస్సార్ పార్టీ అధికారంలోకి వచ్చాక సంక్షేమం పేరుతో అభివృద్ధిని గాలికి వదిలి వేసిందన్నారు. అదే విధంగా జిల్లాలో ఇటీవల మృతిచెందిన పలువురు నాయకులు, కార్యకర్తలకు నివాళి తెలిపారు. పలువురు కళాకారులను ఈ సందర్భంగా సన్మానించారు. టిడిపి బిసి సెల్, ఎస్.సి.సెల్ కమిటీలు ఈ సందర్భంగా ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు నాగోతు శౌరయ్య, గొట్టిపాటి జనార్ధన్‌బాబు, వేల్పుల సింహాద్రి యాదవ్, నల్లపాటి రాము, కొల్లి బ్రహ్మయ్య, పులిమి రామిరెడ్డి, కొట్టా కిరణ్, కనుమూరి బాజీచౌదరి, కుమ్మెత కోటిరెడ్డి, కూరపాటి హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మద్దాలి గిరికి మాతృవియోగం

**చిలకలూరిపేట, మే22, ప్రభాతవార్త:** గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే మద్దాళి గిరిధరరావు తల్లి శివపార్వతి సోమవారం మృతిచెందారు. కాగా విషయం తెలుసుకున్న రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని సోమవారం గుంటూరులోని వారి నివాసానికి వెళ్లి శివపార్వతి బౌతికకాయానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం మద్దాళి గిరిని, వారి కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో



మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, వైసిపి నాయకులు విడదల గోపి తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

## పేదల జీవితాలతో వైకాపా చెలగాటం : 'ప్రత్తిపాటి'

**చిలకలూరిపేట, మే22, ప్రభాతవార్త:** పేదవారి జీవితాలతో ఈ వైసిపి ప్రభుత్వం ఆడుకుంటుంది అని మాజీమంత్రి ప్రత్తిపాటి అన్నారు. సోమవారం నరసరావుపేట పట్టణంలో జమిందార్ ఫంక్షన్ హాల్‌నందు నిర్వహించిన మినీ మహానాడులో విశిష్ట అతిధిగా పాల్గొని



పార్టీ నాయకులు, కార్యకర్తలచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ప్రపంచమంతటా శతజయంతి ఉత్సవాలను నిర్వహించాలని పిలుపునిచ్చారని అన్నారు. నేడు ప్రపంచం మొత్తం ఈ శత జయంతి ఉత్సవాలను పండుగలా చేసుకుంటున్నారని, నందమూరి తారక రామారావు పేదరిక కుటుంబంలో పుట్టినా నేడు ప్రజలు ఆయనను దేవుడివలే ఆరాధిస్తున్నారని తెలిపారు. ఆనాడు సబ్‌రిజిస్ట్రార్‌గా పనిచేసి తరువాత ప్రజలు మెచ్చే విధంగా సినీ రంగంలో ఎదిగిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ అని అన్నారు. ప్రజల శ్రేయస్సుకోసం రాజకీయాలలోకి వచ్చి పార్టీ పెట్టిన 9నెలలలోనే అధికారంలోకి వచ్చిన ఘనత నందమూరిది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ నాయకులు, జిల్లా నాయకులు, స్దానిక నాయకులు, కార్యకర్తలు, పార్టీలో వివిధ హోదాలల పనిచేస్తున్న నాయకులు పాల్గొన్నారు.

## 'ప్రత్తిపాటి'ని కలిసిన మహిళా తెదేపా నేతలు

**చిలకలూరిపేట, మే22, ప్రభాతవార్త:** మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావును కర్నూల్ పార్లమెంట్ మహిళా కార్యదర్శి, కర్నూల్ బ్రహ్మణ సంఘం సెక్రటరి మారుతి శర్మ సోమవారం ప్రత్తిపాటి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి ప్రతి పాటిని శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా



మారుతి శర్మ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకువచ్చేందుకు కృషి చేస్తామని అన్నారు. అనంతరం మారుతి శర్మను నియోజకవర్గ తెలుగు మహిళా కమిటి, టిడిపి రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి జరీనా సుల్తానా తదితరులు మారుతి శర్మకు శాలువాకప్పి పూలమాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మహిళా ప్రధాన కార్యదర్శి మిద్దెల వనితాబాయి, పద్మా తదితరులు పాల్గొన్నారు.

## లివర్ వ్యాధి బాధితునికి రూ.10వేల ఆర్ధికసాయం

**చిలకలూరిపేట, మే22, ప్రభాతవార్త:** పట్టణంలోని 14వ వార్డు రహమత్ నగర్‌లో లివర్ వ్యాధితో బాధపడుతున్న షేక్ జిలానికి జ్ఞానేశ్వర ఫౌండేషన్ చైర్మన్ షేక్ జాన్‌సైదా సోమవారం రూ 10వేలు ఆర్దిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో 15వ వార్డు కౌన్సిలర్ జాలాది సుబ్బారావు, పోతవరం సర్పంచ్ భాష, షేక్ కరిముల్లా, మానుకొండ శేషిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## పోలేరమ్మ ఆలయ నిర్మాణానికి ఎంఆర్ ఫౌండేషన్ రూ.లక్ష విరాళం

**నాదెండ్ల, మే22, ప్రభాతవార్త:** మండలంలోని చందవరం గ్రామంలో నిర్మాణంలో ఉన్న పోలేరమ్మ దేవస్దానానికి ఎంఆర్ ఫౌండేషన్ తరుపున లక్ష రూపాయిలు ఫౌండేషన్ చైర్మన్ మల్లెల రాజేష్ నాయుడు నిర్మాణ కమిటి సభ్యులకు సోమవారం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవస్దానానికి విరాళం ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని, దేవాలయ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని దేవాలయ కమిటి సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్ ఫౌండేషన్ సభ్యులు, దేవాలయ కమిటి సభ్యులు పాల్గొన్నారు.



# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

## పసిబిడ్డలతో భిక్షాటన చేయిస్తే కఠినచర్యలు

**నరసరావుపేట, మే 22 ప్రభాతవార్త :** పసిబిడ్డలతో బిక్షాటన చేయిస్తే కఠినచర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ అన్నారు. జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో బిక్షాటన చేస్తున్న మహిళలను గుర్తించి వారి వద్ద ఉన్న పది మంది పిల్లలను అధికారులు కలెక్టరేట్‌కు తరలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ శివశంకర్ వారితో మాట్లాడారు. చిన్నారులచే బిక్షాటన చేయించడం నేరమన్నారు. అందరి వివరాలను తమ అధికారులు సేకరించడం



చిన్నారులతో బిక్షాటన చేయిస్తున్న వారితో మాట్లాడుతున్న కలెక్టర్ శివశంకర్

జరుగుతుందన్నారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చిన్న పిల్లలను అడ్డు పెట్టుకొని వారి శ్రమను దోపిడి చేయడం తగదన్నారు. పిల్లలందరిని పాఠశాలల్లో చేర్పించాలన్నారు. పదేపదే ఈ పరిస్థితి పునరావృతమైతే చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. బిక్షాటన చేసే మహిళలతో పాటు పిల్లల ఫోటోలను రైల్వేస్టేషన్, బస్టాండ్‌లలో పెట్టి కఠినచర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ శివశంకర్ హెచ్చరించారు. కార్యక్రమంలో బాలల పరిరక్షణ విభాగం అధికారి బి.విజయ్‌కుమార్, న్యాయ పరిరక్షణ అధికారి శాంతి, సి.హెచ్.అల్లూరెడ్డి, దీనమ్మ, శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో ఫిర్యాదులు స్వీకరించిన ఎస్పీ

**నరసరావుపేట, మే 22 ప్రభాతవార్త :** జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో భాగంగా ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. జిల్లాలోని ప్రజల నుండి కుటుంబ, ఆర్థిక, ఆస్థి తగాదాలకు సంబంధించి 72 ఫిర్యాదులు వచ్చాయన్నారు. విదేశాలలో వీసా



ఇప్పిస్తానని రూ.13 లక్షలు తీసుకొని మోసం చేశారని పిడుగురాళ్ల నుండి బాధితుడు ఫిర్యాదు చేశారు. పెళ్ళి చేసుకుంటానని నమ్మించి శారీరకంగా వాడుకొని అధిక కట్నం తీసుకురావాలని ఇప్పుడు వేధిస్తున్నాడని వన్‌టౌన్ నుండి బాధిత యువతి తెలిపారు. రూ.70 లక్షల విలువైన మిర్చి పంటను 46 మంది రైతులు ఒక వ్యాపారికి విక్రయిస్తే డబ్బు ఇవ్వడం లేదని రైతులు తెలిపారు. ఆయా ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీలు కె.వి.మహేష్, ఆదినారాయణ, పల్లపు రాజు, సి.ఐ.లు, ఎస్.ఐ.లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిరసన

**నరసరావుపేట, మే 22 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి సంఘం జిల్లా అధ్యక్షులు స్వర్ణ చిన్నరామిరెడ్డి,





నాయకులు ఎస్.వెంకటేశ్వరరావు, ఎన్.రవి, సాగర్, చాణిక్య, పీటర్, కిషోర్, సంపూర్ణ, జ్యోతి, శ్రీనివాసరెడ్డి, వందనం, శ్యామ్ తదితరులు నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా వారు నిరసన అనంతరం జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్‌కు వినతిపత్రం అందజేశారు. కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యూలర్ చేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న డిఏలను తక్షణమే విడుదల చేయాలన్నారు. పిఆర్‌సిని ప్రకటించాలన్నారు. జిపిఎఫ్, ఏపిజిఎల్ఐ ఖాతాలలో దాచుకున్న సొమ్ముకు భద్రత కల్పించాలని ఈ సందర్భంగా నాయకులు డిమాండ్ చేశారు.

## ఫిర్యాదుదారులకు అన్నదానం

**నరసరావుపేట, మే 22 ప్రభాతవార్త :** జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో ఫిర్యాదు ఇవ్వడానికి వచ్చిన ప్రజలకు పట్టణ ప్రముఖులు ప్రవల్లిక సత్యం ఆధ్వర్యంలో అన్నదాన కమిటీ ఉచిత భోజన వసతి ఏర్పాటు చేశారు. పట్టణానికి చెందిన మురళీ పెయింట్స్ నిర్వాహకులు కోట లక్ష్మణ, కొత్త పెద్దన్న ఈ కార్యక్రమానికి సహకారం అందజేశారు. అన్నదాన కార్యక్రమానికి ప్రవల్లిక సత్యం అధ్యక్షత వహించగా పోలీస్ అధికారులు



స్వయంగా ఫిర్యాదుదారులకు భోజనాలను వడ్డించారు. ప్రతి సోమవారం జరిగే జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో ఈ సేవా కార్యక్రమం కొనసాగుతుందని నిర్వాహకులు ప్రవల్లిక సత్యం తెలియజేశారు.

## మాచవరం, ఎడ్వర్డుపేట గ్రామాలలో డాక్టర్ అరవింద్‌బాబు పర్యటన

**రొంపిచర్ల, మే 22 ప్రభాతవార్త :** మండలంలోని మాచవరం, ఎడ్వర్డుపేట గ్రామాలలో ఇదేమి కర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమాన్ని సోమవారం టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు నిర్వహించారు. ఆయా గ్రామాలలో స్థానికులను కలిసి ఆయన సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం ఆయన వారిని ఉద్దేశించి మాట్లాడారు. ప్రజా హక్కుల కోసం పోరాడేవారిపై అక్రమ కేసులు పెడుతున్నారన్నారు. అధికారపార్టీ దౌర్జన్యాలకు ప్రజలు చరమగీతం పాడాలని పిలుపునిచ్చారు.



నియోజకవర్గంలో ప్రజాస్వామ్యం కరువైందన్నారు. వైకాపా మళ్ళీ అధికారంలోకి వస్తే సామాన్యుల ప్రాణాలకు రక్షణ ఉండదని తెలిపారు. అధికారపార్టీ నాయకులు తమ అక్రమ సంపాదన బినామీల పేరుతో దాచుకుంటున్నారని, వారి అవినీతికి అంతు లేకుండా పోయిందని డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కొలికొండ కొండలు, మెట్టు వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఫుడ్ సేఫ్టీ చట్టాలపై అవగాహన

**నరసరావుపేట, మే 22 ప్రభాతవార్త :** ఫుడ్ సేఫ్టీ చట్టాలపై హోటల్, రెస్టారెంట్ యజమానులతో సోమవారం స్థానిక కౌన్సిల్ హాల్లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇన్‌ఛార్జి మున్సిపల్ కమిషనర్ ఓలేటి శ్రీనివాసరావు ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. పురపాలక సంఘ పరిధిలో ఉన్నటువంటి హోటల్స్, రెస్టారెంట్ యజమానులతో



ఈ సమీక్షా సమావేశం జరిగింది. జిల్లా సివిల్ సప్లయ్ అధికారి ఎస్.పద్మశ్రీ, జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి సి.హెచ్.లక్ష్మీనారాయణ ఈ కార్యక్రమంలో మాట్లాడారు. ప్రభుత్వ చట్టాలపై అవగాహన కల్పించారు. హోటల్ యజమానులు, కస్టమర్లకు ఏ విధమైన ఆరోగ్యకర ఆహారం అందించాలో తెలియజేశారు. ప్రతి హోటల్, రెస్టారెంట్ పరిసర ప్రాంతాలు హైజనిక్‌గా ఉండాలన్నారు. హోటల్‌లో ఆహారం వృధా కాకుండా చూసుకోవాలన్నారు. ఆహార తయారీలో వాడే పదార్థాలుగా నాణ్యతగా ఉండే విధంగా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు రామకోటయ్య, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## బీజేపీ జిల్లా కార్యవర్గ సమావేశం

**వినుకొండ, మే22, ప్రభాతవార్త:** భారతీయ జనతా పార్టీ పల్నాడు జిల్లా కార్యవర్గ సమావేశం స్థానిక నర్సరావుపేట రోడ్డులోని ఓ ప్రవేటు ఫంక్షన్ హాలు నందు సోమవారం జరిగింది. సమావేశంకు ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆలోకం సుధాకర్ బాబు అధ్యక్షత వహించగా బీజేపీ



పార్టీ రాష్ట్ర సంఘటన మంత్రివర్యులు జి. మధుకర్, జిల్లా ఇంచార్జి గాజుల వెంకయ్యనాయుడు తదితర రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు హాజరై ప్రసంగించారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ తొమ్మిదేళ్ళ పాలన ద్వారా చేపట్టిన కార్యక్రమాలను వివరించి ఆయా కార్యక్రమాలకు ఇంచార్జిలను నియామకం చేయడం జరిగింది. పార్టీ కార్యక్రమాలపై నాయకులకు దిశా నిర్దేశం చేశారు. కార్యక్రమంలో నర్సరావుపేట ఇంచార్జి దానం ఉమామహేశ్వరరావు, పునుగుళ్ళ రవిశంకర్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భూత స్వశక్తి కిరణ్, గుమ్మడి కోటేశ్వరరావు, జిల్లా సంయోజక్, వివిధ మోర్చాల కన్వీనర్లు, కార్యదర్శులు, ఉపాధ్యక్షులు, స్థానిక నాయకులు నియోజకవర్గ కన్వీనర్ యార్లగడ్డ లెనిన్‌కుమార్, ఎండ్లూరి వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ములకలూరు మాజీ సర్పంచ్ కంచర్ల పెద్ద సుబ్బారావు వర్ధంతి

**నూజెండ్ల, మే22, ప్రభాతవార్త:** మండలంలోని ములకలూరు గ్రామం దివంగత మాజీ సర్పంచ్ కంచర్ల పెద్ద సుబ్బారావు 14వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా సోమవారం నిర్వహించారు. ఈ





కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లిఖార్జునరావులు హాజరై సుబ్బారావు కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ములకలూరు గ్రామం సర్పంచ్‌గా కంచర్ల సుబ్బారావు గ్రామాభివృద్ధికి ఎంతో పాటుపడ్డారని కొనియాడారు. గ్రామానికి, ప్రజలకు అయన చేసిన సేవలు మరురలేనివన్నారు. ప్రజలకు మంచి చేసే ప్రతి నాయకుడిని ప్రజలు గుండెల్లో పెట్టుకుంటారని అందుకు కంచర్ల సుబ్బారావు వంటి నేతలు నిదర్శనమన్నారు. కంచర్ల సుబ్బారావు ఆశయ స్ఫూర్తిని వారి కుటుంబ సభ్యులు కంచర్ల బాబు కోటేశ్వరమ్మ (ములకలూరు సర్పంచ్)లు కొనసాగించడం అభినందనీయవని పేర్కొన్నారు. పలువురు ప్రజా ప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకులు, పలు సంఘాల నేతలు ఈ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. పేదలకు అన్నదానం వంటి పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.

## 27,28న రాజమండ్రిలో ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు

**క్రోసూరు, మే 22 ప్రభాతవార్త :** ఈ నెల 27, 28 తేదీలలో రాజమండ్రిలో ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలు జరుగుతాయని ఆ పార్టీ సీనియర్ నాయకులు తోకా వెంకట్రావు అన్నారు. తెలుగు రైతు విభాగం అధ్యక్షునిగా ఉన్న వెంకట్రావును పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షులు జి.వి.ఆంజనేయులు, మాచర్ల ఇన్‌చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డిలు ఘనంగా సత్కరించారు. పార్టీ ఆవిర్భావం నుండి కష్టపడి ఇప్పటివరకు పని చేసిన సీనియర్ నేతలను మినీమహానాడులో నాయకులు సన్మానించారు.

## విద్యుత్ కోతలకు నిరసనగా టిడిపి ఆధ్వర్యంలో ర్యాలీ

**సత్తెనపల్లి, మే 22 ప్రభాతవార్త :** రాష్ట్రంలో అప్రకటిత విద్యుత్ కోతలకు నిరసనగా నేడు సత్తెనపల్లి డివిజన్‌లో నిరసన ర్యాలీ నిర్వహిస్తున్నట్లు టిడిపి నాయకులు తెలిపారు. రాష్ట్ర నాయకత్వం ఆదేశాల మేరకు యువనేత డాక్టర్ కోడెల శివరామ్ ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం 5 గంటలకు పట్టణంలోని ఎన్టీఆర్ భవన్ వద్ద నుండి నిరసన ర్యాలీ నిర్వహిస్తున్నామన్నారు. కార్యకర్తలు, అభిమానులు, నాయకులు ఈ నిరసన ర్యాలీలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## టిబి రోగులకు పౌష్టికాహారం పంపిణీ

**క్రోసూరు, మే 22 ప్రభాతవార్త :** టిబి రోగులకు ఉచితంగా పౌష్టికాహార పంపిణీ కిట్లను మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు మాట్లాడుతూ టిబి రోగులకు సంబంధించి పౌష్టికాహారాన్ని అందించాలనే ఉద్దేశంతో నిక్షయమిత్ర అనే పథకాన్ని ప్రవేశపెట్టడం



జరిగిందన్నారు. క్రోసూరు టిబి యూనిట్ పరిధిలో 51 మంది రోగులకు ఆరు నెలల పాటు ఉచితంగా పౌష్టికాహారాన్ని అందిస్తున్నామని తెలిపారు. తమ సొంత నిధులతో టిబి రోగులకు పౌష్టికాహారం పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. గుడిపాడుకు చెందిన బి.సుబ్బారావుకు ముందుగా మండల పరిషత్ కార్యాలయంలో పౌష్టికాహార కిట్టును అందజేశారు. ఒక్కొక్క కిట్టు రూ.700లు విలువ చేస్తుందని ఆయన తెలిపారు. భవిష్యత్తులోనూ తమ సొంత నిధులతోనే పౌష్టికాహారాన్ని అందిస్తామని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు తెలియజేశారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**సత్తెనపల్లి, మే 22 ప్రభాతవార్త :** పట్టణ పరిధిలోని రైల్వేస్టేషన్, సుగాలికాలనీ, ఇసేవ, వావిలాల పార్కు, బాల వెంకాయమ్మ బజార్, వడ్డెర బజార్, పోలీస్‌స్టేషన్, సబ్‌జైల్ ఏరియా, ప్రభుత్వ ఆసుపత్రి, డిఎస్పీ కార్యాలయం వెనుక బజార్, మార్కెట్‌యార్డు ప్రాంతాలలో నేడు ఉదయం 6 గంటల నుండి 10 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడుతుందని విద్యుత్‌శాఖ ఏఈ పి.రవికిరణ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 11 కె.వి.విద్యుత్ లైన్ల ప్రాంతాలలో చెట్ల కొమ్మలు తొలగింపులో భాగంగా విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలియజేశారు.

## గ్రామాల్లో సమస్యలను పరిష్కరించుకుందాం

క్రోసూరు, మే 22 ప్రభాతవార్త : క్రోసూరు మండల పరిధిలోని గ్రామాల్లో ఏవైనా సమస్యలుంటే ప్రజా ప్రతినిధులు, అధికారులు కలిసి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. క్రోసూరు మండల పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే నంబూరు శంకరరావు హాజరయ్యారు. మండల స్థాయి అధికారులు, ఎంపిటిసిలు, ఎంపీపీలు, సర్పంచ్‌లు హాజరయ్యారు. సమావేశంలో తన దృష్టికి వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కొన్ని



గ్రామాల్లో విద్యుత్ సమస్యలు ఉన్నాయని వాటిని వెంటనే పరిష్కరించాలని విద్యుత్‌శాఖ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వా సు పత్రుల్లో పేదలకు మెరుగైన వైద్యం కోసం సిఎం జగన్ ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టారని, ఆయన లక్ష్యాలు నెరవేర్చే విధంగా సిబ్బంది పని చేయాలని సూచించారు. తరచూ ఆసుపత్రులను తనిఖీ చేస్తానని సిబ్బంది విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే ఊరుకోబోనని హెచ్చరించారు. క్రోసూరు మండలంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం పూర్తైన గ్రామాలకు వెంటనే నిధులు మంజూరు చేయించి ఆయా గ్రామాల్లో నెల కొన్న సమస్యలను పరిష్కరిస్తానని చెప్పారు.

**పత్రికా ప్రకటన**

శ్రీయుత సంచాలకులు ప్రజా ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమశాఖ, మంగళగిరి వారి ఉత్తర్వుల ప్రకారం మరియు జిల్లా కలెక్టర్ & మేజిస్ట్రేట్, పల్నాడు వారి అనుమతితో ఈ దిగువ ఉదహరించిన ఖాళీలను కాంట్రాక్టు పద్ధతి ద్వారా వైద్య ఆరోగ్య శాఖ పల్నాడు నందు భర్తీ చేయుటకు గాను అర్హులైన అభ్యర్థులు నుండి దరఖాస్తులు కోరడమైనది.

| క్రమ సంఖ్య | ఉద్యోగము | ఖాళీల వివరములు | అర్హత | కన్సాలిడేటెడ్ రెమ్యునరేషన్ |
|---|---|---|---|---|
| 01 | క్వాలిటీ కన్సల్టెంట్ (క్వాలిటీ ఎష్యురెన్స్) | 01 | MBBS/BDS/AYUSH/BPT/B.Sc Nursing Degree withPost Graduation in MBA(Health Care Related Field)/MPH & Minimum of 2 year experience in Quality assurance programmes implimentation in Government/Private Hospitals after completion of Post - Graduation. Trining and Experience of implementing as recognized quality system like NABH/ISO 9001: 2015/Six Sigma/Lean/ Kaizen would be preferred. Previous work experience in the field of Health Quality would be an added advantage. | రూ. 50,000/- |

పైన తెలుపబడిన ఉద్యోగములు భర్తీ కొరకు సంబంధించిన నోటిఫికేషన్ మరియు దరఖాస్తు ఫారం మరియు ఖచ్చితముగా జతపరచవలసిన ధృవపత్రముల వివరములు https://palnadu.ap.gov.in నందు పొందుపరచడమైనది.

పైన తెలుపబడిన ఉద్యోగముల నియామకం కొరకు అభ్యర్థులు తేది.27.05.2023 లోపు ఈ కార్యాలయము నందు అందజేయవలసినదిగా కోరడమైనది.

- వైద్య ఆరోగ్య శాఖ అధికారి, పల్నాడు జిల్లా

# ద్విచక్ర వాహనం బోల్తా: ఒకరి పరిస్థితి విషమం

**మాచర్ల క్రైం, మే 22:** ద్విచక్ర వాహనం బోల్తా కొట్టడంతో ఒకరి పరిస్థితి విషమంగా ఉన్న సంఘటన వెల్దుర్తి మండలం శిరిగిరిపాడు శివారులో సోమవారం రాత్రి జరిగింది. యర్రగొండపాలెంకు చెందిన దుర్గం మోసయ్య, లాభానులు ద్విచక్ర వాహనంపై మాచర్ల పట్టణ శివారులోని రాయవరం జంక్షన్‌కు వద్ద కూటముల్లో పాల్గొనేందుకు బయలుదేరారు. శిరిగిరిపాడు శివారు వద్దకు రాగానే బర్రె ఎదురుగా రాగా దాన్ని ఢీకొని కిందపడిపోయారు. తీవ్ర గాయాలపాలైన వీరిని మాచర్ల పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. లాభాను పరిస్థితి విషమంగా ఉండడంతో గుంటూరుకు తరలించారు.

# తెదేపా కార్యకర్తలపై ఘర్షణలకు దిగితే చూస్తూ ఊరుకోం: 'యరపతినేని'

**మాచవరం, మే 22 ప్రభాతవార్త:** టీడీపీ కార్యకర్తలు నా కుటుంబంతో సమానం.. వారికెప్పుడూ నేను అండగా ఉంటా.. వారిపై ఘర్షణలకు దిగితే చూస్తూ ఊరుకోం అంటూ మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలంలోని పిన్నెల్లిలో వైసీపీ మూకల దాడిలో గాయపడి నరసరావుపేటలోని డాక్టర్ చదలవాడ అరవిందబాబు హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న టీడీపీ నేత ఎలిశెట్టి శ్రీనివాసరావును ఆయన పరామర్శించారు. అధైర్య పడొద్దు.. నేనున్నాంటూ ధైర్యం చెప్పారు. వైద్య చికిత్సల నిమిత్తం రూ. 25 వేలను ఆర్థికసాయంగా అందించారు. అభివృద్ధి చేసి చూపించాలి గానీ అధికారం ఉందని అహంకారంతో దాడులకు పాల్పడితే ఘట్టిగా బుద్ధి చెబుతామంటూ హెచ్చరించారు. ఆయన వెంట టీడీపీ నేతలు ఉన్నారు.



# ముగిసిన షటిల్ పోటీలు

### విజేతలకు బహుమతులు అందజేత

**గురజాలటౌన్, మే 22 ప్రభాతవార్త:** టీడీపీ వ్యవస్థాపకుడు, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని పట్టణంలోని వీఎంఎఎస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన షటిల్ పోటీలు సోమవారంతో ముగిశాయి. ఈ పోటీల్లో తెనాలికి చెందిన జితేంద్ర, చంద్ర గోపి విజయం సాధించారు. గురజాలకు చెందిన కోటి, అభి రెండోస్థానం, రేపల్లెకు చెందిన మునీర్, మనోబిరామ్ మూడోస్థానం, మాచర్లకు చెందిన లక్ష్మారెడ్డి, దిలీప్ నాలుగోస్థానం సాధించారు. గెలుపొందిన వారికి నాళీ కృష్ణ బహుమతులు అందించారు. యూనియన్ బ్యాంక్ మేనేజర్ సాగర్ ముఖ్య అతిథిగా విచ్చేసి క్రీడాకారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి, చిరుమామిళ్ల వెంకయ్య, బ్రహ్మారెడ్డి, వలి, చెన్నారెడ్డి, తోట వెంకటరావు, అరుణ్‌కుమార్, శ్రీరాంసాంబ, ఫణితేజ, కోటి తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలకు మరింత చేరువగా ప్రభుత్వ పథకాలు

**మాచర్ల, మే 22 ప్రభాతవార్త:** వైసీపీ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు ప్రజలకు మరింత చేరువ అయ్యాయని ప్రభుత్వ విప్, మాచర్ల శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని 22వ వార్డులో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పీఆర్కే ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. రాష్ట్రాభివృద్ధికి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న కృషిని వివరించారు. వాలంటీర్ వ్యవస్థను పటిష్ట పరిచి ప్రతినెలా ఒకటో తేదీకే ఇంటి వద్దకే పింఛన్ వచ్చేలా చర్యలు తీసుకున్నారన్నారు. వార్డుల్లో ఏవైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బోయ రఘురామిరెడ్డి, కిషోర్, కోటయ్య, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



# తూనికలు, కొలతలు అధికారులు దాడులు

**మాచర్ల, మే 22 ప్రభాతవార్త:** మాచర్ల పట్టణంలోని బంగారం షాపులపై సోమవారం జిల్లాకు చెందిన తూనికలు, కొలతలు అధికారి అల్లూరయ్య నేతృత్వంలో దాడులు జరిపారు. తూనికలు సక్రమంగా లేని 8 షాపులను గుర్తించి కేసులు నమోదు చేశారు. తూనికలు, కొలతలు సక్రమంగా లేకుండా చర్యలు తీసుకుంటామని అల్లూరయ్య తెలిపారు. ఈ దాడుల్లో సునీల్‌కుమార్, జాన్‌సైదా, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.



# మాచర్ల రైలు సమస్యను ఎందుకు పరిష్కరించడం లేదు

**మాచర్ల, మే 22 ప్రభాతవార్త:** ప్రయాణికులకు ఇబ్బందిగా మారిన మాచర్ల-గుంటూరు ప్యాసింజర్ రైలు సమస్యను ఎందుకు పరిష్కరించడం లేదని కాంగ్రెస్ పార్టీ మాచర్ల నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ రామచంద్రారెడ్డి ప్రశ్నించారు. ఎంతోమంది గర్భిణీలు, బాలింతలు, వృద్ధులు ఈ రైలులో సరైన సదుపాయాలు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. గతంలో ఉన్న రైలును తొలగించి డెమో రైలును నడపడం వలన ప్రయాణికులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారన్నారు. దీనిపై ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు చర్యలు తీసుకోవాలని కోరారు. ఆయన వెంట జీవీ సత్యనారాయణ, ప్రతాప్‌బాబు, శివఅర్జునరెడ్డి, పుల్లారెడ్డి తదితరులు ఉన్నారు.




# వాహనం బోల్తా

### వాహనంలో తెలంగాణ మద్యం-నలుగురికి గాయాలు

**మాచర్ల క్రైం, మే 22 ప్రభాతవార్త:** స్కార్పియో వాహనం బోల్తా పడిన సంఘటనలో నలుగురికి గాయాలైన సంఘటన మండల కేంద్రమైన రెంటచింతలలో సోమవారం జరిగింది. గుంటూరు నుంచి మాచర్లకు స్కార్పియో వాహనం వస్తోంది. రెంటచింతలలోని మార్కెట్‌యార్డు వద్దకు రాగానే ముందుగా వెళ్తున్న ద్విచక్ర వాహనదారుడు సడన్ బ్రేక్ వేయడంతో స్కార్పియో వాహన డ్రైవర్ కూడా బ్రేక్ వేశాడు. దీంతో స్కార్పియో బోల్తా కొట్టి కింద పడిపోయింది. ఈ సంఘటనలో వాహనంలో ఉన్న నలుగురికి గాయాలు కావడంతో వారిని నరసరావుపేటలోని ఓ ప్రైవేటు వైద్యశాలకు తరలించారు. కాగా సదరు వాహనంలో అధిక మొత్తంలో తెలంగాణ మద్యం ఉన్నట్లు తెలుస్తోంది. వాహనం బోల్తా పడడంతో మద్యం కేసులు కూడా కిందపడి పగిలిపోయాయి. ఈ వాహనం మాచర్ల మున్సిపల్ మాజీ చైర్మన్ తురకా కిషోర్‌దిగా తెలుస్తోంది. గాయపడిన వారి వివరాలు తెలియరాలేదు.



# మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం

**దాచేపల్లి, మే 22, ప్రభాతవార్త:** దాచేపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందుగల సమావేశ మందిరంలో రేపు బుధవారం ఉదయం 11గంటలకు మండల ప్రజా పరిషత్ అధ్యక్షతన సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు మండల ఎంపిడిఓ కార్యాయం ప్రకటనలో సోమవారం తెలిపారు. ఈ సమావేశంలో మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు, కో-ఆప్షన్ సభ్యులు, జిల్లా క్రపదేశిక నియోజక వర్గ సభ్యులు, సర్పంచ్‌లు, హాజరు కావాలని కోరారు.

# బంగారం షాపులపై తూనికలు, కొలతల అధికారులు దాడులు

### షాపులు మూసివేసి పరారైన బంగారం షాపు యజమానులు

**కారంపూడి, మే 22 ప్రభాతవార్త:** దొంగ బంగారానికి అడ్డాగా కారంపూడి.. ఏ స్థాయి అధికారి దాడులకు వచ్చినా తమ బంగారం షాపులను మూసివేసుకొని పరారయ్యే పరిస్థితి మండల కేంద్రమైన కారంపూడిలో కొనసాగుతోంది. పల్నాడు ప్రాంతంలో ఎక్కడా లేని విధంగా కారంపూడిలో బంగారం షాపులు అధికంగా ఉన్నాయి. దొంగ బంగారం కొనుగోలు చేయడం, తాకట్టు పెట్టుకోవడం ఇక్కడి బంగారం షాపు వ్యాపారులు దిట్ట. సోమవారం నరసరావుపేట నుంచి తూనికలు, కొలతల శాఖ అధికారులు బంగారం షాపులపై నిఘా వేశారు. బంగారం, వెండి కొలతలను తారుమారు చేస్తున్నారని కొందరు అధికారులకు ఫిర్యాదు చేశారు. కొనుగోలు చేసిన బంగారం, వెండి కూడా నాణ్యత లేకుండా ఉన్నాయని ఫిర్యాదులు రావడంతో అధికారులు దాడులు చేశారు. విషయం తెలుసుకున్న బంగారం షాపు యజమానులు పరారయ్యారు. తెరిచి ఉన్న కొన్ని షాపులను తనిఖీ చేశారు. జయసాయి జ్యూలరీ మార్ట్, వాసవీ జ్యూలరీమార్టు షాపులను తనిఖీ చేసి కేసులు నమోదు చేశారు. దొంగ బంగారం కొనుగోలుకు అడ్డాగా మారిన కారంపూడి బంగారం షాపులు అధికారుల రాకతో షాపులకు తాళాలు వేసి తమ ఆనవాయితీ ప్రకారం పరారయ్యారు. గతంలో కూడా దొంగ బంగారం కొనుగోలు చేసిన దాఖలాలు కూడా కారంపూడిలో ఉండడం గమనార్హం. ఈ విషయంపై తూనికలు, కొలతల శాఖాధికారి అల్లూరయ్య విలేకరులతో మాట్లాడుతూ కారంపూడిలో బంగారం, వెండి కొలతల్లో అక్రమాలు ఉన్నాయని, ఇప్పటికే రెండు షాపులపై కేసు నమోదు చేశామని, త్వరలో మరిన్ని షాపులపై ఆకస్మిక తనిఖీలు చేస్తామని తెలిపారు.




# ఖరీఫ్‌లో సాగునీరు చివరి భూములకు సజావుగా అందేనా..?

### అధ్వానంగా మారిన మేజర్లు - రూ. 1.40 కోట్లతో ఆధునీకరణకు ప్రతిపాదనలు

**కారంపూడి, మే 22 ప్రభాతవార్త:** ఖరీఫ్ సీజన్లో పంట భూములకు చివరి వరకు సాగునీరు అందుతుందా లేదా అనే సన్నద్ధంలో రైతన్నలు పడ్డారు. ఇప్పటి వరకు సానుకూలంగా సాగర్‌నీరు విడుదల కావడం, వర్షాభావ పరిస్థితులు అనుకూలంగా ఉండడంతో రైతులు తమ పంటలను పూర్తి చేసుకున్నారు. కొద్ది రోజుల్లో రుతు పవనాలు వస్తాయని వాతావరణ శాఖాధికారులు తెలుపుతున్నారు. కారంపూడి సబ్ డివిజన్ పరిధిలో 7 మేజర్లు ఉన్నాయి. సుమారు వందల ఎకరాల భూమి సాగులో ఉంది. మేజర్లకు గత ఐదేళ్ల నుంచి మరమ్మతులు చేపట్టక పోవడంతో అధ్వాన్నంగా మారాయి. నీరు విడుదల చేసినప్పుడల్లా కొన్ని చోట్ల నీరు వృధాగా పోవడం, మరికొన్ని చోట్ల గండ్లు పడుతున్నాయి. పెద కొదమగుండ్ల, రామాపురం, మిర్యాల, కేశానుపల్లి, చర్లగుడిపాడు, గుత్తికొండ, కోట నెమలిపురి మేజర్లు మరమ్మతులకు నోచుకోలేదు. మేజర్ల మరమ్మతులకు కూడా జల వనరుల శాఖాధికారులు దృష్టి పెట్టకపోవడం జరుగుతోంది. రైతుల వద్ద నుంచి ప్రతియేటా రెవెన్యూ అధికారులు నీటి తీరువా వసూలు చేస్తున్నా మరమ్మతుల విషయంలో శ్రద్ధ చూపడం లేదని రైతులు వాపోతున్నారు. గతంలో ప్రతి మేజరుకు నీటి సంఘాలను ఏర్పాటు చేసి సాగునీరు చివరి భూములకు అందేలా చూసే వారు. నేడు ఆ పరిస్థితి కనపడడం లేదని పలువురు రైతులు తెలుపుతున్నారు. ఈ యేడాది రూ. 1.40 కోట్లతో సబ్ డివిజన్ పరిధిలోని మేజర్ మరమ్మతులకు జలవనరుల శాఖాధికారులు ప్రతిపాదనలు పంపారు. ఆధునీకరణ పనులు పూర్తయితే గానీ సాగునీరు సజావుగా అందుతోందని రైతులు తెలుపుతున్నారు.



**సబ్ డివిజన్ డీఈ వెంకటసుబ్బయ్య**

రైతులను దృష్టిలో పెట్టుకొని ఈ యేడాది మేజర్ మరమ్మతులకు రూ. 1.40 కోట్లతో ప్రతిపాదనలు పంపినట్లు జలవనరుల ఓఅండ్‌ఎం డీఈ వెంకటసుబ్బయ్య ప్రభాతవార్తకు తెలిపారు. నిధులు మంజూరైన వెంటనే మరమ్మతు పనులు ప్రారంభిస్తామని, సజావుగా నీరు అందేలా చూస్తామని చెప్పారు.

# పోలేపల్లి సర్పంచ్‌గా శ్రీనివాసరెడ్డి

**దుర్గి, మే 22, ప్రభాతవార్త :** పోలేపల్లి సర్పంచ్‌గా దేశం శ్రీనివాసరెడ్డి సోమవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఎన్నికల సమయంలో కుదుర్చుకున్న ఒప్పందం మేరకు ప్రస్తుత సర్పంచ్ అంజిరెడ్డి పదవిని తప్పుకోవటంతో శ్రీనివాసరెడ్డి గ్రామ సర్పంచ్‌గా బాధ్యతలు స్వీకరించారు. సోమవారం జరిగిన ప్రమాణ స్వీకార కార్యక్రమంలో మాచర్ల శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని నూతన బాధ్యతలు చేపట్టిన శ్రీనివాసరెడ్డిని అభినందించారు. గ్రామాన్ని అభివృద్ధి బాటలో నడపాలని సూచించారు. అన్ని వర్గాల వారిని కలుపుకొని పోతూ గ్రామాభివృద్ధితో పాటు పార్టీ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించాలన్నారు. పంచాయితీ కార్యదర్శి శ్రీనివాసరెడ్డి చేత ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి మాలపాటి శేఖర్ కుమార్తె పూజిత పుష్పాలంకరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో వెంకటరెడ్డి, వార్డు సభ్యులు, పార్టీ అభిమానులు పాల్గొన్నారు.



# వేలి ముద్రలు పడనివారికి ఐరిస్ స్కాన్‌తో రేషన్ పంపిణీ

**విజయపురిసౌత్, మే 22 ప్రభాతవార్త :** రేషన్ పంపిణీలో వేలి ముద్రలు పడని వారికి శుభవార్త. వాహనాల ద్వారా ఇంటి వద్దకే వచ్చి రేషన్ ఇస్తున్న సంగతి తెలిసిందే. అయితే కొన్ని నెలలుగా కొంత మంది అవ్వ, తాతలకు, కొంత మంది వ్యక్తులకు వేలి ముద్రలు పడక ఇబ్బందులు పడుతుంటే అటువంటి వారి స్థానంలో తమ వాలంటీర్స్ ద్వారా వేలిముద్రలు వేసి రేషన్ ఇవ్వడం జరుగుతుంది. అయితే కొన్ని సార్లు తమ వాలంటీర్స్ కూడా అందుబాటులో లేనప్పుడు ఇబ్బంది తలెత్తిన సందర్భాలు లేకపోలేదు. అందుకే ప్రభుత్వం ఇంకో అడుగు ముందుకు వేసి వేలిముద్రలు పడని వారి కోసం ఎన్నడూ లేని విధంగా సరికొత్తగా (ఐరిష్) తో కంటిని స్కాన్ చేయడం ద్వారా రేషన్ ఇవ్వడం జరుగుతోంది. వేలిముద్రలు పడనివాళ్ళ కోసం ఇక నుండి తమ కళ్లను స్కాన్ చేసి నేరుగా ఇచ్చేటట్టు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగానే గురజాలలో నిర్వహించిన యం.డి.యు.ఆపరేటర్ల సమావేశంలో రెవిన్యూ డివిజనల్ అధికారి కె.అద్దెయ్య మాట్లాడుతూ ప్రభుత్వం సుమారు 7550 ఖర్చు పెట్టి ప్రతి ఒక్క వాహన ఆపరేటర్‌కు ప్రభుత్వం ఉచితంగా ఇస్తుంది. దీనిని వేలిముద్రలు పడనివారు సద్వినియోగం చేసుకోవాలని, స్కాన్ పరికరాన్ని జాగ్రత్తగా వాడుకొని వేలి ముద్రలు పడని వారి పేర్లను వాలంటీర్స్ ద్వారా సేకరించి వారికి రేషన్ అందించాలన్నారు. అనంతరం ఆయన చేతుల మీదుగా ఐరిష్ పరికరాలు ఆపరేటర్లకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాచర్ల సి.యస్.డి.టి. మురళీ, శర్మ, పలు మండల, గ్రామాల ఎం.డి.యు.ఆపరేటర్లు పాల్గొన్నారు.



# కేసానపల్లిలో శ్రీ అభయాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం

**దాచేపల్లి, మే 22, ప్రభాతవార్త:** మండలంలోని కేసానపల్లి గ్రామంలో నడిందారి పొలంబాటలో శ్రీ అభయాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం సోమవారం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గురజాల మాజీ శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు పాల్గొన్నారు. యరపతినేని శ్రీనివాసరావుకు కేసానపల్లి పెద్దలు, దేవాలయ కమిటి సభ్యులు ఘన స్వాగతం పలికి శ్రీఅభయాంజనేయ స్వామివారి ప్రత్యక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సంరద్భంగా భక్తుల గ్రామ పెద్దల సహాయసహాకారంతో భారీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా యరపతినేని శ్రీనివాసరావు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అలివికాని హామీలతో అధికావరంలోకి వచ్చిన వైసిపి నాలుగు సంవత్సరాలలో అన్ని వర్గాల ప్రజలను మోసం చేసారని అన్నారు. మండల తేదేపా నేతలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ఎఎన్‌యు ఆంగ్ల భాషా విభాగ పూర్వ విద్యార్థుల సమావేశం

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, మే 22, ప్రభాతవార్త :** వర్సిటీలోని ఆంగ్ల భాషా విభాగ పూర్వవిద్యార్థుల సమావేశం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి విభాగాధిపతి ఆచార్య జి. చెన్నారెడ్డి అధ్యక్షత వహించారు. విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విలువలతో అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలని పూర్వ విద్యార్థులు తమ అమూల్యమైన సలహాలు, సూచనలు నేటి విద్యార్థులకు అందివ్వాలని తెలిపారు. ఆంగ్ల భాషా విభాగ విద్యార్థులు కేవలం ఉపాధ్యాయ బోధనా వృత్తుల్లోనే కాకుండా అనేక రంగాల్లో విశ్వవిద్యాలయ విద్యార్థులు ఉండటం సంతోష దాయకమని కొనియాడారు. విశిష్ట అతిథిగా పాల్గొన్న విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య బి.కరుణ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా విశ్వవిద్యాలయ ఇంగ్లీష్ డిపార్ట్‌మెంట్‌లో విద్యనభ్యసించిన విద్యార్థులు ఎన్నో ప్రముఖస్థానాల్లో ఉండడం విభాగానికి గర్వకారణమని పూర్వవిద్యార్థుల బాటలో నేటి విద్యార్థులు సైతం ఏన్నో ఉన్నత స్థానాలను అలంకరించి ఉజ్వల భవిష్యత్తును పొందాలని ఆకాంక్షించారు. ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సిహెచ్ స్వరూపారాణి, ఆచార్య రత్న శీలామణి, ఆంగ్ల భాష విభాగపు ఆచార్యులు, వందమందికి పైగా పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.




# చంద్రబాబు వ్యాఖ్యలకు నిరసనగా గడ్డిబొమ్మతో యాత్ర

**తుళ్లూరు, మే22, ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదలకు పంపిణీ చేస్తున్న ఇళ్ల స్థలాల విషయంలో చంద్రబాబు చేసిన వ్యాఖ్యలపై తాడికొండ నియోజకవర్గ వైఎస్సార్ సీపీ నేత శృంగారపాటి సందీప్ ఆధ్వర్యంలో తుళ్లూరు మండలంలోని మల్కాపురం జంక్షన్ నుంచి వెలగపూడి వరకు చంద్రబాబు గడ్డిబొమ్మతో సోమవారం శవయాత్ర చేశారు. అనంతరం చంద్రబాబు దిష్టిబొమ్మకు శృంగారపాటి సందీప్ దహన సంస్కారాలు నిర్వహించారు. సీఎం జగన్ రాష్ట్రాన్ని సంక్షేమం, అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తున్నారన్నారు. తుమ్మూరు రమణారెడ్డి, సలివేంద్ర సురేష్, ఆలోకం సురేష్, ఆరేపల్లి జోజి, కొప్పుల శేషగిరిరావు, నేలపాటి నాగేంద్రం తదితరులు పాల్గొన్నారు.



# పేకాట స్థావరాలపై పోలీసుల దాడి

**మేడికొండూరు, మే 22, ప్రభాతవార్త :** మండల పరిధిలోని పేకాట స్థావరాలపై మేడికొండూరు పోలీసులు సోమవారం మెరుపుదాడులు నిర్వహించి 8మంది పేకాట రాయుళ్ళను అదుపులోనికి తీసుకునా న్నరు. సిఐ వాసు కు రాబడిన సమాచారం మేరకు పాలడుగు గ్రామంలో పేకాట ఆడుతున్నారనే సమాచారంపై ఎస్సై మధు పవన్ మరియు సిబ్బంది డేవిడ్, నజీర్, రామారావు, కోటయ్య, శ్రీకాంత్‌లతో కలసి పేకాట శిబిరంపై దాడులు నిర్వహించగా మొత్తం 8మంది వ్యక్తులు పేకాట ఆడుతూ పట్టుబడ్డారు. వారి వద్దనుండి రూ. 5260లు సీజ్‌చేసి సదరు వ్యక్తులను అదుపులోనికి తీసుకొని కేసు నమోదుచేసినట్లు సిఐ వాసు విలేకరుల సమావేశంలో తెలిపారు.



# ఎమ్మెల్యే మాతృమూర్తి మృతికి ఆర్యవైశ్య సంఘం నేతల సంతాపం

**చిలకలూరిపేట, మే22, ప్రభాతవార్త:**

గుంటూరు పశ్చిమ శాసనసభ్యుడు మద్దాళి గిరిధరరావు తల్లి శివపార్వతి సోమవారం మృతి చెందారు. ఆమె మృతిపట్ల పట్టణ ఆర్యవైశ్య సంఘం నాయకులు సంతాపం తెలిపారు. సంతాపం తెలిపిన వారిలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కొప్పురావూరి నాగేశ్వరరావు, ఆవోపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కళ్యాణమండపం కార్యదర్శి పొట్టి శ్రీరాములు, ఆర్యవైశ్య సంఘం ఛీఫ్ ఆర్గనైజర్ మురికిపూడి ప్రసాద్, మాజేటి నరేంద్ర, కెవిఎస్ కృష్ణుడు, వెంకట్రావు, కోట ప్రతాప్, చిలకల రామలింగేశ్వరరావు, పి సత్యనారాయణ, కొలిశెట్టి సతీష్, శిఖాకొల్లి అప్పారావు, దామిశెట్టి నాగేంద్రం, పొత్తూరి బ్రహ్మానందం తదితరులు సంతాపం తెలిపారు.

# 'ప్యాసింజర్ రైళ్ళరద్దు యోచనను అడ్డుకోవాలి'

**గుంటూరు కల్చరల్, మే 22, ప్రభాతవార్త :** నేటివరకు పేద, మధ్యతరగతి ప్రజలకు చౌకప్రయాణాన్ని అందిస్తున్న పాసింజర్ రైళ్ళను రద్దుచేసే ప్రక్రియను అడ్డుకోవాలని ప్రజా ప్రతినిధులకు, పార్టీలకు, ప్రజాసం ఘాలకు అవగాహన సంస్థ సభ్యులు పేర్కొన్నారు. స్థానిక అరండల్‌పేటలోని సంస్థ కార్యాలయంలో పాసింజర్ రైళ్ళ రద్దును వ్యతిరేకిద్దాం, ఉద్యమిద్దాం అంటూ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో రైల్వే ప్రయాణీకుల సంఘం కార్యదర్శి వెంకటరత్నం మాట్లాడుతూ గుంటూరు, విజయవాడ రైల్వే డివిజన్‌తో సహా పలు డివిజన్లలో పాసింజర్ రైళ్ళను రద్దుచేసే ప్రక్రియ ప్రారంభించినట్లు తెలుస్తుందని, ఇదే జరిగితే సామాన్యులకు మున్ముందు రైలు ప్రయాణం పూర్తిగా దూరమైనట్లేనని అన్నారు. యోగాచార్యులు అచ్యుత ఇందుశేఖర్, బసవగుప్తా, అవధానుల హరి, తదితరులు ప్రసంగించారు.




# బుడంపాడులో పోలేరమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠాపన

**గుంటూరు విద్య, మే 22, ప్రభాతవార్త :** గుంటూరు నగరంలోని 16వ డివిజన్ బుడంపాడు గ్రామంలో గ్రామ జనసేన విభాగం ఆధ్వర్యంలో ఎస్టీకాలనీలో శ్రీ పోలేరమ్మ తల్లి అమ్మవారి దేవస్థానం నిర్మాణం పూర్తయిన సందర్భంగా గుడి నిర్మాణ దాతగా జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ స్ఫూర్తితో..పోలేరమ్మతల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో గుంటూరు నగర జనసేన పార్టీ అధ్యక్షులు నేరేళ్ళ సురేష్ పాల్గొన్నారు. రాష్ట్ర జనసేన పార్టీ కార్యదర్శి వడ్రాణం మార్కండేయబాబు, 16వ డివిజన్ కార్పొరేటర్ దాసరి లక్ష్మీదుర్గ, వాసు, నగర ఉపాధ్యక్షులు చింతా రేణుకారాజు, 16వ డివిజన్ ప్రెసిడెంట్ విష్ణుమొలకల వీరాంజనేయులు, నగర కార్యదర్శి కోటేశ్వరరావు, నగర సంయుక్త కార్యదర్శి పులిగడ్డ గోపి, ఆకుల వీర రాఘవయ్య, మన్నే స్వాములు, కుర్రా రవి, దాది ఆంజనేయులు, లింగాల నాంచరయ్య, ఆకుల సతీష్, నాగరాజు, ఎస్టీకాలనీ కమిటీ సభ్యులు, సూరిబాబు, రామయ్య, గంగాధర్, నాగేశ్వరరావు, విజయమ్మ, గణేష్, 16వ డివిజన్ జనసైనికులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



# 'తొలి ఆది హిందూ పితామహుడు భాగ్యరెడ్డి వర్మ'

**గుంటూరు విద్య, మే 22, ప్రభాతవార్త :** దళితుల అంటరానితనం నిర్మూలన కొరకు హైదరాబాద్ కేంద్రంగా ఆంధ్ర ప్రదేశ్‌లో మొట్టమొదటి కుల నిర్మూలన కోసం దళితుల విద్యావ్యాప్తి కోసం నిరంతరం శ్రమించిన మహానీయులు మాదిరి భాగ్యరెడ్డి వర్మ అని భీమ్ భారత్ రాష్ట్ర అధ్యక్షులు పాగళ్ళ ప్రకాష్ తెలిపారు. సోమవారం అరండల్‌పేట 13/3లోని భీమ్ భారత్ కార్యాలయంలో భాగ్యరెడ్డి వర్మ 135వ జయ ంతి సభ జరిగింది. సభకు భీమ్ భారత్ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ యూనియన్ రిటైర్డ్ రాష్ట్ర నాయకులు జెల్దిమోహన్ అధ్యక్షత వహించారు.



# మాథమాటిక్స్‌లో పీహెచ్‌డి

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, మే22, ప్రభాతవార్త:** వర్సిటీలోని మాథమాటిక్ విభాగంలో 'సపరేషన్‌ఆక్సిమస్ ఇన్ ఫజ్జీ న్యూట్రోసోపిక్ సుప్ర టోపోలాజికల్ స్పేసెస్' అనే అంశంపై జంపన అశ్విని పరిశోధన చేశారు. అశ్వినికి పరిశోధనలో పర్యవేక్షకులుగా విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ వి.అమరేంద్రబాబు వ్యవహరించారు. ఈ సందర్భంగా విభాగం అధ్యాపకులు, పరిశోధకులు అశ్వినికి అభినందనలు తెలియజేశారు.



# పడవమునిగి నలుగురు మృతి
## యుపిలోని బల్లియా జిల్లాలో దుర్ఘటన

**బల్లియా(యుపి), మే 22:** ఉత్తరప్రదేశ్‌లోని బల్లియా జిల్లాలో ఒక పడవ మునిగిపోవడంతో కనీసం నలుగురు నదిలో కొట్టుకుపోయారు. పడవలో మొత్తం 30 మంది ప్రయాణిస్తున్నారు.ఎక్కువ మంది మహిళలు చిన్నారులే ఉన్నారు. ఉత్తరప్రదేశ్‌లోని బల్లియాజిల్లా పరిధిలోని గంగానదిలో ఈదుర్ఘటన చోటుచేసుకుంది. అనేక కుటుంబాలు మాల్దేపూర్‌ఘాట్‌వద్దకు చేరుకుని అక్కడ పవిత్రకార్యక్రమం ముండన్ అంటేవారి పిల్లలకు కేశఖండన చేయిస్తున్నారు. అందుకోసమే వారు పడవలో బయలుదేరినట్లు సమాచారం. పరిమితికి మించి ఓవర్‌లోడ్‌చేయడంవల్లనే ఈ పడవ మునిగిందని అంచనా. జిల్లా మెజిస్ట్రేట్ రవీంద్రకుమార్ మాట్లాడుతూ పడవ ఇంజన్ పనిచేయకపోవడంవల్లనే ఈప్రమాదం జరిగిందని భావిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం పడవ యజమాని పరారీలో ఉన్నాడని, ఈ సంఘటనపై సమగ్ర దర్యాప్తుజరిపిస్తామని తెలిపారు. స్థానిక ఉపాయంతోనే రక్షణ చర్యలుచేపట్టారు. స్థానికంగా ఉన్న పడవల యజమానులు, సిబ్బంది కూడా ఈ రక్షణ చర్యల్లో పాల్గొంటూ ప్రభుత్వ సిబ్బందికి సహకరించారు.

# గజమాలలు వద్దు పుస్తకాలు తెండి
## ఆడంబరాలకు దూరమంటున్న కర్ణాటక కొత్త సిఎం సిద్ధరామయ్య



**బెంగళూరు, మే 22:** డికె శివకుమార్‌తో ఢీకొట్టి ఎట్టకేలకు కర్నాటక ముఖ్యమంత్రి అయిన సిద్దరామయ్య సంచలన నిర్ణయాలు తీసుకువడంతో బెంగళూరు ప్రజలు ఫుల్ హ్యాపీ అయ్యారు. ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత సిద్ధరామయ్యను అభినందించడానికి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు, నామినేటెడ్ పదవులు ఆశిస్తున్న నాయకులు సిఎంను సన్మానించడానికి పోటీ పడు తున్నారు. గజమాలలు, శాలువలు, బహుమతులు తీసుకుని సిఎం సిద్ధరామయ్యను సన్మానించడానికి ఆయన ఇంటికి క్యూకడుతున్నారు. ఇక బహిరంగ సభలు, సమావేశాలు, పలు కార్యక్రమాలకు సిఎం సిద్ధరామయ్య హాజరు అయితే ఆయన్ను ఘనంగా సన్మానించి ఆయన దగ్గర మంచి మార్కులు కొట్టేయాలని, రాజకీయంగా లబ్ధిపొందాలని నాయ కులు ప్లాన్ చేస్తున్నారు. ఇలాంటి సమయంలో కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య సంచలన నిర్ణయాలు తీసుకున్నారు. ఇక ముందు తనకు పూలమాలలు వేసి శాలువలతో సత్కరించడానికి ప్రయత్నించకూడదని, అయితే మీ అభిమానం, ప్రేమానురాగాలు తనకు నిత్యం అండగా ఉండాలని అభిమానులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య మనవి చేశారు. అనవసరంగా డబ్బులు ఖర్చు చేయడం తనకు ఇష్టం లేదని కర్ణాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్య అంటున్నారు. బహిరంగ సభలకు తాను హాజరైన సమయంలో కూడా గజమాలలు, శాలువలతో తనను సన్మానం చేయకూడదని, అక్కడ కూడా తనకు పుస్తకాలు బహుమతిగా ఇచ్చి అభిమానం చాటుకుంటే చాలని కర్ణాటక సిఎం సిద్దరామయ్యట్వీట్ చేశారు. సిఎం సిద్దరామయ్య తీసుకున్న నిర్ణయాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులతో పాటు సామాన్య ప్రజలు కూడా అభినందిస్తున్నారు. సిఎం సిద్ధరామయ్య హంగామాలకు దూరంగా ఉండాలని నిర్ణయించడం చాలా గ్రేట్ అని నగరవాసులు అంటున్నారు. సిద్దరామయ్య ఆయన బెంగళూరులో సంచరించడానికి పోలీసు అధికారులు జీరో ట్రాఫిక్ సౌలభ్యం అందుబాటులోకి తీసుకువచ్చారు. మామూలుగా సిఎంలు సంచరించడానికి బెంగళూరులో జీరో ట్రాఫిక్ అమలు చేస్తున్నారు. అయితే తనకు జీరో ట్రాఫిక్ సదుపాయం వద్దు అని సిఎం సిద్దరామయ్య అంటున్నారు. బెంగళూరులో ట్రాఫిక్‌తో నిత్యం ప్రజలు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఇప్పుడున్న ట్రాఫిక్ సమస్యలకు తోడు తాను జీరో ట్రాఫిక్‌లో తిరిగితే ప్రజలకు ఇంకా సమస్యలు ఎదురవుతాయని, అలా కాకుండా మామూలుగానే తాను సంచరిస్తానని బెంగళూరు నగర పోలీస్ కమిషనర్ ప్రతాప్ రెడ్డికి సిఎం సిద్దరామయ్య లేఖ రాశారు. బెంగళూరులో నిత్యం ట్రాఫిక్ సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలు, ప్రైవేట్ కంపెనీల ఉద్యోగులు సిఎం సిద్దరామయ్య నిర్ణయంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## నమ్మిన వాళ్లే సాయం చేయలేదు: ప్రధాని నరేంద్ర మోడీ



**పోర్ట్ మోరెస్బీ, మే 22:** అభివృద్ధి చెందిన దేశాలపై ప్రధాని నరేంద్ర మోడీ తన అసంతృప్తిని వ్యక్తంచేశారు. తాను నమ్మకం ఉంచిన దేశాలు అవసరకాలంలో అండగా నిలవలేదని వ్యాఖ్యానించారు. సోమవారం పపువా న్యూగినియా పర్యటనలో ఉన్న ఆయన ఇండియా-పసిఫిక్ ఐలాండ్స్ కోఆపరేషన్ మూడవ సదస్సులో మాట్లాడుతూ ఈ విధంగా స్పందించారు.

గ్లోబల్ సౌత్‌పై కొవిడ్ ప్రభావం తీవ్రంగా పడింది. వాతావరణ మార్పులు, ఆకలి, పేదరికం, వైద్యపరమైన సమస్యలు ఉండనే ఉన్నాయి. ప్రస్తుతం ప్రపంచంలో ఇంధనం, ఆహారం, ఎరువులు, ఔషధాల సరఫరా వ్యవస్థ దెబ్బతింది. ఆ ప్రభావాన్ని మనమంతా అనుభవిస్తున్నాం. ఇంకా కొత్త సమస్యలు వస్తూనే ఉన్నాయన్నారు.

## లై డిటెక్టర్ టెస్ట్‌కు నేను సిద్ధమే, కానీ వాళ్లిద్దరు కూడా చేయించుకోవాలి
### ఇండియన్ రెజ్లింగ్ ఫెడరేషన్ చీఫ్ బ్రిజ్ భూషణ్



**న్యూఢిల్లీ, మే 22:** భారత రెజ్లింగ్ ఫెడరేషన్ అధ్యక్షుడు, బిజెపి ఎంపి బ్రిజ్ భూషణ్ లైంగిక వేధింపుల ఆరోపణలను ఎదుర్కొంటున్న సంగతి తెలిసిందే. మహిళా రెజ్లర్లపై ఆయన వేధింపులకు పాల్పడ్డారని పలువురు రెజ్లర్లు ఆరోపించారు. ఆయనను పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద వారు ధర్నా కూడా చేశారు. ఈ నేపథ్యంలో బ్రిజ్‌భూషణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. తాను ఎలాంటి తప్పు చేయలేదని బ్రిజ్ భూషణ్ అన్నారు. నార్కోటెస్ట్ కానీ, పాలీగ్రాఫ్ టెస్ట్‌కానీ, లైడిటెక్టర్ కానీ, ఏ టెస్టుకైనా తాను సిద్ధమేనని చెప్పారు. అయితే తనతో పాటు రెజ్లర్లు వినేశ్ ఫొగట్, భజరంగ్ పునియాలు కూడా టెస్ట్ చేయించుకోవాలని కండిషన్ పెట్టారు. టెస్ట్ చేయించుకోవడానికి వాళ్లిద్దరూ సిద్ధమయితే మీడియా ముఖంగా ఆ విషయాన్ని వెల్లడించాలని అప్పుడు తాను కూడా టెస్ట్ చేయించుకుంటానని చెప్పారు. మరోవైపు రెజ్లర్లకు నానాటికీ మద్దతు పెరుగుతోంది. హర్యానా రైతులు కూడా వీరికి సంఘీభావం ప్రకటించారు. నార్కో పరీక్షల విషయంలో రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్షుడు బ్రిజ్ భూషణ్ శరణ్‌సింగ్ సవాల్‌ను స్వీకరిస్తున్నట్లు ఆందోళన చేస్తున్న మహిళా రెజ్లర్లు వెల్లడించారు. తాను నార్కో అనాలిసిస్ పరీక్షలకు సిద్ధమే కానీ సాక్షి మాలిక్, వినేశ్‌ఫొగాట్, బజరంగ్ పునియాలకు సైతం పరీక్షలు చేయాలని బ్రిజ్ భూషణ్ డిమాండ్ చేసిన విషయం తెలిసిందే. దీంతో ఆందోళనకు నాయకత్వం వహిస్తోన్న వినేశ్ ఫొగట్ స్పందిస్తూ కేవలం తాను మాత్రమే కాకుండా బ్రిజ్ భూషణ్‌పై లైంగిక్ వేధింపుల ఫిర్యాదు చేసిన మహిళా రెజ్లర్లందరూ నార్కో పరీక్షలకు సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు. అంతేకాదు, పరీక్షలను ప్రత్యక్ష ప్రసారం చేస్తే అతడి దుర్మార్గాలు దేశం మొత్తం తెలుస్తాయని అన్నారు. వినేష్ మాత్రమే కాదు, ఫిర్యాదు చేసిన అమ్మాయిలందరూ నార్కో పరీక్ష చేయించుకోవడానికి సిద్ధంగా ఉన్నారు. అది లైవ్‌లో జరగాలని బ్రిజ్‌భూషణ్‌కు చెప్పాలనుకుంటున్నాను, దీనిని ప్రత్యక్ష ప్రసారం జరగాలి. తద్వారా ఆడపిల్లలపై అతని క్రూరత్వం గురించి దేశం మొత్తం చూస్తుంది అని వినేష్ పేర్కొన్నారు. అతడు కేవలం ఇద్దరు ముగ్గురినే నార్కో పరీక్షలు చేయించుకోమని అడుగుతున్నాడు. ఫిర్యాదు చేసిన ఏడుగురూ పరీక్షలు చేయించుకుంటారు. మేము సిద్ధమే అని వినేష్ సవాల్ విసిరారు. వినేశ్ ఫొగట్, సాక్షిమాలిక్‌లతో పాటు మరికొంతమంది మహిళా రెజ్లర్లు డబ్ల్యూఎఫ్ఐ అధ్యక్షుడిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసూనత ఢిల్లీలోని జంగర్‌మంతర్‌వద్ద గత నెల రోజులుగా ఆందోళన చేస్తున్న విషయం తెలిసిందే. వారికి మద్దతుగా బజరంగ్ పునియా వంటి పురుష రెజ్లర్లు ఆందోళనలో పాల్గొంటున్నారు. ఇదే సమయంలో రెజ్లర్ల ఆందోళనకు రైతు సంఘం సంయుక్త కిసాన్ మోర్చా మద్దతు తెలిపింది. మరోవైపు, సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు మహిళా రెజ్లర్ల ఫిర్యాదుతో బ్రిజ్‌భూషణ్‌పై ఢిల్లీ పోలీసులు కేసు నమోదు చేశారు. అటు, మహిళా రెజ్లర్ల ఆరోపణలను బ్రిజ్ భూషణ్ ఖండించారు. ఉద్దేశపూర్వకంగానే తనపై ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని ఆయన ఎదురుదాడి చేస్తున్నారు.



## 2000 నోట్ల మార్పిడి విధానంపై ఢిల్లీ హైకోర్టులో పిల్!'

**న్యూఢిల్లీ, మే 22:** రెండువేల రూపాయల కరెన్సీనోట్ల మార్పిడిపై ఢిల్లీ హైకోర్టులో సోమవారం ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలయింది. బ్యాంకుల్లో ఎలాంటి రిక్విజిషన్ స్లిప్పులు భర్తీచేయకుండా, గుర్తింపు కార్డులు లేకుండా బ్యాంకునోట్లను అనుమతించడాన్ని వ్యతిరేకిస్తూ ఈ పిటిషన్‌ను దాఖలుచేసారు. న్యాయవాది అశ్వినికుమార్ ఉపాధ్యాయ్ ఆర్‌బిఐ, ఎస్‌బిఐలు తీసుకున్న నిర్ణయాలు ఏకపక్షంగాను, సహేతుకంగా లేవని, రాజ్యాంగంలోని 14వ అధికరణాలకు విరుద్ధంగా ఉన్నాయని ఆరోపించారు. రెండువేల కరెన్సీనోట్ల రూపంలో భారీ మొత్తాలు వేర్పాడువాదులు, ఉగ్రవాదులు, మావోయిస్టులు, డ్రగ్ స్మగ్లర్లు, మైనింగ్ మాఫియా, అవినీతి ప్రముఖులవద్ద పోగయి ఉన్నాయని ఈకరెన్సీని ముందు లాకర్లలో భద్రపరుచుకున్నారని తెలిపారు. ఎక్కువ విలువలున్న కరెన్సీ రూపంలోనే అవినీతికి ఎక్కువ ఆస్కారం ఉందని, ఉగ్రవాదం, నక్సలిజం, వేర్పాటువాదం, విప్లవ వాదం, జూదం, స్మగ్లింగ్, మనీలాండరింగ్; కిడ్నాపింగ్, సొమ్ములు డిమాండ్‌చేయడం, లంచాలు, వరకట్నం వంటి వాటికి ఇవే వేదికలు అవుతాయని ఆర్‌బిఐ, ఎస్‌బిఐ రెండె ఊడా ఈ బ్యాంకు నోట్లను కేవలం వారి బ్యాంకుఖాతాల్లో జమ అయ్యేటట్లు చూడాలని అన్నారు.

## కిలో మీటర్ వెనక్కి నడిచిన రైలు



**తిరువనంతపురం, మే 22:** కేరళలో విచిత్ర ఘటన చోటు చేసుకుంది. స్టేషన్‌లో ఆగాల్సిన రైలు ఆగకుండా ముందుకెళ్లింది. కొంత దూరం వెళ్లిన తర్వాత విషయం తెలుసుకున్న లోకోపైలట్ దాదాపు కిలోమీటర్ వరకు రైలును వెనక్కి నడిపి ప్రయాణికులకు దింపాడు. ఈ వింత సంఘటన అలప్పుజ జిల్లాలో సోమవారం ఉదయం 7.45 గంటలకు చోటు చేసుకుంది. షోరనూర్ నుంచి వేనాడ్ వెళ్లే ఎక్స్‌ప్రెస్ రైలు మావెలిక్కర, చెంగన్నూర్ మధ్యనున్న చెరియానాడ్ రైల్వే స్టేషన్‌లో ఆగాల్సి ఉంది. కానీ రైలు ఆపకుండా ముందుకు వెళ్లిపోయింది. వెంటనే అటు స్టేషన్‌లో రైలు ఎక్కాల్సినవాళ్లు, ఇటు రైలు నుంచి దిగాల్సిన ప్రయాణికులు ఆందోళన చెందారు. కాసేపటికి లోకో పైలట్‌కు వెనక స్టేషన్‌లో ప్రయాణికులు ఉన్న విషయం గుర్తొచ్చింది. దీంతో రైలును వెనక్కి నడిపాడు. 700 మీటర్లు రైలును వెనక్కిపోనిచ్చి స్టేషన్‌లో ప్రయాణికులను ఎక్కించుకున్నాడు. కాగా ప్రయాణికులు ఇబ్బందిపడినట్లు తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని రైల్వే అధికారులు తెలిపారు. అయినా రైలు సరైన సమయంలో గమ్యస్థానానికి చేరుకుందని వెల్లడించారు. అయితే చేర్యానాడ్ స్టేషన్‌లో సిగ్నల్ లేదా స్టేషన్ మాస్టర్ లేకపోవడంతో రైలు ఆగకుండా వెళ్లిపోయి ఉందని, ఇది లోకో పైలట్‌ని తప్పిదంగా అంచనా వేస్తున్నట్లు అధికారులు తెలిపారు. అతని నుంచి వివరణ కోరనున్నాట్లు పేర్కొన్నారు. స్టేషన్‌లో ట్రైన్ ఆపకపోవడానికి కారణం ఏంటనే విషయంపై విచారిస్తామని చెప్పారు.

## భారీ వర్షానికి బెంగళూరులో మరో ఇద్దరు మృతి

**బెంగళూరు, మే 22:** చిన్న వానకు చివురుటాకులా వణికిపోయే బెంగళూరులో కుండపోత వర్షం భీభత్సం సృష్టించింది. అండర్‌పాస్‌లు, నాలాలు, మాన్‌హోల్స్ ఇవే కాకుండా మనుషులను మింగేస్తోంది ఈ భారీ వర్షం. సోమవారం మరో ఇద్దరు మృతి చెందడం కలకలం రేపుతోంది. ఇదే వర్షాలకు ఆదివారం తెలుగు అమ్మాయి మృతి చెందగా, సోమవారం మరో యువకుడు అదే వర్షానికి బలి అయ్యాడు. భారీ వర్షంతో వరద నీటికి కొట్టుకుపోయాడు. ఆదివారం కొట్టుకుపోయిన యువకుడు సోమవారం శవమై తేలాడు. ఇక బెంగళూరు మహానగరంలో కురిసిన కుండపోత వర్షం ఓ తెలుగు కుటుంబాన్ని అంతులేని విషాదంలోకి నెట్టింది. ఇన్ఫోసిస్‌లో సాఫ్ట్‌వేర్‌గా పనిచేస్తోన్న భాను రేఖ అనే తెలుగు యువతి నీటమునిగిన కారులో చిక్కుకుపోయి చనిపోయింది. కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య హుటాహుటిన ఆసుపత్రికి చేరుకుని




మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి రూ.5లక్షల నష్టపరిహారం ప్రకటించారు. బాధితులు కృష్ణా జిల్లాకు చెందిన తేలప్రోలు వాసులు. ఓ వారం రోజులు వేసవి సెలవులకు బెంగళూరుకి వచ్చిన ఈ కుటుంబం క్యాబ్ బుక్ చేసుకొంది. అదే ఆ కుటుంబానికి మృత్యుశకటంగా మారింది.

## బిబిసికి ఢిల్లీ హైకోర్టు సమన్లు జారీ
### భారత్‌ను కించపరిచిన డాక్యుమెంటరీ వ్యవహారం

**న్యూఢిల్లీ, మే 22:** బ్రిటిష్ బ్రాడ్‌కాస్టింగ్ కార్పొరేషన్ (బిబిసి)కి ఢిల్లీ హైకోర్టు సోమవారం సమన్లు జారీ చేసింది. బిబిసి రూపొందించిన డాక్యుమెంటరీలో భారతదేశం, దేశంలోని న్యాయవ్యవస్థ, ప్రధానమంత్రి మోడీ విరుచుకపడ్డారని, అలాగే దేశ పేరు ప్రతిష్టలకు భంగం వాటిల్లిందంటూ దాఖలైన పరువునష్టం దావా మేరకు బిబిసికి ఢిల్లీ హైకోర్టు సమన్లు పంపింది. గుజరాత్‌కు చెందిన ఎన్‌జిఒ దాఖలు చేసిన పిటిషన్ మేరకు బ్రిటన్‌లోని బిబిసి కేంద్ర కార్యాలయంతోపాటు భారత్‌లోని దాని ఆ సంస్థ విభాగానికి కూడా స్పందన కోరుతూ జస్టిస్ సచిన్‌దత్తా నోటీసులు జారీ చేసింది. కాగా, 'ఇండియా: ది మోడీ క్వశ్చన్' పేరుతో రెండు భాగాల డాక్యుమెంటరీని బ్రిటన్‌లో ఉన్న బిబిసి కేంద్ర కార్యాలయం విడుదల చేసిందని దేశంలోని బిబిసి స్థానిక కార్యాలయం విజ్ఞప్తి చేసింది. పరువునష్టం దావా దాఖలు చేసిన గుజరాత్‌కు చెందిన స్వచ్ఛంద సంస్థ తరఫున సీనియర్ అడ్వొకేట్ హరీశ్‌సాల్వే కోర్టులో తన వాదనలు వినిపిస్తూ.. బిబిసి రూపొందించిన డాక్యుమెంటరీ యావత్తూ భారత్‌తోపాటు దేశంలో న్యాయవ్యవస్థతో మొత్తం వ్యవస్థనే కించపరిచేలా, పరువు తీసేలా ఉందని అన్నారు. అంతేకాకుండా ఈ డాక్యుమెంటరీలో ప్రధానికి వ్యతిరేకంగా ప్రేరేపన తెచ్చేలా ఉందని హరీశ్‌సాల్వే వాదనలు వినిపించారు. బిబిసి రూపొందించిన డాక్యుమెంటరీలో దేశం పరువు ప్రతిష్టలపై దుమ్మెత్తి పోశారని ఆయన వాదించారు. ఈ కేసులో ప్రతివాదులందరినీ ప్రతిస్పందన కోరుతూ సమన్లు జారీ చేసినట్లు ఢిల్లీ హైకోర్టు పేర్కొన్నది. తదుపరి విచారణను సెప్టెంబరు 15కు వాయిదా వేసింది. ఇదిలా ఉండగా.. అంతకుముందు బిబిసికి, వికీమీడియా ఫౌండేషన్, బ్రిటన్‌కు చెందిన డిజిటల్ లైబ్రరీకి హైకోర్టు సమన్లు జారీ చేసింది. 'ఇండియా – ది మోడీ క్వశ్చన్' బిబిసి ఎపిసోడ్ ప్రసారాన్ని ఆయా సంస్థలు శాశ్వతంగా నిలిపివేయాలని కోరుతూ బిజెపి నాయకుడు బినయ్‌కుమార్‌సింగ్ పిటిషన్ వేశారు. జార్ఖండ్‌లోని బిజెపి కార్యవర్గ కమిటీ సభ్యుడు కుమార్ దాఖలు చేసిన ఫిర్యాదు మేరకు.. బిబిసి రూపొందించిన డాక్యుమెంటరీ సిరీస్ ద్వారా ఆర్‌ఎస్‌ఎస్, విహెచ్‌పి, బిజెపిలను లక్ష్యంగా చేసుకుని వాటి పరువు తీసింది. బిబిసి, వికీపీడియా తరఫున కోర్టుకు హాజరైన న్యాయవాది కోర్టు అదనపు జిల్లా జడి రుచికా సింగ్లాకు తన వాదనలు వినిపిస్తూ ఎటువంటి దావా కాపీలు అందలేదన్నారు

## ధారావి స్లమ్ నుంచి బ్రాండ్ అంబాసిడర్‌గా మలీషా

**ముంబయి:** ఆసియాలోనే అతిపెద్ద నోటిఫైడ్ మురికివాడగా పేర్కొంటున్న ధారావి స్లమ్‌నుంచి 14 ఏళ్ల బాలిక ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన లగ్జరీ బ్యూటీ బ్రాండ్ ఫారెస్ట్ ఎస్సెన్షియల్స్ సంస్థ కొత్తగా ప్రారంభించిన ది



యువతి కలెక్షన్ బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంపికైంది. స్లమ్‌ఏరియాలో ఉండే మలీషా యుపుడు యువతి కలెక్షన్‌ను ముందుండి నడిపించనున్నది. ఇది యువశక్తిని పెంపొందించే లక్ష్యంతోమొదలుపెడుతున్న ఒక సామాజిక కార్యక్రమంగా కంపెనీ ప్రకటించింది. ప్రతిభ ఉంటే చాలు అవకాశాలు వెదుక్కొంటూ వస్తాయనడానికి మలీషా ప్రత్యక్ష ఉదాహరణగా నిలిచింది. గత ఏప్రిల్‌లోనే మలీషాను తమ సంస్థలోకి స్వాగతం పలుకుతూ ఓ అందమైన విడియోను కంపెనీ షేర్‌చేసింది. బికాజ్ యువర్ డ్రీమ్స్ మ్యాటర్ అనే హ్యాష్‌ట్యాగ్‌తో సోషల్‌మీడియాలో వైరల్ అయింది బ్రాండ్‌స్టోర్‌లోకి వెళ్లి అక్కడ ప్రదర్శనకు ఉంచిన తన ఫోటోలను చూస్తూ ఆనందంతో మురిసిపోతుంది.

ఈ విడియోకు ఐదు మిలియన్ల వ్యూస్, నాలుగు లక్షలకుపైగా కామెంట్లు వచ్చాయి. ఈ అంబాసిడర్‌పదవి తనలాంటి వారికి దక్కిన అరుదైన గౌరవంగా మలీషా వెల్లడించింది. భవిష్యత్తులో మోడల్‌గా రాణిస్తానని, చదువును ఎంతమాత్రం నిర్లక్ష్యం చేయనంటూ చెప్పింది.

## ఒక్కరోజులో కరోనా కేసులు 472, మృతులు ఆరుగురు
### దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,49,86,934

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే22:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 472 కేసులు నమోదయ్యాయి. మృతి ఆరుగురు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,86,934కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,47,472మంది కోలుకోగా 7623మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,839 చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.80 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18 శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,68,889కి చేరగా,80,19,855 మంది వరకు కోలుకున్నారు. 1,48,549 మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,05,053కి చేరింది. అందులో 68,30,388మంది కోలుకున్నారు. 71,916మంది మరణించారు.

కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,88,109కి చేరింది. అందులో 40,47,490మంది కోలుకున్నారు. 40,355మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య 36,10,404కి చేరింది.అందులో 35,72,225మంది కోలు కున్నారు. 38,079మంది మరణించారు.

## శ్రీనగర్‌లో జి-20 సన్నాహక సదస్సు



శ్రీనగర్, మే 22: ప్రతిష్టాత్మక సన్నాహక సదస్సుకు జమ్మూకశ్మీర్ రాజధాని శ్రీనగర్ వేదిక కానుంది. జి-20 దేశాలకు సంబంధించి టూరిజం వర్కింగ్ గ్రూప్ సమావేశంకు శ్రీనగర్ ఆతిథ్యం ఇవ్వనుంది. ఇందుకోసం భారీగా భద్రతా ఏర్పాట్లు జరిగాయి. 2019 ఆగస్టులో కేంద్రం జమ్మూకశ్మీర్‌కు ప్రత్యేక హోదా రద్దు చేసిన తర్వాత జరుగుతున్న తొలి అంతర్జాతీయ సమావేశం కావడంతో ప్రాధాన్యత సంతరించుకుంది. అంతర్జాతీయ సదస్సు సన్నాహక సమావేశం జరుగుతున్నందున శ్రీనగర్‌ను అత్యంత సుందరంగా తీర్చిదిద్దారు. ఎటు చూసినా మిరిమిట్లు గొలిపే కలర్‌ఫుల్ లైట్స్‌తో శ్రీనగర్ చాలా అందంగా కనిపిస్తోంది. అంతేకాకుండా నగరాన్ని మొత్తం చక్కగా అలంకరించారు. షేర్-ఈ-కశ్మీర్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్ వేదికగా ఈ జీ-20 సన్నాహక సదస్సు జరుగుతుండడంతో అక్కడికి చేరుకునే మార్గమంతా చాలా అందంగా తీర్చిదిద్దారు. దేశవ్యాప్తంగా 118 నగరాల్లో జీ-20 సన్నాహక సదస్సులు విజయవంతంగా నిర్వహించినట్లు చెప్పారు చీఫ్ కోఆర్డినేటర్ హర్షవర్ధన్ షింగా. టూరిజంపై జరిగిన సమావేశాల్లో మిగతా రెండు సమావేశాలతో పోలిస్తే శ్రీగనర్ సమావేశంలో పాల్గొనేందుకు ఎక్కువ మంది ఆసక్తి చూపినట్లు హర్షవర్ధన్ చెప్పారు. జీ-20 సన్నాహక సదస్సుకు సభ్య దేశాల నుంచి 60 మంది అతిథులు పాల్గొంటున్నారు. ఈ సదస్సులో పాల్గొనేందుకు సింగపూర్ నుంచి వస్తున్నారు. అంతేకాకుండా శ్రీనగర్ సమావేశంలో పాల్గొనేందుకు ప్రత్యేక ఆహ్వానితులు కూడా వస్తున్నారు. జీ-20 సన్నాహక సదస్సును శ్రీనగర్‌లో నిర్వహిచండాన్ని చైనా వ్యతిరేకించగా, సౌదీ అరేబియా ఈ కార్యక్రమానికి రిజిస్టర్ చేసుకోలేదు. టర్కీ శ్రీనగర్ సమావేశానికి దూరంగా ఉండాలని నిర్ణయించుకుంది. వివాదాస్పద ప్రాంతాల్లో ఎక్కడ నిర్వహించినా అక్కడ చైనా పాల్గొనకూడదని నిర్ణయించుకున్నట్లు ఆ దేశ విదేశాంగ ప్రతినిధి వాంగ్ వెన్‌బిన్ చెప్పారు. ఇందుకు భారత్ కౌంటరిస్తూ తమ భూభాగంలో ఎక్కడైనా సమావేశాలు నిర్వహించుకునే హక్కు స్వేచ్ఛ తమకున్నాయని పేర్కొంది. ఇక భద్రతాపరంగా శ్రీనగర్‌లో గట్టి ఏర్పాట్లు చేశారు. మెరైన్ కమాండోలు, ఎన్‌ఎస్‌జి కమాండోలను భద్రత కోసం కేంద్రం ఏర్పాటు చేసింది. యాంటీ డ్రోన్ యూనిట్లు నిత్యం నిఘా పెడుతున్నాయి. ఆర్మీ నుంచి వేలాదిగా ట్రూప్స్‌ను దించాయి. సిఆర్‌పిఎఫ్, సహస్త్ర సీమా బల్, జమ్మూకశ్మీర్ పోలీసులు కూడా గస్తీలో ఉన్నారు.

## ప్రపంచదేశాల్లో 68.90 కోట్లకుచేరిన వైరస్ బాధితులు
### 68.80 లక్షలకు చేరుకున్న మృతులు

**జెనీవా, మే 22:** ప్రపంచదేశాల్లో కరోనా మహమ్మారి వైరస్ మళ్లీ కనిపిస్తోంది. చిన్నచిన్నదేశాల్లో అయితే మరింతగా కలవరం వ్యక్తం అవుతోంది. ప్రపంచ వ్యాప్తంగా 68.90 కోట్లమందికి కరోనాసోకి 68.80 లక్షలమందిచనిపోయారు. మరో 38,293 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 66.14 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.07 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.92 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 20.59 లక్షలమందిచనిపోయారు. మరో 5863 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.52 కోట్లకుపైగా ఉంటే మరో 19.91 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో 12.66 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 16.32 లక్షలమంది చనిపోయారు. మరో 6255 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.25 కోట్లకుపైగా నమోదుకాగా మరో 25.19 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.73 కోట్లకుపైగా కరోనా కేసులుంటే వారిలో 15.46 లక్షలమంది చనిపోయారు. మరో 15,418 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 20.10 కోట్లకుపైగా ఉంటే మరో 1.47 కోట్లమందిఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.86 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 13.55 లక్షలమందిచనిపోయారు. మరో 10,123 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది.

## నోట్ల మార్పిడి నల్లధనం దాచుకున్నవారికి రెడ్‌కార్పెట్: పి.చిదంబరం

**న్యూఢిల్లీ, మే 22:** ఆర్థిక వ్యవస్థ నుంచి రూ.2వేల నోట్లను ఉపసంహరిస్తున్నట్లు రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా చేసిన ఆకస్మిక ప్రకటనపై విపక్షాలు భగ్గుమంటున్నాయి. ఈ చర్యను మరో డీమానిటైజేషన్‌గా అభివర్ణిస్తూ కేంద్రం పై విమర్శలు గుప్పించాయి.



తాజాగా దీనిపై కాంగ్రెస్ సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి పి.చిదంబరం స్పందిస్తూ, ఈ నోట్ల మార్పిడితో నల్లధనం దాచుకున్నవారికి రెడ్‌కార్పెట్ వేసినట్లే అని మండిపడ్డారు. అసలు రూ.2వేల నోటును తీసుకురావడమే ఓ తెలివితక్కువ చర్య అని అన్నారు. ఎలాంటి పత్రాలు నింపకుండా, ఎలాంటి గుర్తింపుకార్డులు చూపకుండా నేరుగా తమ శాఖల్లోకి వెళ్లి రూ.2వేల నోట్లను మార్చుకోవచ్చని బ్యాంకులు స్పష్టంగా చెబుతున్నాయి. అంటే నల్లధనాన్ని వెలికితీసేందుకే ఈ నోట్లను ఉపసంహరించుకుంటున్నట్లు బిజెపి చేస్తున్న వాదన తప్పనే కదా! సామాన్య ప్రజల వద్ద రూ.2 వేల నోట్లు లేవు. 2016లో ఈ నోట్లను ప్రవేశపెట్టిన కొద్దికాలంలోనే ప్రజలు వాటిని ఉపయోగించడం మానేశారు. రోజువారీ అవసరాలకు వారికి ఈ నోట్లు పనికిరావు. అప్పుడు వీటిని ఎవరు వినియోగిస్తున్నారు? ఎవరు దాచిపెట్టుకున్నారు? సమాధానం మీకు తెలుసు. కేవలం నల్లధనాన్ని దాచుకునే వారి సౌలభ్యం కోసం మాత్రమే ఈ రూ.2వేల నోటు ఉపయోగపడింది. ఇప్పుడు బ్యాంకుల నిర్ణయంతో నల్లధనం కలిగిన వారు తమ నోట్లను మార్చుకునేందుకు రెడ్‌కార్పొట్ వేసి ఆహ్వానం పలుకుతున్నారు. నల్లధనాన్ని సమూలంగా వెలికితీస్తామన్న కేంద్రం లక్ష్యం వెనుక ఇంకేదో ఉంది. రూ.2వేల నోటును తీసుకొస్తూ 2016లో తీసుకున్న నిర్ణయమే తెలివితక్కువ చర్య. కనీసం ఏడేళ్ల తర్వాతనైనా ఆ మూర్ఖపు చర్యను వెనక్కి తీసుకున్నందుకు సంతోషం అంటూ కేంద్ర ప్రభుత్వంపై చిదంబరం విమర్శలు గుప్పించారు.

## తన చిన్ననాటి గురువు ఆశీస్సులు పొందిన ఉపరాష్ట్రపతి
### కేరళకు వెళ్లి ప్రత్యేకంగా కలిసిన ధన్‌ఖడ్ కుటుంబం



**తిరువనంతపురం, మే 22:** తనకు చదువుచెప్పిన చిన్ననాటిటీచర్‌ను కలుసకుంటానని చేసిన వాగ్దానాన్ని ఉప రాష్ట్రపతి జగదీప్‌ధంకడ్ నిలబెట్టుకున్నారు. ప్రస్తుతం కేరళలో నివసిస్తున్న ఆమెను కలిసి ఆమె ఆశీస్సులు పొందారు. రాజస్థాన్‌లోని చితోర్‌ఘర్ సైనిక్‌స్కూలులో చదివిన ధంకడ్‌కు రత్నానాయర్ టీచర్‌గా పనిచేసారు. తొమ్మిదినెలలపాటు టీచర్లు, స్టూడెంట్లు కలిసి మెలిసి ఉండేవారని, వారిమధ్య గురుశిష్యులబంధం మరింతగా ఉండేదని నాయర్ ఆనాటి అనుభవాలు నెమరువేసుకున్నారు. ధంకడ్ స్కూలులో ఫస్ట్‌బెంచ్‌లోనే కూర్చుని మొత్తం చదువుపైనే దృష్టిపెట్టేవాడని, మంచి క్రీడాకారుడు కూడా అని చదువుతోపాటే క్రీడల్లోకూడా రాణించాడని రత్నానాయర్ అభినందించారు. జగదీప్ తండ్రి కూడా తల్లితండ్రులతో నిర్వహించే సమావేశాలకు తప్పకుండా హాజరయ్యేవాడని, తన ఇద్దరుకుమారుల చదువుపై ఆరాతీసేవారన్నారు. ఇపుడు జగదీప్‌తోపాటు ఆయన సోదరుడు సురేష్‌ధంకడ్‌కూడా రత్నానాయర్‌ను కలిసి ఆశీస్సులుపొందారు. కొబ్బరి నీటిని ముందుగా ఇచ్చి అనంతరం ఇంట్లోచేసిన ఇడ్లీ, అరటిచిప్స్‌తో ధన్‌కడ్ కుటుంబ సభ్యులకు ఉపాహారం అందించారు. తానుబోధించిన విద్యార్థి ఇపుడు దేశంలోనే అత్యున్నతస్థాయి రెండవ రాజ్యాంగపదవిలో ఉండటం గర్వకారణమని, ఇంతకంటే గురుదక్షిణ ఏముంటుందని రత్నానాయర్ సంతోషించారు. ఈకార్యక్రమంలో కేరళ అసెంబ్లీ స్పీకర్ ఎఎన్‌షమ్‌సీర్‌కూడా ఉన్నారు. 1951 మే 18వ తేదీన వ్యవసాయకుటుంబంలో జన్మించిన ధన్‌కడ్ రాజస్థాన్‌లోని ఝుంఝును జిల్లాకు చెందినవారు. సైనిక్‌స్కూలు విద్యాభ్యాసం తర్వాత ఫిజిక్స్‌లో డిగ్రీచేసి రాజస్థాన్ వర్సిటీనుంచి ఎల్‌ఎల్‌బి పట్టాతీసుకున్నారు. రాష్ట్రంలో అగ్రశ్రేణి న్యాయవాదుల్లో ఒకరుగా నిలిచారు. 2019లో పశ్చిమబెంగాల్ గవర్నర్‌గా నియమితులయిన ధన్‌కడ్ తర్వాత జులై 17వ తేదీ రాజీనామాచేసారు. ఎన్‌డిఎ అభ్యర్థిగా ఉపరాష్ట్రపతి పదవికి నామినేషన్ వేసి ఎన్నికయ్యారు.

## మణిపూర్‌లో మరోసారి టెన్షన్ - రంగంలోకి దిగిన ఆర్మీ, మళ్లీ కర్ఫ్యూ



**ఇంఫాల్, మే 22:** ఈశాన్య రాష్ట్రమైన మణిపూర్‌లో మరోసారి హింస చెలరేగింది. ఇప్పుడిప్పుడే ప్రశాంతంగా మారుతున్న వేళ మళ్లీ ఉద్రిక్తతలు చోటు చేసుకోవడం తీనరవ ఆందోళన కలిగిస్తోంది. మెయితీ, కుకీ వర్గాల మధ్య జరుగుతున్న ఈ ఘర్షణలను అదుపు చేసేందుకు మరోసారి ఆర్మీ, పారామిలిటరీ బలగాలు రంగంలోకి దిగాయి. రాజధాని ఇంఫాల్‌లోని న్యూచెకాన్ ప్రాంతంలోఉన్న లోకల్ మార్కెట్ స్థలం విషయంలో తాజాగా వివాదం చెలరేగింది. దీంతో ఇరు వర్గాలు మరోసారి బాహాబాహీకి దిగాయి. ఆందోళనకారులు పలు ఇళ్లకు నిప్పంటించారు. విషయం తెలుసుకున్న అధికారులు భద్రతా బలగాలను భారీగా మోహరించాయి. పరిస్థితి తీవ్రతరం కాకుండా కర్ఫ్యూ విధించారు. కర్ఫ్యూను సడలించగా దాన్ని రద్దు చేశారు. మణిపూర్‌లోని ఇంఫాల్ లోయ ప్రాంతంలో రాష్ట్రంలో 10 శాతం భూభాగంలో 90 శాతం మంది ప్రజలు నివసిస్తున్నారు. ఇక్కడ మెయితీ వర్గం వారు అత్యధికంగా నివసిస్తారు. రాష్ట్రంలోని 60 మంది ఎమ్మెల్యేల్లో 40 సీట్లు అక్కడి నుంచే ఉండటంతో రాజకీయంగానూ వారికి బలమైన పట్టు ఉంటుంది. ఇక మిగిలిన కొండ ప్రాంతాల్లో కుకీ, నాగాతో పాటు 30 రకాల ఆదివాసి తెగలున్నాయి. మెయితీలకు కొండ ప్రాంతాల్లో భూములు కొనేందుకు అనుమతి లేదు, కాని కొండ ప్రాంతాల్లో ఉన్నవారు లోయలో భూములు కొనడానికి అనుమతి ఇచ్చారు. మెయితీలు రిజర్వేషన్లకోసం పోరాడుతుండగా వారికి ఇవ్వవద్దని గిరిజన తెగలైన నాగా, కుకీలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. మెయితీలకు రిజర్వేషన్లు ఇవ్వాలన్న అంశాన్ని పరిశీలించేందుకు కేంద్రానికి లేఖ రాయాలని మణిపూర్ హైకోర్టు ఆదేశాలు ఇవ్వడంతో ఘర్షణలు మొదలయ్యాయి.

# రాధా హత్య కేసులో భర్తే నిందితుడు

ప్రకాశం జిల్లా ఎస్పీ మలికాగర్గ్ వెల్లడి - భార్యను హత్య చేసి వేరే వారు చేసినట్లుగా చిత్రీకరించిన కేసును ఛేదించిన పోలీసులు
- హత్య కేసులో నిందితుడిని పట్టించిన గూగుల్ టేక్ అవుట్
- కేసును ఛేదించిన పోలీసులకు డీఐజీ రాజేంద్రనాథ్ రెడ్డి, ఎస్పీ మలికాగర్గ్ అభినందనలు




**ఒంగోలు క్రైమ్, మే 22, ప్రభాతవార్త :** భార్యని భర్తే హత్య చేసి వేరే వారు చేసినట్లుగా చిత్రీకరించిన కేసును స్వల్ప వ్యవధిలో ఛేదించారు. ప్రకాశం జిల్లా పోలీసులు ఛాలెంజింగ్ కేసును త్వరితగతిన ఛేదించిన ప్రకాశం జిల్లా ఎస్పీ మలికాగర్గ్, పోలీసు అధికారులను ప్రత్యేకంగా రాష్ట్ర డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డి అభినందించారు. రాష్ట్రంలో సంచలనం సృష్టించిన మిస్టరీ మర్డర్ కేసును ఛేదించటంలో ప్రతిభ చూపిన పోలీసు సిబ్బందిని ప్రకాశం జిల్లా ఎస్పీ మలికాగర్గ్ అభినందించారు. వెలిగండ్ల పోలీసు స్టేషన్ పరిధిలో జరిగిన సంచలన సృష్టించిన హత్య కేసు పై జిల్లా ఎస్పీ జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రెస్‌మీట్ నిర్వహించి వివరాలను తెలియజేశారు. ఈ ప్రెస్ మీట్‌లో నిర్వహించిన వివరాలను తెలియజేశారు. ఈ ప్రెస్ మీట్‌లో అడిషనల్ ఎస్పీ ఎస్వీ శ్రీధర్‌రావు, కనిగిరి డీఎస్పీ రామరాజు, సీఐ పాపారావు సీఐ, సిబ్బంది పాల్గొన్నారు. మృతురాలు మేడం కోట రాధ భర్త కోట మోహన్‌రెడ్డి అను ఆమెకు 2013 వ సంవత్సరంలో కోట మోహన్‌రెడ్డి కోదాడ గ్రామం, మండలం నూర్పపేట జిల్లా అను అతనితో వివాహం అయింది. కోట మోహన్‌రెడ్డి రాధ అనువారు ప్రస్తుతం హైదరాబాద్ ఉంటూ మోహన్‌రెడ్డి హైదరాబాద్‌లోని థర్మోఫిషర్ సైంటిఫిక్ కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తున్నట్లు వెలిగండ్ల మండలం, గండ్లోపల్లి గ్రామానికి చెందిన కేతిరెడ్డి కాశిరెడ్డి, బాలకాశయ్య, అను వ్యక్తి రాధాకు క్లాస్‌మేట్, తన భార్య రాధ ద్వారా ముద్దాయి మోహన్‌రెడ్డికి పరిచయం అయింది. సదరు కాశిరెడ్డి నెలకి రూ.100రూపాయలకి రూ.2రూపాయలు వడ్డీ ఇస్తానని చెప్పి భార్య భర్త లమధ్య దగ్గర సుమారు రూ.50లక్షలు అప్పుగా తీసుకున్నాడు. కొద్దిరోజులు తరువాత రాధ అప్పు డబ్బులు గురించి కాశిరెడ్డిని అడిగిగా తర్వాత ఇస్తాను అంటూ కాలయాపన చేస్తున్నట్లు, 2022 సంవత్సరం ఆగష్టు నెలలో కాశిరెడ్డి మోహన్‌రెడ్డికి, రాధాలకి ఐటీ నోటీసులు పంపించినాడు. ఇవే కాక భార్య భర్త ఇరువురికి 77 లక్షలు అప్పులు ఉన్నవి. అప్పటి నుంచి రాధకు, మోహన్‌రెడ్డికి మధ్య మనస్పర్థలు మొదలయ్యాయి. అప్పుడప్పుడు గొడవలు జరుగుతూ ఉండేవి, మోహన్‌రెడ్డి రాధతో దీనికంతటికి నీవే కారణమని అప్పుడప్పుడు తిడుతూ కొడుతూ ఉండటంతో అప్పటి నుంచి వారి మధ్య దూరం ఏర్పడి విభేదాలు ఏర్పడ్డాయి. తరువాత రాధకి, ఆమె స్నేహితులతో సన్నిహితంగా ఉండటం గమనించిన మోహన్‌రెడ్డి రాధ మీద కోపం పెంచుకుని, మోహన్‌రెడ్డి రాధను చంపుటకు నిర్ణయించుకొని అవకాశం కోసం ఎదురు చూశాడు. ఈనెల అనగా 2023వ సంవత్సరం మే 11వ తేదీన అతని భార్య రాధా వాళ్ళ అమ్మగారి ఊరైన వెలిగండ్ల మండలంలోని శ్రీ చౌడేశ్వరి అమ్మవారి కొలుపులు నిమిత్తం వెలిగండ్ల మండలంలోని జిల్లెళ్లపాడు గ్రామం వచ్చింది. ఇదే అదునుగా భావించి ఒక పథకం ప్రకారం ఈనెల 15వ తేదీన సంగారెడ్డినుంచి పటాన్ చెరువు వెళ్ళు రోడ్డు పక్కన చెరువు రంగం బండి దగ్గర వెళ్ళి చెరువు రంగం అమ్మే వద్ద తన యొక్క సెల్ ఫోన్ స్విచ్ ఆఫ్ అయిందని, అతని అవసరం నిమిత్తం తన సెల్ ఫోన్ ఇవ్వమని అడిగి తీసుకొని ఆమెకు తెలియకుండా సెల్ ఫోన్‌లోని సిమ్ కార్డును ఆమెకు తెలియకుండా తీసుకుని సెల్ ఫోన్‌ను తిరిగి ఆమెకు ఇచ్చివేశాడు. అక్కడి నుంచి మోహన్‌రెడ్డి హైదరాబాద్‌లో తన ఇంటికి వెళ్ళి తన భార్య రాధకు, కాశిరెడ్డి మెసేజ్ పెట్టినట్లు నమ్మించి ఆమెకు మెసేజ్‌లు చేస్తూ ఉన్నాడు. తదుపరి ఈనెల 16వ తేదీన ముద్దాయి హైదరాబాద్ మాదాపూర్‌లోని లాంగ్ డ్రైవ్ రెంటెడ్ కార్స్‌లో యాప్‌లో కేవిఎ కంపెనీకి చెందిన సెల్టోస్ మోడల్ కారు బుక్ చేసుకొని రాధాకు ఎస్.ఎం.ఎస్ మెసేజ్‌లు కాశిరెడ్డి చేసినట్లుగా పెట్టి కనిగిరిలో కలుద్దాం కనిగిరికి రమ్మని చెప్పాడు. అంతట అతను హైదరాబాద్ నుంచి బయలుదేరి వినుకొండకి వచ్చి అక్కడ ఒక కొత్త జియో సిమ్ కొనుగోలు చేసి ఈ సిమ్ ద్వారా మరికొన్ని మెసేజీలు చేశాడు. అక్కడ నుంచి ఒంగోలుకి చేరి ఒంగోలు నుంచి మౌర్య ఇన్ లాడ్జి నందు బస చేశాడు. ఈనెల 17న విజయవాడ ముద్దాయి ఒంగోలు నుంచి సాయంత్రం సుమారు 4గంటలకు కనిగిరికి చేరుకున్నాడు. అక్కడ నుంచి పామూరు బస్టాండ్ సెంటర్ వచ్చి రాధ పామూరు బస్టాండ్ వద్ద ఉండగా ఆమెను తన కారులో ఎక్కించుకొని కనిగిరి నుండి పామూరుకు పోవు ఎస్‌హెచ్ 565 గవర్నమెంట్ డిగ్రీ కాలేజీ వద్ద రోడ్డు మార్జిన్ నందు తన కారుని ఆపి తన భార్యతో కాసేపు మాట్లాడినాడు. అక్కడ మరలా తన భార్యతో వాగ్వాదం జరిగింది. తరువాత ఆమె మెడలో ఉన్న చున్నీతో మెడను గట్టిగా బిగించగా ఆమె కారులోనే చనిపోయింది. తరువాత రాత్రి 11గంటల సమయంలో ఆమెను అదే కారులో కనిగిరి వెలిగండ్ల రోడ్డులో జిల్లెళ్లపాడు అడ్డరోడ్డు వద్ద రోడ్డుపైన పడుకోబెట్టి ఆమె పైన నుంచి తన కారుని ఎక్కించి ప్రమాదంగా చిత్రించే ప్రయత్నం చేశాడు. తరువాత తన కారులోనే నేరస్థలం నుంచి మార్కాపురంగా వెళ్లాడు. తరువాత తన భార్య చనిపోయిన విషయం తెలుసుకొని వచ్చి ఏమి తెలియనట్లు నటించి ఆమె శవాన్ని తీసుకొని వెళ్ళి దహన సంస్కారాలు చేశాడు. ఈ మిస్టరీ మర్డర్ కేసుకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ప్రకాశం జిల్లా ఎస్పీ మలికాగర్గ్ ఈ ఛాలెంజింగ్ కేసును ఛేదించేందుకు అడిషనల్ ఎస్పీ(క్రైమ్) శ్రీధర్, కనిగిరి ఎస్‌డీపీఓ, పామూరు సీఐ, ఎస్సైలతో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి అవసరమైన మార్గదర్శకాలు జారీ చేశారు. ఈ కేసును రాష్ట్ర స్థాయిలో దిశ సెల్ ప్రత్యేకంగా పర్యవేక్షిస్తుండగా ప్రకాశం జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో పోలీసులు అన్ని కోణాల్లో, సాంకేతిక పరిజ్ఞానంతో దర్యాప్తు చేసి స్వల్ప వ్యవధిలోనే కేసును ఛేదించారు. అనంతరం ఈ కేసులో త్వరితగతిన ఛార్జ్ షీట్ కోర్టులో దాఖలు చేసి ముద్దాయికి శిక్ష పడేవిధంగా చేస్తామని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ అంతు చిక్కని అత్యంత సవాలైన మరియు సంచలనాత్మక కేసును స్వల్ప వ్యవధిలో ఛేదించడం, నిందితులను గుర్తించడం, అరెస్టు చేయడం, నిందితుల నుంచి ఆస్తి రికవరీ చేయడంతో రాష్ట్ర డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డి ప్రకాశం జిల్లా ఎస్పీ మలికాగర్గ్, అడిషనల్ ఎస్పీ (క్రైమ్) శ్రీధర్, కనిగిరి ఎస్‌డీపీఓ రామరాజు, పామూరు సీఐ శ్రీనివాసరావు, ఐటీ కోర్ ఎస్సై కె.అజయ్ కుమార్, వెలిగండ్ల ఎస్సై మహేష్‌కుమార్, పామూరు ఎస్సై సురేష్, వారికి దర్యాప్తులో సహకరించిన సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించి రివార్డులు ప్రకటించడం జరిగింది.

# అమ్మవారి నివేదనకు వెండిగిన్నెలు

**ఇంద్రకీలాద్రి, మే 22, ప్రభాతవార్త :** శ్రీ దుర్గ మల్లేశ్వరుల స్వామివార్ల దేవస్థానమునకు ఎన్‌టీఆర్ జిల్లా గంపలగూడెంకు చెందిన శర్వాణి ఆల్కో బ్రూ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన ఈ.చంద్రారెడ్డి 2కేజీల 894 గ్రాముల బరువు గల 5 వెండి గిన్నెలు అమ్మవారికి నివేదన నిమిత్తం ఆలయ ఈవో దర్బముళ్ళ భ్రమరాంబకు అందచేశారు. దాతలకు అమ్మవారి దర్శనానంతరం, వేదపండితులు వేదాశీర్వచనం చేసి, అమ్మవారి ప్రసాదము, శేషవస్త్రము అందచేశారు. ఈవోతో పాటు ఆలయ ఈఈ కెవిఎస్ కోటేశ్వరరావు, వైదిక సిబ్బంది శంకర శాండిల్య, మురళీధర్ శర్మ పాల్గొన్నారు.

- **ప్రకృతి చల్లబడాలని సంకల్పిస్తూ పారాయణలు, జపాలు :** ఎండ తీవ్ర వేడిమి తగ్గి ప్రకృతి చల్లబడాలని సంకల్పిస్తూ దేవస్థానం నందు సోమవారం ఘాటోరోడ్డులోని ఆంజనేయస్వామి దేవస్థానం నందు ఆలయ వేద పండితులు, అర్చక స్వాములచే విరాటపర్వము పారాయణ, వరుణ జపాలు, రుద్ర పారాయణలు నిర్వహిస్తున్నారు. సోమవారం కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబు, కమిటీ సభ్యులు కట్టా సత్తయ్య, అనుమోలు ఉదయలక్ష్మి పాల్గొన్నారు.
- **హుండీ లెక్కింపులు :** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం సోమవారం ఆలయ అధికారులు, సెక్యూరిటీ సిబ్బంది, బ్యాంకు అధికారులు సమక్షములో నిర్వహించిన హుండీ లెక్కింపులో 18 రోజులకు గాను రూ.3,16,30,662/-లు నగదుగాను, 752 గ్రాములు బంగారు రూపకముగాను, 7 కేజీల 628 గ్రాములు వెండి రూపకముగాను, ఈ హుండీ ద్వారా రూ.20,422/-లు లభించినది. కార్యక్రమ పర్యవేక్షణలో ఆలయ ఈవో దర్బముళ్ళ భ్రమరాంబతో పాటు పాలక మండలి సభ్యులు బచ్చు మాధవీ కృష్ణ, అనుమోలు ఉదయలక్ష్మి, దేవదాయ శాఖ



అధికారులు ఎస్వి సుబ్బారావు, ఎస్‌పిఎఫ్ మరియు వన్‌టౌన్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.
- **దుర్గమ్మ సేవలో ప్రముఖులు :** ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానమునకు సోమవారం ఏపి రాష్ట్ర హైకోర్టు యాక్టింగ్ చీఫ్ జస్టిస్ ఆకుల వెంకట శేష సాయి కుటుంబ సభ్యులతో రాగా, వారిని ఆలయ ఈవో దర్బముళ్ళ భ్రమరాంబ ఆలయ మర్యాదలతో స్వాగతించారు. అలాగే హైకోర్టు జస్టిస్ ఎన్.జయసూర్య కుటుంబ సభ్యులతో రాగా, ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతించి పంచహారతులు సేవలో పాల్గొన్నారు. వారలకు అమ్మవారి దర్శనానంతరం, వేద పండితులు వేదాశీర్వచనము చేసి ప్రసాదము, శేషవస్త్రము అందచేశారు.

# ఎసిబి ట్రాప్‌లో చిల్లకల్లు ఎస్ఐ దుర్గాప్రసాద్

## బొగ్గులారీ కేసులో లంచం డిమాండ్ - కానిస్టేబుల్ ద్వారా రూ.1.80 లక్షల నగదు స్వీకరిస్తుండగా పట్టివేత

**జగ్గయ్యపేట, మే 22, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలంలోని చిల్లకల్లు పోలీస్‌స్టేషన్ ఎస్ఐ దుర్గాప్రసాద్‌పై నిఘావేసి రెడ్ హ్యాండెడ్‌గా ఏసిబి అధికారులు పట్టుకున్నారు. సోమవారం రాత్రి ఈసంఘటన జరిగింది. సేకరించిన సమాచారం ప్రకారం గుంటూరుకు చెందిన ఒక వ్యక్తికి బొగ్గు అక్రమ రవాణా కేసుకు సంబంధించి స్టేషన్ బెయిల్ కోసం ఎస్ఐ దుర్గాప్రసాద్ డబ్బు డిమాండ్‌చేసినట్లు ఏసిబి అధికారులకు ఫిర్యాదు అందింది. దీంతో ఇరువురు డిఎస్‌పిలు శరత్‌కుమార్, శ్రీనివాస్, నలుగురు సిఐలు సిబ్బంది ఈదాడుల్లో పాల్గొన్నారు. సునీల్ అనే కానిస్టేబుల్ ద్వారా రూ.1.80 లక్షల నగదు స్వీకరిస్తుండగా అధికారులు పట్టుకున్నట్లు సమాచారం. కానిస్టేబుల్‌ను అదుపులోకి తీసుకుని ఎస్ఐ దుర్గాప్రసాద్ ఇంటికి వెళ్ళిన అధికారులు విచారణ కొనసాగిస్తున్నారు. భారీ మొత్తంలో నగదు డిమాండ్ చేయటంపై అధికారులు విస్తుబోయినట్లు



తెలిసింది. ఈసంఘటనలో ఇంకా ఎవరి పాత్ర ఉంది అనే అంశంపై ఏసిబి అధికారులు దర్యాప్తు జరుపుతున్నారు. పూర్తి వివరాలు ఇంకా వెలుగులోకి రావాల్సి వుంది.

# బందరు ప్రజల చిరకాల కోర్కెను నెరవేర్చిన సిఎం జగన్: మారిటైమ్ బోర్డు చైర్మన్



**అమరావతి, మే 22, ప్రభాతవార్త ప్రతినిధి:** మచిలీపట్నం పోర్టు నిర్మాణం పనులను సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించి బందరుప్రజల చిరకాల కోరిక నెరవేర్చారని ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు చైర్మన్ కాలయ వెంకటరెడ్డి అన్నారు.. సోమవారం బందరు పోర్టుకు విచ్చేసిన సిఎం జగన్‌కు ఆయన బొకే అందజేసి స్వాగతం పలికారు. ఈసందర్భంగా వెంకటరెడ్డి మాట్లాడారు. రాష్ట్రంలో వైఎస్ జగన్ ప్రభుత్వం ప్రజలకోసమే పనిచేస్తోందని అన్నారు..ప్రభుత్వ ఆధ్వర్యంలో రూ.5,156 కోట్ల వ్యయ ంతో ఈ కార్యక్రమాన్ని జగన్‌ప్రభుత్వం ద్విగ్విజయంగా నిర్వహిస్తుందన్నారు. రాష్ట్రానికి ప్రకృతి ప్రసాదించిన అతిపెద్ద తీరప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు వైకాపా ప్రభుత్వం సుమారు రూ.16 వేలకోట్ల వ్యయంతో రామాయపట్నం, మచిలీపట్నం, మూలపేట, కాకినాడ గేట్‌వే పోర్టుల నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారంచుట్టిందన్నారు.

# అరటి సాగు రైతులను ఆదుకోవాలి

- రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి



**అనంతపురం, మే 22 ప్రభాతవార్త బ్యూరో**

గాలి, వాన, పిడుగులు దాటికి కనగానపల్లి మండలంలో దెబ్బతిన్న అరటి పంట రైతులను ఆదుకోవాలని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి కోరారు. కనగానపల్లి మండలం బద్దలాపురంగ్రామానికి చెందిన రైతులు చంద్రాయుడు, కృష్ణారెడ్డి, నాగరాజుకు చెందిన అరటి పొలాలను ఎమ్మెల్యే అధికారులతో కలిసి సోమవారం పరిశీలించారు. వర్షానికి పంట పూర్తిగా దెబ్బతిందని రైతులు వాపోయారు. అనంతరం సత్యసాయి జిల్లా కలెక్టర్‌ను కలిసి ఎమ్మెల్యే పంట నష్టంపై చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కనగానపల్లి మండలంలో దాదాపు 300 ఎకరాల్లో అరటిపంట పూర్తిగా దెబ్బతినిందన్నారు. పంట నష్టపోయిన రైతులకు ఇన్‌పుట్ సబ్సిడితోపాటు ఇన్సురెన్స్ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి కూడా తీసుకెళ్తామన్నారు. తలారి ప్రతాప్‌కుమార్‌కు రూ.50వేలు ఆర్థిక సాయం : బద్దలాపురం గ్రామానికి చెందిన తలారి ప్రదీప్‌కుమార్ ఇటీవల జరిగిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు.

# చిత్తూరు మీదుగా ధర్మవరం - చెన్నై మధ్య రైలు సర్వీసులను నడపాలి : రైల్వే వినియోగదారుల విజ్ఞప్తి

**గుంతకల్లు రైల్వే, మే 22 ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని రాయలసీమ ప్రాంతానికే తలమానికమైన గుంతకల్లురైల్వే డివిజన్ పరిధిలో ప్రఖ్యాత వాణిజ్య, వాయపార పట్టణాలైన ధర్మవరం, మదనపల్లి, చిత్తూరు పట్టణాలకు చెందిన ప్రజల, వర్తక, వాణిజ్య వ్యాపారస్తుల సౌకర్యార్థం ధర్మవరం-మదనపల్లె-చిత్తూరు మీదుగా చెన్నై మహానగరానికి రైలు సర్వీసులను నడపాలని రైల్వే వినియోగదారులు కోరుతున్నారు. మన ప్రాచీన సాంస్కృతిక, సంపద వారసత్వ నిత్యంజీవించాలంటే చేనేత రంగానికి ప్రోత్సహజంచేందుకు గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలోని ధర్మవరం పట్టణం చేనేత పట్టు వస్త్రాలకు ప్రసిద్ధి. అలాగే మదనపల్లె టమోటా మార్కెట్ నుంచి టమోటాను, చిత్తూరు జిల్లా ప్రాంతంలో పండే మామిడి పండ్లకు మంచి డిమాండ్. వీటిని సమీపంలోనిచెన్నై నగర మార్కెట్‌ఖు తరలించేందుకు ఇంత వరకు రైలు రవాణా సదుపాయం లేకపోవం శోచనీయం. ఈ ప్రాంతంలో తమ తమ వాణిజ్య వ్యాపార అవసరాలకు చెన్నై వెళ్లాంటే బెంగుళూరు లేదా తిరుమలకు వెళ్లాల్సిందే. ధర్మవరం పట్టణంలో రైల్వేకు సంబంధించి.. పార్సిల్ సర్వీసు, ప్రయాణికులకు సంబంధించిన రిజర్వేషన్, సాధారణ తరగతి ప్రయాణికుల టికెట్టుల విక్రయ బుకింగ్ కార్యాలయాలు, క్ర్యూ బుకింగ్ నిర్వహణ, బ్రేక్ పవర్ సర్టిఫికెట్ (బిపిసి) జారీ చేసేందుకు సంబంధించిన కోచింగ్ డిపో, ట్రైన్ లైటింగ్ డిపో, మెడికల్, ఆర్‌పిఎఫ్, జిఆర్‌పి, కార్యాలయాలతోపాటు వివిధ విభాగాల నిర్వహణకు సంబంధజంచిన కార్యాలయాలున్నాయి. ఈ నేపథ్యంలో ఈ ప్రాంతవాసులైన పీలేరుకు చెందిన డిఆర్‌ఎం కె.వెంకటరమణారెడ్డి, డివిజన్‌కు చెందిన సంబంధిత ఉన్నతాధికారులు దక్షిణ మధ్య రైల్వే, సదరన్ రైల్వే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి ధర్మవరం- మదనపల్లె-కాపాల-చిత్తూరుల మీదుగా చెన్నై నగరానికి రోజువారి రైలు సర్వీసులను నడిపితే ప్రయాణికుల, పార్సిల్ రెవెన్యూ ఆదాయం గణనీయంగా పెరిగే అవకాశం ఉంది.. ఉంటుంది.

# మారుమూల గిరిజన జిల్లాను టాప్‌ర్యాంకుకు చేర్చిన ఐఎఎస్

## ఉమ్మడి ఆంధ్రకు చెందిన విజయభాస్కర్‌రెడ్డి ఇపుడు అసోం హీరో



**గువాహతి, మే 22:** రాష్ట్రంలో ప్రకటించిన పదో తరగతి పరీక్షల్లో ఆక మారుమూల గిరిజన జిల్లాను రాష్ట్రంలోనే టాప్‌స్థాయిలో నిలబెట్టిన ఘనత ఒక ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు చెందిన యువ ఐఎఎస్ దక్కింది. మారుమూల గిరిజన జిల్లాలో రాష్ట్రంలోనే అత్యధిక ఉత్తీర్ణతశాతం సాధించాడు. అస్సాంలో పదోతరగతి పరీక్షలకు 4,22,174 మంది హాజరుకాగా వారిలో 3,06,878 మంది ఉత్తీర్ణులయ్యారు. అసోం సెకండరీ విద్యాశాఖ బోర్డు మొత్తంగా 72.69శాతం ఉత్తీర్ణతశాతం నమోదుచేసింది. పరీక్షల ఫలితాలు వెల్లడించిన తర్వాత అంధ్రకు చెందిన ఒక యువ ఐఎఎస్ అధికారి పివిజయభాస్కర్‌రెడ్డి ఇపుడు అసోంలో హీరో అయ్యాడు. అసోం మేఘాలయ కేడర్‌కు చెందిన విజయ్‌భాస్కర్ అసోంలోని మారుమూల గిరిజన జిల్లాను ఇపుడు అస్సాంలోనే అత్యున్నతస్థాయికి తీసుకెళ్లాడు. పదోతరగతి పరీక్షా ఫలితాల్లో 88.68శాతం నమోదుచేసాడు. విజయభాస్కరరెడ్డి ఈ గిరిజన జిల్లాలో డిప్యూటి కమిషనర్‌గా చేరాడు. చిరాంగ్ ప్రాంతం అసోం రాజధాని గువాహతికి 200 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. కేవలం పదినెలల క్రితమే ఇక్కడ విధుల్లోచేరినప్పటినుంచి ఆయన తనదైన ఫార్ములాను అమలుచేసారు. అంతకుముందు పాఠశాల విద్యాపరంగా చిరాంగ్‌జిల్లా విసిరేసినట్లుగా ఉండేది. అతితక్కువ వ్యవధిలోనే ఈ జిల్లాను ఇపుడు రాష్ట్రంలోనే టాప్ ర్యాంకులో నిలిపాడు.

రాష్ట్రంలో ఉత్తీర్ణత 72.69శాతం ఉంటే చిరాంగ్‌ప్రాంతంలో మాత్రం 88.68శాతం నమోదయింది. అసోంలో ఉన్న 31 జిల్లాల్లో ఇపుడు కొత్తగా ఆవిర్భవించిన చిరాంగ్ గిరిజన జిల్లాను స్వల్ప వ్యవధిలోనే అగ్రస్థానంలో నిలిపాడు. ఈ ఉత్తీర్ణత శాతంతో ఈ యువ ఐఎఎస్ ఇపుడు అసోంలో పరీక్షల హీరో అయిపోయాడు.

# రోడ్డు ప్రమాదంలో వత్సవాయి కెడిసిసి బ్రాంచి బ్యాంక్ మేనేజర్ రామన్ మృతి

**జగ్గయ్యపేట, మే 22, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట నియోజకవర్గ పరిధిలోని వత్సవాయి కెడిసిసి బ్రాంచి బ్యాంక్ మేనేజర్ రామన్ రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందారు. విజయవాడ నుండి వత్సవాయికి సోమవారం కారులో వస్తుండగా హైదరాబాద్ నుండి విజయవాడ వైపు వెళ్తున్న కారు అదుపుతప్పి రోడ్డు డివైడర్‌ను ఢీకొని ఫల్టీలు కొడుతూ డివైడర్ ఆవలివైపు నుండి ఎదురుగా వస్తున్న కారుపై పడటంతో ప్రమాదం జరిగింది. దీంతో రామన్ తీవ్రగాయాలతో అక్కడికక్కడే మృతి చెందారు. మరో ఇద్దరికి తీవ్రగాయాలు కాగా విజయవాడు ప్రభుత్వవైద్యశాలకు తరలించారు. రామన్ ప్రయాణిస్తున్న కారులో ప్రమాదం జరిగినప్పుడు రక్షించే బెలూన్స్ లేకపోవటంతో రామన్ తీవ్రగాయాలతో ప్రాణం విడిచారు. ప్రమాదానికి కారణమైన కారులో బెలూన్స్ తెరుచుకోవటంతో అందులో ప్రయాణిస్తున్న వారు ప్రాణాలు దక్కించుకున్నారు. అయితే కాళ్ళు విరిగి తీవ్రంగా గాయపడటంతో వారికి అదనపు చికిత్స కోసం విజయవాడ ఆసుపత్రికి తరలించారు. కాగా జగ్గయ్యపేట ప్రాంతంలో జాతీయ రహదారిపై తరచూ రోడ్డు ప్రమాదాలు సంభవిస్తుండటం, ప్రజలు ప్రాణాలను కోల్పోతున్న సంఘటనలపై సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక పరిశీలనచేసి రోడ్డుప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఈప్రాంతవాసులు కోరుతున్నారు.



### గుండెపోటుతో వాలంటీర్ శ్రీదేవి కన్నుమూత

జగ్గయ్య పేట పట్టణశివారులోని తొర్రగుంటపాలెం 15వ సచివాలయంలో వాలంటీర్‌గా విధులు నిర్వర్తిస్తున్న ముత్యాల శ్రీదేవి గుండెపోటుతో హఠాన్మరణం చెందారు. సమాచారం తెలుసుకున్న వెంటనే వార్డు కౌన్సిలర్, నియోజకవర్గ వైఎస్ఆర్‌సిపి యువజన నాయకులు సామినేని వెంకటకృష్ణప్రసాద్ సోమవారం వారి ఇంటికి వెళ్ళి ఆమె భౌతికకాయాన్ని సందరి ్శంచి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలిపారు.

# పిఆర్ డిఇ రవి ఇంటిపై ఎసిబి దాడులు

**చిత్తూరు, మే 22 ప్రభాతవార్త:** పంచాయతీరాజ్ డిఇ రుద్రరాజు రవి ఇంటిపై సోమవారం ఎసిబి అధికారులు దాడులు నిర్వహించారు. తిరుపతిలోని డిఇ రుద్రరాజు రవి ఇంటిని ఎసిబి అధికారులు టార్గెట్ చేసుకొని దాడులు నిర్వహించగా డిఇ రవికి సంబంధించి ఇతర ప్రాంతాల్లో వున్న నివాసాలపై సైతం ఎసిబి అధికారులు దాడులు నిర్వహించారు. చిత్తూరు జైలుఖానా వీధిలో వున్న పంచాయతీరాజ్ డిఇ రవి తల్లి నివాసం వుంటున్నారు. ఈ మేరకు ఈ ఇంటిపై ఎసిబి అధికారులు సోమవారం ముకుమ్మడిగా దాడులు నిర్వహించి పలు కీలక పత్రాలు స్వాధీనం చేసుకొన్నట్లు సమాచారం. పంచాయతీరాజ్ డిఇ రవికి సంబంధించి మరో నాలుగు ఇళ్ళపై ఎసిబి అధికారలు సోమవారం ఏకకాలంలో దాడులు నిర్వహించి పలు పత్రాలు, డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకొన్నట్లు సమాచారం.

# ఆర్థిక అసమానతల తగ్గింపు కన్నా పేదరిక నిర్మూలనకే ప్రాధాన్యం : ఎంపి విజయసాయిరెడ్డి

**విశాఖపట్నం, మే 22, ప్రభాతవార్త** ప్రపంచంలో ఇంకా సూటిగా చెప్పాలంటే భారతదేశంలో పేదరికం చెప్పుకోదగ్గ సా ్థయిలో తగ్గుతున్న నేపథ్యంలో అదే సమయంలో పెరుగుతున్న ఆర్థిక అసమానతలపై ఇప్పుడు చర్చ కేంద్రీకృతమౌతోంది. దేశంలో దారిద్ర్యం మాయమౌతున్న క్రమంలో ప్రజల్లో ఆర్థిక వ్యత్యాసాలు వృద్ధి చెందడం అవాంఛనీయ పరిణామాలకు దారితీస్తు ందని కొందరు ఆర్థిక వేత్తలు అభిప్రాయపడుతున్నారు. కిందటి దశాబ్దంలో (2011-2011) ఇండియాలో వరుసగా 2014, 2015లో అనావృష్టి పీడించింది. 2020-22 మధ్య కోవిడ్-2019 మహ్మారి దేశాన్ని అతలాకుతలం చేసింది. ఫలితంగా పేదరిక నిర్మూలన లక్ష ్యం అనుకున్నంతగా ముదుకు సాగలేదు అని సదుద్దేశంతో అమలు చేసిన పెద్ద నోట్ల రద్దు, వస్తుసేవల పన్ను (జీఎస్టీ) దశాబ్ద చివర్లో ఆర్థిక వ్యవస్థను కొంత ఇబ్బంది పెట్టినా తర్వాత ఆర్థికరంగం తిరిగి ప్రగతిపథంలో పయనించింది. ఇప్పుడు పారిశ్రామిక దేశాల్లో మాదిరిగానే ఇండియాలో కూడా ఆర్థిక అసమానతలు కొట్టోచ్చినట్టు కనిపిస్తున్నాయనే మాటలు అక్కడక్కడా వినిపిస్తున్నాయి. గత మూడు దశాబ్దాల్లో అర్థిక ప్రపంచీకరణ వల్ల అత్యధిక దేశాల్లో పేదరికం గణనీయంగా తగ్గింది. పూర్వం వర్ధమాన దేశంగా ముద్రపడిన ఇండియాలో దారిద్ర్యం మున్నెన్నడూ కనీవినీ ఎరగని స్థాయిలో అందరించింది. కాని, కోవిడ్ మహమ్మరి ఫలితంగా ప్రపంచంలో ఆర్థిక అసమానతులు తీవ్రస్థాయిలో చేరుకున్నాయని ప్రపంచ ఆర్థిక అసమానత నివేదిక 2022 మధ్య నుంచి ప్రపంచంలో అత్యంత ధనవంతులైన ఒక శాతం జనాభా ప్రపంచంలో 38 శాతం సంపదను తమ చేతుల్లోకి తెచ్చుకోగలిగారు 2020 తర్వాత ఇదే ధోరణి తీవ్ర స్థాయిలో కొనసాగుతోంది. పేదరిక నిర్మూలనే మొదటి లక్ష ్యం కావాలి అసమానతలు తర్వాత రూపుమాపవచ్చు! ఆర్థిక అసమానతలు రూపుమాపడం కన్నా కన్నా ఇండియాకు పేదరికం నిర్యూలనే ప్రధాన లక్ష్యంగా ఉండాలని నీతి ఆయోగ్ మాజీ ఉపాధ్యక్షుడు ప్రపంచ ప్రఖ్యాత ఆర్థికవేత్త అమెరికాలోని కొలంబియా యూనివర్సిటీ ప్రొఫెసర్ అరవింద్ పనగఢియా ఇటీవల ఓ ఇంగ్లీషు దినపత్రిక ఇచ్చిన ఇంటర్వ్యూలో చెప్పారు. అసలు ఆర్థిక అసమానతలు ప్రతి దేశంలో ఎంతో కొంత పెరుగుతూనే ఉన్నాయి. ఇక ఇండియా విషయానికివస్తే నేను ఎక్కువగా పట్టించుకునేది అక్కడ ఇంకా పూర్తిగా తొలగిపోని పేదరికం నాలెక్క ప్రకారం దేశంలో ఆర్థిక వ్యత్యాసాలు ఆందోళన కలిగించే స్థాయిలో కనబడడం లేదు వాస్తవానికి 2021-22 పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే (ఏటా చేసే శ్రామికశక్తులపై అధ్యయనం) చూస్తే భారత్‌లో అసమానతలు స్వల్పంగా తగ్గుముఖం పట్టాయి స్థూల దేశీయ ఉత్పత్తి (జీడీపీ) నగర ప్రాంతాల్లో కేంద్రీకృతమవ్వడం వల్ల ఆర్థిక సంక్షోభాల ప్రభావం ఆకాలంలో రవాణా నిర్మాణ, రంగాలపై పడింది దీంతో ధణికవర్గంపై ప్రతి కూల ప్రభావం చూపింది.

ఆర్థిక వ్యత్యాసాలు దీని వల్ల కొద్దిగా తగ్గాయి అని పనగఢియా ఈ ఇంటర్వ్యూలో అభిప్రాయపడ్డారు. మొదట దారిద్ర్యం బాగా తగ్గిపోయి పూర్వపు పేదల ఆదాయాలు పెరిగితే ఆర్థిక అసమానతలను తర్వాత రూపుమాపడం కష్టమేమీ కాదనేది అత్యధిక ఆర్థికవేత్తల అభిప్రాయంగా కనిపిస్తోంది అదీగాక ప్రపంచ ఆర్థిక కార్యకలాపాల కేంద్రంగా ఆసియా ఖండం మారుతున్న నేపథ్యంలో భారతదేశానికి అనేక ఆర్థిక అవకాశాలు చేతికందుతున్నాయి. తయారీ సేవల రంగంలో ఇండియాలో ఉత్పత్తి ఎగుమతులు పెంచడానికి కొత్త పరిస్థితులు దోహదం చేస్తున్నాయి. దేశంలో సంపద సృష్టించే కార్యక్రమాన్ని వేగవంతం చేయడం ద్వారా పేదరికం మరింత తగ్గించడానికి అవకాశాలు కనిపిస్తున్నాయిని అంతర్జాతీయంగా ఆర్థిక నిపుణులు అంచనావేస్తున్నారు. ఈ లెక్కన ప్రభుత్వాలు ఆర్థిక వేత్తలు ఆర్థిక అసమానలతపై కాన్ని దారిద్ర్యం నిర్మూలనపైనే ఎక్కువ దృష్టి కేంద్రీకరించడం ద్వారా మన లక్ష్యాన్ని సాధించవచ్చు పేదరికం లేని నవభారతాన్ని నిర్మించవచ్చు.

# నకిలీ విత్తనాల మాఫియాకు బాస్ జగన్

## నంద్యాల జిల్లా నకిలీ విత్తనాలకు అడ్డాగా మారింది - రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్న ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడ లేదు: నారా లోకేష్

**నంద్యాల, మే 22, ప్రభాతవార్త:** టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర సోమవారం నంద్యాల జిల్లాలోని ఆళ్లగడ్డ నియోజకవర్గంలో ఘనంగా భూమా జగత్‌విఖ్యాత్‌రెడ్డి అధ్యక్షతన ఘన స్వాగతం పలికారు. గజమాలతో సన్మానించారు. ఈసందర్భంగా గ్రామాల వెంట లోకేష్ పాదయాత్ర ప్రశాంతవాతావరణంలో జరిగింది. ప్రతిగ్రామంలో ప్రజలు, మహిళలు నీరాజనాలు పలికారు. చిన్నారులు సైతం పూలవర్షం కురిపించారు. ఆళ్లగడ్డ నియోజకవర ్గంలోని రైతులతో ప్రతే ్యక సమావేశాన్ని నిర్వహించారు. జిల్లాలోని నకిలీ పత్తివిత్తనాలు అమ్మకం అధికంగా ఉందని అధిక పెట్టుబడులు పెట్టి సాగుచేసినా పంట దిగుబడి రావడం లేదని అప్పులు తీర్చలేని దుస్థితితో రైతులు ఆత్మహత్యకు పాల్పడుతున్నారని రైతులు లోకేష్‌కు విన్నవించారు. వైసీపీ ప్రభుత్వం నకిలీ విత్తనాలను అరికట్టడంతో విఫలమయిందని, ఫర్టిలైజర్స్, ఫెస్టిసైడ్స్ కూడ దరలు కూడ అధికంగా పెంచారని పేర్కొన్నారు. టిడిపి పాలనలో డిఎపి ధర రూ.900 ఉంటే నేడు రూ.1400లకు పెరిగిందన్నారు. కేజి పత్తి విత్తనాలు రైతుల నుంచి రూ.450లు కొనుగోలు చేసి తిరిగి రైతులకు రూ.1400లకు అమ్ముతున్నారని అరోపించారు. మొక్క జొన్న క్వింటాలుకు రూ.2500 మద్దతు ధర ఇవ్వాలని, విపత్తు సమయంలో పంట నష్టపరిహారం అందించాలని పేర్కొన్నారు. ఈసందర ్భంగా లోకేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్ విత్తనాల మాఫీయాకు కొమ్ముకాస్తున్నారని రైతు వ్యతిరేక విధానాల వల్ల ఆత్మహత్యలో ఏపీ దేశంలో మూడవ స్థానానికి వెళ్లిందన్నారు. ఎరువులు,



పురుగుల మందుల విత్తనాలు ధరలు అమాంతంగా పెంచి రైతుల నడ్డివిరుస్తున్నారని పేర్కొన్నారు. టిడిపి అధికారంలోకి రాగానే నకిలీ విత్తనాలపై ఉక్కుపాదం మోపుతామన్నారు. అన్ని పంటలకు మద్దతు ధర కల్పించేలా చర్యలు తీసుకుంటామన్నారు. గతంలో రైతులకు అందించిన సంక్షేమ పథకాలు, రైతు రథాలు వ్యవసాయ పనిముట్లు, యంత్రాలు, సబ్సీడి పథకాలు పునరుద్ధరిస్తామని హామిఇచా ్చరు. కుందూనది చెంతనే ఉన్న రైతులకు సాగునీటికి ఇబ్బంది పడుతున్నారని టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కుందూనదిని కెసికెనాల్‌కు అనుసంధానిస్తు సాగునీటికి ఇబ ్బందికరం లేకుండా చేస్తామన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచా ్చక పల్లెసీమలను పూర్తిగా నిర్వీర్యం చేసిందని గ్రామ పంచాయితీలకు చెందిన రూ.8660 కోట్ల నిధులను జగన్ ప్రభుత్వం దొంగలించిందని దీంతో గ్రామాలో బ్లీచింగ్ పౌడర్ చల్లడానికి కూడ నిధులు లేని దుస్థితి నెలకొందన్నారు. సమావేశంలో కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పోలీసుల సంక్షేమ కోసం ప్రభుత్వం సహకారం :సిఎం జగన్

## ముఖ్యమంత్రిని కలుసుకున్న పోలీసు ఉద్యోగుల సంఘం



సీఎం జగన్‌ను కలిసిన పోలీసు ఉద్యోగుల సంఘం నాయకులు

**విజయవాడ,మే23,ప్రభాతవార్తప్రతినిధి:** పోలీసుల సంక్షేమ కోసం ప్రభుత్వం పూర్తిస్థాయిలో సహకారం అందిస్తోందని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి వెల్లడించారు.పోలీసు శాఖలో ప్రతి అధికారి క్షేత్ర స్థాయి నుంచి ఉన్నత స్థాయి వరకు ప్రత్యేక సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు. వీక్లీ ఆఫ్ సదుపాయాలు కార్యచరణకు చర్యలు అమలులోకి తీసుకుని వస్తున్నట్లు తెలిపారు. పోలీసు ఉద్యోగులకు రూ.544 కోట్లు బకాయిలను సంబంధిత అధికార యంత్రాంగం సీఎం జగన్ ఆదేశాల మేరకు విడుదల చేసింది. ఈ సందర్భంగా సీఎం కార్యాలయంలో పోలీసు ఉద్యోగ సముచిత రీతిన సత్కరించారు. తమ సమస్యల పరిష్కారాని సీఎం జగన్ చేస్తున్న కృషిని, చర్యలను అభినందించారు. భారీగా బకాయిలు విడుదల చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. సామాజిక పోలీసులు అత్యంత బాధ్యతతో సేవలు అందిస్తున్నారని సీఎం జగన్ ఈ సందర్భంగా వారిని అభినందించారు. కోవిడ్ సంక్షోభ పరిస్థితుల్లో , ప్రకృతి వైపరీత్యాల సందర్భంగాను, శాంతి భద్రతల సమస్యల విషయంలో పోలీసు బాధ్యత ప్రశంసనీయమన్నారు. ప్రజలు పోలీసులతో స్నేహపూర్వకంగా ఉండాలని సీఎం జగన్ కోరారు. ఫిర్యాదుదారుల పట్ల ప్రేమాభిమానాలు చేపించాలన్నారు. క్రైమ్ నియంత్రణలో ఏపీ పోలీసు నూతన సాంకేతికను అందిపుచ్చుకుని అమలు చేస్తున్న చర్యలు ప్రశంసనీయమన్నారు. జాతీయ స్థాయిలో ఏపీ పోలీసు స్కోచ్‌తో సహా పలు అవార్డులు సాధించడం అభినందనీయమన్నారు. సీఎం జగన్‌ను కలిసి వారిలో పోలీసు అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జనకుల శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి ఎండి మస్తాన్, ట్రెజరర్ ఎం. సోమశేఖరరెడ్డి, ఉప్పు శంకర్, కె. రామానాయుడు, బి. స్వర్ణలత, పి. శేషయ్య, సిహెచ్ హాజరత్తయ్య, డి. సురేష్, ఆర్, నాగేశ్వరరావు, జి, అక్కిరాజు, పి. ఓంకార్, కె, నాగిని, టి. మాణిక్యాలరావు ఉన్నారు

## భూకుంభకోణాలపై పోరాటం

≫ గొంతును బలంగా వినిపిస్తామన్నారు. జూన్ మాసంలో కర్నూలులో బిసి సామాజిక సభను నిర్వహిస్తామన్నారు. రాష్ట్రంలో సామాజిక న్యాయం కోసం భారతీయ జనతా పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. ఈ నెల 28న జరిగే మన్‌కీబాత్ కార్యక్రమాన్ని రాష్ట్రంలోని అన్ని బిసి కాలనీల్లో ఏర్పాటు చేస్తామన్నారు. బిసి కార్పొరేషన్ ద్వారా అందాల్సిన రుణాలు, సబ్సిడీలు విడుదల చేసేలా పోరాటం చేస్తామని హెచ్చరికలు చేశారు. బుడగ జంగాలకు సర్టిఫికేట్ మంజూరులో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. ఆంధ్రప్రదేశ్ సమగ్రాభివృద్ధికి ప్రధాని నరేంద్ర మోడీ 9 సంవత్సరాలుగా కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నెల్లూరు జిల్లా ఇన్‌చార్జ్ కోలా ఆనంద్, బోర్డు ఆఫ్ ట్రేడ్ మెంబర్ కందుకూరి వెంకట సత్యనారాయణ, కిసాన్ మోర్చ జాతీయ కార్యదర్శి, ఉపాధ్యక్షుడు సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి, మాజీ శాసనమండలి సభ్యులు వాకాటి నారాయణరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు పి. సురేంద్రరెడ్డి, కాకు విజయలక్ష్మి, రాష్ట్ర కార్యదర్శి అంచిపాక కమల, రాష్ట్ర అధికార ప్రతినిధి కర్నాటి ఆంజనేయులురెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బి. శ్రీనివాసులు, రాజేష్, గడ్డం విజయ్‌కుమార్, జిల్లా మహిళా మోర్చ అధ్యక్షురాలు కందికట్ల రాజేశ్వరి, బిజెవైయం జిల్లా అధ్యక్షులు గుత్తా అశోక్‌నాయుడు, జిల్లా ఉపాధ్యక్షులు, వివిధ మోర్చ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, మండల అధ్యక్షులు, మండల ప్రధాన కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## హెడ్ కానిస్టేబుల్ ఇంట్లో మసాజ్ కేంద్రం - పలువురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

**విజయవాడ,మే22,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ నగర శివారుల్లో నిర్వహిస్తున్న పలు మసాజ్ సెంటరులపై పోలీసులు దాడులు నిర్వహించారు. ఇక్కడ మసాజ్‌కు బదులుగా అశ్లీలత్తో కూడిన అంశాలు నిర్వహిస్తున్నారనే అభియోగంపై పోలీసులు గుర్తించి 19మందిని అదుపులోకి తీసుకున్నారు. వారిలో కొంతమంది సెక్స్ వర్కర్లున్నట్లు సమాచారం. పోలీసులు దాడులు నిర్వహించిన ఒక మసాజ్ కేంద్రం పెనమలూరు పోలీసుస్టేషన్ హెడ్ కానిస్టేబుల్‌గా పని చేస్తున్న కిశోర్‌దిగా గుర్తించారు. అతను తన స్నేహితులతో కలిసి ఈ కేంద్రాన్ని తన ఇంట్లో నిర్వహిస్తున్నట్లు ఆరోపణలు రావడంతో కిశోర్‌ను విచారణ పరిధిలోకి తీసుకోవాలని కృష్ణా జిల్లా ఎస్పీ జోసెఫ్ ఆదేశించారు. పెనమలూరు స్టేషన్ పరిధిలో తాడిగడప, ఇంజినీరింగ్ కాలేజీ దగ్గర. పోరంకిలో మసాజ్ కేంద్రాల్లో వ్యభిచారం జరుగుతుందనే అభియోగంప పోలీసులు ఈ దాడులు చేసారు. అయితే కొన్ని మసాజ్ కేంద్రాలకు పెడిక్యూర్ వంటి సేవలకు వచ్చిన విద్యావంతులైన మహిళలను పోలీసులు ఈ దాడుల్లో అరెస్ట్ చేసినట్లు ఆరోపణలున్నాయి.

# ఆధునిక సాంకేతికపరిజ్ఞానం ఆర్థికాభివృద్ధికి దోహదం

## - ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ వర్సిటీ 55 వార్షికోత్సవంలో గవర్నర్ అబ్దుల్ నజీర్

**బాపట్ల. మే22,ప్రభాతవార్త :** భారత దేశంలో 66 శాతం ప్రజా జీవనం వ్యవసాయ రంగంపై అధారపడి ఉందని,నేడు వ్యవసాయాన్ని పోషకాహార భద్రతే ప్రధానంగా పరిగణించి చేయడం శుభ పరిణామమని ఆ oధ్ర ప్రదేశ్ రాష్ట్ర గవర్నర్,ఆచార్య ఎన్జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాయ కులపతి ఎస్ ఆబ్దుల్ నజీర్ అన్నారు. స్థానిక బాపట్ల వ్యవసాయ కళాశాలలో ఆచార్య ఎన్జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ 55వ వార్షిక స్నాతకోత్స వ సభను సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న గవర్నర్ అబ్దుల్ నజీర్ మాట్లాడుతూ ఈ సంవత్స రాన్ని అంతర్జాతీయ చిరుధాన్యా సంవత్స రంగా ప్రకటించి ప్రజలకు చిరుదాన్యాలను ఆహారంగా తీసుకోవలసిన అవశ్యకతను తెలియజేసిందన్నారు. చిరుధాన్యాలలో ఉండే ప్రోటీన్లు మనిషి ఆరోగ్యాన్ని మరింతగా వృద్ధి చేస్తాయన్నారు. ఈ చిరుధాన్యాల ఉత ్పత్తిలో కూడా భారత దేశ ముందంజలో ఉడటం సంతోషదాయకమన్నారు. ఈ పంటలపై మరింత దృష్టిపెట్టి చిరుధాన్యాల గ్రామాలను ఏర్పాటు చేయవలసిన అసరం ఎంతైనా ఉందన్నారు. అధునాతన సాంకేతికను సృష్టించుకుంటూ ,దాన్ని వినియోగించుకోవడంలో ఎన్జిరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం కృషి మరువలేనిదన్నారు. నూతన సాంకేతికతతో గత ఏడాది 8 క్రొత్త వంగడాలను సృష్టించి చరిత్ర సృష్టించిందన్నారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానమే దేశ ఆర్థిక వ్యవస్థకు మూల స్ ్ంబంగా నిలుస్తుందన్నారు. దేశంలోని వ్యవసాయ విశ్వవిద్యాలయాల్లో 11వ స్థానాన్ని దక్కించుకుని అంచలంచెలుగా ఎదుగుతున్న విశ్వ విద్యాలయం నిర్వహణ అభినందనీయమన్నారు. అత్యధిక సంఖ్యలో పోస్టు గ్రాడ్యు ్యేషన్‌లో ఐసిఏఆర్ స్కాలర్షిప్పులను పొందటంలోవిద్యా ప్రమాణాలతో ఉన్నతస్ ్ నానికి తీసుకువెల్లిన భోధనా సిబ్బ ందిని ఆయన అభినందించారు. పెరుగుతున్న జానాభాకు ఆహారం అందించటం ఆహారం,పోషకాహారభద్రత కొరకు వ్యవసాయంలో మనకుఉన్న ప్రధాన సవాళ్ళయినపర్యావరణం ,గ్లోబల్ వార్మింగ్ పై వ్యవసాయం యొక్క ప్రభావాన్ని తగ్గించటం ,నీరుభూమి వనరులనుకాపాడుకోవడం చేయాలన్నారు. యువతనువ్యవసాయం వైపు మల్లించడానికి వ్యవసాయంలో యువతకుసమగ్ర చీడపీడల యాజమాన్యం ,బయో కంట్రోల్ ఏంజెట్స్,నానా టెక్నాలజీ.హైటెక్ హార్టికల్చర్,వర్టికల్ ఫార్మింగ్,అర్బన్ ఫార్మింగ్ పై శిక్షణలు ఇవ్వవలసిన అవసరం ఉందన్నారు. నూతన విద్యా విద్యా విధానం 2020 ప్రకారం విద్యార్లుకు విశ్వవిద్యాలయాల ద్వారా డిప్లోమా కోరు ్లు,నైపుణ్య శిక్షణలు ఇవ్వబడతాయన్నారు. వ్యవసాయ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆదాల విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ ఐసిఎఆర్ డిసెంబర్3,2021 న అగ్రికల్చర్ యూనివర్శిటి ర్యాకింగ్ సిస్టం కింద జాతీయ ర్యాంకింగ్‌లనుప్రకటించగా 2020-21 సంవత్స రానికి జాతీయ స్థాయిలో 11వ స్థానం,రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయంలో 7వ స్థానాన్ని సముపార్జించుకుందన్నారు. ఈ వ్యవసాయ విశ్వవిద్యాలయం జా జాతీయ స్థాయిలో వ్యవసాయ పరిశోధన ,విద్య విభాగంలో స్కాచ్ సిల్వర్ అవార్డు 2022 స్కాచ్ అర్డర్ ఆఫ్ మెరిట్అవార్డు 84వ స్కాచ్ లో ఎఆర్ఎస్ విజయనగరం శాస్త్రవేత్తల బృందం జులై 16,2021న ఐసిఎఆర్ అవార్డు గిరిజన వ్యవసాయ వ్యవస్థలో అత్యుత్తమ పరిశోధన 2020కి ఫక్రుద్దిన్ అలీ అహమద్ అవార్డునుఅంద ుకుందన్నారు. ఆర్ఎఆర్ఎస్ తిరుపతిలో అభివృద్ధి చేయబడిన రెండు యంత్రాలు (మల్టి టాస్క్ టూల్ బార్ ,నాప్సాక్ వీడర్)వ్యవసాయం రైతు సంక్షేమ మంత్రిత్వశాఖ న్యూ ఢీల్లి ద్వారా వినూత ్న వ్యవసాయ యంత్రాలుగా ఎంపిక చేయబడ్డాయన్నారు. విశ్వవిద్యాలయం జాతీయస్థాయిలో అనేకపురస్కారాలు అందుకున్నందుకుసహకరించిన సిబ్బ ందికి,రా ష్ట్ర ప్రభుత్వానికి ఆయన ధన్యవాధాలుతెలియజేసారు. అనంతరం ఆగ్రికల్చర్ సైన్సెస్ లో అత్యుత్తమ పరిశోధనకులకు డాక్టర్ ఎం.వి రెడ్డి జాతీయఅవార్డు02023 ను డా.ఎబ్రహిమాలి అబూబకర్ సిద్దిక్ ప్రొఫెసర్ ఇన్సిట్యూట్ ఆఫ్ బయోటెక్నాలజీ ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణా స్టేట్ ఆగ్రికల్చర్ యూనివర్శిటి రాజేంద్రనగర్,హైదరాబాద్ వారికి ప్రధానం చేశారు. వ్యవసాయశాస్త్రంలో అత్యుత్తమ పరిశోధనలకు వి.రామచంద్రరావు జాతీయపురస్కారం 2023 ను ప్రొఫెసర్ నాగేంద్రకుమార్‌సింగ్ నేషనల్ ప్రొఫెసర్ బిపి పాల్‌ఛైర్,నేషనల్ ఇన్సిట్యూట్ ఫర్ కు అందచేశారు.అ దే విధంగా 939 మంది విద్యార్థులకు పట్టాలను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ జి.రామారావు,ఎపి లెజిస్లేటీవ్ కౌన్సిల్ చీఫ్ విప్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు,తదితరులు పాల్గొన్నారు.




పిబిపిటి22: ఎం.విఎస్ అవార్డును ప్రొఫెసర్ జయశంకర్‌కు అందిస్తున్న గవర్నర్ అబ్దుల్ నజీర్

# రేషన్ డీలర్లతో మంత్రి గంగుల కమలాకర్ చర్చలు సఫలం



## సమ్మె విరమిస్తున్న ప్రకటన

## 22 సమస్యలపై 20 పరిష్కారానికి సానుకూలం

## గౌరవ వేతనం, కమీషన్ పెంపు సిఎం దృష్టికి తీసుకెళ్తాం

**హైదరాబాద్ మే 22, ప్రభాతవార్త:** పేద ప్రజలకు నిత్యావసర సరుకులను సకాలంలో అందించవలసిన కనీస బాధ్యత, కర్తవ్యం తెలంగాణ ప్రభుత్వానికి ఎంతైతే ఉందో రేషన్ డీలర్లపై అంతే బాధ్యత ఉందని పౌరసరఫరాలశాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. పేద ప్రజలకు నిత్యావసర సరుకులు అందించడం ఒక సామాజిక బాధ్యత అనే విషయాన్ని డీలర్లు మరవద్దని ఈ బాధ్యతను విస్మరించి రేషన్ బియ్యం పంపిణీకి ఆటకం కలిగించేలా రేషన్‌డీలర్లు సమ్మెకు పిలుపునివ్వడం బాధకరం అన్నారు. వచ్చేనెల 5వ తేది నుంచి రేషన్ డీలర్లు సమ్మెకు పిలుపునిచ్చిన నేపథ్యంలో సచివాలయంలో మంత్రి తెలంగాణ రేషన్ డీలర్ల ఐక్యకారాచరణ కమిటీతో చర్చలు జరిపారు. ఈ సమావేశంలో శాసనసభ్యులు వినయ్‌భాస్కర్, పద్మాదేవేందర్‌రెడ్డి, పౌరసరఫరాల శాఖ కమిషనర్ అనిల్‌కుమార్, జెఏసి ఛైర్మన్ నాయికోటి రాజు, వైఎస్ ఛైర్మన్ రమేష్‌బాబు, కన్వీనర్ దుమ్మాటి రవీందర్, కో కన్వీనర్ గడ్డం మల్లిఖార్జున్‌లు పాల్గొన్నారు. ఈ సమావేశంలో జెఏసిసి ఇచ్చిన 22 డిమాండ్‌లపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రేషన్ డీలర్ల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సిద్దంగ ఖఉందన్నారు. మొత్తం 22 సమస్యలపై 20 సమస్యల పరిష్కారానికి సానుకూలంగా ఉన్నామన్నారు. ఇందుకు సంబంధించి వారం రోజుల్లో ఉత్తర్వులను జారీ చేస్తామన్నారు. గౌరవ వేతనం, కమిషన్ పెంపు, ఈ రెండు సమస్యలను ముఖ్యమంత్రి కెసిఆర్ దృష్టికి తీసుకుని వెళ్తామన్నారు.

**సమ్మె విరమిస్తున్నాం**

మంత్రి హామి మేరకు సమ్మెను విరమిస్తున్న మంత్రి సమక్షంలో జెఏసి ప్రతినిధులు ప్రకటించారు. ముఖ్యమంత్రి కెసిఆర్‌పై నమ్మకం ఉందని, ముఖ్యమంత్రి తమ సమస్యలను పరిష్కరిస్తారన్న నమ్మకంతో సమ్మెను విరమిస్తున్నట్లు ప్రకటించారు.

# నాలా పనులను వేగవంతంగా పూర్తిచేయాలి

## ప్రజలకు ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోండి: మేయర్ గద్వాల విజయలక్ష్మి

**హైదరాబాద్ మే 22, ప్రభాతవార్త:** నగరంలో అసంపూర్తిగా ఉన్న నాలా పనులను వేగవంతంగా పూర్తిచేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని మేయర్ గద్వాల విజయలక్ష్మి అధికారులను ఆదేశించారు. సోమవారం గుగుల్ మీట్ ద్వారా సమీక్షించారు. ప్రతిరోజు మేయర్ ఆఫీసుకు వస్తున్న ఫిర్యాదులపై జోనల్ కమిషనర్/ సిఇ ఎస్ఎన్‌డిపిలతో సీమక్షించారు. వర్షాకాలంలో ఎన్ఎస్‌డిపి కింద నాలా పనులు వేగవంతంగా పూర్తి చేయాలని జోనల్ కమిషనర్‌లకు ఆదేశాలు జారీ చేశారు. నల్లకుంట పద్మకాలనీలో మూసి నాలా రిటైనింగ్ వాల్ కూలిపోవవడం ఘటనను సమీక్షించిన మేయర్ పది రోజుల్లో పనులు పూర్తిచేయాలని సూచించారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పద్మాకాలనీ, వెజిటేబుల్ మార్కెట్, పాత రామాలయం, ఫివర్ ఆసుపత్రి నుంచి నాలా ప్రవహిస్తుందన్నారు. నాగమయ్యకుంట నుంచి పద్మకాలనీ వద్ద ఏర్పాటు చేసిన రిటైనింగ్ వాల్ ప్రతి సంవత్స రం వరదలతో దెబ్బతింటుది. ఈ దెబ్బతిన్న వాల్ రీ కన్రస్టక్షన్ కోసం డీ సిల్టింగ్ అనంతరం పూర్తి చేయాలని మేయర్ అధికారులను ఆదేశించారు. అకాల వర్షాల వల్ల ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. నాలా పనులను అధికారులతో ప్రతి రోజు సమీక్షి చేస్తూ నిర్దేశిత సమయానికి ముందే పూర్తిచేయాలన్నారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ నల్లకుంట పద్మకాలనీలో జరుగుతున్న నాలా పనులపై మేయర్‌కు వివరించారు. ఎస్‌న్‌డిపి కింద నల్ల కుంట పద్మకాలనీలో 880 మీటర్ల నాలా వెడల్పులో రెండు స్ట్రెచ్‌లో నిర్మిస్తున్నామన్నారు. ఇందులో మొదటి పద్మకాలనీ గురుదత్త స్కూల్ వద్ద 190 మీటర్ల పొడవు నాలాకు 71 మీటర్లు పూర్తి కాగా 119 మీటర్ల పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. రెండవది హెరిటేజ్ నుంచి లెప్రసీ హాస్పిటల్ వరకు 690 మీటర్ల నాలా వెడల్పుకు 370 మీటర్లు పూర్తిగా కాగా 320 పురోగతితో ఉన్నాయన్నారు. ఈ సందర్భంగా పలు అంశాలను వివరించారు. ఇక నుంచి ప్రతి రోజు ఎస్ఎన్‌డిపి పనులు, ఫిర్యాదులపై గుగుల్ మీట్, కాన్ఫరెన్సు నిర్వహిస్తామన్నారు.

# సెల్‌ఫోన్ చోరీలు, మిస్సింగ్ కేసుల విచారణలో సిఐడి కొత్త ఒరవడి

## సిఇఐఆర్ పోర్టల్‌తో నెల రోజుల వ్యవధిలో 1,016 ఫోన్లు బాధితులకు అందజేత

**హైదరాబాద్, మే 22, ప్రభాతవార్త:** సెల్‌ఫోన్‌ల చోరీలు, మిస్సింగ్ కేసుల విచారణలో, బాధితులకు న్యాయం చేకూర్చడంలో సిఐడి కొత్త ఒరవడిని సృష్టించింది. కేంద్ర టెలికమ్యూనికేషన్స్ శాఖ సహకారంతో దేశ వ్యాప్తంగా ఏర్పాటైన సెంట్రల్ ఇక్విప్‌మెంట్ ఐడెంటిటి రిజిస్టర్ (సిఈఐఆర్)ను వాడి నెల రోజుల వ్యవధిలో రాష్ట్ర వ్యాప్తంగా 1016 సెల్‌ఫోన్ చోరీల మిస్టరీని ఛేధించడంతో వాటిని బాధితులకు అందచేసింది. దీనికి సంబంధించిన వివరాలను సిఐడి చీఫ్ మహేష్ భగవత్ సోమవారం మీడియా కు వెల్లడించారు. సెల్‌ఫోన్ చోరీలు, మిస్సింగ్ కేసులను తీవ్రంగా పరిగణించిన కేంద్రం ఈ తరహా కేసులను వేగంగా పరిష్కరించేందుకు సిఈఐఆర్‌ను ఇటీవలే ప్రారంభి ంచడం తెలిసిందే. తెలంగాణ వరకు వస్తే ఈ పోర్టల్ గత ఏప్రిల్ నెల 13వ తేదీన ప్రారంభం కాగా దీనికి సంబంధించి రాష్ట్ర వ్యాప్తంగా 31 పోలీసు యూనిట్లలోని 780 పోలీసు స్టేషన్లకు సిఈఐఆర్ యూజర్ ఐడిలను ఏప్రిల్ 18వ తేదీన అందజేశారు. ఈ సందర్భంగా అన్ని పోలీసు స్టేషన్లలో ఎంపిక చేసిన వారికి దీని అమలుకు సంబంధించి శిక్షణ ఇచ్చారు. కాగా సిఈఐఆర్ పోర్టల్‌కు రాష్ట్ర వ్యాప్త నోడల్ అధికారిగా సిఐడి చీఫ్ మహేష్ భగవత్ వ్యవహరిస్తున్నారు. కాగా సిఈఐఆర్ పోర్టల్ అమలు తెలంగాణలో మొద ట పైలెట్ ప్రాజెక్టు నెల రోజుల ముందే చేబట్టారు. వాస్తవంగా ఈ పోర్టల్ ఈ నెల 17వ తేదీన దేశ వ్యాప్తంగా అధికారికంగా ప్రారంభమయ్యి ంది. కాగా తెలంగాణ వరకు వస్తే గత ఏప్రిల్ నెల 20వ తేదీ నుంచి మే నెల 22వ తేదీ వరకు సిఈఐఆర్ పోర్టల్ అమలులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా 16011 సెల్ ఫోన్లు చోరీ లేదా మిస్సింగ్ అయినట్లు గుర్తించారు. ఇందులో గుర్తించేందుకు అవకాశం వున్నవి 4226గా తేలింది. ఇదే సమయంలో 1016 ఫోన్లను ఆయా ప్రాంతాల లో స్వాధీనం చేసుకుని బాధితులకు అప్పగించారు. మొత్తం మీద సిఈఐఆర్ పోర్టల్ అమలులో భాగంగా సెల్‌ఫోన్ చోరీ లేదా మిస్సింగ్ కేసుల పరిష్కారం 24.05 శా తంగా వుంది. మొత్తం సెల్‌ఫోన్ రికవరిలో సైబరాబాద్‌లో 149 వుండగా, వరంగల్‌లో 91, కామారెడ్డిలో 79 వున్నాయి. కాగా సిఈఐఆర్ పోర్టల్ రాష్ట్రంలో సమర్థవ ంతంగా అమలులో సెక్యూరిటీ డిడిజి కె.రాజశేఖర్, డైరక్టర్ మురళీకృష్ణ, అదనపు డైరక్టర్ రాఘవరెడ్డి, సైబర్ క్రైం ఎస్‌పి లావణ్య జాధవ్ కీలకంగా వ్యవహరించారు. రాష్ట్రంలో సిఈఐఆర్ పోర్టల్ పక్కాగా అమలవుతున్నందుకు డిజిపి అంజనీ కుమార్ సిఐడి బృందాన్ని అభినందించారు.

# జిఓ 111 ఎత్తివేసినందుకు ముఖ్యమంత్రికి ధన్యవాదాలు

## కెసిఆర్‌ను కలిసిన ఎంపి రంజిత్‌రెడ్డి, రంగారెడ్డి జిల్లా నేతలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 22:** హైదరాబాద్ చుట్టుపక్కల ప్రాంతాల అభివృద్ధికి గుదిబండగా మారిన జీవో 111ను పూర్తిగా ఎత్తివేస్తూ నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు సోమవారం సచివాలయంలో చేవెళ్ల ఎంపీ రంజిత్‌రెడ్డి ఆధ్వర్యంలో 111 జీవో పరిధిలోని 84 గ్రామాల ప్రజాప్రతినిధులు కలిసి ధన్యవాదాలు తెలిపారు. గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు సిఎం కెసిఆర్ 111 జీవోను ఎత్తివేసి, మాట నిలుపుకొన్నారని వారంతా సిఎంకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్, చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, కెఎస్ రత్నం, గుణేష్‌గుప్తా, శివారెడ్డిలతో పాటు 111 జీవో పరిధిలోని గ్రామాల మండలాల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. గత మూడు దశాబ్దాల పాటు చేవెళ్ల ప్రాంత ప్రజల అభివృద్ధికి గుదిబండగా ఉన్న 111 జీవో ఎత్తి వెయ్యడం హర్షణీయమని రంజిత్‌రెడ్డి పేర్కొన్నారు. 111 జీవో ఎత్తి వెయ్యడంతో చేవెళ్ల,రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలో ఉన్న దాదాపు 84 గ్రామాల ప్రజలకు అనేక రకాలుగా లబ్ధి పొందనున్నట్లు ఆయన వెల్లడించారు.

# సర్కార్‌కు గుదిబండగా కార్పొరేషన్లు

## ఉక్కిరిబిక్కిరి చేస్తున్న అప్పులు

## నిలిచిపోయిన కార్యకలాపాలు

**హైదరాబాద్, మే 22, ప్రభాతవార్త :** తెలంగాణలో కార్పొరేషన్లు రాష్ట్ర సర్కార్‌కు గుదిబండగా తయారయ్యాయి. రాష్ట్ర అవసరాల కోసం కార్పొరేషన్ల ద్వారా తీసుకొచ్చిన అప్పులు రోజు రోజుకూ భారమవుతూన్నాయి. బహిరంగ మార్కెట్‌లో బాండ్ల వేలం ద్వారా అప్పులు చేసేందుకు కేంద్రం విధించిన ఆంక్షల నేపథ్యంలో ఈ కార్పొరేషన్ల పరిస్థితి అయోమయంగా తయారైంది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉండటంతో పాటు, కార్పొరేషన్ల పేరుతో బడ్జెట్ వెలుపల అప్పులు చేసే అవకాశం లేక ఇప్పుడు వీటి కార్యాకలాపాలు దాదాపు నిలిచిపోయాయి. ఎఫ్ఆర్‌బిఎంకు సంబంధం లేకుండా ఉంటుందని బడ్జెట్ వెలుపల నుండి అదనంగా అప్పులు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా వివిధ కార్పొరేషన్లను ఏర్పాటు చేసింది. ఈ నేపథ్యంలో రైతు బంధు, సాగు నీటి ప్రాజెక్టులతోపాటు, ఇతర అవసరాలకు అప్పులు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్పొరేషన్లను ఏర్పాటు చేసింది. ఇందులో భాగంగా ఎలక్ట్రిసిటీ కార్పొరేషన్, రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, తెలంగాణ వాటర్ రిసోర్స్ డెవలప్‌మెంట్, హౌసింగ్ కార్పొరేషన్, తెలంగాణ వాటర్ గ్రిడ్ కార్పొరేషన్, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల కారొ ్పరేషన్, కాళేశ్వరం కార్పొరేషన్ తదితర కార్పొరేషన్లను ఏర్పాటు చేసింది. గత ఆర్థిక సంవత్స రం నాటికి రాష్ట్రంలోని వివిధ కార్పొరేషన్ల ద్వారా 94 వేల కోట్ల రూపాయల మేర అప్పులు సేకరించారు.

ఈ కార్పొరేషన్ల ద్వారా చేసిన అప్పులకు రాష్ట్ర ప్రభుత్వమే గ్యారంటీ ఉంటూ అప్పులు తీసుకుంది. వాటిలో కాళేశ్వరం కార్పొరేషన్ ద్వారా 24 వేల కోట్ల రూపాయలు, మిషన్ భగీరథ, వాటర్ గ్రిడ్ కార్పొరేషన్ కోసం 20 వేల కోట్ల రూపాయలు, దేవాదుల కార్పొరేషన్ నుండి 20 వేల కోట్ల రూపాయలు, హౌసింగ్ కార్పొరేషన్‌కు 10 వేల కోట్ల రూపాయలు, పాలమూరు, రంగారెడ్డి కార్పొరేషన్ ద్వారా 10 వేల కోట్ల రూపాయల మేర అప్పులు చేసింది. ఇప్పుడా అప్పులన్నీ దాదాపు లక్షన్నర కోట్ల రూపాయలకు పైగా చేరినట్లు ఆర్థిక శాఖ అధికారవర్గాలు వెల్లడిస్తున్నాయి.

# లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు కోసం పోరాడుతా

## వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

## ప్రతిపక్షాలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మహాధర్నా

**షాద్‌నగర్, మే 22, ప్రభాతవార్త :** వైఎస్ రాజశేఖర్‌రెడ్డి బిడ్డగా షాద్‌నగర్ ప్రాంత ప్రజలకు మాట ఇస్తున్నా... లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు కోసం తమ పార్టీ తరుపున ఎన్ని పోరాటాలైన చేస్తామని, ప్రజలకు అండగా ఉంటామని వైఎస్సార్‌టిపి అధినేత్రి వైఎస్ షర్మిల హామీ ఇచ్చారు. రైతుల కష్టాలు తెలిసిన దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పాలమూరు రైతుల బాగు కోసం పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనులు చేపట్టాలని ఆకాక్షించారన్నారు. తెలంగాణ వచ్చాక ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు కేవలం రాజకీయ స్వలాభం కోసం, కమీషన్ల కోసం పనిచేస్తున్నారని తీవ్రస్థాయిలో మండిపడ్డారు.

రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్‌లో సోమవారం ప్రధాన ప్రతిపక్షాలు, పాలమూరు అధ్యయన వేదిక, ప్రజా, కుల సంఘాల ఆధ్వర్యంలో లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు నిర్మాణం చేపట్టాలని మహాధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ ధర్నాకు హాజరైన వైఎస్సార్‌టీపీ నాయకులు, కార్యకర్తలు వైఎస్ షర్మిలమ్మకు ఘన స్వాగతం పలికారు. అనంతరం షాద్‌నగర్ పట్టణ ముఖ్యకూడలిలో ఉన్న వైఎస్సార్, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ప్రొఫెసర్ హరగోపాల్, పాలమూరు అధ్యయన వేదిక కన్వీనర్ రాఘవచారి, టీపీసీసీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి వీర్లపల్లి శంకర్, వైఎస్సార్‌టీపీ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ ఎం.డి. ఇబ్రహీం, సీపీఎం, సీపీఐ నాయకులు, బీఎస్పీ నాయకులు, ప్రజాగాయకుడు ఏపూరి సోమన్న, ప్రజా,కుల సంఘాల ముఖ్యనాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌టిపి అధినేత్రి వైఎస్ షర్మిల ప్రసంగిస్తూ... పోరాడి తెచ్చుకున్న తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో అప్పుల రాష్ట్రంగా తయారైందని మండిపడ్డారు.

గత ఎన్నికల్లో ఓట్ల లబ్ధి కోసం లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్‌ను కుర్చీవేసుకొని నిర్మించి తీరుతామని హామీలు గుప్పించిన ముఖ్యమంత్రి కేసీఆర్ ఏమయ్యారని ఆమె ప్రశ్నించారు. ప్రాజెక్టులను రీడిజైన్ల పేరుతో కమీషన్లు సిఎం వెనుకేసుకుంటున్నారని ఆమె ఆరోపించారు. నీళ్లు నిధులు నియమాకాల కోసం పోరాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో నేడు ముఖ్యమంత్రి కేసీఆర్ వాటిని పూర్తిగా విస్మరించారన్నారు.

ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ.. ఉద్యమ సమయంలో కేసీఆర్ ఇక్కడి ప్రాంత ప్రజలకు ఎన్నో హామీలు ఇచ్చి ముఖ్యమంత్రి అయిన తరువాత వాటిని పూర్తిగా విస్మరించారని అన్నారు. తాను ఇక్కడి మొగిలిగిద్ద వాసినేనని ఇక్కడ తెలంగాణ కోసం ఎన్నో పోరాటాలు చేసిన చరిత్ర ఉందని ఆయన అన్నారు.

టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి, పాలమూరు అధ్యయన వేదిక కన్వీనర్ రాఘవాచారి మాట్లాడుతూ... స్థానిక ప్రజాప్రతినిధులకు లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్‌పై ఎలాంటి చిత్తశుద్దిలేదని అన్నారు. కేవలం ప్రతిపక్షాలకు ప్రజా సంఘాలకు మాత్రమే ఇక్కడి ప్రజల అభివృద్ధిపై చిత్తశుద్ది ఉందని అందుకే రిజర్వాయర్ గురించి పోరాటాలు చేస్తున్నామని అన్నారు. ప్రతిపక్షాలు ఏకమై విమర్శిస్తుంటే అధికార పార్టీ నాయకులకు ఏం మాట్లాడాలో తెలియక అర్థం పర్థం లేని విమర్శలు చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్, వైఎస్సార్టీపీ, సీపీఎం, సీపీఐ, బీఎస్పీ, ప్రజా, కుల సంఘాల నాయకులు, పాలమూరు అద్యాయన వేదిక నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



మహాధర్నాలో మాట్లాడుతున్న వైఎస్ షర్మిల

# దోపిడీ చేస్తున్న మిల్లులపై చర్యలు తీసుకోవాలి తెలంగాణ రైతు ఐక్యవేదిక డిమాండ్

**హైదరాబాద్, మే 22, ప్రభాతవార్త :** రాష్ట్రంలో తరుగు పేరిట రైతులను దోపిడీ చేస్తున్న రైస్ మిల్లులపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ రైతు ఐక్యవేదిక ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. తప్ప, తాలూ పేరుతో తరుగు విధిస్తూ రైతులను మోసం చేస్తున్నాయన్నారు. ఈ మేరకు ఐక్యవేదిక అధ్యక్షులు ఎస్ నర్సారెడ్డి సోమవారం మీడియాతో మాట్లాడుతూ తాలు పేరుతో క్వింటాలుకు 5 నుండి 7 కిలోల వరకూ రైస్ మిల్లర్లు తరుగు తీయడం దారుణమన్నారు. కొనుగోలు కేంద్రాల నిర్వహకులు, మిల్లర్లు కుమ్మక్కై రైతులను ఇష్టానుసారం దోచుకుం టున్నారని ఆరోపించారు. అక్రమాలను అడ్డుకోవాల్సిన అధికారులు, ప్రజా ప్రతి నిధులు మిల్లర్లతో కుమ్మక్కై రైతులకు నష్టం చేకూరుస్తున్నారని వ్యాఖ్యానించారు.

# ఐపిఎల్‌లో ఇక నేటినుంచి ప్లేఆఫ్స్

**ముంబయి:** ఐపిఎల్ 2023 సీజన్ ముగింపుదశకు చేరుతోంది. సీజన్‌లో లీగ్‌దశ మ్యాచ్‌లు అన్నీ ముగిసాయి. ఇక నేటినుంచి ప్లే ఆఫ్స్ మ్యాచ్‌లకు తెరలేస్తుంది. పాయింట్లపట్టికలో టాప్‌నాలుగులో నిలవడంద్వారా గుజరాత్ టైటాన్స్, చెన్నై సూపర్‌కింగ్స్, లక్నో సూపర్‌ఝెయింట్స్, ముంబయి ఇండియన్స్ జట్లు ప్లే ఆఫ్స్‌కి అర్హత సాధించాయి. మిగిలిన ఆరుజట్లు ఇంటిబాటపట్టాయి. టాప్‌టూలో నిలిచిన గుజరాత్ టైటాన్స్, చెన్నై సూపర్‌కింగ్స్ జట్లమధ్య చెన్నైలోని చేపాక్ స్టేడియంలో క్వాలిఫయర్ వన్ మ్యాచ్ జరుగుతుంది. ఈ మ్యాచ్‌లో గెలిచిన జట్టు నేరుగా ఫైనల్‌కు అర్హత సాధిస్తుంది. ఓడిన జట్టుకి మాత్రం క్వాలిఫయర్2లో ఆడేందుకు మరోఛాన్స్ ఉంటుంది. పాయింటన లపట్టికలో టాప్2లో నిలిచిన ఈ రెండుజట్లకు మాత్రమే సెకండ్‌ఛాన్స్ ఉంటుంది. ఇకమూడు నాలుగుస్థానాల్లో ఉన్న లక్నో సూపర్‌జెయింట్స్, ముంబయి ఇండియన్స్ జట్లమధ్య బుధవారం రాత్రి ఏడున్నరకు చేపాక్‌లోనే ఎలిమినేటర్‌మ్యాచ్ ఉంటుంది.

ఈ మ్యాచ్‌లో ఓడిన జట్టు టోర్నీనుంచి నిష్క్రమిస్తుంది. గెలిచిన జట్టు క్వాలిఫయర్2లో ఆడుతుంది. ఆహ్మదాబాద్ వేదికగా శుక్రవారం రాత్రి క్వాలిఫయర్‌వన్‌లో ఓడిన జట్టు ఎలిమినేటర్‌మ్యాచ్‌లో గెలిచిన టీమ్ మధ్య క్వాలిఫయర్2 మ్యాచ్‌జరగనుంది. ఈ మ్యాచ్‌లో ఓడిన టీమ్ ఇంటిబాట పట్టనుంది. గెలిచిన జట్టు క్వాలిఫయర్‌వన్ విజేతతో ఈనెల 28న ఆదివారం ఫైనల్‌లో తలపడుతుంది. ఈ క్వాలిఫయర్2 ఫైనల్ మ్యాచ్‌కు అహ్మదాబాద్‌లోని మోడీ స్టేడియం ఆతిథ్యం ఇస్తుంది.



ఫైనల్ మ్యాచ్‌కూడా రాత్రి 7.30 గంటలకు జరుగుతుంది. గత ఏడాది గుజరాత్ టైటాన్స్ విజేతగా నిలిచిన సంగతి తెలిసిందే.

**ప్లే ఆఫ్స్ అర్హత మాటీమ్‌కు లేదు: ఆర్సీబీ కెప్టెన్ డుప్లెసిస్**

ఆర్సీబీ టీమ్‌కు ప్లేఆఫ్స్‌లో ఆడే అర్హత రాకపోవచ్చని కెప్టెన్ డుప్లెసిస్ ముందే చెప్పాడు. గుజరాత్ టైటాన్స్‌తో ముందురోజు జరిగిన మ్యాచ్‌లో బెంగళూరుటీమ్ 197 పరుగులుచేసినా పరాజయం చవిచూసింది. ప్లేఆఫ్స్‌కి అర్హత సాధించాలంటే తప్పక గెలిచేమ్యాచ్ కావడంతో విరాట్‌కోహ్లీ పట్టుదలగా ఆడి 101 పరుగులుచేసాడు. కానీ బౌలర్లు తేలిపోవడంతో ఛేదనలో శతకం బాదిన శుభమన్‌గిల్‌మరో ఐదు బంతులు మిగిలి ఉండగానే గుజరాత్‌ను గెలిపించాడు. దాంతో బెంగళూరు ఇంటిబాట పట్టింది. లీగ్‌దశలో నిష్క్రమించడంపై కెప్టెన్ డుప్లెసిస్ స్పందించాడు. హైదరాబాద్‌పై గెలిచిన తర్వాత గుజరాత్‌తోమ్యాచ్‌కి ముందు ఆర్సీబీపై అంచనాలుపెరిగిపోయాయి. టేబుల్‌టాప్ గుజరాత్‌తో ఢీకొంటున్నామని మాకు తెలుసు. కానీ గత రెండుమ్యాచ్‌ల్లో లభించిన జోష్‌ని ప్లేఆఫ్స్‌కి చేరేందుకు ఉపయోగించలేకపోయాం. గుజరాత్‌లాంటి స్ట్రాంగ్ టీమ్‌తో తలపడేటపుడు అత్యుత్తమ ప్రదర్శన కనబరచాల్సి ఉంటుంది. కానీ నిజాయితీగా చెప్పాలంటే ఐపిఎల్ 2023లో ఉన్న బెస్ట్‌టీమ్స్ జాబితాలో లేం. కానీ లక్కీగా మాకు కొన్ని విజయాలు వచ్చాయి. అయితే ఓవరాల్‌గా చెప్పాలంటే మాత్రం ప్లేఆఫ్స్‌కి వెళ్లే అర్హత మాకులేదు అని డుప్లెసిస్ అన్నాడు. ఈసీజన్‌లో 14 మ్యాచ్‌లు ఆడిన బెంగళూరు ఏడు మ్యాచ్‌ల్లో మాత్రమే విక్టరీ నమోదుచేసింది. పాయింట్ల పట్టికలో ఆరోస్థానంతో ఈ సీజన్‌ని ఆర్సీబీ ముగించింది.





## డబ్ల్యుటిసి ఫైనల్‌కు హేజిల్‌వుడ్ జోష్

**న్యూఢిల్లీ:** భారత్ ఆస్ట్రేలియా జట్లమధ్య వచ్చేనెల ఏడునుంచి 11 వరకూ ఐసిసి వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ మ్యాచ్ జరగనున్న సంగతి తెలిసిందే. ఫైనల్‌కు ఇంగ్లండ్ ఆతిథ్యం ఇస్తోంది. భారత్‌జట్టులోని సగంమంది ప్లేయర్లు మంగళవారం అక్కడికి వెళుతున్నారు. మరికొందరు ఆటగాళ్లు ఈనెల 28వతేదీ ఐపిఎల్ ఫైనల్‌ముగిసాక అక్కడికి చేరుకుంటారు. మరోవైపు ఆసీస్‌టీమ్‌నుంచి కూడా డబ్ల్యుటిసి ఫైనల్‌కి ప్రకటించిన టీమ్‌పై అప్‌డేట్ వచ్చింది. ఐపిఎల్ 2023 సీజన్‌మధ్యలోనే స్వదేశానికి వెళ్లిన ఫాస్ట్‌బౌలర్ జోష్ హేజిల్‌వుడ్ ఫిట్‌నెస్ సాధించాడు. కాలిమడమ గాయంతో ఈ ఏడాది ఆరంభంలో భారత్‌తో సిరీస్‌కి దూరంగా ఉన్న హేజిల్‌వుడ్ ఐపిఎల్ 2023సీజన్‌లోను ఆర్సీబీ తరపున కేవలంమూడు మ్యాచ్‌లే ఆడాడు. ఈ మూడు మ్యాచ్‌ల్లోను కలిపి వేసిన ఓవర్లు తొమ్మిది మాత్రమే. అయితే ప్రస్తుతం హేజిల్‌వుడ్ పూర్తిఫిట్‌నెస్ సాధించాడని ఆస్ట్రేలియా క్రికెట్‌బోర్డు వెల్లడించింది. నెట్స్‌లో బౌలింగ్‌చేస్తున్నట్లు క్లారిటీ ఇచ్చింది. డబ్ల్యుటిసి ఫైనల్ తర్వాత ఇంగ్లండ్ గడ్డపైనే యాషెస్‌సిరీస్‌లో ఇంగ్లండ్‌తో ఆసీస్ తలపడనున్నది. జూన్ 16 నుంచి జులై 31వరకూ యాషెస్ సిరీస్ జరుగుతుంది.

# కోహ్లీ మోకాలికి గాయం



**బెంగళూరు:** ఆర్సీబీ మాజీ కెప్టెన్ విరాట్‌కోహ్లీ మోకాలికి గాయం అయింది. గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో విజయ్ శంకర్‌క్యాచ్ కోసం విరాట్‌కోహ్లీ డైవ్‌చేసాడు. ఈ క్రమంలో ఆతని మోకాలికి గాయం కావడంతో మైదానం వీడి మ్యాచ్ ముగిసేవరకూ డగౌట్‌లోనే కూర్చున్నాడు. ఈ మ్యాచ్‌లో చివరికి బెంగళూరు టీమ్ ఆరువికెట్ల తేడాతో గుజరాత్‌చేతిలో ఓటమి పాలయింది. అలాగే సీజన్‌నుంచి కూడా నిష్క్రమించింది. మ్యాచ్‌లో కోహ్లీ 61 బంతుల్లోనే 101 పరుగులుచేయడంతో బ్యాటింగ్ చేసిన టీమ్ ఐదు వికెట్ల నష్టానికి 197 పరుగులుచేసింది. అనంతరం ఛేదనలో శుభ్‌మన్‌గిల్ 52బంతుల్లోనే 104 పరుగులుచేయడంతో మరో ఐదు బంతులు మిగిలి ఉండగానే గుజరాత్ టైటాన్స్ విజయం సాధించింది. గిల్‌తోపాటు దూకుడుగా ఆడి అర్థసెంచరీ నమోదుచేసిన విజయ్‌శంకర్ 53పరుగులుచేసాడు. వికెట్‌కోసం ఫీల్డింగ్‌లో డైవ్‌చేసి కోహ్లీ గాయపడ్డాడు. అయితే అదేమీ అంత పెద్ద గాయం కాదని బెంగళూరుకోచ్ సంజయ్ బంగర్ వెల్లడించారు. కోహ్లీ మోకాలికి గాయం అయింది. కానీ అంత సీరియస్‌కాదు. నాలుగురోజుల్లోనే కోహ్లీ రెండుసెంచరీలుచేసాడు. ఒకమ్యాచ్‌లో 40 ఓవర్లపాటు ఆతడు బ్యాటింగ్, ఫీల్డింగ్‌చేస్తూ ఉన్నాడు. శారీరకంగా అలిసిపోయాడని, ఆందోళన అవసరం లేదని సంజయ్‌బంగార్ చెప్పాడు.

# పిచ్చి పోస్టులతో ఆర్సీబీ ఫ్యాన్స్ పైశాచికం

## శుభ్‌మన్‌గిల్, సోదరి షానీగిల్‌పై అసభ్య పోస్టులు



**బెంగళూరు:** అభిమానుల ఆగడాలు హద్దుమీరుతున్నాయి. ఆర్సీబీ ఓటమికి గుజరాత్ ఓపెనర్ శుభ్‌మన్‌గిల్ కారణమని తేల్చేసుకున్న ఆర్సీబీ అభిమానులు జుగుప్సాకరమైన ట్రోలింగ్‌కు దిగారు. తమ ఆటగాళ్లనేకాకుండా అసాధారణ ప్రతిభచూపించిన ప్రత్యర్థి ఆటగాడిని సోషల్‌మీడియా వేదికగా టార్గెట్‌చేసారు. ఆతని చావును కోరడమే కాకుండా కుటుంబసభ్యులపైనా జుగుప్సాకరమైన రీతిలో కామెంట్లుపెట్టారు. ఈ సైకోల వ్యవహారం ఇపుడు హాట్ టాపిక్‌గా మారింది. మ్యాచ్ ఆరంభంలో బాగానే ఉఆన్న తర్వాత శుభ్‌మన్‌గిల్ ఆర్సీబీ పతనాన్ని శాసించాడు. ఆర్సీబీ సారధి డుప్లెసిస్ కూడా గిల్‌ను త్వరగా ఔట్‌చేసి ఉంటే మ్యాచ్ మాదేనని చెప్పాడు. గిల్ దూకుడును తట్టుకోలేని కొందరు సైకో ఫ్యాన్స్ ఆతడిని సోషల్‌మీడియాలో టార్గెట్‌చేసారు. ఆతని సోదరి షానీల్‌గిల్‌పైనా రాయలేని పదాలతో దూషణకు దిగారు. ఓకారు యాక్సిడెంట్‌కు సంబంధించినఫోటోషేర్‌చేసి ఈకారులో గిల్ ఉంటే బాగుండేది అంటూ పోస్టులు పెట్టారు. మరికొందరైతే గిల్ నువ్వు, నీట్రాన్స్ జెండర్‌సోదరి తలలు తెగిపడాలి. ఈ రోజునుంచి గుర్తుపెట్టుకో నీజీవితంలో అన్నీ అపశకునాలే అంటూ కొందరు పోస్టులు పెడుతూ మాశాపాలే నీ నాశనానికి బీజం వేస్తాయంటూ మరికొందరు దారుణంగా కామెంట్లు పోస్టుచేయడంపై సర్వత్రా విమర్శలు వచ్చాయి షానీల్‌గిల్ బికినీ వేసిన ఫోటోను షేర్‌చేస్తూ ఖలిస్తానీ ఉగ్రవాది అని దూషించారు.

# రాజస్థాన్ రాయల్స్‌లో టైగర్ గ్లోబల్స్ పెట్టుబడి!





**జైపూర్:** ఐపిఎల్‌లో సక్సెస్‌ఫుల్ జట్లలో ఒకటిగా ఉన్న రాజస్థాన్ రాయల్స్ ఫ్రాంచైజీలో భారీ పెట్టుబడి పెట్టేందుకు అమెరికాకు చెందిన టైగర్‌గ్లోబల్ కంపెనీ సిద్ధం అయింది. ఈ ఫ్రాంచైజీకి ఏకంగా 650 మిలియన్ డాలర్ల విలువ కట్టిన ఈ కంపెనీ 40 మిలియన్ డాలర్ల పెట్టుబడితో ముందుకు వచ్చింది. ఈడీల్ మరికొన్ని రోజుల్లోనే పూర్తవుతుందని అంచనా. ప్రస్తుతం రాజస్థాన్ రాయల్స్ ఫ్రాంచైజీలో మరో షేర్ హోల్డర్ యుకెకు చెందిన మనోజ్ బదాలే ఉన్నారు. ఆయన వద్ద ఈఫ్రాంచైజీలో ఏకంగా 60శాతం షేర్లు ఉన్నాయి. ఈ మనోజ్‌బదాలేలో డైరెక్టుగా లేదా పరోక్షంగా 40 మిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టాలని న్యూయార్క్‌లోని టైగర్ గ్లోబల్ నిర్ణయించింది. టైగర్ గ్లోబల్ ఇటీవలికాలంలో భారత్‌లోని వివిధ కంపెనీలపై ఫోకస్‌పెట్టింది. ఫ్లిప్‌కార్ట్, జోమాటో వంటికంపెనీల్లో పెట్టుబడులు పెట్టింది. చాలాకాలంగా ఐపిఎల్‌లోకూడా పెట్టుబడులు పెట్టి తమ వ్యాపారం విస్తరించాలనిచూస్తోంది. ఈదిశగానే రాజస్థాన్ రాయల్స్‌తో ఈ డీల్ ఫైనల్‌చేసుకున్నట్లు సమాచారం. గతంలో 2021లో యుఎస్‌కు చెందిన రెడ్‌బర్డ్ క్యాపిటల్స్ రాజస్థాన్‌రాయల్స్‌లోని కొన్ని షేర్లు కొనుగోలుచేసింది. తాజా ఒప్పందంతో రాజస్థాన్ విలువ మరింత పెరుగుతందేమో చూడాలి.

# టిసిఎస్‌కు రూ.15వేల కోట్ల ఆర్డర్

**ముంబై, మే 22:** ప్రభుత్వ యాజమాన్యంలోని అతిపెద్ద టెలికం సంస్థ బిఎస్ఎన్ఎల్ నుంచి టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ నేతృత్వంలోని కన్సార్టియం భారీ ఆర్డర్ చేజిక్కించుకుంది. మే 22, 2023న దాదాపు రూ.15వేల కోట్ల విలువైన అడ్వాన్స్ పర్చేజ్ ఆర్డర్‌ను అందుకున్నట్లు ప్రకటించింది. అమెరికా, యూకే మార్కెట్ మందగించిన సమయంలో దేశీయ అతిపెద్ద సాఫ్ట్‌వేర్ ఎగుమతిదారు అతి పెద్ద డీల్ కుదుర్చుకున్నారు. దేశవ్యాప్తంగా 4జి నెట్‌వర్క్ విస్తరణ అమలు ప్రణాళికలో ఉన్నట్లు స్టాక్ మార్కెట్ ఫైలింగ్స్‌లో వెల్లడించింది. కన్సార్టియంలో టాటా గ్రూప్ టెలికం గేర్ మేకింగ్ కంపెనీ తేజస్ నెట్‌వర్క్స్ ఉంది. ఇది రేడియో యాక్సెస్ నెట్‌వర్క్స్ పరికరాలను సరఫరా చేయడానికి, సర్వీసింగ్ చేయడానికి బాధ్యత వహిస్తుంది. టిసిఎస్‌తో పాటు ప్రాజెక్ట్ కోసం రాష్ట్ర రక్షణ ఐటిఐ లిమిటెడ్‌కి కూడా ఎపిఒ జారీచేయబడింది. ఈ ఒప్పందం టిసిఎస్‌కి ఆదాయాన్ని పెంచుతున్నప్పటికీ, ఇతరులతో జతకట్టడం కారణంగా మార్జిన్ తగ్గుతుందని తెలుస్తోంది. బిఎస్ఎన్ఎల్ పునరుద్ధరణ చర్యల్లో భాగంగా జరిగిన మూడో అతిపెద్ద ఒప్పందం ఇదని తెలుస్తోంది. దీనికి ముందు అమెరికా, బ్రిటన్ కంపెనీలతో ఒప్పందాలు జరిగాయి. జులై 2022లో కేంద్ర మంత్రి వర్గం బిఎస్ఎన్ఎల్ పునరుద్ధరణకు రూ.1.64 లక్షల కోట్ల భారీ ప్యాకేజీని ప్రకటించింది. ఇందులో రూ.43,964 కోట్ల నగదు మద్దతు, రూ.1.20 లక్షల కోట్ల నగదు రహిత సహకారం ఉన్నాయి. పునరుద్ధరణ ప్యాకేజీలో బిఎస్ఎన్ఎల్ సేవల నాణ్యతను మెరుగుపరచడం, బ్యాలెన్స్ షీట్‌ను తగ్గించడం, భారత్ బ్రాడ్‌బ్యాండ్ నెట్‌వర్క్ లిమిటెడ్‌తో విలీనం ద్వారా ఫైబర్ రీచ్‌ను విస్తరించడం అనే మూడు ప్రధాన అంశాలున్నాయి.





# రూ.50వేలు మించితే పాన్ తప్పనిసరి: ఆర్‌బిఐ

**న్యూఢిల్లీ, మే 22:** నగదు నిర్వహణలో భాగంగానే రూ.2వేల నోట్లను ఉపసంహరించుకుంటున్నామని ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్ చెప్పారు. 2016లో నోట్ల రద్దు తర్వాత వ్యవస్థలోకి వేగంగా నగదును చొప్పించడంలో భాగంగానే రూ.2వేల నోటును తీసు కొచ్చినట్లు వివరించారు. నోట్ల మార్పిడికి తగ్గన ఏర్పాట్లు చేసుకోవాలని బ్యాంకులకు మార్గదర్శకాలు జారీ చేసినట్లు సోమవారం మీడియాతో మాట్లాడుతూ వెల్లడించారు. సెప్టెంబరు 30 నాటికి చాలా వరకు రూ.2వేల నోట్లు ఖజానాకు చేరతాయని తాము ఆశిస్తున్నట్లు శక్తికాంత దాస్ తెలిపారు. నోట్ల మార్పిడి సమయంలో ప్రజలు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా ఆర్‌బిఐ చర్యలు తీసుకుంటుందన్నారు. మార్పిడి కోసం బ్యాంకుల వద్ద ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోకుండా ఆర్‌బిఐ చర్యలు తీసుకుంటుందన్నారు. మార్పిడి కోసం బ్యాంకుల వద్ద ప్రజలు హడావుడి పడాల్సిన అవసరం లేదని సూచించారు. నాలుగు నెల సమయం ఉందని, ప్రజలు దీన్ని సీరియస్‌గా తీసుకొని నోట్లన్నీ వాపస్ చేస్తారనే ఉద్దేశంతోనే అంత సమయం ఇచ్చామని తెలిపారు. కొందరు వ్యాపారులు గత కొంత కాలం నుంచే రూ.2వేల నోట్లను తిరస్కరిస్తున్నారన్నారు. ఉపసంహరణ ప్రకటన తర్వాత అది మరింత ఎక్కువై ఉంటుందని పేర్కొన్నారు. రూ.50వేల కంటే ఎక్కువ మొత్తంలో చేసే డిపాజిట్లకు పాన్ సమర్పించాలనే నిబంధన ఇప్పటికే ఉన్నట్లు శక్తికాంత దాస్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఆ నిబంధన రూ.2వేల నోట్ల డిపాజిట్లకూ వర్తిస్తుందని స్పష్టం చేశారు. నేటి నుంచి బ్యాంకుల్లో నోట్ల మార్పిడి ప్రక్రియ ప్రారంభమవుతుందని కూడా ఆయన తెలిపారు. రూ.2వేల నోట్ల స్థానంలో ఇతర నోట్లను ఇచ్చేందుకు తగినంత నగదు అందుబాటులో ఉంచామన్నారు. ఉపసంహరణ వల్ల ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చాలా తక్కువని తెలిపారు. చలామణిలో ఉన్న కరెన్సీలో రూ.2వేల నోట్ల వాటా కేవలం 10.18 శాతం మాత్రమేనని వెల్లడించారు. రూ.1000 నోట్లను తిరిగి ప్రవేశపెట్టనున్నారని వస్తున్న వార్తలు కేవలం ఊహాగానాలేనని కొట్టిపారేశారు. అదేవిధంగా గుర్తింపు కార్డులు లేకుండా డిపాజిట్లను అనుమతిస్తే, నల్లధనాన్ని ఎలా గుర్తిస్తారనే ప్రశ్నకు దాస్ స్పందించారు. డిపాజిట్ల విషయంలో ఇప్పటికే అవలంబిస్తున్న నిబంధలనే రూ.2వేల నోట్ల డిపాజిట్లకూ వర్తింపచేయాలని బ్యాంకులకు సూచించినట్లు తెలిపారు.



# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మే 22:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం లాభాల్లో ముగిసాయి. ఉదయం సానుకూలంగా ట్రేడింగ్ ప్రారంభించిన సూచీలు కొద్దిసేపట్లోనే కొనుగోళ్ల మద్దతుతో లాభాల్లో ముగిసాయి. చివరికి సెన్సెక్స్ 234 పాయింట్లు లాభపడి 61,963.68 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 111 పాయింట్లు లాభపడి 18,314.40 వద్ద నిలిచింది. టెక్ మహీంద్రా, విప్రో, టిసిఎస్, ఇన్ఫోసిస్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, ఎల్అండ్‌టి, సన్‌ఫార్మా, ఐటిసి, టైటాన్, మారుతీ సుజుకీ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. నెస్లే ఇండియా, యాక్సిస్ బ్యాంకు, భారతీ ఎయిర్‌టెల్, టాటా మోటార్స్, హెచ్‌డిఎఫ్‌సి, ఐసిఐసిఐబ్యాంకు, హిందుస్థాన్ యూనిలీవర్, ఇండస్ ఇండ్ బ్యాంకు, బజాజ్ ఫిన్‌సర్వ్, ఏసియన్ పెయింట్స్ వంటి షేర్లు క్షీణించాయి. గ్లాండ్‌ఫార్మా షేరు విలువ గత రెండు సెషన్లలో 33శాతానికిపైగా క్షీణించింది. ఇంట్రాడేలో 861 రూపాయల వద్ద యేడాది కనిష్టానికి చేరింది. చివరికి 16.12 శాతం నష్టపోయి 893.85 రూపాయల వద్ద నిలిచింది.





# రష్యాకు 11 రెట్లు పెరిగిన ఎగుమతులు

**న్యూఢిల్లీ, మే 22:** ఈ యేడాది ఏప్రిల్‌లో భారత్ నుంచి రష్యాకు వస్తువుల ఎగుమతులు 11 రెట్లు పెరిగాయని గణాంకాలు వెల్లడించాయి. ఇంజినీరింగ్ ఎగుమతి ప్రమోషన్ కౌన్సిల్ తాజా డేటా ప్రకారం గత నెలలో మన దేశం నుంచి రష్యాకు జరిగిన ఎగుమతుల విలువ భారత్ కరెన్సీలో సుమారు రూ.1,107 కోట్లకు చేరుకున్నాయి. గతేడాది ఇదే నెలలో ఇంజినీరింగ్ ఎగుమతులు రూ.97 కోట్లుగా నమోదయ్యాయి. ఇదే సమయంలో అమెరికా, చైనా మార్కెట్లకు భారత్ ఎగుమతులు ప్రతికూలంగా ఉన్నాయి. అమెరికాకు ఇంజినీరింగ్ ఎగుమతులవిలువ 25శాతం తగ్గాయి. చైనాకు 15.5శాతం పడిపోయాయి. ఇక రష్యా తర్వాత ఓమన్ దేశానికి భారత్ నుంచి ఇంజినీరింగ్ ఎగుమతులు రెండింతలు పెరిగి రూ.1,276 కోట్లకు చేరుకుంది. మొత్తంగా భారత్ నుంచి ఇంజినీరింగ్ ఎగుమతులు ఈయేడాదిలో క్రమంగా తగ్గుతున్నాయి. ఏప్రిల్‌లో ఈ ఎగుమతులు 7.15శాతం పడిపోయాయని ఎగుమతి ప్రమోషన్‌కౌన్సిల్ పేర్కొంది. రాగి, సంబంధిత ఉత్పత్తులు, బాయిలర్లు, పంపులు, వాల్వ్‌లు, ఎయిర్‌కండిషనర్ మెషినరీ, ఆటో విడిభాగాలు, విద్యుత్ యంత్రాలు సానుకూల వృద్ధిని సాధించాయి. ఇనుము, ఉక్కు, ఉక్కు ఉత్పత్తులు, అల్యూమినియం, జింక్, నికెల్, సీసం, ద్విచక్ర వాహనాలు, ఆటో టైర్లు వంటివి ప్రతికూల వృద్ధిని చూశాయి.





# రుణాన్ని చెల్లించనున్న అనిల్ అంబానీ!

**ముంబై, మే 22:** ఒకప్పుడు భారత వ్యాపార ప్రపంచంలో వెలుగువెలిగిన అంబానీ సోదరుడు అనిల్ కుప్పకూలటం అందరికీ తెలిసిందే. ఇదే సమయంలో సోదరుడు ముఖేష్ మాత్రం తన వ్యాపారాలను అనేక రెట్లు పెంచుకున్న దేశంలో అగ్రగామి వ్యాపారవేత్తగా కొనసాగుతున్నారు. తాజాగా అనిల్ అంబానీకి చెందిన రిలయన్స్ పవర్ విదర్భ ఇండస్ట్రీస్ పవర్ రుణదాతలకు తన లోన్స్ క్లియర్ చేయడానికి రూ.1,200 కోట్ల వన్-టైమ్ సెటిల్‌మెంట్‌ను ప్రతిపాదించిందని అంతర్గత వర్గాల ద్వారా వెల్లడైంది. ఈ వార్త నేపథ్యంలో రిలయన్స్ పవర్ కంపెనీ షేర్లు సోమవారం బిఎస్ఇలో లాభపడ్డాయి. రుణాల చెల్లింపునకు రిలయన్స్ పవర్ వన్-టైమ్ సెటిల్‌మెంట్ ఆఫర్‌కు గ్లోబల్ ఆల్టర్నేటివ్ ఇన్వెస్ట్‌మెంట్ సంస్థ వెర్డే పార్ట్‌నర్స్ అంగీకరించినట్లు తెలిసింది. రిలయన్స్ పవర్ సెప్టెంబరు 2022లో రూ.1200 కోట్ల వరకు రుణాన్ని పొందేందుకు వెర్డే పార్ట్‌నర్స్‌తో ఒప్పందం కుదుర్చుకుంది. జూన్ 2021లో వెర్డే పార్ట్‌నర్స్ రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో రూ.550 కోట్లు పెట్టుబడి పెట్టింది. ఈ సంస్థ అనేక ఇరత పవర్ కంపెనీల్లో కూడా తన పెట్టుబడులను కలిగి ఉంది. రిలయన్స్ పవర్ ప్రతిపాదన ప్రకారం యాక్సిస్ బ్యాంకు, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, బ్యాంకు ఆఫ్ బరోడా, పంజాబ్ నేషనల్ బ్యాంకు, కెనరా బ్యాంకు, బ్యాంకు ఆఫ్ మహారాష్ట్ర సహా రుణదాతలకు రిలయన్స్ పవర్ రూ.1200 కోట్లు చెల్లించాల్సి ఉంది. విదర్భ ఇండస్ట్రీస్ బ్యాంకుల నుంచి విదేశీకరెన్సీలతో పాటు దేశీయ కరెన్సీల్లో టర్మ్ లోన్స్ పొందింది. మార్చి 31, 2022నాటికి రిలయన్స్ పవర్ మొత్తం రుణ బకాయిలు రూ.2,216.43 కోట్లుగా ఉంది.





# వాణిజ్యం

## రూ.2వేల నోట్లతో బంగారం కొనుగోళ్లు

**ముంబై, మే 22:** విపరీతంగా పెరిగిన బంగారం ధరలతో సామాన్య, మధ్యతరగతి ప్రజలు బంగారం కొనుగోలు విముఖత చూపిస్తున్నారు. ఇటీవల కాలంలో చూస్తే బంగారం కొనుగోలు పెరిగినధరల నేపథ్యంలో గణనీయంగా తగ్గాయి. అయితే తాజాగా ఆర్‌బిఐ తీసుకున్న రూ.2వేల నోట్ల ఉపసంహరణ నిర్ణయం మళ్లీ బంగారం కొనుగోళ్లను పెంచుతుందని నిపుణులు భావిస్తున్నారు. అందుకు బంగారం కొనుగోలు చేయడాన్ని ఒక మార్గంగా ఎంచుకున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే రెండు వేల రూపాయల నోట్లతో బంగారాన్ని కొనుగోలుచేస్తామని, బంగారు షాపు యజమానులతో బేరసారాలుచేస్తున్నారు. ఇక ఇదే అదునుగా బంగారం షాపు యజమానులు బ్లాక్‌లో డబ్బులు దాచిన బడాబాబుల నుంచి అదనంగా పిండే ప్రయత్నాలు మొదలుపెట్టిరు. షాపుల యజమానులు సహకరిస్తే దీంతో ఆర్‌బిఐ ఇచ్చిన గడువు ముగిసేలోగా బంగారం



కొనుగోళ్లు బాగా పెరుగుతాయని ఒక అంచనా. నిన్నమొన్నటి వరకు విపరీతంగా పెరిగిన బంగారం ధరలతోబంగారం కొనుగోళ్లు అంటేనే దూరం పారిపోయిన వాళ్లు ఇప్పుడు ఆర్‌బిఐ తీసుకున్న సంచలన నిర్ణయం దెబ్బకు బంగారం కొనుగోళ్లపై ఫోకస్ పెడుతున్నారు. ఇప్పటికే పలువురు బంగారం కొనుగోళ్లకు రూ.2వేల నోట్లు ఇస్తే 5శాతం నుంచి 10 శాతం వరకు అదనంగా తీసుకున్నట్లు సమాచారం. దీంతో ప్రస్తుతం బంగారం ధరలు 62వేల రూపాయల వరకు ఉంటే తాజా రూ.2వేల నోట్ల మార్పిడి దెబ్బకు ఆ కస్టమర్లకు బంగారం ధర షాపుల యజమానులు వసూలు చేస్తున్న అదనపు ఛార్జీలతో కలిపి రూ.66వేలవరకు పడుతుందని తెలుస్తుంది. సాధారణంగా బంగారం కొనుగోలు చేసే వారు రూ.2లక్షలలోపు బంగారం, వెండి ఆభరణాలను, వస్తువులను కొనుగోలు చేస్తే అందుకు పాన్, ఆధార్‌సమర్పించాల్సిన అవసరంలేదు. ఈ క్రమంలో బంగారం షాపులలో లెక్క దొరక్కుండా రూ.2వేల నోట్ల మార్పిడికి చాలా మంది బడా బాబులు సిద్ధం అవుతున్నట్లు తెలిసింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14